తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-2-2018 గురువారం సంపుటి :24 సంచిక : 8 పేజీలు :16 వెల : 5.00



కాంగ్రెస్ హయాంలో అంతా
లూటీ పాలన

వారి పాపాలకు మూల్యం చెల్లించక తప్పదు
శాస్త్రీయంగా లేని ఆంధ్రప్రదేశ్ విభజన
రాజ్యసభలో కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ ధ్వజం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: స్వాతంత్ర్యం సిద్ధించిన 70ఏళ్ల భారతావనిలో కాంగ్రెస్ చేసిన పాపాలకు దేశంలోప్రతి ఒక్కరూ ఇబ్బందిపడ్డారని, దేశాన్ని కాంగ్రెస్ ఏవిధంగా లూటీచేసిందో తనవద్ద ఆధారాలున్నాయని, ఈ పాపాలకు మూల్యం చెల్లించక తప్పదనిప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు.లోక్‌సభలో రాష్ట్రపతిప్రసంగానికి ధన్యావాదాలుతెలిపే తీర్మానంపై ప్రసంగించిన మోడీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపైమాకు పాఠాలు చెప్పవద్దని, గతంలోమీరేం చేసారో మాకందరికీ తెలుసని అన్నారు. అటల్‌బిహారి వాజ్‌పేయి హయాంలో కూడా ఉత్తరాఖండ్, జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాలు ఏర్పడ్డాయని ఎంతో దూరదృష్టితో ఆలోచించిచేశారన్నారు. అయితే ఇపుడు తాజాగా విభజించిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణపరంగా చూస్తే తెలంగాణ రపజలు ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆనాడు చేసిన హడావుడి విభజనకేవలం రాజకీయప్రాతిపదికన మాత్రమే చేసిందని అందువల్లనే ఇబ్బందులు తలెత్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలుచేసిన తప్పుడు విధానాలవల్ల ఏ ఒక్కరోజు కూడా సజావుగా సాగలేదని దేశం మొత్తం మీరు చిమ్మిన విషంతో సతమతం అయిందని మోడీ లోక్‌సభలో వెల్లడించారు. తాను చెప్పే మాటలకు ప్రతిపక్షం వినేందుకు ఓపిక ఉండాలని మోడీ ఎద్దేవాచేసారు. పార్లమెంటు సమావేశాలను తరచూ అఈంతరాయం కలిగిస్తున్న ప్రతిపక్షంపై మాట్లాడుతూ నిరసన తెలిపే హక్కులు లేవని, అలాగే విధ్వంసంచేసే హక్కుకూడలేదన్నారు. ఎప్పుడు కొన్ని ప్రతిపక్షాలు విమర్శించినా అర్ధరహితంగా ఉందని, ఆధారాలు ఉండవని వారంతా కూడా తాము అధికారంలో ఉన్నపుడు అంటూ మొదలుపెడతారని చమత్కరించారు. ఆపార్టీయే ఇపుడు దేశాన్ని సైతం విభజించిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంపై ఉపన్యాసం మీరు చెప్పనవసరంలేదని, మీపార్టీ అధినేత మీడియా ముందే పత్రాలను చించివేసారని, మీ పార్టీ అధినేతకు యువనేతలు సలహాలిచ్చేందుకు అవకాశమే ఇవ్వరని, ఇపుడు మీరు ప్రజాస్వామ్యంపైప్రవచనాలు వినిపిస్తున్నారని మోడీ విమర్శించారు. పండిట్‌నెహ్రూకారణంగా ప్రజాస్వామ్యంరాలేదని, ప్రజాస్వామ్యం భారత్‌లో అంతర్భాగమని మన సంస్కృతిలోనే ఉందని మోడీ వెల్లడించారు. మనచరిత్రను తెలుసుకుంటే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ మొట్టమొదటిప్రధానమంత్రిగా ఉంటే కాశ్మీర్ ఇపుడు పాకిస్తాన్ నియంత్రణలో ఉండేది కాదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలిచిన నీలంసంజీవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎలా

≫2

మోడీ గళంలో ఏదీ ఎపి?



2లో

నిధుల కేటాయింపుపై అందని హామీలు
ప్రధాని వైఖరికి నిరసనగా సభలో హోరెత్తిన టిడిపి ఎంపిల నినాదాలు



సవాల్‌కు సై

మళ్లీ అధికారంలోకి రాకపోతే రాజకీయ సన్యాసమే.. కట్టుబడి ఉంటా

రాహుల్ కంటే పెద్ద పప్పు ఎవరూ లేరు!
మా బలం ఇంకా పెరుగుతుంది
మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: 2019 అధికారంలోకి రాకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్న వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు తెలంగాణ మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులురాహుల్‌గాంధీ కంటే పెద్ద పప్పు ఎవరూ లేరని ఆయన ఎద్దేవా చేశారు. కేటీఆర్ బుధవారం మీడియాతో చిట్‌ఛాట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసి, పాలేరు ఎన్నికల్లో.. గద్వాల తాను చేసిన సవాల్‌పై కాంగ్రెస్ పార్టీకి వెనక్కి వెళ్లిందని ఆయన దుయ్యబట్టారు. తాను ఇప్పటికీ తన సవాల్‌కు కట్టుబడిఉన్నానన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఏ ఉప ఎన్నికలో కూడా కాంగ్రెస్‌కు గౌరవ ప్రదమైన ఓట్లు

≫2



బుధవారం హైదరాబాద్‌లో సాగునీటిపై సమీక్ష చేస్తున్న మంత్రి హరీష్

అచ్చంపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో
లక్ష ఎకరాలకు నీరు
ఉల్వర రిజర్వాయర్‌తో ఒక్క ఎకరం కూడా ముంపు కాదు
ప్రజాప్రతినిధులు, రైతులతో మంత్రి హరీష్ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి7: డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా తలపెట్టిన ఉల్వర రిజర్వాయర్‌తో ముంపు ఉందని నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. అతి తక్కువ ముంపుతో, రైతాంగానికి ఎక్కువ ప్రయోజనం కలిగే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాజెక్టులను రీడిజైన్ చేశారని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఇక్కడ జలసౌధలో నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉల్వర రిజర్వాయర్ నిర్మాణం వల్ల ముంపునకు గురవుతామనే భయాందోళనలు అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ రిజర్వాయర్ సామర్థ్యంపై జరుగుతున్న ఊహాగానాలను నమ్మవద్దని ఆయన కోరారు. 3 టిఎంసీలు లేదా 1 టిఎంసీల కెపాసిటీతో రిజర్వాయర్ కడుతున్నారనే ప్రచారాన్ని మంత్రి ఖండించారు. కేవలం 25 టిఎంసీలతోనే ఉల్వర రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నట్లు హరీష్‌రావు స్పష్టం చేశారు. ఈ రిజర్వాయర్ పరిధిలో దాసరాజుపల్లి గ్రామం ముంపునకు గురువుతుందనే ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. ఈ గ్రామంలో ఒక్క ఇల్లు కూడా ముంపునకు గురి కాదన్నారు. భూ నిర్వాసితులకు మార్కెట్ రేటు ప్రకారం తగిన పరిహారం చెల్లిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. డిండి చీఫ్ ఇంజనీర్ సునీల్, రెవెన్యూ అధికారులతో కలిసి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను అంచనా వేస్తారని మంత్రి తెలిపారు. ఉల్వర రిజర్వాయర్ కింద రెండు పంటలకు నీళ్లందుతాయని,మత్స్యకారులకు శాశ్వత ఉపాధి అభించనున్నదని మంత్రి అన్నారు. రెండు, మూడు నెలల తర్వాత ఆర్‌డిఓ అధ్వర్యంలో ప్రజల సమక్షంలో ప్రజలతో చర్చించిన తర్వాతే నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. కాలువల వెడల్పు తగ్గించి భూసేకరణ తగ్గించాలని రైతులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రత్యామ్నాయాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హరీష్‌రావు రైతులకు హామీ ఇచ్చారు. సముద్రానికి 680 మీటర్ల ఎత్తులో ఉన్న ఆమ్రాబాద్,పదర మండలాలకు సాగునీరు అందించాలని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్‌రావు, ఈఎస్ సునీల్, సర్పంచులు,రైతులు పాల్గొన్నారు.



అత్యంత శక్తిమంతమైన పృథ్వీ-2 క్షిపణిని బుధవారం ఒడిశాలోని బాలాసోర్ నుంచి పరీక్షించిన దృశ్యం

పృథ్వీ-2 సక్సెస్

వలస వెళ్లిన వారి
టిక్కెట్ల మాటేమిటి?
అసెంబ్లీ సీట్లు పెరగకపోతే సర్దుబాటు కష్టమే!
గుజరాత్‌లో పార్టీ మారిన వారికి తప్పని ఓటమి


వై.నాగేశ్వరరావు / హైదరాబాద్

ఎంతో ఆశపడి అధికార పార్టీల్లో చేరిన ఇతర పార్టీల ఎమ్మెల్యేలను, నేతలను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వారికి సీట్ల సర్దుబాటు చేయడమే కష్టమే అని భావన ఏర్పడుతోంది. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే అవకాశం లేదని బిజెపివర్గాలు తేల్చిన నేపథ్యంలో తెలంగాణలో అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న టిడిపి మల్ల గుల్లాలు పడుతున్నాయి. రెండు పార్టీల అధినేతలు ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా అసెంబ్లీ సీట్ల పెంపుపైనే ప్రధానంగా వత్తిడి చేస్తూ వచ్చారు. కానీ కేంద్రం మొదట్లో సానుకూల సంకేతాలు ఇచ్చినట్లే ఇచ్చి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనైనా అసెంబ్లీ సీట్ల పెంపునకు సంబంధించి ఏపి రాష్ట్ర విభజన చట్టసవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం కనిపించడం లేదు. దీంతో అధికార పార్టీల్లో ఉన్న వలస నేతలు తిరిగి సొంత పార్టీల్లోకి వెళ్లిపోవాల్సిన పరిస్థితులు వచ్చాయా? ప్రశ్న వచ్చింది. ఇటీవల గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపి సీట్లు తగ్గిపోవడానికి ఆ పార్టీలోకి వలస వచ్చిన నేతలు అత్యధికంగా ఓడిపోవడమే కారణమని తేలిన నేపథ్యంలో ఇక్కడ రెండు రాష్ట్రాల్లో అధికార పార్టీలు తమ వద్ద ఉన్న వలస నేతలకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చేందుకు సుముఖత చూపకపోవచ్చని అంచనా. ఏపిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి దాదాపు 22మంది ఎమ్మెల్యేలు అధికార టిడిపిలోకి వలస వచ్చారు. తెలంగాణలో టిఆర్‌ఎస్‌లోకి దాదాపు 25 మంది వరకు కాంగ్రెస్,టిడిపి నుంచి ఎమ్మెల్యేలు వలస వచ్చారు. మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు కూడా అధికార పార్టీల్లోకి అధికంగానే చేరారు. వారందరికీ వచ్చే ఎన్నికల్లో సీట్లను సర్దుబాటు చేస్తూ టిక్కెట్లు ఇవ్వడం కష్టమేనని అధికార పార్టీల అధిష్ఠానాల్లో ఏర్పడింది.



తెలంగాణలో 119 నుంచి 153 వరకు పెరుగుతాయని, ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225 వరకు పెరుగుతాయని ఇప్పటి వరకు అంచనా వేస్తూ వచ్చారు. కానీ సీట్ల సంఖ్య పెరగడం లేదని బిజెపి వర్గాలు స్పష్టం చేస్తున్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ విపక్ష పార్టీల్లో కొంత ధైర్యం పెరిగింది. అధికారం పార్టీల్లోకి వలస వెళ్లిన నేతలు, తిరుగు ముఖం పడతారనే ప్రచారం జోరందుకుంది. అదీగాక తెలంగాణలో కాంగ్రెస్ జోరుగానే ఉంది, ఏ సంఘటన జరిగినా అధికార పక్షంపై విమర్శల వర్షం కురిపిస్తోంది. రేవంత్‌రెడ్డి చేరిన తర్వాత విపక్ష హోదాలో కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో విపక్ష పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలోనే ఉన్నారు. మొత్తంగా రెండు రాష్ట్రాల్లో ముందస్తు ఎన్నికల వాతావరణం ఏర్పడింది. ఇప్పటి వరకు వలసలను ప్రోత్సహించిన అధికార పార్టీలు ఇప్పుడు ఆపివేశాయి. ఇంత వరకు పెద్ద నేతలను తీసుకున్న టిఆర్‌ఎస్, టిడిపిలు జిల్లా, మండల స్థాయిలో ఇతర పార్టీల కేడర్‌ను తీసుకుంటున్నాయి. తెలంగాణలో కోదండరామ్ నేతృత్వంలో కొత్త పార్టీ కూడా రాబోతుంది. ఇప్పటికే సినీ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని ఏర్పాటు చేసి ఏపిలో,తెలంగాణలో తిరుగుతూ ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఇకపోతే ఏపిలో బిజెపి,టిడిపి మధ్య ఘర్షణలు సాగుతున్నాయి. ఏపికి కేంద్రం అన్యాయం చేస్తున్నారంటూ పార్లమెంట్‌లో

≫2



5లో

టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి ముద్దుకృష్ణమకు
ఘనంగా నివాళులు
దీర్ఘ అస్వస్థతతో హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో కన్నుమూత

టిడిపి, బిజెపిలపై పోతున్న నమ్మకం

ప్రత్యేక హోదాపై అందరూ ఏకమవ్వాలి
విభజన చట్టం హామీలపై కేంద్రం, రాష్ట్రం తలోదారి
జనసేన అధినేత పవన్



హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని బిజెపి, తెలుగుదేశం ప్రభుత్వాలపై నమ్మకం పోతోందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను సాధించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక వేదిక మీదకు వచ్చి కేంద్రంపై వత్తిడి తేవాలని సూచించారు. హైదరాబాద్‌లోని జనసేన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టం హామీల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భిన్నమైన వాదనలు చెబుతున్నాయన్నారు. విభజన సమయంలో యూపీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయలేదని విమర్శించారు. అడ్డగోలుగా విభజించిందని పేర్కొన్నారు. నిధులు ఇచ్చామని చెబుతూ మాటలతో బిజెపి చెప్పడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితుల్లో ప్రజల సమస్యలను తీర్చుతారని, అపారమైన రాజకీయ అనుభవం ఉన్న నరేంద్రమోది, చంద్రబాబుని సమర్థించినట్లు ఆయన తెలిపారు ప్రభుత్వాలు ఏర్పడి ఏడాదిన్నర తరువాత కూడా ప్రత్యేక హోదా గూర్చి ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు న్యాయం జరగలేదనే ఆవేదన తనకు ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక ప్యాకేజీ బాగుందని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ల వచ్చని, ఇందువల్ల వేలకోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు వస్తాయని ఒకసారి, ప్రత్యేక ప్యాకేజీ ఏమీ బాగా లేదని మరోసారి చంద్రబాబు మాట్లాడుతూ ప్రజలను గందరగోళంలోకి నెడుతున్నారని ఆరోపించారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఎపి వాటా ఎంతని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఎపి ఇచ్చిన నిధులపై కూడా స్పష్టత లేదని వెల్లడించారు. బిజెపి ఎన్నికల మేనిఫేస్టోలోనూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని వెల్లడించారని తెలిపారు. తెలంగాణలో అందరూ ఒక తాటిమీదకు వచ్చి జేఏసీగా ఏర్పడి ఉద్యమాలు, పోరాటాలద్వారా పార్లమెంట్‌ను సైతం స్తంభింపచేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారని, అదేస్ఫూర్తితో అందరూ కలిసి ఒక వేదికమీదకు వచ్చి జెఎసిగా ఉండి ప్రత్యేక హోదాను సాధించుకోవాలని సూచించారు. ఉండవల్లి అరుణ్‌కుమార్, లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్‌నారాయణ్ లాంటి మేధావులు, వర్సిటీ ప్రముఖులు, రాజకీయ పార్టీలు, ప్రత్యేక హోదా కావాలనుకునేవారు జేఏసీగా ఏర్పడి కేంద్రంపై వత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక హోదా విషయమై తాను ఉండవల్లి, జెపిలతో మాట్లాడతానని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో విభజన హామీలు ఎందుకు జరగడం లేదని నిలదీశారు. తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రం నుండి వచ్చే నిధుల

≫2

3 నెలల్లో దేవాదుల
పాయింట్
లక్నవరం, రామప్ప చెరువులకు గోదావరి నీరు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి7: గోదావరి జలాలతో ములుగు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడంలో భాగంగా 3నెలల్లోగా దేవాదుల పాయింట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. ములుగు నియోజకవర్గంలోని సాగునీటి పథకాలపై బుధవారంనాడు నగరంలోని జలసౌధ కార్యాలయంలో గిరిజనాభివృద్ధి, పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి ఆజ్మీరా చందులాల్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. లక్నవరం,రామప్ప చెరువులను గోదావరి జలాలతో నింపి ములుగు నియోజకవర్గంలో సాగునీరు,తాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. గొల్ల గూడెం, అకినెపల్లి-మల్లారం ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన నిధులను రెండు నెలల్లో

≫2

వార్తాఫలం

మేషం: వృథాదూరపునాలు గుర్తుతారు. మిత్రులతో ఉ. ధనవ్యయం చేస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

వృషభం: బంధువులతో వైరాలు ఉంటాయి. ప్రయాణాలు సరిదారు. ఉత్సాహతంతో ఉంటారు.

మిథునం: పుత్రపుత్రికల వల్ల మనోవేదనలు గురవుతారు. శత్రువుల వల్ల కొన్ని సమస్యలు అవకాశం.

కర్కాటకం: వ్యాపారంలో కొన్ని నష్టాలు అవకాశం తో పాటు, వృత్తిలోకులకు కూడా అవకాశం.

సింహం: సమాజంలో కీర్తి, గౌరవాన్ని పొందుతారు. వృత్తిలో ధనలాభాలు పొందుతారు. దాంపత్య సుఖాలు అనుభవిస్తారు.

కన్య: మీ కీర్తి, గౌరవాన్ని పొందే అవకాశం. వృత్తిలో ధన లాభం పొందుతారు. కుటుంబ సభ్యులతో ఆనందం గడుపుతారు.

తుల: కొన్ని సమస్యలకు అవకాశం. శుభకార్యాల్లో, సంతాన విషయ వర్గాలు. ఆనందంగా గడుపుతారు.

వృశ్చికం: వ్యాపారంలో వృద్ధి పొందుతారు. ఊహించని పనులు పెరుగుతాయి. శుభకార్యాలు. మానసిక ఆందోళన అవకాశం.

ధనుస్సు: మానసిక చింత కొంత దూరమవుతుంది. శత్రువులపై విజయం సాధిస్తారు. సమాజంలో ఫలాలు పొందుతారు.

మకరం: వ్యాపారం తగ్గుతుంది. అధికార సంచారం చేస్తారు. వస్తు వస్త్రభూషణాలు కొనుగోలు చేస్తారు.

కుంభం: ధనవ్యయాలు చేస్తారు. శుభకార్యాలు అవకాశం. శత్రువుల ద్వారా కార్యహాని అవకాశం.

మీనం: భోజనసౌఖ్యం, శరీర ఆరోగ్యం శుభవార్తలు అవకాశం. కుటుంబ అనుభవాలు ప్రాధాన్యతనిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

పోచంపల్లి చేనేత వస్త్రాలు కళాఖండాలు



బుధవారం పోచంపల్లిలో చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న గవర్నర్ నరసింహన్ దంపతులు

చేనేత కళాకారుల కళా నైపుణ్యం అద్వితీయం

అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని గవర్నర్ ఆకాంక్ష

కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా


పోచంపల్లిని సందర్శించిన గవర్నర్ దంపతులు

పోచంపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: చేనేత కళాకారుల నైపుణ్యం అద్వితీయమైనదని, చేనేత కార్మికులకు ప్రభుత్వ పరంగా అన్ని సహాయక సౌకర్యాలు అందేలా తనవంతు ప్రయత్నం చేస్తానని రాష్ట్ర గవర్నర్ నరసింహన్ పేర్కొన్నారు. బుధవారం చేనేత వస్త్రాలకు ప్రఖ్యాతిగాంచిన భూదాన్‌పోచంపల్లి, భూదాన ఉద్యమానికి నాంది పలికిన భువనగిరి యాదాద్రి జిల్లా పోచంపల్లిని రాష్ట్ర గవర్నర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోచంపల్లి గ్రామీణ బ్యాంకర్స్,మాస్టర్ వీవర్స్ సొసైటీల ప్రతినిధులతో సమావేశమై మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్తకొత్త డిజైన్లు రూపొందించుకుని అంతర్జాతీయ మార్కెట్‌స్థాయికి ఎదగాలని, పోచంపల్లికి అంతర్జాతీయ బ్యాంకు ఇమేజ్ రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, భువనగిరి ఎంపి బూర నర్సయ్యగౌడ్, ఎంఎల్‌సి పైళ్ల శేఖర్‌రెడ్డి, భువనగిరి ఎంఎల్‌సి ఎలిమినేటి కృష్ణారెడ్డిలతో పాటు జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ పలువురు అధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికారు. పోచంపల్లి సందర్శనలో భాగంగా మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో పోచంపల్లి హ్యాండ్‌లూం పార్క్‌ను ఆయన సందర్శించారు. హ్యాండ్‌లూం పార్క్ ద్వారా ఉత్పత్తి అవుతున్న వస్త్రాలు, వాటి మార్కెటింగ్, నాణ్యత, డిజైన్, చేనేత కార్మికులు అందిస్తున్న ఉద్యోగ అవకాశాలను పార్క్ చైర్మన్ కడవేరు దేవేందర్ వివరించారు. అనంతరం మగ్గాలు, వార్పు, మగ్గాల పనితీరు, వస్త్రాల పనితీరును పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని చేనేత కార్మికుల గృహాలను సందర్శించి మరమగ్గం పనితీరు, వస్త్రాల తయారీ, డిజైనింగ్, నాణ్యత, కార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రూరల్ టూరిజం పార్క్‌లో భూదానోద్యమ కర్త ఆచార్య వినోబాభావే, ప్రథమ భూ దాత వెదిరె రామచంద్రారెడ్డిల కాంస్య విగ్రహాలకు పూలమాల వేశారు. అనంతరం మహిళా సంఘాలు, చేనేత కార్మికులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. పోచంపల్లి చేనేత గర్వించదగ్గదన్నారు. చేనేత కార్మికులు మారుతున్న కాలానుగుణంగా చేనేత డిజైన్లలో . కార్మికులకు ముద్ర రుణాలను అందించాలని బ్యాంకర్లకు సూచించారు. అలాగే జన్‌ధన్ పథకం ద్వారా వివిధ కుటుంబాలకు లబ్ధిచేకూరేలా బ్యాంకు అధికారులు సహకరించాలని కోరారు. ప్రభుత్వపరంగా చేనేత కార్మికుల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేయాలన్నారు. కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

రాజ్యసభలో ఎంపి రేణుకపై
మోడీ సెటైర్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: రాష్ట్రపతిప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించిన మోదీ లోక్‌సభలో గతంలో కాంగ్రెస్ ఆరాచకలువ చేసిందంటూ ఉద్వేగ ప్రసంగం చేసిన మోదీరాజ్యసభలో వ్యంగ్యాస్త్రాలు సైతం వదిలారు. స్వాతంత్య్రం తర్వాత దేశానికి కాంగ్రెస్ అవసరంలేదని గాంధీయే స్పష్టంచేశారని,కాంగ్రెస్‌లేని భారత్‌నినాదం తమదికాదని,గాంధీజీదేననిమోదీ వ్యాఖ్యానించారు. మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్‌నేతలు పెదవి విరవడం రాజ్యసభ చైర్మన్‌గానుంచి వారిని వారించారు. ఏదైనా సమస్య ఉంటే డాక్టర్‌వద్దకు వెళ్లాలంటూ ఎంపి రేణుకచౌదరికి చురకలు వేశారు. అనంతరమోదీ ప్రసంగం వింటూ రేణుక పెద్దగానవ్వడంతో ప్రధాని స్పందిస్తూ అప్పట్లో రామాయణం సీరియల్‌లో ఆలాంటి నవ్వులువిన్నాం.ఇప్పుడుమరోసారి వింటున్నా మంటూ చమత్కరించారు. మోదీ అలా అనడంతో బిజెపి ఎంపిలంతా బల్లలుచరిచి మరీ నవ్వుకున్నారు.





సవాల్‌కు సై

≫ రాలేదన్నారు. 70 సీట్లు వస్తాయని తాడు.. బొంగరం లేకుండా మాట్లాడుతున్నారనీ..గుడారాల చాటున..కుటుంబం వెనుకాల దాక్కుని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సవాల్ నుంచి తప్పించుకుంటున్నారన్నారు. 2019లోనూ ఒంటరిగా పోటీ చేస్తామన్నారు. భారీ మెజారిటీతో గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో లోఫర్లు విమర్శలు చేస్తున్నారన్నారు. దద్దమ్మల మాటలకు సమాధానం చెప్పాల్సిన పనిలేదన్నారు.సొంత నియోజకవర్గంలో మున్సిపాలిటీని గెలిపించుకోలేని అసమర్థుడు రాహుల్‌గాంధీ అని విమర్శించారు. మీ నాయకుడు పప్పు అని దేశమంతా తెలుసునని..గూగుల్‌లో వెతికినా ఇదే వస్తుందని ఎద్దేవా చేశారు. ఎవరైనా పార్టీలు పెట్టుకోవచ్చని కోదండ రాం పార్టీ ఏర్పాటుపై వ్యాఖ్యానించారు. పదవుల కోసం నరహంతకులుగా మారిన వాళ్లు కాంగ్రెస్ నాయకులని..సిఎం పదవి కోసం సొంత మనుషులను చంపిన వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులుని కేటీఆర్ ధ్వజమెత్తారు. 1991లో చేసిన నరమేధాన్ని మరిచిపోయి నల్గొండ హత్యగురించి మాట్లాడున్నారని, లోకల్‌లో హత్య జరిగితే అదేదో రాష్ట్ర సమస్యగా అన్నట్లు మాట్లాడుతున్నారనీ దుయ్యబట్టారు. కోమటిరెడ్డి తమ తలుపు తట్టి వెళ్లాడని చెప్పారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ప్రాజెక్టులు అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు అందడం మొదలైతే ఇంకా తమ బలం పెరుగుతుందన్నారు.

వలస వెళ్లిన వారి టిక్కెట్ల మాటేమిటి?

≫ ఎంపీలు ప్రతి రోజూ ఆందోళన చేస్తున్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపికి అన్యాయం జరిగిందని గురువారం ఏపిలో బంద్ పిలుపు కూడా ఇచ్చారు. తెలంగాణలో బిజెపి మాత్రం చల్లగానే ఉంది.అధికార పక్షంపై పోరాట అజెండా ముందుకు తీసుకురాలేదు. టిఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో అధికార పక్షాన్ని ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడటం లేదు. పైగా బుధవారంనాడు పార్లమెంట్‌లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును తప్పుపట్టడం తెలంగాణలో బిజెపికి నేతలకు ఇబ్బందిగానే మారింది. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరుగుతున్నట్లుగా సంకేతాలు లేకపోవడంతో పెద్ద నేతలు కూడా ఉన్న పార్టీల్లోనే టిక్కెట్లు సాధించు కోవడం ఉత్తమమని భావిస్తున్నారు. అధికార పార్టీల పడవలు నిండిపోవడంతో వలస వెళ్లడం వల్ల ప్రయోజనం లేదనే భావనకు వచ్చేశారు. అదీగాక గుజరాత్ ఎన్నికల ఫలితాలు కూడా విపక్షాలకు కొంత వరకు మనోధైర్యాన్ని ఇచ్చాయి. పార్టీ మార్చిన నేతలకు ప్రజలు ఓట్లు వేయకపోవడం, అధికార పార్టీలోకి వలస వెళ్లిన నేతలకు బుద్ధి చెప్పడం జరుగుతుందని గుజరాత్ ఎన్నిలు నిరూపించాయి. పైగా అక్కడ 22 ఏళ్లుగా విపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఎంతో కొంత బలం పుంజు కుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో దారిలో పడిన విపక్షాలకు గుజరాత్ ఎన్నికల ఫలితాలు ఊరట నిచ్చాయి. పార్టీలు మార్చి నేతలకు ప్రజలు బుద్ధి చెబుతారన్నది, అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరగదనేది అధికార పార్టీలకు కొంత ఇబ్బందే అయినా, విపక్షాలకు మాత్రం భరోసా కల్పించే అంశాలే. ఏపిలో వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి వచ్చన ఎమ్మెల్యేల్లో అత్యధికంగా మంత్రి పదవులు ఇచ్చారు. తెలంగాణలో మాత్రం ఒక్క తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మాత్రమే ఇచ్చారు. పార్టీ ఫిరాయింపుల కేసులు కూడా కోర్టుల్లో సాగుతున్నాయి. తెలంగాణలో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు నామినేటెడ్ పోస్టులు కూడా బాగానే ఇచ్చారు. ఏపిలో కాంగ్రెస్ నుంచి వచ్చిన నేతలకు రాజ్యసభ సీట్లు కూడా ఇచ్చారు.రెండు రాష్ట్రాల్లో అధికార పార్టీలు సర్వేలు చేయించుకుని వచ్చే ఎన్నికల్లో గెలుపు తమదేననిధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉస్మానియా విద్యార్థులు చేసిన సర్వేలో వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు ఆశించినన్ని సీట్లు రావని, కాంగ్రెస్ బలం పుంజుకుని సంకీర్ణ ప్రభుత్వం రావచ్చని తేలుతోంది. కెసిఆర్ తాజాగా చేయించిన 2సర్వేల్లోనూ టిఆర్ఎస్‌కు 100 సీట్లు దాటుతున్నాయి. ఏపిలో జగన్ పాద యాత్ర చేస్తున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ రేటింగ్ పెరిగిందంటున్నారు. టిడిపి నేతలు మాత్రం మళ్లీ అధికారం మాదే అంటున్నారు.

లూటీ పాలన

≫ అవమానించిందో మరిచిపోలేమని అన్నారు. ఆతణ్ణి అసహనానికి గురిచేసారని, కాంగ్రెస్ పార్టీనుంచి ఇపుడు భారత్‌కు ప్రజాస్వామ్య ప్రవచనాలు అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేరళలో ఏంచేసిందని, పంజాబ్‌లో అకాళిదళ్‌ను ఎలా వంచించిందని, తమిళనాడులో ఎవిధంగా వ్యవహరించిందో కాంగ్రెస్‌కు అక్కడిప్రజలకు సైతం తెలియంది కాదని అన్నారు. తమ ఇష్టానికి అనుగుణంగా ఎన్నోరాష్ట్రప్రభుత్వాలను దించివేసిందని, ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్‌కు ఇది సాధ్యమేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత టి.అంజయ్యపట్ల రాజీవ్‌గాంధీఅనుసరించిన వైఖరిని గుర్తుచేసుకోవాలని అన్నారు. హైదరాబాద్‌లో రాజీవ్‌గాంధీ దిగిన వెంటనే అప్పటి సీనియర్‌నేత టిజఅంజయ్యను ఎలా అవమానించారో గుర్తుకు తెచ్చుకోమని హితవు పలికారు. కాంగ్రెస్ సభ్యుల నుద్దేశించిమాట్లాడుతు ఇపుడు కేవలం ఒక వ్యక్తికోసం, ఆతని కుటుంబంకోసం మాత్రమే పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఎన్‌డిఎ అధికారంలోనికి వచ్చిన మూడున్నరేళ్లకాలంలోప్రగతిని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వప్రగతితో పోలిస్తే గణాంకాలు, వాస్తవాలు, సంక్యాపరంగా కూడా మెరుగ్గా ఉన్నాయని, బేరీజువేసేందుకు సైతం కాంగ్రెస్ సరిపోదని మోడీ దుయ్యబట్టారు. మోడీ మాట్లాడుతూ గ్రామాలు నేడు ఆప్టికల్‌ఫైబర్‌నెట్‌వర్క్‌ను సాధిస్తున్నాయని, గడచిన మూడేళ్లలో కాంగ్రెస్ అధీనంలోని ప్రభుత్వాలు సాధించిన మొత్తంకంటే ఎక్కువ నెట్‌వర్క్ అందిస్తున్నట్లు తెలిపారు. మల్లిఖార్జున్‌ఖర్గే విమర్శలనుప్రస్తావిస్తూ రైల్వేలు, కర్నాటకపై ప్రధాని వివరణిచ్చారు. బీదర్ కల్బుర్గి రైల్వేలైన్‌పై మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును వాజ్‌పేయి ప్రభుత్వంలో ఆమోదించారని 2004నుంచి 2013వరకూ ఎలాంటి అభివృద్ధిలేదన్నారు. బిఎస్ యెద్యూరప్ప ప్రభుత్వంలో ఈ పనులకు ఆమోదం తెలపడంతో ప్రారంభం అయ్యాయన్నారు. అప్పటిముఖ్యమంత్రి యెద్యూరప్ప పనులు ప్రగతికి దోహదంచేసిందని, ఎవరు స్థానిక ఎంపి, ఎమ్మెల్యేల అన్నది ముఖ్యం కాదని, ఏపార్టీకి చెందినవారన్నది కాదని,125కోట్ల ప్రజలకు సేవలందించామన్నదేముఖ్యమని మోడీ వెల్లడించారు. రాజస్థాన్‌లోని బార్మర్‌శుద్ధి కర్మాగారం కేవలం ఓట్ల హామీలు, అబద్ధాలతోనే గడిపేసారని, గడచిన మూడేళ్లలో భారత ప్రభుత్వం, రాజస్థాన్‌ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పరిశీలిస్తోందన్నారు. దేశప్రజలను తప్పుదోవ పట్టించవద్దని, ఉపాధికల్పనపరంగా వాస్తవాలు చెప్పాలని మోడీ కోరారు. భారత మధ్యతరగతి యువ ఔత్సాహికులకు స్టార్టప్‌ల ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నట్లు వెల్లడించారు. స్టార్టప్ ఇండియా,ముద్రాయోజన, స్కిల్ ఇండియా, ఔత్సాహికపారిశ్రామిక ప్రోత్సాహం, మేకిన్ ఇండియా వంటివి వాస్తవాలు వెల్లడిస్తాయన్నారు. 21వ శతాబ్దంగురించి మాట్లాడే పార్టీ ఏవియేషన్ పాలసీనే తీసుకురాలేకపోయిందని, తాముమాత్రమే తీసుకువచ్చినట్లు వెల్లడించారు. చిన్ననగరాలు,పట్టణాలపై కూడా దృష్టిసారించి కొత్తవిధానం తెచామన్నారు.సుమారు వెయ్యికిపైగా కొత్త విమానాలు కొనుగోలుచేశామన్నారు. ఆధార్‌నురద్దుచేస్తామని విమర్శించారని, తాము మరింత కట్టుదిట్టంగా అమలుచేసామన్నారు. అవినీతి, నల్లధనం నిర్మూలనకు ప్రభుత్వ చర్యలు ఏమిటన్నవి తెలుసని ఈ విధానాలు కొంతమంది ఎంపికచేసిన ప్రజలకు మాత్రమే బాధకలిగిస్తాయని, ప్రస్తుతంముఖ్యమంత్రులుగాపనిచేసినవారు కూడా జైళ్లలో ఉన్నారన్నారు. దేశంలో బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు పెరగడానికి కాంగ్రెస్సే కారణమని అన్నారు. దేశప్రయోజనాలకోసం తాము ఇపుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ఏవిధంగా దేశాన్ని అధోగతి పాలుచేసిందో ప్రజలందరికీ తెలుసని అన్నారు. దేశంలో మొత్తం ఎన్‌పిఎలు పెరగడానికి మొత్తం బాద్యత మీదేనని కాంగ్రెస్‌నుద్దేశించి పేర్కొన్నారు. ఎలాంటి పరిశీలన లేకుండా రుణాలిచ్చారని, మిఠాయిల్లాగా రుణాలను పంపిణీచేసారని, మీతప్పుడునిర్ణయాలు వైఫల్యాలకు దారితీసాయన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌నిపరోక్షంగా విమర్శిస్తూ డోక్లామ్‌లో దేశ సైన్యంనిలబడి ఉంటే ఒకపార్టీకి చెందిన నాయకులు చైనా అధికారులను కలిసేందుకు నిర్ణయించుకున్నారని, అదేపార్టీ సైన్యం నిర్వహించిన మెరుపుదాడులను విమర్శించిందని అన్నారు. నవభారత నిర్మాణానికి జరుగుతున్న కృషిలో అందరూ భాగస్వాములుకావాలని, ప్రజలకలలను సాకారంచేసేందుకు ఎన్నికైన అందరూ కృషిచేయాలని కోరారు.

వారం - వర్జ్యం

8-2-2018 గురువారం
హేవళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం, మాఘమాసం కృష్ణపక్షం
అష్టమి ఉ. 10.12
విశాఖ మ. 2.20
రా. మ. 1.30-3.00
యమ. ఉ. 6.00-7.30
వ. సా. 6.46-8.32

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:139 DrawDate on:07/02/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 112067
2nd Prize Rs.7,000/- 61281
3rd Prize Rs.3,500/-
03130 06217 15547 21045 26678
44348 59531 75743 79646 92280
4th Prize Rs.200/-
0131 1677 2512 3930 5767 7089 7320
7861 8413 8912
5th Prize Rs.100/-
1534 2752 3053 4234 6322 7108 7325
8538 9073 9950
6th Prize Rs.50/-
0019 1365 3349 4619 5793 7429 9387
0024 1388 3421 4634 5873 7507 9579
0062 1701 3542 4754 5890 7573 9599
0067 1753 3548 4780 5913 7733 9719
0090 2099 3625 4834 5924 8090 9736
0128 2232 3657 4986 6246 8336 9775
0240 2298 3701 5029 6431 8475 9791
0241 2369 3756 5116 6464 8657 9802
0326 2539 3804 5147 6633 8722 9903
0481 2815 3868 5215 6651 8813 9981
0500 2879 4202 5451 6708 8843
0638 2915 4346 5453 6709 8924
0654 2987 4392 5473 6723 9111
0992 3011 4447 5566 7000 9230
1133 3149 4461 5610 7360 9357

KUIL SERIES
1st Prize Rs.50,000/- 949307
2nd Prize Rs.7,000/- 00593
3rd Prize Rs.3,500/-
02434 03613 20761 21442 38614
39131 42303 44762 74851 88398
4th Prize Rs.200/-
0745 2087 4454 5337 5523 6047 6406
6423 6433 8442
5th Prize Rs.100/-
0760 0804 1177 4367 5362 6203 6510
7419 9283 9754
6th Prize Rs.50/-
0033 1952 2967 4920 5895 8001 9362
0127 2069 3482 5020 5956 8019 9419
0341 2076 3612 5056 6076 8135 9470
0365 2094 3851 5139 6125 8165 9496
0403 2127 3884 5148 6325 8228 9527
0616 2177 4041 5166 6426 8281 9566
0729 2315 4195 5190 6477 8590 9672
0788 2381 4288 5353 6631 8645 9721
1006 2401 4370 5389 6704 8781 9738
1375 2496 4371 5446 6798 8835 9913
1410 2526 4379 5483 6802 8993
1615 2598 4407 5506 7124 9067
1783 2607 4451 5514 7264 9177
1903 2741 4494 5518 7679 9277
1930 2807 4684 5669 7922 9293

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:139 DrawDate on:07/02/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 166249
2nd Prize Rs.7,000/- 58981
3rd Prize Rs.3,500/-
06995 10562 14073 16724 44801
45966 60085 63090 72276 87135
4th Prize Rs.200/-
1512 1655 6089 6267 7551 7581 8072
8800 9222 9773
5th Prize Rs.100/-
0304 0568 1244 2483 4453 5462 5629
7212 8202 9279
6th Prize Rs.50/-
0184 1359 2713 3830 5487 7118 9116
0213 1671 3001 3904 5488 7271 9324
0479 1749 3151 4083 5815 7307 9370
0483 1754 3240 4089 5819 7620 9478
0569 1798 3286 4144 6132 7854 9547
0571 1834 3306 4255 6154 8150 9892
0585 1872 3426 4396 6186 8222 9898
0763 1920 3461 4428 6257 8250 9902
0832 2169 3635 4528 6309 8327 9939
0952 2217 3654 4716 6596 8375 9962
1005 2249 3663 4745 6652 8505
1039 2290 3665 5087 6741 8730
1091 2449 3709 5145 6856 8758
1232 2517 3822 5327 6860 8788
1259 2710 3826 5469 7002 9023

DEER SERIES
1st Prize Rs.50,000/- 911480
2nd Prize Rs.7,000/- 69577
3rd Prize Rs.3,500/-
09488 20817 21630 24638 44655
45519 60234 63823 73831 81297
4th Prize Rs.200/-
1608 2647 5111 6184 6439 6525 6747
8028 8379 8854
5th Prize Rs.100/-
1184 1506 3325 3600 3817 4304 5051
7789 8260 9842
6th Prize Rs.50/-
0142 1332 2909 4405 6490 7301 8879
0373 1420 3041 4418 6498 7501 8914
0531 1587 3072 4450 6526 7572 9134
0610 1738 3190 4822 6567 7682 9198
0735 1751 3260 4869 6792 7734 9238
0819 1784 3442 4964 6875 7843 9372
0820 1839 3511 5390 6899 7883 9394
0844 1864 3589 5537 6910 7981 9436
0854 1972 3642 5540 6950 7990 9878
0879 2195 3679 5556 6968 8209 9983
1057 2208 3971 5726 7006 8225
1221 2522 4097 5812 7058 8430
1296 2742 4183 6057 7142 8578
1305 2755 4205 6375 7215 8732
1310 2860 4349 6441 7282 8796

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:139 DrawDate on:07/02/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 386715
2nd Prize Rs.7,000/- 29141
3rd Prize Rs.3,500/-
01684 02850 17784 25766 27693
33415 36405 38396 72436 78144
4th Prize Rs.200/-
0869 1962 2021 2411 4714 5202 6359
6840 8124 8867
5th Prize Rs.100/-
0395 0935 1804 3332 5399 5403 5619
6574 6933 7924
6th Prize Rs.50/-
0217 1373 2903 3795 5445 7170 8668
0232 1382 2916 3808 5532 7223 8681
0496 1417 2995 4110 5882 7262 8789
0534 1533 2999 4149 6035 7503 9086
0536 1539 3007 4171 6162 7527 9184
0602 1781 3091 4327 6165 7541 9234
0618 1879 3184 4545 6201 7562 9264
0645 2032 3299 4687 6232 7691 9530
0977 2145 3510 4967 6258 8031 9577
1020 2190 3587 4996 6555 8188 9691
1063 2240 3672 5030 6575 8212
1142 2256 3676 5124 6789 8333
1227 2595 3677 5174 6836 8548
1334 2756 3730 5181 6951 8642
1343 2829 3742 5253 7036 8667

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 593965
2nd Prize Rs.7,000/- 59972
3rd Prize Rs.3,500/-
07316 13413 26357 40521 56322
61308 72559 74369 74677 81547
4th Prize Rs.200/-
0345 0404 2350 2683 5855 6305 6516
7350 7697 9505
5th Prize Rs.100/-
1220 3073 4027 4066 5828 6102 7455
8478 8703 8849
6th Prize Rs.50/-
0001 1116 2984 4594 5670 6970 9090
0037 1193 3113 4715 5796 7004 9402
0076 1246 3224 4828 5852 7171 9410
0234 1291 3290 4934 5919 7213 9425
0292 1568 3439 4959 5943 7824 9498
0343 1723 3440 4997 5981 7862 9768
0511 1837 3543 5059 5982 7900 9807
0650 1868 3591 5196 6006 7993 9824
0653 1965 3729 5245 6103 8060 9850
0714 2146 3854 5315 6109 8190 9893
0960 2176 3976 5349 6339 8583
0996 2505 4456 5594 6371 8697
1003 2572 4521 5616 6599 8744
1077 2715 4556 5622 6606 8827
1085 2933 4586 5641 6931 9085

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:139 DrawDate on:07/02/18

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 888813
2nd Prize Rs.7,000/- 68189
3rd Prize Rs.3,500/-
05247 10113 37389 39837 47263
61809 81406 85054 91964 92657
4th Prize Rs.200/-
0742 1056 1209 1476 5300 5413 5723
6874 8861 9404
5th Prize Rs.100/-
1474 2972 3273 3927 4065 5907 6082
6992 8575 9112
6th Prize Rs.50/-
0107 2100 3147 4506 6251 7166 8591
0237 2196 3222 4553 6461 7392 8640
0278 2248 3293 4561 6462 7443 9140
0382 2283 3498 4599 6502 7445 9182
0388 2359 3522 4839 6568 7524 9316
0821 2533 3758 4972 6618 7530 9431
0830 2548 3849 4994 6735 7913 9682
0920 2558 3860 5204 6793 7923 9717
0940 2801 3956 5352 6828 8026 9861
1030 2840 4009 5416 6844 8066 9905
1399 2845 4143 5455 6851 8158
1540 2913 4164 5526 6906 8368
1634 2997 4168 5690 6959 8403
1691 3096 4203 5795 7015 8485
2027 3114 4449 6222 7155 8511

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 283586
2nd Prize Rs.7,000/- 36920
3rd Prize Rs.3,500/-
01077 03665 07291 11572 30300
42171 82034 83397 89197 95594
4th Prize Rs.200/-
0402 4160 5545 5637 7394 7738 7935
8005 8079 9104
5th Prize Rs.100/-
2097 2373 4621 5108 5288 5447 6160
7115 8262 9096
6th Prize Rs.50/-
0132 1218 2787 4631 6630 8100 9289
0258 1480 2796 4947 6647 8121 9301
0681 1529 2917 5438 6811 8141 9397
0717 1604 3008 5517 6918 8145 9550
0725 1653 3132 5561 6924 8157 9583
0749 1685 3145 5698 6975 8235 9868
0772 1739 3292 5722 7029 8312 9890
0781 1813 3326 5732 7031 8382 9915
0959 1820 3441 5906 7496 8385 9954
0967 2090 3706 5939 7531 8553 9974
0995 2132 3792 6204 7668 8580
1024 2273 4285 6290 7885 8599
1114 2366 4443 6372 7897 8653
1122 2543 4508 6473 8039 9072
1135 2730 4579 6505 8055 9103

పోతున్న నమ్మకం

≫ ఖర్చుపై వినియోగ పత్రాలను సమర్పించకపోవడాన్ని తప్పుపట్టారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఉన్నట్లయితే జనసేన గళం బలంగా వినిపించేవాడినని, ఆ అవకాశాన్ని కోల్పోయామనే బాధ తనకు ఉందని వెల్లడించారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉండాలన్నారు. కేంద్రం, రాష్ట్రంలోని ప్రభుత్వాల్లో లోపాలు ఉన్నాయని తెలియచేశారు. తెలుగుదేశం, బిజెపిలు ప్రజలను మభ్యపెడుతున్నాయని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టే రాజకీయాల విధానాలు అసాంఘిక, ఆందోళనలకు గురి చేస్తాయన్నారు. ప్రత్యేక హోదా కోసం పనిచేసే వారితో కలిసి పనిచేసేందుకు సిద్ధమని వెల్లడించారు. వచ్చే ఎన్నికల పొత్తులపై ఆయన మాట్లాడుతూ తాను ప్రజల పక్షం తప్ప, పార్టీల పక్షం కాదని స్పష్టం చేశారు. వామపక్షాలు తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను తమ పార్టీ మద్దతు ఇస్తున్నట్లు పవన్‌కళ్యాణ్ ప్రకటించారు.

దేవాదుల పాయింట్

≫ మంజూరు చేస్తామని మంత్రి వివరించారు. గోదావరి ఫ్లడ్ బ్యాంక్ పనులను త్వరలోనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ పనులను వర్షాకాలం ప్రారంభం నాటికి పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో అవసరమైన నాలుగు వాటర్‌షెడ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కప్పవాగు, పాలవాగుకు సంబంధించిన సాంకేతికపరమైన అంశాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీటికి అన్ని అనుమతులు వచ్చిన వెంటనే నిధులను మంజూరుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని మంత్రి తెలిపారు. మిషన్ కాకతీయ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలో చేపట్టిన పనులను కూడా మంత్రి సమీక్షించారు.త్వరలోనే నియోజకవర్గంలోని పనులను సమీక్షించడానికి క్షేత్ర స్థాయి పర్యటన జరుపుతానని, అప్పటిలోగా మంజూరైన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

మోడీ గళంలో ఏదీ ఏపి?

ప్రధాని వైఖరికి నిరసనగా సభలో హోరెత్తిన టిడిపి ఎంపిల నినాదాలు

అమరావతి,ఫిబ్రవరి7,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం ధన్యవాదాల తీర్మాన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం,సహాయం ఎపీ ఊసేలేదు.మోదీ ప్రసంగించి గంటన్నరపాటు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం,తెలుగురాష్ట్రాలను పార్లమెంట్ తలుపులు వేసుకొని అడ్డగోలుగా విభజించి నేడు కష్టాలు తెచ్చిపెట్టారని తమ ఎన్డీఎ పాలనలో అప్పటి ప్రధాని వాజ్‌పాయ్ మూడు రాష్ట్రాలను శాస్త్రీయంగా విభజించి ఆ రాష్ట్రాలకు ఎటువంటి కష్టాల్లేకుండా చేశారని పేర్కొనడం తప్ప ఆంధ్రప్రదేశ్‌కు నిధులకేటాయింపు ప్రస్తావనే లేదు.ఇక తెదేపా ఎంపీలు ప్రధాని ప్రసంగంలో అడ్డుతగలరాదని,నిరసనలు చేయవద్దని కేంద్రమంత్రులు అనంతకుమార్,రాజ్‌నాథ్‌సింగ్,అరుణ్‌జైట్లీలు సమావేశం మునుపే చెప్పినా ఎంపీలు మంత్రుల మాటలను బేఖాతరు చేసి నిరసనలతో స్వరం పెంచారు.హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఫోన్‌చేసి నిరసనలను ఆపేందుకు ఎంపీలను నచ్చచెప్పాలని కోరగా వారి నిరసనలు తమరాష్ట్ర ప్రయోజనాల కోసమేనని కేంద్రం విభజన చట్టం హామీలపై ప్రకటన చేస్తే నిరసనలను ఆపివేస్తామని ఖరాఖండిగా చెప్పినట్లు తెలిసింది.నాలుగేళ్ళుగా నిధులకోసం కేంద్రం చుట్టూ తిరుగుతున్నా చివరికి ఈ బడ్జెట్ సమావేశాలు ఈ ప్రభుత్వానికి చివరివని ఎపీకి ఎప్పుడు నిధులు ఇస్తారని అసహనంతో సీఎం రాజ్‌నాథ్‌సింగ్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది.దీంతో రాజ్‌నాథ్ నోరు మెదపకుండా ఫోన్ కట్‌చేసినట్లు తెలిసింది.అలాగే వైసీపీ ఎంపీలతో రాజ్‌నాథ్‌సింగ్ బేటి అయ్యి నిరసనలను చేయరాదని సూచించడంతో తెదేపా ఎంపీలు నిరసన కొనసాగిస్తే ఏపి ప్రజలకు తమపై తప్పుడు సంకేతాలు వెళతాయని రాజ్‌నాథ్‌కు చెప్పినట్లు తెలిసింది.ప్రధాని ప్రసంగం మునుపు నుంచి రాజ్యసభ,లోక్‌సభలలో తెదేపా,వైసీపీ ఎంపీలు నిరసనలను చేపట్టారు.దీంతో రాజ్యసభ అధ్యక్షులు ఎం.వెంకయ్యనాయుడు,లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌లు అసహనంతో హెచ్చరిస్తూ చిన్నపిల్లల తరహాలో వ్యవహరించరాదని సూచించారు.అలాగే కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కెవిపి రామచంద్రరావు రాజ్యసభ వెల్‌లోనికి ప్రవేశించడం ఎం.వెంకయ్యనాయుడు రామచంద్రరావును సభనుంచి సస్పెన్షన్ చేసి బయటకు పంపారు.ఆయన ప్లేకార్డు చేతపట్టుకొని పార్లమెంట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. అంతకు మునుపు సభలో కాంగ్రెస్ ఎంపీలు ఒక్కరు కూడా కెవిపికి సహకరించకపోవడంపై కాంగ్రెస్ పార్టీ ఆంధ్రాకు అన్యాయం చేయడానికి విభజన చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,విపక్షనేత గులాం నబీ ఆజాద్ కెవిపి ఆందోళన తమపార్టీకి సంబంధం లేదని సభలో ప్రకటించారు.ఇక మంత్రుల ప్రసంగాల్లో తెదేపా,వైసీపీలు నిరసనలు చేస్తూ ప్లేకార్డులతో ఉభయసభలలో నిల్చుకొన్నారు.ప్రధానిమోదీ ప్రసంగం మొదలు అయినప్పటినుంచి గంటన్నరపాటు ఎంపీలు తమ నిరసనలను హోరెత్తించారు.మోదీ వారి నిరసనలను లెక్కచేయకుండా స్వరంపెంచి ప్రసంగించారు.ఆయన ప్రసంగంలో ఎన్టీఆర్‌ను కొనియాడుతూ ప్రసంగంలో పేర్కొన్నారు.తెదేపాతో అంటీఅంటనట్లుగా వ్యవహరిస్తూ తెదేపా కేంద్రమంత్రి పి.అశోక్‌గజపతిరాజు మంత్రిగా బాగా పనిచేస్తున్నారని ఆయన నిర్వహిస్తున్న శాఖపట్ల ప్రశంసల జల్లులు కురిపించారు.దీంతో తెదేపా ఎంపీలు నివ్వెరపొయ్యారు.మోదీ ప్రసంగంలో ఆంధ్రాకు ఇచ్చిన బడ్జెట్,విభజన చట్టం గురించి ప్రస్తావించకుండా ముగించారు.ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తెదేపా ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ఫోన్ ద్వారా సూచనలిస్తూ ఉభయసభల ఎంపీలు అనుసరించాల్సిన విషయాలను చెబుతూ వచ్చారు.బుధవారం తెదేపా,వైసీపీ ఎంపీలతో ఏకంగా ప్లేకార్డులతో పెద్దఎత్తున నిరసనలు చెపట్టారు.

టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి యుద్ధం!

వచ్చే ఎన్నికల్లో తెలంగాణ అధికారంలోకి వచ్చేలా బిజెపిని బలోపేతం చేస్తున్నాం -దళితుని సిఎం చేస్తానని కెసిఆర్ మోసం చేశారు -ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తామని రాహుల్ లేఖ ఇస్తే బిల్లు పెడతాం - ఒయు జాక్ నేతలతోపాటు వందలాది మంది బిజెపిలో చేరిక: రాష్ట్ర అధ్యక్షుడు డా.కె. లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి ఇక నుంచి యుద్ధం చేస్తుందని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రకటించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉస్మానియా యూనివర్సిటీ జాక్ నాయకులు అంజిబాబు తదితరులకు పార్టీ కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. అంజిబాబుతోపాటు పెద్దఎత్తున అతని అనుచరులు పార్టీ సభ్యత్వం తీసుకొని పార్టీలో చేరారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దళితులకు ప్రాధాన్యతనిస్తూ..పేదలు అణగారినవర్గాల ప్రజల పట్ల అనుసరిస్తున్న తీరువల్లే అన్నివర్గాల వారు బిజెపిలో చేరుతున్నారనీ, వచ్చే ఎన్నికల్లో కుటుంబ పార్టీ, అవినీతిలో కూరుకుపోయిన టిఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ వస్తే మన బతుకులు బాగు పడతాయని గంపెడాశతో అన్నివర్గాల ప్రజల ఉద్యమంలో పాల్గొన్నారని, అనేక మంది తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలకు పాల్పడ్డ అమరులకు త్యాగాలే మిగిలాయని, తెలంగాణ ద్రోహులు మాత్రం భోగాలు అనుభవిస్తున్నారనీ లక్ష్మణ్ విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి పోరుబాట పట్టిందని, అందుకోసం వివిధ ప్రజా చైతన్య కార్యక్ర మాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. దళితులకు జరుగుతున్న అన్యాయాలపై ఎండగట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా దళిత ఆదాలత్‌లు, రైతు సమస్యలపై రైతుపోరు, నిరుద్యోగ సమస్యలపై నిరుద్యోగ సమరభేరీలు, అదేవిధంగా బిసిల సమస్యలపై బిసి సంగ్రామ సభలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. తెలంగాణకు మొట్టమొదటి ముఖ్యమంత్రి దళితుడే అని చెప్పిన కెసిఆర్ తానిచ్చిన మాట నిలబెట్టకోకుండా మొదటగా దళితులను వంచించారని ల క్ష్మణ్ మండిపడ్డారు. డిప్యూటీ సిఎం నుంచి రాజయ్యను తొలగించి దళితులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, ప్రతిఏటా 10 వేల ఎ కరాల భూమి పంపిణీ చేస్తామని ఊదరగొట్టిన కేసిఆర్ తీరా అధికారంలోకి వచ్చిన తరా ్వతనే అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చిన ఘనత బిజెపిదని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చర్యలు చేపట్టాలని ల క్ష్మణ్ డిమాండ్‌చేశారు. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ పెడితే తాము మద్దతు ఇస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ లేఖ ఇవ్వాలని, గతంలో బిసి వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ రాజ్యసభలో వ్యతిరేకించిన విషయం ఆయన గుర్తు చేశారు. కుటుంబ పాలన, అవినీతిలో కాంగ్రెస్, టిఆర్ఎస్‌లు రెండు పార్టీలు దొందుదొందేనని ల క్ష్మణ్ దుయ్యబట్టారు. టిఆర్ఎస్‌కు ప్రత్యా మ్నాయమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి దేశాన్ని లూటీ చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ అధికారంలోకి వచ్చేలా బిజెపిని బలోపేతం చేస్తున్నా మని..2019 ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జాక్ నేత అంజిబాబుతో పాటు భారీఎత్తున విద్యార్థులు, తుంగతుర్తి ప్రాంతం నుంచి వ చ్చిన వందలాది మంది యువత బిజెపిలో చేరారు. ఇంకా ఈకార్యక్రమంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, చింతా సాంబమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. కాసం వెంకటేశ్వర్లు, వై. గీత, రాష్ట్ర కార్యదర్శి శేరి నర్సింగారావు, పాపా రావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సత్యానా రా యణరెడ్డి, నల్గొండ జిల్లా అ్యక్షుడు నూకల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ లక్ష్మణ్

ఎసిబికి చిక్కిన విఆర్ఓ సహా ఇద్దరికి జైలు

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ దొరికిపోయిన విఆర్ఓతో పాటు అతని వద్ద సహాయకుడుగా వున్న ప్రైవేటు వ్యక్తికి ఎసిబి ప్రత్యేక కోర్టు జైలు శిక్ష విధించిన ఘటన ఇది. ఎసిబి చీఫ్ డాక్టర్ పూర్ణచంద్రరావు దీనికి సంబంధించిన వివరా లను బుధవారం మీడియాకు వెల్లడించారు. పూర్వపు నిజామాబాద్ జిల్లా కామారెడ్డిలోని మిర్జాపూర్‌కు చెందిన విఆర్ఓ కొమ్ము మురళితో పాటు అతని వ్యక్తిగత సహాయకుడు గుంటి శ్రీని వాస్‌లు ఈ కేసులో నిందితులు. మి ర్జాపూర్‌కు చెందిన వెన్నం రామకృష్ణ అనే రైతుకు చెందిన పొలం తాలూకు పత్రాలను ఇచ్చేందుకు మురళి ఐదు వేల రూపాయలు లంచం అడగగా దీనిపై బాధితుడు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. 2009 ఫిబ్రవరి 26వ తేదీన ఎసిబి అధికారులు పక్కా వ్యూహంతో వ్యవహరించారు. ఇందులో భాగంగా రైతు రామకృష్ణ నుం చి విఆర్ఓ మురళి 2100 రూపాయలు లంచం తీసుకుని తన సహాయకుడు శ్రీనివాస్‌కు ఇచ్చాడు. ఇదే సమయంలో ఎసిబి అధికారులు దాడిచేసి ఇద్దరిని అరెస్టు చేసి వీరి వద్ద నుంచి లంచం తాలూకు సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరిని అరెస్టు చేసి జైలుకు తరలించి, కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు.

ఈ కేసు ను విచారించిన కరీంనగర్‌లోని ఎసిబి కోర్టు న్యాయమూర్తి భాస్కరరావు విఆర్ఓ మురళికి రెండు వేరు వేరు సెక్షన్లలో రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు వేల రూపా యల జరిమానాను విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాలి వుంటుంది. కాగా విఆర్ ఓ సహాయకుడుగా వున్న శ్రీనివాస్‌కు ఆరు నెల ల కఠిన కారాగార శిక్షతో పాటు రెండున్నర వేల జరిమానాను విధిం చారు. జరిమానా చెల్లించని పక్షంలో మూడు నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాల్సి వుంటుంది.

కాగా విఆర్ఓ సహా యకుడుగా వున్న శ్రీనివాస్‌కు ఆరు నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రెండున్నరవేల జరి మానాను విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మూడు నెలల సాధారణ జైలు శిక్షను అను భవించాల్సి వుంటుంది.

పార్లమెంట్‌ను అవమానపర్చిన పిఎం: సిపిఐ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం తలుపులు మూసి ఆమోదించారని ప్రధాని మోదీ పేర్కొనడం పార్లమెంట్‌నే అవమాన పరచినట్లవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఒక ప్రకటనలో ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల గడుస్తున్నా విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా తెలుగు రాష్ట్రాల పట్ల క్షక్షపూరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఏపీకి ప్రత్యేక హోదా లేదని, తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని, హైకోర్టు విభజన జరగలేదని, ఉద్యోగుల విభజన దినదనగండంగా సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల విభజన ఎక్కడవేసిన గొంగళి అక్కడి లాగనే ఉందని వ్యాఖ్యానించారు. చివరి బడ్జెట్‌లో మొండి చెయ్యి చూపడం దుర్మార్గమని ఆయన అన్నారు.

టిఎస్ఆర్టీసీకి రవాణా కొత్త ప్రాజెక్టులు

అమలు విధానాలపై ఎండి రమణారావుతో బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రజా రవాణా వ్యవస్థలో అగ్రస్థానాన్ని ఏర్పర్చుకుంటున్న తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ప్రయాణీకుల సౌక ర్యార్థం నూతనంగా అమలు పరుస్తున్న విధానా లపై బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ (హైదరా బాద్) ప్రతినిధులు ఆసక్తి కనపరిచారు. రవాణా సదుపాయాల కల్పనపై సంస్థాగతంగా తీసుకుం టున్న కార్యాచరణ అమలు విధానాలను వారు ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. టిఎస్ఆర్టీసీ ఎండి. జివి. రమణారావుతో బ్రిటీష్ హైకమిషనర్ అండ్రిన్ ఫ్లెమింగ్ బుధవారం బస్‌భవన్‌లో భేటీ అయ్యారు. ఈసందర్భంగా సంస్థ చేపట్టిన నూతన ప్రాజెక్టుల అమలు తీరుతెన్నులను తెలుసుకోవడమేకాక ప్రజా రవాణా సదుపా యాలపై కూడా చర్చించారు. ఎలక్ట్రిక్ బస్సులు స్మార్ట్ కార్డ్ జారీ ప్రక్రియలతో పాటు విద్యుత్ ఆదా కోసం ఎల్ఇడి బల్బులు, సోలార్ ప్రాజెక్టు వంటివాటిపై ప్రత్యేకంగా ఎండిని అడిగి తెలుసు కున్నారు. ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు తొలి విడతగా హైదరాబాద్ నుంచి వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, గోదావరిఖని ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న వజ్ర ఎసి బస్సుల నిర్వహణపై కూడా ఈభేటీలో ప్రస్తావనక రాగా బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ ఆసక్తి కనపరుస్తూ ఎండిని ప్రశంసించారు. తెలంగాణ ఆర్టీసీకి తనవంతు సహకారం తప్పకుండా ఉంటుందని చెబుతూ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చేదిశలో సరికొత్త విధానాలను అమలులోకి తీసుకరావడం ఎంతైనా అభినందనీయమని అండ్రిన్ ఫ్లెమింగ్ కొనియా డారు. ఈభేటీలో డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్, హెడ్ ఆఫ్ ట్రేడ్, ఇన్‌వెస్ట్‌మెంట్ అభిలాష్ పుజాకరా, ప్రవళిక ఇనాల కూడా పాల్గొని టిఎస్ఆర్టీసి చేపడుతున్న కొత్త పథకాలపై సంస్థ అధికారులకు తమవంత సహకారం అందస్తామని చెప్పారు.



రుణాలలో రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

బ్యాంకర్ల కమిటీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ కార్యదర్శి సి.పార్థసారథి

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: పంట రుణాలతోపాటు, టర్మ్ రుణాలను ఇవ్వడంలో బ్యాంకులు రైతాంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి సి పార్థసారథి సూచించారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రతినిధులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టర్మ్ రుణాల వల్ల రైతుల స్థాయిలో ఆస్తుల సృష్టి జరుగుతుందన్నారు. పెట్టుబడి రుణాలకు రైతుల్లో డిమాండ్ ఉందని చెప్పారు. 2017-18 సంవత్సరంలో టర్మ్ రుణాల విషయంలో లక్ష్య సాధన తక్కువగా ఉందన్నారు. మిగిలిన కాలంలో లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు ఎన్ఎస్ఎస్ఓ సర్వే ప్రకారం సాగుదారులకు, సాగుయేతరులకు సగటున ఆస్తుల విలువ దేశ స్థాయిలో 28.7 లక్షలు ఉండగా, రాష్ట్ర స్థాయిలో 13.69 లక్షలుగా ఉందని తెలిపారు. నాబార్డ్ సూచనల మేరకు టర్మ్ లోన్ లక్ష్యాలు సాధించేందుకు చాలా అవకాశం ఉందని చెప్పారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో టర్మ్ లోను లక్ష్యాలను సాధించేందుకు ఉన్న అవకాశాలను గుర్తించి ప్రణాళికలను వేసుకోవాలని వెల్లడిం చారు. జిల్లా స్థాయిలో వీలైనంత త్వరలో బ్యాంకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. యాంత్రీకరణలో భాగంగా 50 శాతం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్న ట్లు పేర్కొన్నారు. ఉద్యాన శాఖలో పాలీ హౌస్ లు, పాల ఉత్పత్తి, గొర్రెల పెంపకం, అపరాల మిల్లుల ఏర్పాటుకురుణాలు ఇవ్వవచ్చన్నారు. అలాగే రాష్ట్రంలో పట్టు పెంపకం 8 వేల ఎకరాలకు పెరిగిందని, ఈ పెంపకం పై ఏడాదికి 3 లక్షల రూపాయల వరకూ ఆదాయం వస్తోం దన్నారు. శీతల గిడ్డంగులు, చేపల చెరువులు, కస్టం హైరింగ్ సెంటర్లకు రుణాలు ఇవ్వవచ్చని సూచించారు. బ్యాంకర్లు, రైతులకు బ్రాంచి స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను గూర్చి తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిండికేట్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంకు, కెనారా బ్యాంకు, టిఎస్‌కాప్, ఎస్‌బిఐ,ఆంధ్రా, విజయ,నాబార్డ్, ఆక్సిస్, ఐఓబి, ఇండియన్ బ్యాంకు, ఐసిఐసిఐ, ఐడిబి తదితర వాటి ప్రతి నిధులు పాల్గొన్నారు.

గ్రామాలకు డెవలప్‌మెంట్ చార్జీల చెక్కులు ఇచ్చిన హెచ్ఎండిఎ కమిషనర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఔటర్ రింగు రోడ్డు చుట్టు పక్కల కిలోమీటరు పరిధిలోని గ్రోత్ కారిడార్‌లో చేపట్టిన భవన నిర్మాణాల విషయంలో హెచ్ఎండిఎ వసూలు చేసిన డెవలప్‌మెంట్ డిఫర్ మెంట్ చార్జీల మొత్తాలకు సంబంధించిన చెక్కులను సంబంధిత గ్రామ పంచాయితీల సర్పంచ్‌లకు కమిషనర్ టి.చిరంజీవులు అందించారు. మే-2017 నుంచి జనవరి-2018 వరకు పలు గ్రామపంచాయితీలకు మొత్తం రూ.1,52,81,894లకు సంబంధించిన నిధులు జారీ చేశారు. తార్నాకాలోని హెచ్ఎండిఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో కమిషనర్ 13 గ్రామపంచాయితీలకు సంబంధించి చెక్కులను అందించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓఆర్ఆర్‌కు కిలోమీటర్ పరిధిలోని గ్రోత్ కారిడార్ పరిధిలో ఉన్న గ్రామపంచాయితీల్లో నిర్మించిన భవనాలకు గ్రామ పంచాయితీలు వసూలు చేయాల్సి న నిధులను తాము వసూలు చేస్తున్నామని, ఆ నిధులను పంచాయితీలకు బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులతో గ్రామ పంచాయితీల్లో అభివృద్ధి పనులు చేపట్టి, మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో గొడవెల్లి సర్పంచ్ సునీత, మునీరాబాద్ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, మాని చెరువు సర్పంచ్ శ్రీనివాసరావు, కొంగర కలాన్ సర్పంచ్ మహేందర్‌రెడ్డిలు ఉన్నారు. గొడవెల్లి గ్రామానికి రూ.32,92,331, బొంగుళూరు గ్రామానికి రూ.25,74,073, మునీరాబాద్‌కు రూ.8,85,678, సుల్తాన్‌పూర్ గ్రామానికి రూ. 18,92,690, కండ్లకోయ గ్రామానికి రూ.16,54,323, రావిర్యాలకు రూ.15,94,387, మునీరాబాద్‌కు రూ.8,85,679, కొంగరకలాన్‌కు రూ.8,48,248, రేవలు గ్రామానికి రూ.7,98,046, పెద్ద అంబర్‌పేట కలాన్‌కు రూ.5,42,490, నార్సింగ్‌కు రూ.3,74,353, పుప్పాలగూడకు రూ.3,53,084, మంగలపల్లి రూ.3,12,861,, కోకాపేటకు రూ.1,59,029 నిధులకు సంబంధించిన చెక్కులను అందించారు.

ప్రపంచ ఐటి కాంగ్రెస్‌పై మంత్రి కెటిఆర్ సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రపంచ ఐటి కాంగ్రెస్ ఏర్పాట్లపై మంత్రి కెటిఆర్ సమీక్షా సమా వేశం నిర్వహించారు. బుధ వారం క్యాంపు కార్యాల యంలో నాస్కాం అధ్య క్షుడు ఆర్.చంద్రశేఖర్, సైనెట్ ఫౌండర్, ఎగ్జిక్యూ ఈవ్ చైర్మన్ బివిఆర్ మోహన్‌రెడ్డి, టెక్ మహీంద్ర సిఈఓ, ఎండి సిపి గౌర్‌నానితో కలిసి సమావేశంలో నిర్వహించారు.

14 నుంచి మైనింగ్-2018 పేరుతో ప్రత్యేక సదస్సు

విదేశాల నుంచి మైనింగ్ కంపెనీలు

తెలంగాణలో అవకాశాలు, మైనింగ్ అనుబంధ రంగాల్లో పెట్టుబడులపై సమావేశంలో చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరం మరో ప్రముఖ సదస్సుకు వేదిక కాబోతుంది. మైనింగ్ టుడే కార్యక్రమాన్ని నగరంలో జరగనుంది. ఈ అంతర్జాతీయ సదస్సు, ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని తెలం గాణ ప్రభుత్వం మద్దతులో మైనింగ్ ఇంజనీర్స్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా, ఫిక్కీతో కలిసి నిర్వహిస్తున్నారు. టెకా ్నలజీ, ఎక్విప్‌మెంట్, మెషనరీ, పాలసీ, ఓవర్ సీస్ థీమ్‌తో ఈ సమావేశం జరగనుంది. హైటెక్స్‌లో ఈ నెల 14వ తేది నుంచి 17వ తేది వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. దేశ ఆర్థిక ప్రగతిని బలోపేతం చేసేందుకు మైనింగ్ ఒక కీలకమైన అంశమన్నారు. విద్యుత్, సిమెంట్, ఎరోస్పేస్, డిఫెన్స్ అయిల్, గ్యాస్ వంటి రంగాలను ప్రభావితం చేసే పలు అంవాలను ఈ సదస్సులో చర్చించనున్నారు. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ఖనిజాల అన్వేషణలో వస్తున్న మార్పులు, సాంకేతిక పరిజ్ఞాన మార్పులపైన ప్రధానంగా ఈ సమావేశంలో చర్చ జరగనుంది. మైనింగ్ సాంకేతిక పరిజ్ఞానం అంశంలో గనుల గుర్తింపులో రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ వినియోగం, గనులకు రేటింగ్ ఇవ్వడం, గనుల పర్యవేక్షణ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలపై వివిధ దేశాల నుంచి వచ్చే నిపుణుల చర్చిస్తారు. దీంతో పాటు మైనింగ్ పాలసీలు, వాతావరణం, మైనింగ్ రంగంలోని అవకాశాలు, సాంకేతిక పరిజా ్ననం బదిలీ వంటి అంశాపైన ఈ సదస్సులో చర్చించడంతో పాటు ఆయా అంశాలకు సంబంధించిన నూతన ప్రాడక్టుల ఆవిష్కరణ జరపునున్నారు. ముఖ్యంగా ఇసుకు ప్రొక్యూ రమెంట్ విధానాల అధ్యయనంలో భాగంగా బీచ్ సాండ్, రివర్‌సాండ్స్, క్రష్ట స్టోన్ సాండ్ వంటి అంశాలను ప్రత్యేకంగా చర్చిస్తారు. మైనింగ్ రంగంలోని పెట్టుబడులు అవకాశాలు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని అవకాశాలు, మైనింగ్ అనుబంధం రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపైన ఈ సమావేశంలో ఒక చర్చా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సమావేశాలకు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఆసియా, ఆఫ్రికాలోని దేశ విదేశాల నుంచి ప్రతిని ధుల హాజరవుతాయి. ఈ ప్రతినిధుల చర్చల్లో పాల్గొనడం తోపాటు, ఆయా దేశాలకు చెందిన మైనింగ్ అనుబంధ కంపెనీలు వారి వారి ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. ఈ మైనింగ్ టుడే కార్యక్రమ ప్రారంభోత్సవానికి రాష్ట్ర గవర్నర్ నరసింహన్, కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌లు హాజరవుతారు. ఈమేరకు మంత్రి కెటిఆర్ గవర్నర్‌ను కలిసి ఆహ్వానం అందజేశారు.

తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన మోడీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసారని తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొణగాల మహేష్ విమర్శించారు. ప్రధాన ప్రసంగం విన్న ఏ బిజెపి నేత కూడా వారి పార్టీలో కొనసాగాలేరని, ఆత్మ గౌరవం ఉన్న నాయకులందరూ, ఆత్మ గౌరవం ఉన్న నాయకులు ఆ పార్టీని వీడతారన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోడి దెబ్బకు తెలంగాణలో బిజెపికి ఉన్న దింపుడ కల్లె ఆశలు కరిగిపో యాయన్నారు. ఇక బిజెపిలోతెలంగాణ ద్రోహులు మాత్రమే మిగులు తారన్నారు. తెలంగాణాపై బిజెపి నిజస్వరూపం నేటితో బయట పడిందని, తెలంగాణపై మోడి విషం కక్కారని మండి పడ్డారు.

[FROM IV]
(Sub-Rule 2(A) of Rule 5)
SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBT RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993.
BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-2, AT 1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
O.A.No.3961 of 2017
Between:
SYNDICATE BANK, Malkajgiri Branch, ...Applicant
And
Sri. N. Surender Reddy and another ......Defendants
Whereas O.A No. 3961 of 2017 was listed before Hon'ble Presiding Officer on 27-12-2017.
Whereas, this Hon'ble Tribunal is pleased to issued summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 46,51,745.59ps (application along with copies of documents etc., annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of Sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and Deposit such sale proceeds in the account maintained with the bank of financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Honourable DRT-II on 09-03-2018 at 10.30 A.M failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 5th day of February 2018.
By order of the Tribunal
Registrar,
Debts Recovery Tribunal-2, Hyderabad.
To
DEFENDANTS
Sri A. Radha Krishna Reddy S/o. late A. Ram Reddy, aged about 50 years, Occ: Business, R/o. Plot No.13/4, J.J.Nagar, Near Medha Hospital, Neredmet X Road, Sainikpuri Post, Malkajgiri, Hyderabad-500094.
Also Office at:
Prop of M/s. Sree Hanuman Tours & Travels, Shop No.621, Sharada Plaza, Near Radhika Theatre, Opp: R.S. Brothers, AS Rao Nagar, ECIL, Hyderabad-500062.

వార్త

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.


-జియోర్డ్ ఎలైట్

మళ్లీ శీతకన్నే

పెట్టడం పెద్దల నాటి నుంచి లేదు. పుచ్చుకోవడం మాత్రం పూర్వం నుండి వస్తున్నదన్నట్లుగా ఉంది కేంద్ర పెద్దలు రైల్వే కేటాయింపు విషయంలో తెలుగు రాష్ట్రాల పట్ల వ్యవహారిస్తున్న తీరు. ఆదాయంలో అగ్రస్థానంలో ఉన్న దక్షిణ మధ్య రైల్వేకి నిధుల కేటాయింపులో ఎప్పుడూ సవతి తల్లి ప్రేమే కురిపిస్తున్నారు. ఈసారి గత ఏడాది కంటే కొద్దిగా పెంచినట్లు కన్పించినా పెరిగిన అవసరాలు, పెండింగ్‌లోఉన్న పనులు అవి ఏమాత్రం సరిపోవని విమర్శలు వినిపిస్తున్నాయి. బడ్జెట్‌లో రైల్వేకు తొలిసారిగా లక్ష కోట్ల నుంచి లక్షానలభైఆరువేల ఐదువందల కోట్ల రూపాయలనిధులను కేటాయించడం అందులో తెలంగాణకు పదినిమిదివందల పదమూడు కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు మూడు వేల ఆరువందల డెబ్బైకోట్లు కేటాయించారు. ఫిబ్రవరి ఒకటిన లోక్‌సభలో 2018-19బడ్జెట్ ప్రవేశపెట్టగా మంగళవారం రైల్వేబడ్జెట్‌కు సంబంధించిన వివరాలు (పింక్ బుక్) విడుదల చేశారు. ఈసారి భద్రతానుపాయాలకు ప్రాముఖ్యత ఇచ్చినట్లు ఆయా రంగాలకు ప్రత్యేక నిధులు కూడా కేటాయించినట్లు దక్షిణమధ్యరైల్వే అధికారులు వెల్లడించారు. అయితే ఈసారి నిర్మాణంలో ఉన్న రైల్వే ప్రాజెక్టుల పనులు వేగవంతం చేసేందుకు బడ్జెట్‌లో కొన్ని కేటాయింపులు చేశారు. కానీ కొత్త రైలు మార్గాలను ఏవీ మంజూరు చేయలేదు. అంతేకాదు కీలకమార్గాల్లో కొత్త లైన్ ఒకటి రాలేదని చెప్పొచ్చు. కొత్త ప్రాజెక్టు మంజూరు చేయాలని నిర్ణయం ఉందని అవి ఎప్పుడైనా ప్రకటించవచ్చునని కేంద్ర పెద్దలు చెప్పుకుంటున్నారు. ఏదిఏమైనా ఈసారి కూడా దక్షిణమధ్యరైల్వేకు ఆశలోని నిధులలో అవసరాలు తీరేది కష్టమనంటున్నారు.ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుంచి అత్యంత వేగంగా సికింద్రాబాద్‌స్టేషన్‌కు చేరుకున్న ఎక్స్‌ప్రెస్‌లు, సూపర్ ఎక్స్‌ప్రెస్‌లు అన్నీ గంటల తరబడి ఔటర్ సిగ్నల్ వద్ద నిలిపివేసే కార్యక్రమం కొనసాగుతూనే ఉన్నది. దీంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కొత్త ప్లాట్‌ఫారం నిర్మించాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నా ఇప్పటికి అది గతి లేకుండాపోయింది. ఇక ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా రైళ్లు నడపలేకపోతున్నారు. డిమాండ్‌ను తట్టుకునే స్థాయి రైల్వేలైన్‌లు లేకపోవడంవల్లే ఈ పరిస్థితి ఏర్పడుతున్నదని ఒకవక్క అధికారవర్గాలు ఎప్పటి నుంచో వివరిస్తున్నాయి. రెండు, మూడు లైన్ల నిర్మాణం కీలక మార్గాల్లో కొత్త లైన్లకు నిధులు ఇస్తే కొంతవరకైనా ఈ సమస్యకు పరిష్కారం దొరికేది. దక్షిణమధ్యరైల్వే పరిధిలో దాదాపు రెండువేల ఆరువందల ఇరవైమూడు కిలోమీటర్ల మేర కొత్త లైన్లకు సంబంధించిన ఇరవైరెండు ప్రాజెక్టులపనులు వివిధ దశల్లోఉన్నాయి. మొత్తం ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు ఇరవై కోట్లు కాగా ఇప్పటి వరకు కేవలం మూడువేల కోట్లరూపాయలు మాత్రమే వెచ్చించారు.

ఈ బడ్జెట్‌లో కేవలం పదిహేడువందలయాభైఏడు కోట్లు కేటాయించగా అందులో తెలంగాణాకు ఆరువందల డెబ్బై ఐదుకోట్లు మాత్రమే. ఈ ప్రాజెక్టులు పూర్తికావడానికి మరో దశాబ్దానికి పైగా కాలం పడుతుంది. అన్ని జోన్ల కంటే ఆదాయ ఆర్జనలో ముందున్న దక్షిణమధ్యరైల్వే అభివృద్ధిలో మాత్రం బాగా వెనుకబడిపోతున్నది. ఈ ప్రభుత్వం ఆ ప్రభుత్వం అని కాదు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా దక్షిణమధ్యరైల్వేపట్ల శీతకన్ను వేస్తున్నారనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నాయి. విద్యుదీకరణ, ఆధునీకరణ, డబ్లింగ్ పనులు,కొత్త లైన్లు,బోగీల కేటాయింపు తదితర సమస్యలతో సుదీర్ఘకాలంగా దక్షిణమధ్యరైల్వే కొట్టుమిట్టాడుతున్నది. బడ్జెట్‌లో ప్రకటించిన ప్రతిపాదనలు ప్రాజెక్టులలో కూడా చాలావరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి.బీహార్,తమిళనాడు, పశ్చిమబెంగాల్, తదితర రాష్ట్రాల్లో ప్రతి వెయ్యి చదరపు కిలోమీటర్లకు ముప్పై ఎనిమిది కిలోమీటర్లకుపైగా రైల్వే లైను ఉంటే తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఇరవైకిలోమీటర్లకు మించడం లేదు. దక్షిణమధ్యరైల్వే పరిధిలో రోజూ దాదాపురెండువందల ఎక్స్‌ప్రెస్‌లు, మరో రెండువందలకుపైగా పాసింజర్ రైళ్లు ప్రయాణికుల రైళ్లు నడుస్తున్నాయి. దీనికితోడు అవసరాలను బట్టి గూడ్స్‌రైళ్లు కూడా పెద్దఎత్తునే నడుపుతున్నారు. రోజూ దాదాపు నాలుగు లక్షల టన్నుల సరుకు వరకు రవాణా జరుగుతున్నది. నడుస్తున్న రైళ్లు ప్రయాణికుల అవసరాలను ఏమాత్రం తీర్చలేకపోతున్నాయి. రోజూ మరో ఐదారులక్షల మంది రైళ్లో ప్రయాణానికి సిద్ధంగా ఉన్నా అవకాశం లేక మరో మార్గాన్ని ఎన్నుకుంటున్నారు. ప్రయాణీకుల ద్వారా కాని, సరుకు రవాణాలో ముందుండి లాభాలార్జనలో కూడా ఆదాయం ఏడాదికేడాదికి పెరుగుతున్నది. భారతరైల్వేల మొత్తం ఆదాయంలో దాదాపు పదిశాతం దక్షిణమధ్యరైల్వే నుండే వస్తున్నది. భారత రైల్వేలకు ఇంత పెద్దఎత్తున ఆదాయాన్ని సమకూరుస్తున్నా బడ్జెట్‌కేటాయింపుల్లో మాత్రం అన్యాయమే జరుగుతున్నది. దేశంలో ఉన్నమొత్తం జోన్‌లలో అధికశాతం జోన్‌లు నష్టాల్లోనే నడుస్తున్నాయి. జోన్‌లకు వస్తున్న ఆదాయాన్నిబట్టి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిధులు కేటాయింపులు ఒక నిర్దిష్టమైన విధానం లేకపోవడం ఈ పరిస్థితి దారితీస్తున్నది. నష్టాల్లో ఉన్న జోన్‌లకు కేటాయింపులలోఎక్కువగా ఉంటున్నాయి. లాభాలు తెచ్చిపెట్టే జోన్‌లకు తక్కువైపోతున్నాయి. ఇందుకు పశ్చిమబెంగాల్‌ను ఉదాహరించవచ్చు. బడ్జెట్‌లు వాడితే బల్లి అన్నట్లు రాజకీయ బలం ఉన్న నేతలు నిధులు, సౌకర్యాలు తరలించుకు పోతున్నారనేందుకు గత పదేళ్లుగా ఈశాఖలో జరిగిన కేటాయింపులను పరిశీలిస్తే అర్థమవుతుంది.ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల పాలకులు, నేతలు నడుం కట్టాల్సిన తరుణమిది.

జీరో అవర్ అనేది సభ్యుల హక్కు. ఆ సమయంలో ఎంపీలు తమ రాష్ట్రాల్లోని సమస్యలను ప్రస్తావించేందుకు అవకాశమివ్వాలి.



- గులాంనబీ ఆజాద్

ప్రతిపక్షనేత

న్యాయస్థానాలపై భారాన్ని తగ్గించడమొక్కటే మధ్యవర్తిత్వం వెనుక కారణం కాదు. న్యాయాన్ని అందించడమే మధ్యవర్తిత్వం లక్ష్యం.



- జస్టిస్ ఎ.కె.సిక్రి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజావాక్కు

చెరువులను సంరక్షించండి

పంట భూములకు జీవం పోయడంతోపాటు, భూగర్భ జలాలను కాపాడటంలో చెరువులు కీలకపాత్ర పోషించేవి. రెండు మూడేళ్ల వర్షాభావ పరిస్థితులను తట్టుకుని పంటలను కాపాడుతుండేవి. ప్రభుత్వంకూడా చెరువులలో పూడిక తీత, నీరు-చెట్టు వంటి పథకాలతో నీటి నిల్వల పెంపునకు విశేష కృషి సల్పుతుంది. అయితే సాగునీటి చెరువుల ఆక్రమణ జోరుగా సాగుతుంది.గ్రామాల్లో చెరువులను ఆక్రమించి గృహాలు, వాణిజ్య సముదాయాలు, మట్టితో పూడ్చి కబ్జాలు చేయడం, చెరువు అంతర్భాగంలో పంటు పండించడం వంటి అమానవీయ పరిస్థితులు జోరందుకోవడంతో చెరువుల విస్తీర్ణం నానాటికీ కుచించుకుపోతుంది. చెరువులను కాపడవలసిన జలవనరులను, పంచాయితీ రాజ్, రెవెన్యూ వంటి శాఖలు తమకేమిపట్టనట్టు వ్యవహరిస్తుండడంతో అక్రమార్కుల దందాకు అడ్డు అదుపులేకుండాపోతుంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం, తూ.గోజిల్లా

ఉచిత పథకాలు ఎందుకు?

ఎన్నికలు వస్తేచాలు మనదేశంలో రాష్ట్రాలలో రాజకీయపార్టీలు అనేక ఉచిత థకాలను తాయిలాలను ప్రకటించడం ఆనవాయితీగామారింది.ప్రజల్లో లేనిపోనిభ్రమలు కల్పించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం సబబుకాదు. లోక్‌సభతోపాటు పలు రాష్ట్రాల అసెంబ్లీలకు త్వరలో ఎన్నికలు జరుగుతున్నందున ఉచిత పథకాలను ప్రకటించడాన్ని నిషేధించాలి. అలాగే రహదారుల పక్కన భవనాలపైన భారీ ఫ్లెక్సీలను పెట్టడాన్ని వారిపై చర్యలు తీసుకోవాలి. రాత్రివేళ సమయం ముగిసిన తర్వాత బహిరంగ సభలు నిర్వహించకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఖజానాను జనాకర్షక పథకాలకు ఖర్చు చేస్తామంటున్న వారిని, ఆచరణ సాధ్యంకాని పథకాలను ప్రకటించేవారిని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలి.

-వులాపు బాలకేశవులు, గిద్దలూరు,ప్రకాశంజిల్లా

స్మార్ట్‌ఫోన్ల మాయలో బాల్యం బలి

తల్లిదండ్రులు,పిల్లలను లేత వయసు నుండే స్మార్ట్‌ఫోనులకు బానిసలను చేస్తున్నారు. సోషల్ మీడియా మాయలో నుండి బయటకు రాలేకపోతున్నారు. తల్లిదండ్రులు, పెద్దలు ఓపిక తెచ్చుకొని, ఆటపాటలు, నీతికథలతో కాలక్షేపం చేయండి. పిల్లలను నీతి, విజ్ఞాన పుస్తకాల పఠనానికి బానిసలను చేయండి.

-సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

ప్రయాణికులను పట్టించుకోండి

హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల వెతలు అన్నీఇన్నీకావు. ఆర్టీసీ నిర్వాకం వల్లే ఈ దుస్థితి తలెత్తుతోంది. సిటీ బస్సులను డ్రైవర్లు ఆపడం లేదు. కండక్టర్లూ చొరవ తీసుకోరు. ఎక్కడ చేయి ఎత్తినా బస్సు ఆపుతామని ఆర్టీసీ వారు ప్రచారం చేస్తున్నారు.అదంతా వట్టి బూటకం. ఆపవలసిన స్టేజీలలోనే బస్సులు ఆపడం లేదు. బస్సులు ఖాళీగా ఉన్నా స్టేజీలలో సరిగా ఆపడం లేదు. ఇంతకు మించిన దారుణం ఏముంటుంది.

-జి.అశోక్ గోదూర్, జగిత్యాలజిల్లా

మనిషికి మానవత్వం అనేది ఉందా?

ఒక అమ్మాయి ట్రైన్‌లో ప్రయాణిస్తుంటే తోటి ప్రయాణికుడు అర్థరాత్రి సమయంలో ఆమెపట్ల అనుచితంగా ప్రవర్తిస్తే, ఆ అమ్మాయి రంకెలు వేసి తోటి ప్రయాణీకుల్ని మేల్కొలిపితే జరిగిందేమిటి? విషయాన్ని తెలుసుకున్న ఏ ఒక్క ప్రయాణికుడు ఆ అమ్మాయికి అండగా నిలవకుండా, ఆ దుస్సంఘటన పట్ల స్పందించకుండా చచ్చుబడిపోయి ప్రేక్షకుల్లా మౌనం వహించడాన్ని ఏమనాలి? ఒక అమ్మాయికి సహాయపడని వారు సమాజానికి ఏలా ఉపయోగపడతారు.

-బి.ఎస్.సత్యనారాయణ, హైదరాబాద్

మేడారంలో స్వచ్ఛభారత్ ఎక్కడ

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారంకి సుమారు కోటి ముప్పైలక్షలకు పైగా భక్తులు తరలివచ్చి తల్లులను దర్శించుకున్నట్లు ప్రభుత్వ అంచనా. రాబోయే మేడారం జాతరకు ముఖ్యమంత్రి రూ. 200 కోట్లతో శాశ్వత నిర్మాణాలుచేపట్టాలని ప్రకటించడం అభినందనీయం.ప్రస్తుతం పారిశుద్ధ్య సమస్య ఇబ్బందికరంగా మారింది.జాతర ముగింపు తర్వాత దుర్వాసనలతో పరిసరప్రాంతాలవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వీలైనంత త్వరగా చెత్తచెదారాన్ని తొలగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్ జిల్లా

భక్తి సినిమాలు

శివరాత్రి సందర్భంగా ఎందరో శివభక్తులు ఆరోజు రాత్రంతా జాగరణ ఉంటారు. అయితే ఈ జాగరణను సొమ్ము చేసుకోవడానికి అన్ని సినిమా థియేటర్లలోనూ రాత్రంతా సినిమాలు ప్రదర్శించడం పరిపాటి. అయితే ఈ సినిమాలు పెద్ద హీరోల మాస్ కమర్షియల్ చిత్రాలు కావడం గమనార్హం. రాత్రంతా శివనామ స్మరణతో జాగరణ చేయడం ఎంతో మంచిది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

అరవైనాలుగు శాతం ఔషధాల అక్రమ అమ్మకం

భారతదేశంలో బహుళజాతీయ సంస్థలు యాంటి బయోటిక్స్‌ను అక్రమంగా ఉత్పత్తి చేయడమేకాక విక్రయిస్తున్నారు.ఫలితంగా రోగకారక సూక్ష్మ క్రిములను నిరోధించే శక్తి రానురాను క్షీణిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ సమస్యను నివారించడంలో మాంద్యం ఏర్పడుతోంది. లండన్ క్వీన్ మెరీ యూనివర్శిటీ న్యూకేసిల్ యూనివర్శిటీ పరిశోధకులు భారత్ మార్కెట్ మిలియన్ల కొద్ది యాంటిబయోటిక్స్ క్రమబద్ధీకరణ కావడం లేదని పేర్కొన్నారు. వివిధ రకాల నిర్ణీత మోతాదుతో కూడిన యాంటి బయోటిక్స్ (బ్యాక్టీరియాను నాశనం చేసే మందులు) 2007-2012 మధ్యకాలంలో అమ్ముడు పోయాయని, వీటిని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోలు ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఒ) ఆమోదించలేదని, అయినా విక్రయాలు సరఫరాలు యధాతథంగా అక్రమంగా సాగుతున్నాయని పరిశోధకులు వివరించారు. అటువంటి మందులు రెండుమూడు ఔషధాలతో కూడిన మాత్రలు నాలుగు శాతం మాత్రమే అమెరికా లేదా బ్రిటన్‌లో ఆమోదం పొందాయని చెప్పారు. ఈ యాంటి బయోటిక్స్ వినియోగం భారత దేశంలో అత్యధికంగా ఉంటోంది. ఆమోదం లేని ఇలాంటి ఔషధాలు వ్యాధి కారక బ్యాక్టీరియాను నిరోధించలేనివిగా ఉంటున్నాయని చెప్పారు. ఇటువంటి నిర్ణీత మోతాదు సమ్మేళన ఔషధాలు దాదాపు 3,300 కంపెనీల బ్రాండ్ పేర్లతో అమ్ముడుపోయాయి. సుమారు 500 ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిదారులు వీటిని తయారుచేశాయి.ఈ కంపెనీల్లో 12 బహుళ జాతీయ కంపెనీలు. అస్ట్రాజెనికా, బాక్స్‌టర్, బేయర్,ఎలివిల్లీ, గ్లాక్సోస్మిత్‌క్లినె, మెర్క్/ఎమ్ఎస్‌డి, నొవార్టిస్, ఫిపర్,శానోఫీ, ఎవెంటిస్, వెయిత్, తదితర ఔషధాల 45 శాతం 148 కంపెనీల పేరుతో 188 ఔషధాలుగా మార్కెట్లోకి వస్తున్నాయి. వీటిలో 62 శాతం సిసిఎస్‌సిఒ ఆమోదం పొందాయి. వీటిలో 8 శాతం మాత్రమే అమెరికా లేదా బ్రిటన్‌లో ఆమోదం పొందాయి. అలాగే వీటిలో 38శాతం ఎఫ్‌డిసి (నిర్ణీత మోతాదు ఔషధ సమ్మేళనాలు) ఔషధాలు బహుళజాతీయ కంపెనీలు తయారు చేశాయి. వీటికి సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోలు ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఒ) అనుమతి లేదు. 90 శాతం ఎబాట్ కంపెనీ నుంచి ఉత్పత్తి అయ్యాయని పరిశోధకులు వెల్లడించారు. 2011-12లో మొత్తం ఔషధాల అమ్మకంలో మూడోవంతు ఎఫ్‌డిసి ఔషధాలు భారత్‌లో అమ్ముడుపోయాయి.అంటే 34.5శాతం అనుమతి పొందని ఎఫ్‌డిసి ఔషధాలే అమ్ముడయ్యాయి. బ్రిటన్‌తో పోల్చుకుంటే అక్కడ ఐదు శాతం ఎఫ్‌డిసిలే కాగా 95 శాతం ఒకే ఫార్ములాతో కూడిన ఔషధాలు.

దేశం మొత్తం మీద నాసిరకం మందుల జోరు విచ్చలవిడిగా సాగుతోంది. ప్రాణాధారమైన ఔషధాలే నకిలీవి, నాసిరకంఅయితే ఆరోగ్యానికి, ప్రాణాలకు భద్రత ఎక్కడ అన్న ప్రశ్న ఎదురవుతోంది.

కె.అమర్

ఈ నాసిరకం మందుల కారణంగానే ఎన్నో జీవితాలు చిన్నాభిన్నమౌతున్నాయి. ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. నాసిరకం మందులు ఏవోసామాన్య ప్రజానీకానికి ఎలా తెలుస్తుంది? దీన్ని అరికట్టే వ్యవస్థ ఎక్కడ ఉంది? అరికట్టడానికి ప్రయత్నించి ఎన్ని కేసులను పట్టుకున్నారు? ఇవన్నీ శేష ప్రశ్నలే. ప్రభుత్వం ఈ తీవ్ర సమస్యను సరిగ్గా గణన లోకి తీసుకోవడం లేదు. ఏవో మొక్కుబడి దాడులు చేసి కొందరిపై కేసులు బనాయించి చేతులు దులుపుకొంటోంది. సర్వేలు నిర్వహిస్తున్నారు. వాస్తవాలను గ్రహిస్తున్నారు. అయినా దీనికి బాధ్యులైన వారిపై సరైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. దేశంలోని 654 జిల్లాల నుంచి 47954 మందుల నమూనాలను సేకరించారు. షాపుల్లో విక్రయించే మందుల కన్నా ప్రభుత్వ వ్యవస్థాపరంగా సరఫరా చేసే మందుల్లోనే అత్యధిక శాతం నకిలీవి, నాసిరకానివి బయటపడ్డా యంటే ఏమనుకోవాలి. దీని వెనుకవ్యవస్థలోని లొసుగులు, లోపాలు, అవినీతి, అక్రమాలు చాలా చోటు చేసుకున్నాయని స్పష్టమవు తోంది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయోలాజి కల్స్ (ఎన్ఐబి) అనే స్వతంత్ర సంస్థతోపాటు ఆరోగ్యశాఖ నిర్వహించిన సర్వేల్లో షాపు ల్లో మూడు శాతం మందులు నాసిరకానివి, నకిలీవని ప్రభుత్వ వ్యవస్థలోని 10.2 శాతం నాసిరకానివి, 0.059 శాతం నకిలీవని తేలింది. తెలంగాణ, మేఘాలయ,మిజోరం అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాల్లో ఇది ప్రభుత్వ సరఫరా వ్యవస్థ లేదా చిల్లర మందుల దుకాణాలా అన్న తేడా లేకుండా చెలామణి అవుతున్నాయి. ఇక్కడ 11.39 నుంచి 17.39 శాతం వరకు నాణ్యత లేని, నకిలీ మందులే కన్పిస్తున్నాయి. చండీగఢ్, ఢిల్లీ,ఒడిశా, తమిళనాడు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో 0-7.93 శాతం వరకు ఉంటున్నాయని ఆరోగ్యశాఖ నిర్వహించిన సర్వేలో వెల్లడయింది. స్వతంత్ర సంస్థ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయోలా జికల్స్ (ఎన్ఐబి) ఈ సర్వే నిర్వహించింది.

చిల్లర మందుల దుకాణాల్లో మూడుశాతం మందులు నాసివి కాగా నకిలీ మందులు 0.023శాతం ఉంటున్నాయి. ప్రభుత్వ వ్యవస్థలో 10.2 శాతం మందులు నాసివికాగా, 0.059 శాతం మందులు నకిలీవిగా తేలింది. ఈ రెండు వ్యవస్థలను కలిపి చూస్తే దేశవ్యాప్తంగా 3.16శాతం మందులు నాసివిగా 0.0245 శాతం నకిలీవిగా బయట పడింది. అత్యవసర మందుల జాతీయ జాబితాలోని 15 రకాలకు చెందిన 224 ఔషధమూలకాలను పరిశీలించారు. దేశంలోని 654 జిల్లాల నుంచి 47,954 మందుల నమూనాలను సేకరించారు. చిల్లర దుకాణాలతో పోలిస్తే ప్రభుత్వ సరఫరా వ్యవస్థలో నాసిరకం మందులే మూడురెట్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇది ఇలావుండగా ప్రభుత్వ వైద్యంలో ఔషధాల నాణ్యత గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు.నిర్ణయించిన నిబంధనలు, ప్రమాణాలనుతుంగలో తొక్కేశారు.మందులు సరఫరా చేసేముందు ప్రయోగశాలల్లో వాటి నాణ్యతను పరీక్షించాలి.అలా ప్రయోగశాల లకు మందులను పంపే విధానం గాడి తప్పింది.దీనికి ఉదాహరణగా సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో జరిగిన దుర్ఘటనను ప్రస్తావించక తప్పదు. ఆ ఆసుపత్రిలో పంపిణీ చేసిన కాంపౌండ్ సోడియం లాక్టేట్ ఇంజక్షన్‌ను 2016 మార్చిలో కొనుగోలు చేసి ఆస్పత్రికి పంపించారు. వీటికి ముందుగా ప్రయోగశాలల్లో నాణ్యత పరీక్షలు చేయించలేదు. అదే సంవత్సరం జూన్ 30న శస్త్రచికిత్సలు చేయగా ఆ మరునాడే రోగులకు ఇన్‌ఫెక్షన్ దాపురించింది. దీనికికారణం కలుషిత రింగర్‌లాక్టేట్ ద్రావణమే నని తేలింది.

నిబంధనల ప్రకారం కొన్ని ఔషధాలను నిర్ణీత ఉష్ణోగ్రత వద్ద పదిలపర్చవలసి ఉంది.కానీ అవి పాటించలేదు. ఔషధాలు పరికరాల కొనుగోలుకు 2014-16 సంవత్సరాల్లో బడ్జెట్ లో కేటాయించిన నిధుల్లో 35శాతంవరకు లోటు ఏర్పడింది. కేటాయించిన నిధుల్లోనూ టిఎస్ఎంఎస్ఐడిసి 2014- 15తో 40 శాతం వరకు నిధులుఖర్చు చేయలేదు. కొను గోలు చేసిన మందులు, సర్జికల్ పరికరాలు గోదాముల్లో ఏస్థితిలో ఉన్నాయో, ఎంతవరకు ఆస్పత్రులకు అందుబాటులో ఉన్నాయో ఎప్పటికప్పుడు పరిశీలన జరగడంలేదు.

16రకాల మందుల్లో క్రియాశీలక పదార్థాలు నిర్దేశించిన స్థాయి కన్నా తక్కువగా ఉన్నాయి. అలాగే ఔషధాల వాడకం వల్ల ఏర్పడిన లోటు భర్తీ కావడం లేదు. ఆ విధంగా ఆదిలాబాద్ లో 21సార్లు, హైదరాబాద్‌లో 40 సార్లు, వరంగల్‌లో 13 సార్లు భర్తీ చేయని సందర్భాలున్నాయి. 372 రకాల మందుల గడువు 2015 నాటికే ముగిసినా దీన్ని పొడిగించకపోవడంతో ప్రభుత్వ సరఫరా సంస్థలు మందులను సకాలంలో అందించలేక పోయాయి. తెలంగాణలో కుటుంబ నియంత్రణ మాత్రల పేరుతో గర్భస్రావ మాత్రలు, లైంగిక ఉద్రేకాన్ని రెచ్చగొట్టే మందులు, కండోమ్‌లతో కూడిన కిట్ల అమ్మకం యథేచ్ఛగా సాగుతున్న ఉదంతాలు బయట పడుతున్నాయి. తెలంగాణ ఔషధ నియంత్రణ అధికారులు ఇటీవల జరిపిన దాడుల్లో ఈ బాగోతం బయటపడింది. పటాన్‌చెరు, పంజాగుట్ట, అమీర్‌పేటల్లోని పేరుపొందిన కుటుంబ నియంత్రణ, కేంద్రాల్లోనే ఇవి సాగుతున్నాయి.సాధారణ రోగాల చికిత్సకు ఉపయోగపడే దాదాపు 300 రకాల జనరిక్ మందులు మనదేశంలో అందుబాటులోకి వచ్చినా వాటికి తగిన ప్రజాదరణ కనిపించడంలేదు.

వేతనాల పెంపు కోసం హోంగార్డుల చూపు



శిరందాసు నాగార్జున
సీనియర్ జర్నలిస్టు

పోలీసులతో సమానంగా శాంతిభద్రతల విధులు నిర్వహిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న ఆంధ్రరాష్ట్రం లోని హోంగార్డులు తమ జీతాలు పెరిగే సమయం వచ్చేసిందని ఆశగా ఎదురు చూస్తున్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రంతెలంగాణ కూడా దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయడంతో ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికి కూడా తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. పోలీసులతో సమానంగా బందోబస్తులో పాల్గొంటున్నా వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సదుపాయాలు లేవు.ఉద్యోగ భద్రత లేదు. ఆరోగ్య బీమా లేదు. కనీస వేతనాలు అందడం లేదు. ఎటువంటి అల వెన్సులూ లేవు. అయితే వారికి పని చేస్తారన్న గుర్తింపు మాత్రం ఉంది. ఆ గుర్తింపు పేరుతో తమకు మంచి జరుగుతుందని భావిస్తున్నారు. పోలీసులకు సహాయపడేందుకు 1993లో హోంగార్డ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి వీరు కూడా పోలీసులతో సమానంగా ఎండనక, వాననక రోడ్లపై బందోబస్తు, కార్యాలయాల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రాత్రి వేళలో గస్తీ వంటి అన్ని పనులను చేస్తూనే ఉన్నారు. ఇక రాష్ట్రపతి నుంచి ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి, మంత్రుల వరకు వారి పర్యటనల సమయంలో, పండుగలు, ఉత్సవాలు, అన్ని మతాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు,భారీ బహిరంగసభలు,సమ్మెలు, ఆందోళనల సందర్భంగా రోజుల తరబడి విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఎస్పీ, డీఎస్పీ, సర్కిల్ పోలీస్ కార్యాలయాల్లో సేవలందిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. అనేక సందర్భాల్లో వీరికి భోజనం కూడా అందుబాటులో ఉండదు. అయినా విధులు నిర్వహిస్తూనే ఉంటారు. విధుల నిర్వహణలో పోలీసుల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంటుంది. అయితే వారికి జీతం, ఇతర అలవెన్సులు, సౌకర్యాలు ఉంటాయి. హోంగార్డులకు ఏ రకమైన అలవెన్సులు, సౌకర్యాలు లేవు. బందోబస్తు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినా బస్ ఛార్జీలు కూడా ఇవ్వరు. దేశంలో హోంగార్డుల పరిస్థితిని తెలుసుకున్న సుప్రీంకోర్టు 2015 మార్చి 11న, ఆ తరువాత 2016 మేలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం జీతం బేసిక్ రూ.16,400 డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) రూ. 2950, ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) రూ. 2000, వాషింగ్ అలవెన్స్ రూ. 100 మొత్తం 21,450 చెల్లించాలని ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం హోంగార్డులకు జీతాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ హోంగార్డ్ డీజీ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు గత ఏడాది లేఖలు రాశారు. దాంతో కొన్ని రాష్ట్రాలలో వేతనాలు పెంచారు. అలాగే పోలీసులకు మాదిరిగా ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం హోంగార్డులకు జీతాలు పెంచాలని గత ఏడాది నవంబర్‌లో ఒడిషాలో హోంగార్డ్ కమాండెంట్ జనరల్ ప్రభుత్వానికి లేఖరాశారు. హోంగార్డులకు డెయిలీ డ్యూటీ అలవెన్స్ రూ. 675గా నెలకు జీతం 20,250కి పెంచుతూ జనవరి 31న తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయల జీతం పెంపు, ట్రాఫిక్ విధులు నిర్వహించేవారికి కాలుష్య ప్రమాద అలవెన్స్ కింద పోలీస్ కానిస్టేబుల్స్‌కు ఇచ్చే మాదిరిగా 30 గౌరవవేతనం ఇస్తారు.

మహిళా హోంగార్డులకు మహిళా పోలీసులకు మాదిరిగా ఇద్దరు పిల్లల వరకు ఆరు నెలల ప్రసూతి సెలవులు, పురుష హోంగార్డులకు పోలీసులకు మాదిరిగా 15 రోజులు పితృత్వపు సెలవులు ఇస్తారు. అంతేకాకుండా హోంగార్డులకు రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం, ఆరోగ్యబీమా సదుపాయం కల్పిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏపీలో దాదాపు 15,363 మంది హోంగార్డులు ఉన్నారు. వారిలో 12,163 మంది శాంతిభద్రతల విభాగంలో 3,200 మంది విజిలెన్స్, అగ్నిమాపక విభాగం, ఆర్టీసీ పురావస్తు, దేవాలయాలు తదితర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి వీరు అరకొర కూలీతోనే పనిచేస్తూ అనేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. 2013 డిసెంబర్ వరకు వీరికి రోజుకు 200రూపాయలు ఇచ్చేవారు. 2014 జనవరి నుంచి దానిని 300 రూపాయలకు పెంచారు. 2016 ఏప్రిల్1 నుంచి 400 రూపాయలకు పెంచారు. వాషింగ్ అలవెన్స్‌ని 1000 రూపాయల నుంచి రూ. 1500లకు పెంచారు. ప్రస్తుతం నెలకు రూ. 12వేలతో విధులు నిర్వహిస్తున్నారు. ఆరోగ్యం బాగోకగానీ, అత్యవసర పని ఉండి ఒక్క రోజు రాకపోయినా జీతం కట్ చేస్తారు. ఇంత దయనీయంగా వీరు బతుకుతున్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం వేతనం, పోలీసులుగా గుర్తింపు, ఉద్యోగ భద్రత, కుటుంబం మొత్తానికి ఆరోగ్యబీమా, పోలీస్ కానిస్టేబుల్‌తో సమానంగా యూనిఫాం అలవెన్స్, బందోబస్తు సమయంలో వేతనంతోపాటు కరవుభత్యం, టీఏ, డీఏ మరణానంతరం అంత్యక్రియ ఖర్చు రూ.15వేలు, పోలీసు కానిస్టేబుల్ ఎంపికలో హోంగార్డులకు 25 శాతం రిజర్వేషన్, వేతనంతో కూడిన సెలవులు, మహిళా హోంగార్డులకు ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా ప్రసూతి సెలవులు, పిల్లల చదువులకు ఫీజు మాఫీ, పక్కా గృహాలు, పదవీ విరమణ చేసిన హోంగార్డుకు రూ. ఐదు లక్షలు, చనిపోయిన హోంగార్డు కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తింపు, ఐదు ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన హోంగార్డుని కానిస్టేబుల్ శిక్షణకు పంపడం వంటివి వారు కోరుతున్నారు.

ఈ నేపథ్యంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతోపాటు తెలంగాణలో కూడా హోంగార్డుల వేతనం పెంచడంతో ఏపీ ప్రభుత్వం కూడా ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది. హోంగార్డుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని గతంలో కూడా వారి జీతాల పెంపు అంశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, అధికారులతో చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం జిఓ జారీ చేయడంతో ఇక్కడి హోంగార్డులు తమకు సానుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. వారి ఆశలు ఫలించాలని ఆశిద్దాం.

ఆదివాసీల గోడు ఎవరికీ పట్టదా?



వూకె రామకృష్ణ దొర

నేడు రాష్ట్రంలో,దేశంలో ఆదివాసీలు అస్థిత్వం కోసం అల్లాడిపోతుంటే, తమ హక్కుల కోసం గొంతెత్తి విల్లం బులు ఎక్కుపెడుతుంటే, రాజ్యహింసలో రాలిపోతుంటే అభివృద్ధి ముసుగులో అంతమైపోతుంటే ఆదివాసీలు వైపు నిలబడాల్సిన కళాలు, గళాలు ఎందుకు మూగబోతున్నాయి? ఎందుకు భయపడుతున్నాయి. ఐదవ షెడ్యూల్ ఆదివాసీ ప్రాంతాలలో గిరిజనేతర ఆధిపత్యాన్ని ఎదిరించి సవాల్ చేస్తున్న ఆదివాసీలకూ అండగా నిలబడాల్సిన ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాలు, మేధావులు, విద్యావంతులు, రచయితలు, కవులు, కళాకారు లు, రాజకీయ విశ్లేషకులు,సామాజికవేత్తల నోరు ఎందుకు మూగబోతున్నది? తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలు తమరిజర్వేషన్స్ కోసం, భూమి కోసం, భుక్తి కోసం, ఎస్టీ జాబితా నుండి లంబాడీలనూ తొలగించడం కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు ఆదివాసీ విద్యార్థులు యువకులు,ఉద్యోగులు, మహిళలు, రైతులు మిలిటెంట్ ఉద్యమాలు చేస్తుంటే ఆదివాసీల ప్రజాస్వామిక డిమాండ్‌ను ఎందుకు ఆమోదించట్లేదు. లేకపోతేతాము కూడా పాలకవర్గదోపిడీ అణచివేతలో సగభాగం అనుకుంటున్నారా? తెలంగాణ ఆదివాసీ ప్రాంతంలో లంబాడీలకూ, ఆదివాసీలకు మధ్య తీవ్రమైన వైరుధ్యం సంఘర్షణ నెలకొంటే లంబాడీలు ఉద్యోగాలు, రిజర్వేషన్స్ భూములు దోచుకుంటే ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఎందుకు నోరు విప్పడం లేదో ఆదివాసీలకు సమాధానం చెప్పాలి.

ఈ దేశం కోసం,అడవిలో హక్కు కోసం, స్వయం పాలన కోసం రక్తం చిందించిన చరిత్ర ఆదివాసీలది. నేడు అదే కొమరం భీమ్ స్ఫూర్తితో, ఇంద్రవెల్లి పోరాటాన్ని పుణికి పుచ్చుకొని ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని గత 10సంవత్సరా లుగా ఉద్యమాలుచేస్తుంటే కనీసం మద్దతు ఇవ్వకుండా స్పందించ కుండా పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఆదివాసీ అస్థిత్వ ఉద్యమాలను అవమానిస్తున్నారు. మరోవైపు ఎమర్జెన్సీ అమలు చేస్తూ ఆదివాసీ ఉద్యమాలను అణిచివేస్తున్నా కూడా ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు,మేధావులు, విప్లవసంస్థలు, కవులు,కళాకారులు, రచయితలు మౌనంగా ఉండటం దేనికి సంకేతం?. అసలు ఈ బుద్ధిజీవులు లంబాడీలవైపా? ఆదివాసీల వైపా? తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఏజెన్సీలో నెల రోజులుగా 144 సెక్షన్ విధించి ఆదివాసీల గొంతు నొక్కుతుంటే ఈనాగరిక సమాజం మేధావి వర్గం ఆదివాసీల పట్ల ఎందుకు సవతి తల్లి ప్రేమను చూపిస్తుంది. ఏజెన్సీలో లంబాడీలకు ఆదివాసీలకు వైరుధ్యం నడుస్తున్న తరుణంలో ఆదివాసీల ఉద్యమ వార్తలను ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా కవర్ చేయొద్దు, ఎలాంటి వార్తలు రాయొద్దు అని పాలకవర్గాలు నిరంకుశత్వపు శాసనాలు జారీ చేస్తుంటే ఆదివాసీల వైపు నిలబడాల్సిన ప్రజాసంఘాలు ఆదివాసీల వైపు గళాన్ని కళాన్ని వినిపించాల్సిన రచయితలు ఏమయ్యారు? ఎక్కడున్నారు? ఎటువైపు ఉన్నారు? ఏజెన్సీలో అడవిలో అన్నలు సైతం ఆదివాసీల ప్రజాస్వామ్య ఉద్యమాల పట్ల అగ్రవర్ణ భావజాల వైఖరి కలిగి ఉండటం ఆదివాసీలను నిలువున మోసం చేయడమే అవుతుంది. ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసీల దగ్గర అన్నం అడుక్కొని తిని, ఆదివాసీలను అడ్డుపెట్టుకొని విప్లవం ముసుగులో ఆదివాసీలపై ఆధిపత్యం చెలాయిస్తున్న అన్నలు నేడు ఆదివాసీల రిజర్వేషన్, ఉద్యోగులు, భూములు, గిరిజనేతరులు, లంబాడీలు చట్టవ్యతిరేకంగా దోచు కుంటూ ఉంటే కళ్లుమూసుకొని గిరిజనేతరులకు లంబాడీలకు భజన చేస్తున్నారు. రెండు కళ్ల సిద్ధాతాన్ని అమలు చేస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా ఏజెన్సీలో అనునిత్యం ఆదివాసీలహక్కుల గురించి మాట్లాడే విప్లవ సంస్థలు, వ్యక్తులు శక్తులు నేడు ఆదివాసీల ఓట్లతో గెలిచి ఎన్నికైన ఎర్రజెండా పార్టీలు, బూర్జువా పార్టీలకు ఆదివాసీల వైపు నిలబకుండా గిరిజనేతరుల వైపు లంబాడీల వైపు మాట్లాడటం ఆత్మహత్యాసదృశంగా కనిపిస్తుంది. నేడు ఆదివాసీ సమాజం ముక్కలు చెక్కలై ఆదివాసీల చట్టాలు, సంస్కృతి, సంప్రదాయాలు నిర్వీర్యమైపోయి,ఆదివాసీల అస్థిత్వం అంతమైపోతున్నా కూడా అదే ఆదివాసీ సమాజంలో మనుగడ సాగి స్తున్న ఎర్రభూస్వామ్య పార్టీలు కమర్షియల్ కమ్యూనిస్టు పార్టీలు మాట్లాడకపోవడం, స్పందించకపోవడం దారుణం. ఆర్థిక స్వాతంత్ర్యం లేని అమాయకపు ఆదివాసీలు వారి మనుగడకోసం ఉద్యమాలు చేస్తుంటే మాత్రం ఎవరూ మద్దతుఇవ్వరు, స్పందించరు. ఎందుకు ఆదివాసీలు అంటే అంత చిన్నచూపు. ఆదివాసీలు ఈ దేశ పౌరులు కాదా?వాళ్లు మనుషులు కాదా? ఈ దేశ మూలవాసులు కాదా? ఈ దేశ చట్టాలు, సంస్కృతి, పాలకవర్గాల సంక్షేమ పథకా లు ఇక్కడి ఆదివాసులకు చెందవా? ఆదివాసీలపై ఎందుకంత నిర్లక్ష్యం?పవిత్రమైన ఆదివాసీఉద్యమాలపైన ఎందుకుఉదాసీన వైఖరి? పవిత్రమైన ఆదివాసీ ఉద్యమానికి మావోయిస్టు ముద్ర వేయడం ఎంతవరకు సమంజసం?మావోయిస్టు ముద్రవేసి ఆదివాసీల గొంతు నొక్కాలని చూస్తున్నా కూడా మేధావులు, కవులు,కళాకారులు ఎందు కు స్పందించరు?మరోవైపు ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యం పరిశీలించకుండానే గుర్తించకుండా మరి కొన్ని గిరిజనేతర ఎర్రజెండా పార్టీలు ఎస్టీ వర్గీకరణ గురించి మాట్లాడుతున్నాయి. వర్గీకరణం అంటే లంబాడీలను ఎస్టీలుగా గుర్తించినట్లేకదా! లంబాడీల చరిత్ర,ఆర్థిక,రాజకీయ నేపథ్యం చరిత్ర పరిశీలించకుండా లంబాడీలను ఎస్టీలుగా ఎలా పరిగణిస్తున్నారో నేటి ప్రజాసంఘాలు ఆదివాసీలకు సమాధానం చెప్పాలి. లేకపోతే లంబాడీల ఓటు బ్యాంకు రాజకీయాలకు భయపడుతున్నారా? సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సైతం ఎస్టీవర్గీకరణ గురించి మాట్లాడుతూ ఆదివాసుల్ని తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారు. సాయుధ పోరాటం మొదట చేసింది ఆదివాసీలు.

నేడు భారతదేశంలో 5వ, 6వ షెడ్యూల్ ఆదివాసి భూభాగంలో ఉన్న గిరిజనేతరుల గురించి గిరిజనేతరుల దోపిడీ గురించి గిరిజనేతర సామ్రాజ్యవాదం గురించి మాట్లాడకుండా కేవలం ఆదివాసీల గురించి, ఆదివాసీల హక్కుల గురించి మాట్లాడటం వృథా అవుతుంది. నేడు కాలక్రమేణ ఏజెన్సీలో గిరిజనేతర హక్కుల గురించి మాట్లాడుతున్నారు. కాని అదే ఏజెన్సీలో భారత రాజ్యాంగంలో ఉన్న ఆదివాసీల హక్కులు ఎలా ఎందుకు అమలు కావట్లేదో ఈ గిరిజనేతర విప్లవపార్టీలు తెలపాలి. నేడుతెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలకు, లంబాడీలకు మధ్యపాలకవర్గాల మధ్య తీవ్రమైన మిలిటెంట్ తరహా ఉద్యమం నడుస్తున్నాకూడా ప్రజాసంఘాలు, పార్టీలు తమకుఎలాంటి సంబంధంలేదని నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. మేధావులు లంబాడీల వైపుఅయితే ఈ రాష్ట్రంలో ఏజెన్సీలో ఐదవ షెడ్యూల్ ఆదివాసీ ప్రాంతంలో ఏ గిరిజనేతర రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఉండాల్సిన అవసరంలేదు. ఆదివాసీ ఉద్య మాలకు మద్దతు ఇవ్వని రాజకీయపార్టీలను, విప్లవపార్టీలను, ప్రజా సంఘాలను ఏజెన్సీలో బహిష్కరించాల్సిన సమయం ఆసన్నమైంది.

నేడు రాష్ట్ర బంద్

బంద్‌కు వైఎస్సార్సీ, జనసేన, కాంగ్రెస్ మద్దతు

ప్రభుత్వ పాఠశాలలకు శెలవు ప్రకటించిన అధికారులు

డిపోలకే బస్సులు పరిమితంచేస్తూ ఆర్‌టిసి నిర్ణయం

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొండి చేయి చూపించడాన్ని నిరసిస్తూ సిపిఐ, సిపిఎం వామపక్షాలు పిలుపునిచ్చిన నేటి రాష్ట్ర బంద్‌కు తెలుగుదేశం, బిజెపి మినహా అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షమైన వైసిపి బంద్‌కు మద్దతు ప్రకటించగా, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రను కూడా బంద్‌కు సంఘీభావంగా ఒక రోజు నిలిపివేసినట్లు ప్రకటించారు. అదేవిధంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పక్షాలు కలిసి శాంతియుతంగా బంద్ నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన బుధవారం తమ నిర్ణయాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ కూడా మద్దతు ప్రకటించింది. బడ్జెట్ కేటాయింపుల్లో జరిగిన రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పార్లమెంటు ఉభయ సభల్లో పోరాటం చేస్తున్న అధికార తెలుగుదేశం పార్టీ పైకి బంద్‌కు మద్దతు ప్రకటించకపోయినప్పటికీ, పార్లమెంటులో కేంద్రంపై పోరాటం చేస్తున్న రాష్ట్ర ఎంపిలకు సంఘీభావంగా రేపు అన్ని మండలాల్లో, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షుడు కళావెంకట్రావు బుధవారం పిలుపునిచ్చారు. అయితే గతంలో ప్రతిపక్షాలు చేపట్టిన బంద్‌లను కఠినంగా అణచివేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బంద్ పట్ల కొంతమేర తమ వైఖరిని సడలించే ధోరణిలో కన్పిస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రధానమైన ఆర్‌టిసి సర్వీసులను నిలిపివేయాలని నిర్ణయించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలకు అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శెలవు ప్రకటించారు. వాణిజ్య సంస్థలు కూడా స్వచ్ఛందంగా మూసివేసేందుకు ముందుకొచ్చాయి. రేపటి బంద్‌కు అన్ని రాజకీయ పక్షాలతోపాటు ఉద్యోగ, కార్మిక, యువజన సంఘాలు, వాణిజ్య సంఘాలు సహకరించాలని బంద్‌కు సారథ్యం వహించిన వామపక్షాలు, ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ప్రభుత్వం నుండి కొంత మేరకు బంద్‌కు సానుకూల సంకేతాలు వుండడంతో బంద్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు రంగం సిద్ధం చేస్తున్నాయ్. ప్రధానమైన నగరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా రాష్ట్ర పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అన్ని జిల్లాల్లో నగరాల్లో పోలీస్ బలగాలను భారీ ఎత్తున మోహరించారు. గతంలో లాగా కాకుండా రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై జరుగుతున్న బంద్‌కు పైకి మద్దతు ప్రకటించకపోయినప్పటికీ టిడిపి కొంత మెతకవైఖరి అవలంభించే ధ్యాయలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే పార్లమెంటులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆయన మార్గదర్శకత్వంలో పార్లమెంటు ఉభయ సభల్లో ఆ పార్టీ ఎంపీలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతుండగా, ప్రతిపక్ష వైసిపి ఎంపిలు కూడా పోరాట బాటలో నడుస్తున్నారు. దీంతో కేంద్ర బడ్జెట్‌పై నిరసన వివాదం ఉభయ పార్లమెంటు సభలను కుదిపేస్తుండగా, ఇటు మిత్రపక్షమైన బిజెపి అధిష్ఠానాన్ని కలవరపరుస్తోంది. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ సంబంధించిన విభజనచట్టంలోని హామీలతో పాటు పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం, ప్రత్యేక రైల్వేజోన్, ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ నిధుల ఊసు లేకపోవడంతో తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పక తప్పదు. కేంద్ర బడ్జెట్ తీరుపై అన్ని రాజకీయ పక్షాలతో పాటు ప్రజల్లో కూడా నిరసన వ్యక్తమౌతోంది. ప్రధానంగా కేంద్రంలోని ఎన్‌డిఏ భాగస్వామిగా వుంటూ రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీకి ఈ అంశం కొంత ఇబ్బందికరంగా తయారైంది. రాష్ట్రముఖ్యమంత్రి స్వయంగా కేంద్ర బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేసి, పార్లమెంటులో పోరాటం చేయాలని ఎంపిలకు దిశానిర్దేశం చేయడం, ఆ మేరకు పార్లమెంటు ఉభయ సభల్లో టిడిపి ఎంపిలు ఆందోళనలు చేయడం జరుగుతోంది. ఎవరికివారు ఇటు అధికార తెలుగుదేశం, అటు ప్రతిపక్ష వైసిపి ఎవరి పంథాలో వారు పోరాటం చేస్తుండగా మంగళవారం ప్రధాని ప్రసంగానికి ముందు కాంగ్రెస్ కూడా ఆంధ్రప్రదేశ్ సమస్యలపై గళమెత్తింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కేంద్రబడ్జెట్ తీరుపై వామపక్షాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌ను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాలు కృషి చేస్తున్నాయి. ప్రధానంగా పరిస్థితులను బట్టి ఆర్టీసి బస్సులు నడిపే అంశంపై నిర్ణయించినట్లు తెలిసింది. ఆయా ప్రాంత పోలీసుల ఆదేశాల మేరకు సర్వీసులు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికి రేపటి బంద్ దృష్ట్యా పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా చర్యలు చేపట్టింది.

దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి శిద్దా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శిద్దా

ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీశాఖా మంత్రి శిద్దా రాఘవరావు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక పాటిబండ్ల గోపాలస్వామి ఫంక్షన్ హాలులో దళితతేజం-తెలుగుదేశం కార్యక్రమంపై వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ అన్న ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాలలో రాజకీయ చైతన్యం తెచ్చి ప్రజాప్రాతినిధ్యం కల్పించారన్నారు. మండల వ్యవస్థ తెచ్చి రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పక్కా గృహాల నిర్మాణం చేసి ఎన్‌టిఆర్ ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఎన్‌టిఆర్ చూపిన బాటలోనే చంద్రబాబు పయనిస్తూ సంక్షేమ కార్యక్రమాలను సమర్ధంగా అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దళిత, గిరిజన వాడల నుండే ప్రారంభం అవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఉన్నాయన్నారు. రిపబ్లిక్‌డే నాడు ప్రారంభమైన దళిత తేజం-తెలుగుదేశం కార్యక్రమం ఏప్రిల్ 14 వరకు కొనసాగుతుందని, పార్టీ శ్రేణులంతా పాల్గొని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీకి చేరువ చేయాలన్నారు. అనంతరం మంత్రి శిద్ధా మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించిన వైనం చూశామని, ప్రస్తుతం సబ్‌ప్లాన్ నిధులతో దళిత, గిరిజన వాడలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. వర్క్‌షాప్‌లో జిల్లా పరిశీలకులు దేవతోటి నాగరాజు, కొండపి, యర్రగొండపాలెం శాసనసభ్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి, పాలపర్తి డేవిడ్‌రాజ్, లిడ్‌క్యాప్ ఛైర్మన్ గూడూరి ఎరిక్షన్ బాబు, సంతనూతలపాడు, మార్కాపురం నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జిలు బిఎన్ విజయ్‌కుమార్, కందుల నారాయణరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మూరి రవిచంద్ర, పార్టీ కార్యాలయ కార్యదర్శి దాసరి వెంకటేశ్వర్లు, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు బి.సురేష్, నగర అధ్యక్షులు ఎన్.కుమార్, పార్టీ సీనియర్ నాయకులు జయరావ్, నరసమ్మ, మేరి, హగ్గయ్‌రాజ్, అన్ని నియోజకవర్గాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై గిరిజనసంఘాల ఆగ్రహం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాలకీర్తి రవి

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మత్స్యకారులను ఎస్‌టిల్లో చేరుస్తానని హామీ ఇచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా గిరిజన వర్గాల్లో పెనుదుమారం చెలరేగింది. తన రాజకీయ స్వలాభం కోసం గిరిజనులను మోసగించడానికి ప్రయత్నిస్తున్న సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వెంటనే వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఈ నెల 21న పవన్ కళ్యాణ్ శ్రీకాకుళం పర్యటనను అడ్డుకుంటామని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘాల జెఎసి రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి హెచ్చరించారు. బుధవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సినీ గ్లామర్‌తో పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలను మోసం చేస్తున్నాడని దుయ్యబటారు. ఏమాత్రం పరిజ్ఞానం లేకుండా పవన్ కళ్యాణ్ మత్స్యకారులను గిరిజనుల జాబితాలో చేర్చుతానంటూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. పవన్ కళ్యాణ్ వెంటనే గిరిజనులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులమీద దాడిచేసారనే నెపంతో శ్రీకాకుళం జిల్లాలో గిరిజనులపై అక్రమకేసులు బనాయించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ కేసులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే 13 జిల్లాలోని 37 లక్షల గిరిజనులతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయడానికి సిద్దంగా వున్నామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గుర్నాథం మండిపడ్డారు. మత్స్యకారులకు పవన్ చేసిన హామీని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారు విజయవాడ రైల్వేస్టేషన్‌వద్ద బయటకు వస్తున్న ప్రయాణికుల బూట్లను పాలిష్‌చేస్తూ నిరసన తెలిపారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట: వైఎస్ జగన్

అనుమసముద్రంపేట, ఫిబ్రవరి7ప్రభాతవార్త: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని ఆపార్టీ అధ్యక్షుడు , ప్రతిపక్షనేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాసంకల్పపాదయాత్రలో భాగంగా బుధవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏఎస్‌పేట మండలం హసనా పురంకు ఆయన విచ్చేశారు. హసనాపురంలో ముస్లిం మైనారిటీ ఆత్మీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముస్లింలను అన్ని విదాలా అభివృద్ధి పరిచేందుకు తమ వంతుగా అధికారంలోకి రాగానే సంక్షేమ పధకాలను అమలు చేస్తామన్నారు. ముస్లిం యువతులకు వివాహ సమయంలో దుల్హన్ పథకం ద్వారా ఇచ్చే 50వేల రూపాయలను 1లక్షకు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. గతంలో చెప్పినమాదిరిగా ఇమామ్‌లకు 10వేలు, మౌజన్‌లకు 5వేల రూపాయలు ప్రతినెలా గౌరవ వేతనాలను అందజేస్తామని, రాష్ట్రంలోని అన్ని మశీదులకు ఈ కార్యక్రమం వర్తింపజేస్తామని ఆయన పేర్కొన్నారు. మశీదులతోపాటు చర్చిలు, గుడులలో పూజారులు, పాస్టర్లకు కూడా గౌరవవేతనాలిచ్చే కార్యక్రమం చేపడతామన్నారు. వృద్ధాప్య పెన్షన్‌కు అర్హత 65నుండి 60సంవత్సరాలకే కుదిస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో అన్యాయం జరిగినా చిటపటలాడుతున్నట్లు లీకులి స్తున్నాడే కానీ కేంద్రంపై ఎలాంటి పోరాటం చేయ లేదని ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేలు మేకపాటి గౌతంరెడ్డి, పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్, కిలివేటి సంజీవయ్య, మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లాపరిషత్ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ నేత, మాజీమంత్రి

గాలి ముద్దుకృష్ణమ నాయుడు హఠాన్మరణం

పార్ధివదేహం వద్ద కన్నీరు పెట్టిన ఎల్.రమణ, భౌతికకాయాన్ని సందర్శించిన పలువురు ప్రముఖులు -గవర్నర్ సంతాపం

హైదరాబాద్‌లో టిడిపి-టిఎస్ నేతలతో చంద్రబాబునాయుడు సమావేశం వాయిదా



ముద్దుకృష్ణమనాయుడు పార్ధీవదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, మోత్కుపల్లి నర్సింహులు తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఏపి ఎమ్మెల్సీ, మాజీమంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు మంగళవారం అర్ధరాత్రి హఠాన్మరణం చెందారు. ఆయన వయసు 71 సంవత్సరాలు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయ కుడిగా పలు పదవులు చేపట్టిన ముద్దుకృష్ణమ రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో మరణించారు. ప్రస్తుతం తిరుపతిలోని పద్మావతిపురంలో ఉంటున్నారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేసిన ఆయన ఎన్టీఆర్ పిలుపుతో 1983 రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తాను ప్రాతినిధ్యం వహించిన నగరి నియోజకవర్గ అభివృద్ధి సహా జిల్లా అభివృద్ధికి తనవంతుగా కృషి చేశారు. తెలుగు రాష్ట్రాలలో గాలి అందరికీ సుపరిచితులు, విపక్షాలపై ధ్వజమెత్తడంలో ఆయనది ప్రత్యేక శైలి. ముద్దుకృష్ణమనాయుడు హఠాత్ మరణంతో తెలుగుదేశం పార్టీ వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి.

ముద్దన్న లేరంటే నమ్మలేకపోతున్నా:ఎల్. రమణ

పదిరోజుల క్రితం కూడా తనతో మాట్లాడిన గాలి ముద్దుకృష్ణమనాయుడు ఒక మాట్లాడరు..కనిపించరంటే చాలా బాధగా ఉందని టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ తెలిపారు. బుధవారం బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రిలో ఉదయం గాలి భౌతికకాయానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తన జీవితంలోని దురదృష్టకరమైన రోజుల్లో ఇది కూడా ఒకటని చెబుతూ కన్నీరు పెట్టుకున్నారు. ఆయనను ప్రేమగా ముద్దన్నా..అని పిలుచుకుంటామని అధికారంలో ఉన్నా..లేకున్నా..ప్రజా సమస్యలపై స్పందించే గుణం ఆయన సొంతమని కొనియాడారు. ఆయన లేరన్న విషయాన్ని ఇంకా నమ్మలేకపో తున్నానని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రాంతంలో తనవంటి వారిని ఆయన ఎంతో ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు.

కాగా ముద్దుకృష్ణమ మృతి దేహాన్ని ఏపి స్పీకర్ కోడెల శివప్రసాద్‌రావు, తెలంగాణ సిఎల్‌పి నేత జానారెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీమంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టిడిపి-టిఎస్ పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, నామా నాగేశ్వరర్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యులు హరికృష్ణతదితరులు ముద్దుకృష్ణమనాయుడుకు నివాళులు అర్పించారు. ఉభయ రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ కూడా ముద్దుకృష్ణమనాయుడ మృతికి సంతాపం తెలిపారు.

కాగా ముద్దుకృష్ణమనాయుడు ఆకాల మృతి వల్ల మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టుభవన్‌లో జరుగాల్సిన టిడిపి-టిఎస్ ముఖ్య నేతల సమావేశం వాయిదా పడింది. అలాగే సాయంత్రం 4 గంటలకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పార్టీలో చేరే కార్యక్రమం కూడా వాయిదా పడింది. ఈకార యక్రమాలు మళ్లీ వేరే తేదీల్లో ఖరారు చేయనున్నారు.

ముద్దు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం

తిరుపతి వెంకట్రామాపురంలో సిఎం చంద్రబాబు

తిరుపతి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రాజకీయాల్లో మహానేత,సీనియర్ తెలుగుదేశంపార్టీ నాయకుడు,ఎమ్మెల్సీ గాలిముద్దుకృష్ణమనాయుడు రాజకీయజీవితంలో ప్రతిపక్షపార్టీలకు హడల్‌గా మారారని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆయన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరి శీలించేవారని, పార్టీనాయకులకు ఆయన సేవలు, దిశానిర్ధేశం ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. చిత్తశుద్ధి,క్రమశిక్షణ,ప్రజలకోసం బ్రతికే వ్యక్తి పదిమందికి సేవచేయాలనే తపనపడే వ్యక్తి గాలి ముద్దుకృష్ణమనాయుడు అని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కొనియాడారు. సీనియర్‌నేత, ఎమ్మెల్సీ గాలిముద్దుకృష్ణమనాయుడు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని చంద్రబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ గాలిముద్దుకృష్ణమనాయుడు మంగళవారం అర్ధరాత్రి డెంగ్యూజ్వరంతో బాదపడుతూ హైదరాబాద్ కేర్ ఆస్పత్రిలో మృతిచెందారు. బుధవారం మధ్యాహ్నం ముద్దుకృష్ణమనాయుడు పార్థివదేహం ఆయన స్వగ్రామం రామచంద్రాపురంమండలం వెంకట్రామాపురంకు చేరుకుంది. ప్రత్యేక విమానంలో తీసుకువచ్చిన ఆయన మృతదేహానికి మధ్యాహ్నం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దంపతులు,మంత్రులు అచ్చె న్నాయుడు, దేవినేని ఉమ,నారాయణ, సిపిఐ జాతీయనేత కె. నారాయణ,టిడిపి ఎమ్మెల్సీలు గౌనివారిశ్రీనివాసులు,బిఎన్ రాజసింహులు తదితరులు పూలమాలసమర్పించి ఘననివాళులు అర్పించారు. అనంతరం సిఎం చంద్రబాబునాయుడు మీడి యాతో మాట్లాడుతూ ఒక ఆశయంకోసం పనిచేసే సహచరుడ్ని కోల్పోవడం బాధాకరమని, తనను ఎంతగానో తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కన్నీటిపర్యంతమయ్యారు. జిల్లాలో పార్టీకి విధేయుడుగా పనిచేసి,ప్రజలకు చిన్న కష్టమొచ్చినా, సమస్య వున్నా నేనున్నానంటూ వారికి ధైర్యంకల్పించే వ్యక్తిగా పేరుగడించారన్నారు.

పార్టీలో సీనియర్‌నాయకుడైన గాలిముద్దుకృష్ణమనాయుడు చనిపోవడం జీర్ణించుకోలేకపోతున్నానని, నమ్మశకయంగా లేదని సిఎం చంద్రబాబు అన్నారు. సంక్రాంతికి ముందు తనను కలిసి దుబాయ్ వెళుతున్నానని, సంక్రాంతికి కలవలేనని తిరిగి వచ్చాక అన్ని వివరాలు మాట్లాడుతానని అన్నారని,అయితే ఆ అవకాశం లేకుండా విధి వక్రీకరించిందని అన్నారు. గత మూడురోజులుగా చలికి జ్వరం రావడంతో హైదరాబాద్ చేరి పరీక్షించుకున్నారని, ఇంటికి వెళ్ళారని అయితే తీవ్రంగా చలిజ్వరం రావడంతో ఒకటిన్నర రోజులోనే చికిత్స పొందుతూ మరణించడం తనను కలచివేసిందన్నారు.

ముద్దు కుటుంబసభ్యులకు బాబు ఓదార్పు: హఠాన్మరణం చెందిన సీనియర్‌నేత,ఎమ్మెల్సీ గాలిముద్దుకృష్ణమనాయుడు పార్థీవదేహాన్ని పరామర్శించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘననివాళులర్పించారు. అనంతరం ముద్దుకృష్ణమనాయుడు సతీమణి, ఇద్దరు కుమారులను కర్నాటకమాజీమంత్రి కట్టా సుబ్రమణ్యంనాయుడుతో కలిసి అర్ధగంటపాటు పలుఅంశాలపై చర్చించారు. పార్టీ తరపున అన్ని విధాలా తోడుగా వుంటామని, అవసరమైన సహాయసహకారాలు అందిస్తామని చంద్రబాబు వాళ్ళకు భరోసానిచ్చారు.

వైఎస్ జగన్ సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: సీనియర్ రాజకీయ నాయకుడు గాలి ముద్దుకృష్ణమనాయుడు మృతిపట్ల వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముద్దుకృష్ణమనాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిరాడంబరుడిగా పేరుతెచ్చుకున్నారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబానికి తన ప్రబాఢ సానుభూతి తెలిపారు.

ఎమ్మెల్సీ మూర్తి నివాళి

ప్రభాతవార్త, విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేరత రాష్ట్ర శాసన సభామండిలి సభ్యుడు గాలి ముద్దు కృష్ణమనాయుడు ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర శాసనమండలి సభ్యుడు డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. తెలుగుదేశం పార్టీలో తనకు గల చిరకాల మిత్రుడు ఆత్మబంధువు గాలి ముద్దుకృష్ణమ నాయుడని పార్టీ అభివృద్ధిలో ఆయనకు గల నిబద్దత మరువలేనిదన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు డాక్టర్ మూర్తి బుధవారం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

జనసేన పార్టీలో అంతర్గత పోరు

పదవులకోసం కార్యకర్తల మధ్య కీచులాటలు

రాజమహేంద్రవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: జనసేన పార్టీ ఏర్పడి నాలుగు సంవత్సరాల పూర్తయినప్పటికీ అ పార్టీకి సరైన నిర్మాణం లేకపోవటంతో కార్యకర్తల మధ్య పదవుల కోసం అంతర్గత పోరు ఏర్పడింది. ఒక ప్రక్క జనసేన అద్యక్షులు పవన్‌కళ్యాణ్ జిల్లా పర్యటన చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ తనదైన శైలిలో దూసుకుపోతూండగా మరోప్రక్క నియోజకవర్గాల్లో కార్యకర్తల మధ్య అదిపత్యపోరాటం కోసం ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూన్నారు. కార్యకర్తల ఎంపిక కోసం కార్పోరేట్ స్థాయిలో ఇంటర్యూలు ,అన్‌లైన్ పరీక్షలు నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ గ్రామస్దాయి నుండి మండల స్థాయి, జిల్లా స్థాయిలలో పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చేయటంలో విఫలమైనారు. ఎన్నికల సంఘం అదేశాను సారం గుర్తింపు పొందిన ప్రతీ రాజకీయ పార్టీ రెండేళ్ళకోకసారి పార్టీ సమావేసాలు నిర్వహించి నాయకత్వాన్ని ఏర్పాటు చేసి నివేదికలు సమర్పించాలి. అయితే పవన్ కళ్యాణ్ ఈ విదంగా పార్టీ సమావేసాలను తెలుగు రాష్ట్రాలలో ఏర్పాటు చేయలేకపోయారు. ఇదిలా ఉండగా జనసేన కార్యకర్తలపై ఇటీవల కాలంలో పలు జిల్లాల్లో కేసులు నమోదైనాయి. అనంతపురం తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన కార్యకర్తల పైపలు పోలీష్ ష్టేషన్‌లలో చీటింగ్ నేరాలు నమోదైనాయి. పార్టీలో మహిళావిభాగపు నాయకత్వం కోసం బాపట్లకు చెందిన మహిళకు రాజమహేంద్రవరానికి చెందిన మహిళకు మద్య అదిపత్య పోరు మోదలైంది. ఫలితంగా రాజమహేంద్రవరానికి చెందిన మహిళపై బాపట్లకు చెందిన మహిళానేత ఫేస్‌బుక్‌లో అసభ్యకరమైన పోష్టులు పెట్టిం చారు. దీనితో రాజమహేంద్రవరానికి చెందిన మహిళానేత స్దానికప్రకాశ్ నగర్ పోలీస్ ష్టేషన్‌లో 7గురు కార్యకర్తలపై పరువు నష్టం కేసులు దాఖలు చేసారు. ఈ కేసులు విజయవాడ,విశాఖ పట్నం, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన జనసేన కార్యకర్తలపై నమోదైనాయి. పార్టీకి నిర్ధిష్టమైన కార్యాచరణ ప్రణాళిక , మేనిఫెష్టో లేకపోవటంతో వివిద నియోజకవర్గాల్లో టికెట్లను ఆశిస్తున్న నాయకులు తమదైన రీతిలో కార్యక్రమాలను చేసుకుపోతూన్నారు. జనసేన పార్టీ ప్రజారాజ్యం రీతిలోనే ముందుకు సాగిపోవ టంతో ఈ పార్టీపై కూడా సామాజిక ముద్ర పడింది. పైకి యువకులను అకర్షించడంతో ఈ పార్టీ ప్రజారాజ్యం మాదిరిగా రానున్న ఎన్నికల సంగ్రామంలో సైందవుని పాత్ర పోషించే అవకాశాలే కనిపిస్తున్నాయి.

కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై వేటు

మంత్రి శిద్దా రాఘవరావు

అమరావతి (విజయవాడ సిటీ), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాలుష్యకారక పరిశ్రమలను ఉపేక్షించబోమని రాష్ట్ర పర్యావరణ, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. వెలగపూడి సచివాలయం మంత్రి కార్యాలయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఛైర్మన్ బిఎస్ఎస్ ప్రసాద్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కాలుష్యకారకాలను వెలువరిస్తున్న పరిశ్రమలపై తీసుకున్న చర్యలు గురించి పిసిబి ఛైర్మన్ ను అడిగి తెలుసుకున్నారు. 2017 డిసెంబర్ 19న జరిగిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు డిసెంబర్ 2017 నుండి ఫిబ్రవరి 5, 2018 వరకు మూడు మాసాల్లో రాష్ట్రవ్యాప్తంగా 3 జోన్లలో పరిశ్రమలకు నోటీసులు జారిచేయడం, 301 పరిశ్రమలకు మార్గదర్శకాలు జారీ చేయడం, 29 పరిశ్రమలను మూసివేతకు ఆదేశాలివ్వడం, పిసిబి నిబంధనల ఆచరణార్ధం 23 పరిశ్రమలమీద బ్యాంకు గ్యారంటీ విధించి తీసుకున్నామని పిసిబి ఛైర్మన్ మంత్రికి తెలిపారు. విపరీతమైన కాలుష్యాన్ని వెదజల్లుతున్న గుంటూరు జిల్లా పేరేచర్ల గ్రామ పరిసర ప్రాంతాల్లో వున్న 59 స్టోన్ క్రషింగ్ యూనిట్లను పిసిబి అధికారుల బృందం తనిఖీ చేసి డస్ట్ పొల్యూషన్‌ను అరికట్టిందని మంత్రికి తెలిపారు. పిసిబి నిబంధనలు పాటించని స్టోన్ క్రషర్స్ యూనిట్ల లైసెన్సులు రద్దు చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. అన్ని ఆసుపత్రుల్లో సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి వ్యర్థాలు వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లో బూడిద చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

విద్యుత్ బకాయిలపై ప్రత్యేక దృష్టి

-పిపిఎల ప్రకారం పనులు నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయండి

-విద్యుత్ కొనుగోలు ధరలు తగ్గించండి: మంత్రి కళా వెంకట్రావు



బుధవారం సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కళా వెంకట్రావ్

అమరావతి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: విద్యుత్‌శాఖ పరిధిలోని ఏపిట్రాన్స్‌కో, ఏపి విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల నియమ నిబంధనలను పకడ్బందీగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని విద్యుత్‌శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడిలోని తన కార్యాలయంలో ఏపి విద్యుత్ సంస్థల్లో కోర్టు కేసుల పురోగతి, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు(పిపిఎ) విండ్, సోలార్ విద్యుత్ తదితర అంశాలపై విద్యుత్‌శాఖ అధికారులతో మంత్రి సుదర్ఘీంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యుతు కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి అప్పిలేట్ ట్రిబ్యునల్ ఢిల్లీ, ఏపీఈఆర్సీ, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో విచారణలో ఉన్న కేసుల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులు పరిష్కారం అయితే విద్యుత్ సంస్థలకు ఆదాయం వచ్చే కేసుల పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సుప్రీం కోర్టు కేసులకు సంబంధించి ప్రతి వాయిదాకు క్రమం తప్పకుండా అధికారులు హాజరు కావాలని, ఏఓఆర్ సీనియర్ కౌన్సిల్‌తో సమన్వయం చేసుకుని ట్రాన్స్‌కో తరపున వాదనలు బలంగా వినిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో టెండర్ల నియమావళి రూపొందించే సమయంలో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే సమయాన్ని పొందు పరచాలని, నిర్ణీత సమయంలో సంబంధిత కంపెనీ పనులు పూర్తి చేయకుండా కాలవ్యవధి పొడిగిస్తే ఆ సమయంలో పిపిఏలో పేర్కొన్న విద్యుత్ కొనుగోలు ధర కంటే మార్కెట్లో విద్యుత్ ధర తక్కువ ఉంటే ఆ రేటు మాత్రమే చెల్లించేలా నిబంధనను చేర్చాలని మంత్రి ఆదేశించారు. ఈ నిబంధనను టెండర్ దరఖాస్తులోను, పిపిఏ నిబంధనలల్లోనూ ఖచ్చితంగా పొందుపరచాలని, దీనివల్ల విద్యుత్ సంస్థలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో విద్యుత్ కొనుగోలులో ధరలు తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో సాంప్రదాయేతర ఇంధన వనరులైన విండ్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల విద్యుత్ కొనుగోలు వ్యయం కూడా తగ్గే అవకాశం ఉంటుందని, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకునే సమయంలో ఈ అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. విద్యుత్ రంగంలో దేశానికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విభాగాల్లో మార్గదర్శకంగా ఉందని మంత్రి కళా వెంకట్రావ్ ప్రశంసించారు. ఈ సమావేశంలో ఇంధనశాఖ సలహాదారు కె. రంగనాథం, ఏపిట్రాన్స్‌కో జేయండి దినేష్ పరుచూరి, ఏపి ట్రాన్స్‌కో న్యాయ సలహాదారు శివరావు, సిఈ ఐపిపి రాజబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రబంద్‌కు పవన్ కల్యాణ్ మద్దతు

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఈనెల 8న రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చిన కమ్యూనిస్టు పార్టీ నిర్ణయానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మద్దతు ప్రకటిస్తూ బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్, కడప ఉక్కుఫ్యాక్టరీ ఇస్తానని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన టిడిపి బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి 4ఏళ్లయినా ఆ హామీ పట్ల కనీసం స్పందించకుండా ప్రజలను తప్పుదారి పట్టిస్తుందంటూ కమ్యూనిస్టు పార్టీలు బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నాయి. రాష్ట్ర ప్రజలంతా ప్రత్యేక హోదా కావాలంటూ ఈ బంద్‌కు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు ప్రతిపక్ష వైసిపి, తదితర పార్టీలన్నీ ఇప్పటికే మద్దతు ప్రకటించాయి. ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షుడు షేక్ జలీల్ బంద్‌కు మద్దతును ప్రకటించారు.

మోడీ ప్రభుత్వంలో పూర్తి చివరి బడ్జెట్ ఇదే

ప్రధానమంత్రి, మంత్రి కెటిఆర్‌పై ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి ఫైర్



హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వంలో పూర్తి చివరి బడ్జెట్ ఇదేనని ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ హాల్ మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. మోడి ప్రసంగం చవకబారుగా ఉందన్నారు. టి బిల్లును మోడి వెటకారంగా మాట్లాడటం దారుణం అన్నారు. తెలంగాణా ఆకాంక్షలను నెరవేర్చింది కాంగ్రెస్ అన్నారు. తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చేందుకు యుపిఎ బిల్లు తెలిపిందన్నారు. తెలంగాణను మోడి అవమానించారని, దీనికి బిజెపి క్షమాపణ చెప్పాలన్నారు. మోడి, కెసిఆర్‌లు బడా చోర్‌లు, చోటాచోర్‌లు అన్నారు. తలుపులు మూసి రాష్ట్ర విభజన చేశారని అన్ని పార్లమెంట్‌లో చెప్పుతున్నారని, అంజయ్యను ముఖ్యమంత్రిగా ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. సంజీవరెడ్డి, అంజయ్య, పివిలను సిఎంలు, పిఎంలు చేసింది మోడి మరిచిపోయారని అంటూ ప్రశ్నించారు. 1991లో పార్టీ అధ్యక్షుడిగా, ప్రధానిగా కీలక పోస్టుల్లో నియమించింది కాంగ్రెస్ అన్నారు. పోలవరం, రైల్వే జోన్‌తో పాటు రాష్ట్ర విభజన హామీలను పార్టీ విస్మరించిందన్నారు. ఇలాంటి మాటలను మోడి హోదాకు తగదన్నారు. ఉక్కు కర్మాగారం, ఎయిమ్స్, హైకోర్టులాంటి ఎన్నో సమస్యలు పరిష్కరించలేదన్నారు. తిరుపతిలో ఏపీ హోదాపై ఇచ్చిన మాటను మోడి మరిచిపోయారని, వెంకన్నకు మోడి శఠగోపం పెట్టారన్నారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారన్నారు. పరిపాలన, నీటి పంపకాల విషయంలో విఫలం అయ్యారని, విభజన అమలు విషయంలో ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోబెట్టి మాట్లాడలేదన్నారు. రాజస్థానంలో జరిగిన బై ఎలక్షన్‌లో బిజెపి పరాజయం పాలైందన్నారు. చట్ట సభలలో ఏ బిల్లునైనా ఓటింగ్ వేసే సమయంలో పార్లమెంట్ తలుపులను మూసి బిల్లులను ఆమోదిస్తారని, ఈవిషయం ప్రధానికి తెలియక పోవడం శోచనీయమన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టు కుందన్నారు. తెలంగాణలో బిజెపి జెండా ఎగరదానికి పాక్కులేదన్నారు. వెంకయ్యనాయుడు మాట్లాడిన మాటలను అమలు చేయలేదని, ఈ దేశానికి ఆదర్శవంతమైన వాజ్‌పేయి పేరు ఒక్క పథకానికిలేదన్నారు. పార్టీలోని సినియర్ నాయకులకు మాట్లాడే స్వేచ్ఛలేదన్నారు. మీరు ప్రధానమంత్రిగా నాలుగు సంవత్సరాలుగా ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ విభజన చట్టంలో ఏ ఒక్క హామీ ఎందుకు అమలు చేయలేదన్నారు. ఎపిఏ విభజించి మాట్లాడే మోడి రాష్ట్రాలలో ఉన్న సమస్యలను యుపిఏ పరిష్కరించిందన్నారు. ఇప్పుడు మోడి ప్రభుత్వం అది మరిచిపోయిందన్నారు. మోడి ప్రధాని అయిన తరువాత తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారన్నారు. ప్రధానిగాని సిఎం మోడి అవమా నించారని, మోడి సిఎం అయిన తరువాత తెలం గాణాకు చేసిందని ఏమీ లేదన్నారు. అద్వాని, వాజ్‌పాయ్‌లాంటి నేతలను అవమానిస్తున్నా రన్నారు. బిజెపి మంత్రులు, ఎంపిలను మోడి కట్టుబానిసలుగా చూస్తున్నారని, రాజస్థాన్ ఫలితాలతో మోడి ఆందోళననే పిఎం స్పీచ్ కనిపించిందన్నారు.

అత్యాధునిక సౌకర్యాలతో మెరుగైన చికిత్సలు

- రాష్ట్రవ్యాప్తంగా 40 డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు
- త్వరలోనే ఖాళీగా ఉన్న వైద్యులు, ఇతర పోస్టుల భర్తీ
- వచ్చే నెల నుంచి ఆశావర్కర్లకు రూ. 6వేలు చెల్లిస్తాం: మంత్రి లక్ష్మారెడ్డి



బుధవారం మెదక్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి లక్ష్మారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి / మెదక్

ప్రభుత్వ ఆసుపత్రులకు పోయి ఉన్న అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేస్తూ నేడు అత్యాధునిక సౌకర్యాలతో కార్పోరేట్ ఆసుపత్రులకంటే దీటుగా రోగులను చికిత్సలు అందిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఆయన ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించి ఎంసిహెచ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వసతులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రి రావాలంటేనే ప్రజలు బెంబెలెత్తిపోయే పరిస్థితి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో సిబ్బంది సహకారంతో ఎన్నో మార్పులను తీసుకువచ్చి ప్రభుత్వ ఆసుపత్రులను అత్యుత్తమ చికిత్స కేంద్రాలుగా తీర్చి దిద్దామన్నారు. చిన్న చిన్న రోగాలకు మందులు ఇచ్చి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను హైదరాబాద్ పంపించే వారని, ఇప్పుడు దానికి పూర్తి భిన్నంగా పిహెచ్‌సిల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రులతో పాటు ఇతర ఆసుపత్రుల్లో కలిపి 40 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే కొన్ని వినియోగంలోకి రాగా ఈనెల చివరిలోగా అన్ని కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుంది. కేసీఆర్ కిట్ పథకం ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న వైద్యుల కొరత మరి కొద్ది రోజుల్లోనే తీరుతుందని, దానికోసం రాష్ట్రవ్యాప్తంగా 17వేల ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా మెదక్ జిల్లా ఆసుపత్రికి 34 మంది వైద్యులను కేటాయించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే మెదక్ జిల్లా సుపత్రిలో 20 పడకల న్యూబోర్న్ బేబీ కేర్ సెంటర్ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామీణ స్థాయి నుంచి రోగులకు అవగాహన కల్పించడంతో పాటు వైద్యసేవలందిస్తున్న ఆశావర్కర్లకు సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందని, అందులో భాగంగానే వచ్చే నెల నుంచి ప్రతి ఆశావర్కర్‌కు రూ. 6వేలను వారి స్వంత ఖాతాల్లోకే నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. సంతానం లేక ఎంతో మంది భార్యలు ఎదుర్కొంటున్నారని, సంతానం కోసం ప్రయివేట్ ఆసుపత్రుల చుట్టు తిరుగుతూ అప్పులు చేసి లక్షలు వెచ్చిస్తున్నారన్నారు. ఆ సమస్య పరిష్కారానికి మొట్ట మొదటి సారిగా గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ సంతాన సాఫల్య కేంద్రం ప్రారంభించడం జరిగిందని, ఇప్పుడు అక్కడ వందల్లో ఓపి ఉందని తెలిపారు. త్వరలోనే అన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లోనూ ఈ కేంద్రాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలం నుంచి ఫర్నీచర్ వరకు ఎక్కడా రాజీ పడకుండా కార్పోరేట్ తరహాలో మార్పులు చేసి నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని కొనుగోలు చేస్తూ ఆరోగ్యశాఖ పని తీరును పూర్తిగా మార్చు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ కృష్ణమూర్తి, ఇంచార్జి కలెక్టర్ మానిక్‌రాజ్ రాజ్, జెసి నగేష్, డిసిహెచ్ డాక్టర్ చంద్రశేఖర్, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, జెడ్పి చైర్మన్ రాజమణి మురళీ యాదవ్, ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్ దేవేందర్‌రెడ్డి, వైద్యులు శివదయాల్, నవీన్, వెంకటస్వామి, చంద్రశేఖర్‌లతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బుధవారం యాదాద్రిజిల్లా చౌటుప్పల్‌లో మాట్లాడుతున్న గవర్నర్ నరసింహన్

తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్

గవర్నర్ నరసింహన్

చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: భారత భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని రాష్ట్ర గవర్నర్ నర్సింహన్ అన్నారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం తన సతీమణితో కలిసి సందర్శించారు. వసతి గృహంలోని గదులు, సౌకర్యాలు, భోజన సదుపాయాలు, విద్యా బోధన, తదితర అంశాలన్నింటిని పరిశీలించి విద్యార్థులను అడిగి విషయాలను తెలుసుకున్నారు. వారికి జరుగుతున్న బోధన పద్ధతులు, భోజన సదుపాయాల అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయం, కంప్యూటర్ల కోసం రూ.లక్ష విద్యార్థినిల కొరకు మేరకు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్ దాగివున్నదన్న విషయాన్ని గమనించాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనలో ముందుకు సాగితే సాధించలేనిది లేదు లేదన్నారు. భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఘనమైనదన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వేరుకాదని ఆ తరువాత గురుకుల అన్న నామాకరణంలో స్పష్టించడంలో గురుశిష్యుల పరంపర అనే విషయాన్ని గురించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిలో క్షేమాగుణం ఉండాలని, మాత, పితృ, గురుదేవోభావ అన్న అంశాలను త్రికరణశుద్ధితో అనుసరించాలన్నారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పెద్దలను, వికలాంగులను గౌరవించాలన్నారు. గురుకుల పాఠశాలలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కర్మాగారాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, నిర్వహకులు గవర్నర్ దంపతులను ఘనంగా సత్కరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరగా ప్రభుత్వం తప్పకుండా వాటిని పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అంతకు ముందు దండుమల్కాపురంలోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనితారామ చంద్రన్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రవినాయక్, డీఆర్‌డీఓ వెంకటేశ్వర్, బిక్షం, జెడ్పీటీసీ బుచ్చిరెడ్డి, సర్పంచ్ లావణ్య, అరుణ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గాంధీలో ముగిసిన జూడాల ఆందోళన

చిలకలగూడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య విద్యాసంచాలకులు డాక్టర్ రమేష్‌రెడ్డి చొరవతో గాంధీ ఆసుపత్రిలో జూనియర్‌డాక్టర్ల ఆందోళనకు బుధవారం సాయంత్రం తెరపడింది. సామరస్యపూర్వకంగా ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాలులో జూనియర్ వైద్యుల సంఘం డాక్టర్ సంజయ్, డాక్టర్ వినీత్, డాక్టర్ హర్ష, రవీంద్రప్రసాద్, ఉదయ్‌ల బృందం వారి సమ స్యలను డిఎంఇ ముందు ఏకరువుపెట్టగా వాట న్నింటిని సానుభూతితో పరిశీలిస్తానని ముఖ్యంగా ప్రైవేట్ వ్యక్తులు గాంధీ ఆసుపత్రిలో రోగులనుంచి రక్తం సేకరించడాన్ని నేరంగానే పరిగణిస్తామని సూప రింటెండెంట్ శ్రవణ్‌కుమార్ వైద్య విద్యార్థులను వేరు చేసి చూడలేదని వారిపట్ల ఏ విధమైన ద్వేషభావం లేదని డాక్టర్ రమేష్‌రెడ్డి వివరణ ఇచ్చారు. గాంధీ ఆసుపత్రిలో అధికారికంగా 1014 పడకలు ఉంటే అనధికారికంగా రెండువేల మంది ఐపి రోగులు చికిత్స పొందుతున్నారని 28 ఆపరేషన్ థియేటర్ల ద్వారా ప్రతి రోజు చిన్నాపెద్ద అన్నీ కలిపి 450కిపైగా ఆపరేషన్లు జరుగుతున్నాయని, మ్యాన్‌పవర్ తక్కువగా వున్నా సానుభూతితో సేవలను అందిస్తు న్నామని ప్రభుత్వానికి సిబ్బంది కొరత గురించి ప్రతిపాదనలు పంపామని ఆయన వివరించారు. గాంధీ ఆసుపత్రికి ఎంతో ఆదరణ ఉందని, వారికి జవాబుదారిగా ఉండాలని, వారికి అవసరమైన వైద్య సహాయం అందించాల్సి న బాధ్యత తమపై ఉంద న్నారు. జూనియర్ డాక్టర్లు ప్రైవేట్‌ల్యాబ్ నిర్వాహకులనుంచి డబ్బులు తీసుకున్నట్లు తాను చెప్ప లేదని బహుషా వారు ఊహించుకుని రాసి ఉండ వచ్చని సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్‌కుమార్ తెలి పారు. వ్యవస్థలో మార్పులు రావాలని, నూతనంగా వచ్చిన సాంకేతిక విధానాలను పిజిలు, జూడాలు అలవర్చుకోవాలని, ఎమర్జెన్సీ ల్యాబ్‌లో ఫలితాలు గంటలోపే వస్తాయని అవి ఫలితాలు ఆన్‌లైన్‌లోనే పొంద వచ్చని ఈ విసయంలో అవగాహనా లోపం వల్ల పొరపాట్లు దొర్లాయని జూనియర్ పట్ల తమకు ద్వేషభావం లేదని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. 300 మంది జూనియర్లతోపాటు ఆర్ఎంఓలు జయకృష్ణ, డాక్టర్ నరసింహారావు నేత, డాక్టర్ సాల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో ఆందోళన విరమణకు ముందుజూడాలు

అన్ని శాఖల సమన్వయంతోనే ఉత్తమ ఫలితాలు

ఐటీ శాఖతో ప్రజలకు మెరుగైన సేవలందేలా చూడండి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: వివిధ శాఖలలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు అందాలంటే అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్కే జోషి అన్నారు. ప్రతీ శాఖ స్వయంగా లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలని సూచించారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయం అనుబంధరంగాలు, ఫైనాన్స్, రెవెన్యూ, ప్లానింగ్, జీఏడీ, హోం, లా, పరిశ్రమలు, ఐటి, అటవీ, పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన పంటల సాగు, నీటి వసతి, పాల ఉత్పత్తి, చేపల ఉత్పత్తి, పెంపకం, ఎరువులు, విత్తనాల పంపిణీ, పశుగ్రాసం, ఉత్పాదకత, గుడ్డు, మాంసం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. చేపల పెంపకంపై మత్స్యశాఖ, నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ పంటల సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, మార్కెటింగ్, గొడౌన్ల సామర్థ్యం, వ్యవసాయ యాంత్రీకరణ, సబ్సిడీలు, సేంద్రీయ ఎరువుల వాడకం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. వ్యవసాయ, నీటి పారుదల శాఖలు సంయుక్తంగా పంటల సాగుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వ్యవసాయ, నీటి పారుదల శాఖలు సంయుక్తంగా పంటల సాగుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మైక్రో డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలనీ, తక్కువ నీటితో ఎక్కువ ఉత్పాదకత సాధించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. అటవీ శాఖకు సంబంధించి సమీక్షిస్తూ ఎయిర్, వాటర్, క్వాలిటీ ఇండెక్స్, గ్రౌండ్ వాటర్ క్వాలిటీ, నాణ్యత, ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం, డీగ్రేడ్ ఫారెస్ట్‌లో మొక్కలు నాటడం వంటి పనులు చేపట్టాలన్నారు. అటవీ, పీసీబీ, ఇపిటిఆర్ఐ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎక్సైజ్, జీఎస్టీ, రిజిస్ట్రేషన్లు, మైనింగ్‌ల ద్వారా ఆదాయపు వివరాలు తెలుసుకున్నారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రజలకు ఉపయోగపడే ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీషుతో పాటు తెలుగులోనూ జారీ అయ్యేలా అనువాద శాఖ ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. టెక్స్‌టైల్ పార్కు, ఫార్మాసిటీ, ఇండస్ట్రియల్ క్లస్టర్, ఇఓడిబి, టీఎస్-ఐపాస్, ఫుడ్ ప్రాసెసింగ్, జినోం వ్యాలి, లెదర్ పార్కు, ఈ ప్రొక్యూర్‌మెంట్ తదితర అంశాలపై పురోగతిని సమీక్షించారు. ఐటీ శాక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని అప్‌డేట్ చేయాలన్నారు. వివిధ శాఖల వెబ్‌సైట్‌లను సమీక్షించాలనీ, సేవల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారీ, ముఖ్య కార్యదర్శులు ఆధర్ సిన్హా, రామకృష్ణారావు, సోమేష్ కుమార్, రజత్ కుమార్, రాజీవ్ త్రివేది, వికాస్‌రాజ్, సివి ఆనంద్, జయేష్ రంజన్, శాలినీ మిశ్రా తదితర సీనియర్ ఐఏఎస్‌లు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌డిపి ప్రాజెక్టు పనుల వేగం పెంచండి: మంత్రి కెటిఆర్




హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఎస్ఆర్‌డిపి ప్రాజెక్టు ప్రభుత్వ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని, ఈ పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. బుధవారం ఎస్ఆర్‌డిపి పనులపై బేగంపేట కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ట్రాన్స్‌కో, జలమండలి, సిపిడిసిఎల్, జిహెచ్‌ఎంసి అధికారులు సమన్వయం సమావేశంలో మంత్రి ఎస్ఆర్‌డిపి పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఆర్‌డిపి ప్రాజెక్టు పనుల కోసం తరలించనున్న విద్యుత్, వాటర్ వర్క్ లైన్ల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులపైన ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఎస్ఆర్‌డిపి ప్రాజెక్టు ప్రభుత్వ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అన్నారు. దీని పనులను వేగంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రధానంగా శాఖల మధ్య సమన్వయానికి ఇలాంటి సమావేశాలు తరుచుగా నిర్వహించలని, ఎధైనా సమస్యలుంటే తనకు నేరుగా తెలుపాలని సూచించారు. సంబంధిత శాఖలన్ని సమన్వయంతో ముందుకు సాగితేనే పనులు వేగవంతం అవుతాయన్నారు. జలమండలి, విద్యుత్‌శాఖల లైన్ల తరలింపు పనులకు సాధ్యమైనంత త్వరగా చేసేందుకు టెండర్ గడువు తగ్గించాలన్నారు. శాఖల మధ్య ఆర్థిక పరమైన లావాదేవీలు(తరలింపు, రోడ్ రిస్టోరేషన్ పనులు ఫీజులు) పూర్తి అయ్యేదాకా పనులు ఆపకుండా వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఎస్ఆర్‌డిపి పనులకు అవసరం అయిన భూసేకరణ సమస్యలపైన మంత్రి, జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ యంత్రాంగంతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. ఎస్ఆర్‌డిపి పనుల్లో భాగంగా కామినేని, ఎల్‌బినగర్, బయోడైవర్సిటీ పార్కు, చింతల్‌కుంట, దుర్గం చెరువు వంటి ప్రాంతాల్లో చేపట్టిన పనులపైన ఈ సమావేశంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు.

బ్లాక్ మనీ తెస్తానని ఇంత వరకు తేలేదు: విహెచ్



హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: బ్లాక్ మనీ తెస్తానని ఇంత వరకు తేలేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులో మాట్లాడారు. జిఎస్ వల్ల రేట్లు పెరిగాయని, పెట్రోల్, గ్యాస్, కందిపప్పు, నిత్యావసర అన్ని రేటు పెరిగాయన్నారు. జిఎస్‌టి ఎఫెక్ట్‌ను రాజస్థాన్‌లో ప్రజలు చూపించారు. కర్ణాటకలో యడ్యూరప్పను సిఎం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని, కానీ కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నార. మునుపటి ఎన్నికల్లో అబద్దాలు చెప్పి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు కర్ణాటకలో గెలుపుకోసం బోఫోర్స్ కుంభకోణం మరోసారి తెరపైకి తెసు_ుందన్నారు. కాంగ్రెస్‌పై ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా రాహుల్‌గాంధీ లాంటి సమర్థనాయకుడు ఉన్నాడని, కాంగ్రెస్ విజయం తథ్యం అన్నారు. కెసిఆర్ గొప్పలు చెప్పుతున్నారని, కేంద్రం సహాయం సాధించడంలో విఫలం అయ్యాడన్నారు. ఇక్కడ మాత్రం మళ్లీ అధికారంలోకి రావడానికి రాష్ట్రంలో హత్యారాజకీయాలను ప్రోత్స హిస్తున్నారడన్నారు.

సిఎం కుర్చీపై కూర్చునే నైతిక హక్కు కెసిఆర్‌కు లేదు: సిపిఐ కార్యదర్శి చాడ



హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కుర్చీ మీద కూర్చునే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి సిహెచ్ వెంకటరెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దా నాలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చేందరాని చెప్పారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా మహాసభలు మెహిదీపట్నంలో బుధవారం జరిగాయి. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సమరం సాగిస్తామని చెప్పారు. లౌకిక, ప్రజాస్వామ్య, ప్రజాతంత్ర, వామపక్ష శక్తులతో ఐక్యవేదికను ఏర్పాటు చేసి పోరాటాలు సాగించడం ద్వారా నరేంద్రమోదీ, కేసీఆర్ ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మతోన్మాద శక్తుల ఆగడాలు పెచ్చు పెరిగాయని, సంఘ్‌పరివార్, హిందుత్వ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. అవినీతి లేకుండా చేస్తామని చెప్పిన ప్రదాని దాన్ని పెంచి పోషిస్తున్నారని చెప్పారు. ఒక్క రూపాయి నల్ల ధనాన్ని కూడా తీసుకురాలేక పోయారని వెల్లడించారు. మైనార్టీ, దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలని చెప్పిన కేసీఆర్ భర్తీ చేసింది ఏడు వేలు మాత్రమే నని వ్యాఖ్యానించారు. కేజీ టు పిజీ, విద్య, వైద్యం అందడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర కమిటీ కార్యదర్శి నరసింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు పి నర్సింహ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షహానా అంజుమ్, ప్రేంపావని, బోస్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ తప్ప మిగితా పార్టీ నేతలు కాంగ్రెస్‌లోకి రండి: కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీరామచంద్ర కుంతియా

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ తప్ప ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీరామచంద్ర కుంతియా అన్నారు. బుధవారం మాజీ పిసిసి అధ్యక్షులు మల్లు అనంత రాములు వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్‌లో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగానికి దన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో ప్రసంగించిన ప్రధాని మోడి తీరు పచ్చి అవకాశ వాదాన్ని తలపిస్తుందని కాంగ్రెస్ లెజిస్టేచర్ పార్టీ ఉప నాయకుడు ఎంఎల్‌సి పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్‌లో తలుపులు మూసేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను చేశారని ప్రధాన మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి నిసిగ్గుగా అనడం శోచనీయం అన్నారు. దీనితో పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణవాదుల, అమరవీరుల త్యాగాన్ని చిన్నబుచ్చిన దీనికి రాష్ట్ర బిజెపి వర్గాలు ఏమి సమాధానం చెప్తాయని పొంగులేటి ఎద్దేవాచేశారు. విభజన చట్టంలో హామీల అమలు గురించి మంగళవారం లోకసభలో ప్రతిపక్ష నాయకుడు ప్రముఖ దళిత నాయకుడైన మల్లి ఖార్జున ఖర్గే ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఉంటే టిడిపి, బిజెపి మ్యాచ్ ఫిక్సింగ్ పాల్పడి ఆయన ప్రసంగానికి అడ్డుతగిలారన్నారు. అసలు విభజన హామీలు అమలు బాధ్యత ప్రధానిదా, ప్రతిపక్ష నాయకుడిదా తెలుసుకోలేని కనీస ఇంగిత జ్ఞానం టిడిపి, బిజెపి అనుకూల పక్షాలకు లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర విభజన హామీలు గురించి ఖర్గే ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే టిఆర్ఎస్ సభ్యులు మిన్నకుండిపోయారన్నారు. ప్రాణహిత చేవెళ్లకు జాతీయ హోదా, వరంగల్‌లో రైల్వే కోచ్, తెలంగాణకు రావాల్సి న నిదులు గురించి పార్లమెంటులో అడిగే దిక్కులేకుండద పోయిందన్నారు. ఎన్నిరోజులైనా అసెంబ్లీ సమావేశాలను నిర్వహిస్తామని టిఆర్ఎస్ అన్నారని, ఈ విషయమైన అసెంబ్లీలో హామి ఇచ్చారని, కానీ అసెంబ్లీని ప్రోరోగ్ చేశారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ హత్యలకు టిఆర్ఎస్ వర్గాలే చేస్తున్నాయని, రౌడీయిజం ఘటనలకు సమాధానం దాటవేసేందుకు టిఆర్ఎస్ అసెంబ్లీని ప్రోరోగ్ చేసిందన్నారు.

మైనింగ్ శాఖ డైరీని ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: గనుల శాఖాధికారుల-2018 డైరిని గనుల శాఖ మంత్రి కె.తారకరామారావు బేగంపేట క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. డైరక్టర్ ఆఫ్ మైన్స సుశీల్‌కుమార్ ఆధ్వర్యంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖాధికారులు సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గనుల శాఖాధికారుల సంఘానికి మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు.

మద్దతు ధరకు మిర్చి కొనుగోళ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎండు మిర్చిని మద్దతు ధరలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. రాష్ట్రంలో 68,414 హెక్టార్లలో ఎర్ర మిర్చి సాగుకాగా, 87,220 మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వస్తుందని అధికారవర్గాలు అంచనా వేశాయి. గత అనుభవాల దృష్ట్యా ప్రస్తుత మార్కెట్‌లో ఎండు మిర్చి కొనుగోళ్లలో సమస్యలు లేకుండా, రైతులు నష్టపోకుండా ఏర్పాట్లు చేయాలని సూచించింది. ఎండు మిర్చి ఎక్కువగా సాగయ్యే ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ తదితర ప్రాంతాల్లో కొనుగోళ్లు సక్రమంగా జరిగేలా చూడాలని స్పష్టం చేసింది. ధరలు రానప్పుడు నిల్వ ఉంచేలా అవసరమైన కోల్డ్ స్టోరేజీలను కూడా గురి_ంచాలని సూచించింది. ఇందుకు జాయింట్ కలెక్టరు ఛైర్మన్‌గా జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎండు మిర్చి కొనుగోళ్లపై సమీక్షించి తదనుగుణంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. వీటితోపాటు, కోల్డ్ స్టోరేజీలు, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేసేలా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపింది. రైతులు కమిషన్ ఏజెంట్ల బారిన పడి నష్టపోకుండా వారిని నియంత్రించాలని స్పష్టం చేసింది.

యాత్ర నిరుద్యోగుల కోసం కాదు, పదవుల కోసం!: కర్నె ప్రభాకర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కాంగ్రెస్ నాయకులు చేయనున్న యాత్ర నిరుద్యోగుల కోసం కాదని..వారి పదవుల కోసమని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అస్థిరపర్చే కుట్రలో కా ంగ్రెస్ పార్టీ ఒక అబద్దాన్ని పదేపదే చెబుతూ దివాలకోరు రాజకీయాలను ప్రదర్శిస్తుందని ఆయన విమర్శించారు. బుధవారం టిఆర్ఎస్ఎల్పీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వారు పాలించిన పదేళ్లు ఏనాడు నిరుద్యోగులన పట్టించుకోకుండా వదిలేసి ఉసురుపోసుకున్న కాంగ్రెస్ ఇప్పుడు ఉద్యోగ నియామకాల గురించి మాటా్ల డటం వంద ఎలుకలను తిన్న పిల్లి కాశీకి పోయినట్లు ఉందని కర్నె ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలించిన పదేళ్లలో కేవలం 24 వేల ఉద్యోగ నియామకాలే జరిగితే అందులోనూ సింహభాగం సీమాంధ్ర ప్రాంతానికి చెందినవారికే కట్టపెట్టడం ద్వారా తెలంగాణ నిరుద్యోగులకు మొండిచేయి చూపి ద్రోహం చేసినప్పుడు అప్పుడు ఎమ్మెల్యేగా మంత్రిగాఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎందుకు నోరుమెదపలేదన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఈమూడున్నరేళ్ల కాలంలోనే 81,739 ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపట్టిన సిఎం కేసిఆర్‌పై అవాకులు చేవాకులు పేలడం కాంగ్రెస దద్దమ్మ రాజకీయాలకు పరాకాష్ట అని ప్రభాకర్ నిప్పులు చెరిగారు. ఉద్యోగ నియామకాలు నోటిఫికేషన్ విడుదల కాగానే కా ంగ్రెస్ పార్టీ అనుబంధ న్యాయ విభాగానికి చెందిన లాయర్లతో తప్పుడు కేసులు వేయిస్తున్న చరిత్ర కాంగ్రెస్ నాయకులదన్నారు.

నిజామాబాద్-శంకర్‌పల్లి 400 కెవి విద్యుత్ లైన్ల పూర్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: తెలంగాణాలో 400కెవి నిజామాబాద్-శంకర్‌పల్లి, మహేశ్వరం-మహబూబ్‌నగర్ లైన్ల పనులను పూర్తయ్యాయి. షెడ్యూల్ కంటే ముందే పూర్తి చేసినట్లు స్టెర్లైట్ పవర్ వేద్ తివారి తెలిపారు. నాణ్యతమైన విద్యుత్‌ను అందించే క్రమంలోనే ముందుగానే పూర్తిచేసినట్లు, 2018-19కి 2100 మెగావాట్లు, ఆర్ఇ పవర్ సుమారు 6016 మెగావాట్లకు పైగా అవసరమైన శిఖరాగ్ర లోడు అవసరాలను తీర్చడంలో సకాలంలో గ్రేడ్ అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమంలో శ్రీకారం చుట్టారు. ఈ ప్రణాళిక వరకు సంబంధించి ప్రస్తుతం ఉన్న బేస్ 15 సంవత్సరాల కంటే పాత, మౌలిక డిజైన్లు ప్రస్తుతం లభ్యతలేని కారణంగా, మాటీమ్ ఈ స్కీమ్ సమగ్రత కోసం భౌతికంగా ట్రేస్ చేస్తుందన్నారు.

వచ్చే నెల 15 నుండి ఆక్వాక్స్ ఎగ్జిబిషన్



మాట్లాడుతున్న మంత్రి తలసాని

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మార్చి 15వ తేదీ నుండి హైదరాబాద్‌లో ఆక్వాక్స్ ఇండియా-2018 అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి టి.శ్రీనివాసయాదవ్ వెల్లడించారు. సచివాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ సొసైటీ ఫర్ ఇండియన్ ఫిషరీస్ ఆక్వా కల్చర్ సంస్థ సహకారంతో ఈ ఎగ్జిబిషన్ 18వ తేదీ వరకూ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మత స్యకారులను సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు దీని ్న ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయంగా అభివృద్ధి పరచిన సాంకేతిక విధానాలు, కొత్త జాతులు వాటిని ఉత్పత్తి చేచే అవకాశాలు, నాణ్యమైన ఉత్పత్తులతోపాటు, వీటిపై వినియోగదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో దాదాపు 25 దేశాల నుండి వివిధ కంపెనీల ప్రతినిధులు, దేశంలోని అన్ని రాష్ట్రాల చేపల పెంపకందార్లు హాజరవుతారని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 74 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేశామని, దీని వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. సమీకృత మత్స్య భివృద్ధి పథకం ద్వారా దాదాపు వెయ్యి కోట్ల రూపాయల ఖర్చుతో మత్స్య విత్తన అభివృద్ధి, వేటకు సంబంధించిన పరికరాలు, మార్కెటింగ్ సదుపాయాలకల్పన, శిక్షణ తదితర కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఐ అభ్యర్థులు 17, 18వ తేదీల్లో రిపోర్టు చేయాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: పోలీసు శాఖలో పశ్చిమ మండల రీజన్ పరిధిలో రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా ఎంపికైన మహిళ, పురుష అభ్యర్థులు ఈ నెల 17, 18వ తేదీల్లో అంబర్‌పేట్‌లోని సెంట్రల్ పోలీసు లైన్స్‌లో గల పశ్చిమ మండల ఐజి కార్యాలయంలో రిపోర్టు చేయాలి. ఈ మేరకు పశ్చిమ మండల ఐజి స్టీఫెన్ రవీంద్ర బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులంతా ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య రావాలని, అందరు తమ తమ హాల్ టికెట్లతో పాటు ఒరిజినల్ సర్టిఫికేట్లను తేవాలని ఆయన తెలిపారు.

చిదిమేయొద్దు..







అమ్మపొత్తిళ్లలో వెచ్చగా పడుకోవలసిన ఆ పసికూనలు మురికి కాలువల పక్కన, చెత్తకుప్పలలో కనబడుతున్నారు. ఆ ముక్కుపచ్చలారని పసిపిల్లలు కుక్కలకు ఆహారం అవుతున్నారు. కళ్లు తెరిచి సమాజాన్ని చూసేలోపే చిదివేస్తున్నారు. అసలు పుట్టిందాకా ఎందుకు? అమ్మ కడుపులో ఉన్నప్పుడే పుట్టేది ఎవరో తెలుసుకోటానికి స్కానింగ్ సెంటర్లకి పరుగెత్తుతున్నారు. కాసుల కోసం కక్కుర్తిపడి, మానవతా విలువలను మరిచి పురిట్లోనే అర్థాంతరంగా చంపేస్తున్నారు.

ఆడపిల్ల అని తెలిసి అబార్షన్ చేయించుకునే వాళ్లల్లో చదువుకున్న వారూ ఉన్నారు. గ్రామాలలోనే కాదు పట్టణ ప్రజలు కూడా ఆడపిల్ల, మగపిల్ల అనే వ్యత్యాసం చూపిస్తున్నారు. కొన్నిచోట్ల పసరమందు వాడితే మగపిల్లలు అంటే ప్లస్ అనే నానుడిపోవాలి. ఇదివరకు రోజుల్లో ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టింది అని అనేవారు. ఇప్పుడు అలాంటి మహాలక్ష్మి పుడితే భారంగా, బరువుగా భావిస్తున్నారు. ఇంట్లో మహాలక్ష్మిలా తిరగవలసిన ఆడపిల్లలకి ఉనికే లేకుండా చేస్తుంటే బాధేస్తోంది. పుట్టిన ఆడపిల్లలకి సరిగ్గా పౌష్టికాహారం పెట్టక మధ్యలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. ఆడపిల్లలను ఇంకెక్కడైనా పుట్టనివ్వండి మా ఇంట్లో మాత్రం మగపిల్లాడే పుట్టాలి అని ముండిపట్టుపట్టి కూర్చునే వాళ్లు ఎంతోమంది ఉన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు కూడా స్కానింగ్ చేసి అమ్మాయి అబ్బాయి చెప్పాలంటే నోటితో చెప్పకుండా, పేపర్ మీద రాయకుండా ఆడపిల్ల అయితే శుక్రవారం రమ్మని, మగపిల్లాడు మంగళవారం రమ్మని చెప్పి చాలా తెలివి ప్రదర్శిస్తున్నారు. వాళ్ల ఆగడానికి అడ్డూ అదుపులేకుండాపోతుంది. బిడ్డ ఆరోగ్యం, అవయవాలు అన్నీ సరిగ్గా ఏర్పాడ్డాయో లేదు అని చూడటానికి వాడాల్సిన పరికరం కాస్త ఇప్పుడు పుట్టేది ఆడపిల్లా, మగపిల్లాడా అని తెలుసుకోవడానికి వాడుతున్నారు అంటే ఆశ్చర్యం కాదు. మగపిల్లాడిని కంటేనే ఇంటికి రా! లేకపోతే పుట్టింట్లోనే ఉండు అంటున్న మగవాళ్ల ఎందరో ...ఆడపిల్లలని కన్నావు అని వేధించే అత్తమామలు ఇంకేందరో. కాలం మారుతుంది. విజ్ఞానం పెరుగుతుంది. అయినా స్త్రీజాతి మీద వివక్షత ఏమాత్రం తగ్గడం లేదు. ఎట చూసినా లైంగిక వేధింపులు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు, ఆఖరికి అభం-శుభం తెలియని పసిపిల్లలపై అత్యాచారాలు వీటన్నింటికి కారణం మహిళా సెక్స్ నిష్పత్తి తగ్గిపోవడం దానికి మూలం నిరక్షరాస్యత కేరళలో అక్షరాస్యతాశాతం ఎక్కువ కాబట్టి ప్రతి 1000 మంది అబ్బాయిలకి 1040 అమ్మాయిలు ఉన్నారు. మన రాష్ట్రంలో కూడా ఆడ పిల్లల్ని కనాలి ఎటుపోతుందో ఈ సభ్యసమాజం అని అందరూ ఆలోచించు కోవలసిన ప్రశ్న. కని పెంచడానికి అమ్మ కావాలి, చివర వరకు తోడుండాలి కాబట్టి భార్య కావాలి, కానీ కడుపున పుట్టడానికి మాత్రం ఆడపిల్ల వద్దు. ఈ ఆడదే లేకపోతే అసల సృష్టే లేదు. మగవారికంటే ఆడవారు ఏమాత్రం తక్కువ కాదు. అన్ని రంగాలలో ముందుంటున్నారు. ఇద్దరు పిల్లలకు తల్లైనా మగాళ్లకి దీటుగా బాక్సింగ్ తే మేరీకామ్ కొవొచ్చు. దేశం మొత్తం తన ఆటతో తన వైపుకి తిప్పుకున్న పి.వి.సింధు కావచ్చు. తనగానంతో అందరినీ మంత్రముగ్దులను చేసిన లతామంగేష్కర్ కావచ్చు. ప్రజలకు సేవ చేసిన మదర్ తెరిస్సా, తన అందం, అభినయంతో ఆకట్టుకొని విశ్వసుందరి అయిన సుస్మితాసేన్, క్రికెట్లో సత్తా చాటుతున్న మిథాలీరాజ్, వ్యోమగామి సునీతావిలియమ్ ఇలా చెప్పుకుంఉట పోతే ఎన్నో ఆణిముత్యాలు భారతదేశం కీర్తి ప్రతిష్ఠలని ఎవరెస్టుమీద కూర్చోబెట్టారు. మన ఇంట్లో కూడా అలాంటి ఆడపిల్ల పుట్టొచ్చు. 30 పదులు వయసు మీదపడిన ఇంకా పెళ్లి కాని బ్రహ్మచారులు ఎంతోమంది ఉన్నారు. దీనికి కారణం ఆడపిల్లల సెక్స్ నిష్పత్తి దారుణంగా పడిపోవడమే. దేశంలో ప్రతి 1000మంది అబ్బాయిలకి 943 మంది ఆడపిల్లలు, ఆంధ్రప్రదేశ్‌లో 1000మందికి 993 మంది ఆడపిల్లలు మాత్రమే ఉన్నారు. దేశంలో 0-6 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలు అయితే 1000 మంది అబ్బాయిలకి 919 మంది ఆడపిల్లలు, ఆంధ్రప్రదేశ్‌లో 1000 మందికి 939 మంది ఆడపిల్లలు మాత్రమే ఉన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది.

తల్లిదండ్రుల్లో మార్పులు రావాలి. ప్రభుత్వాలు స్కానింగ్ సెంటర్ల మీద నిఘా పెట్టాలి. పిసిపిఎన్‌డిటి చట్టం పూర్తిగా అమలు చేయాలి. ఆడపిల్లల వల్ల కలిగే లాభాల గురించి పూర్తి అవగాహన కల్పించాలి. ఆడపిల్ల అంటే ఎక్కడో పిల్లో, మన ఇంటి పిల్ల కాదు అన్న పాతకాలపు ఆలోచనపోవాలి. ప్రజల్లో అలాంటి మార్పు గనుక రాకపోతే ఎన్ని చట్టాలు తెచ్చినా, స్కానింగ్ సెంటర్ల మీద నిఘా ఉంచకపోయినా కడుపులో పుట్టి కడుపులోనే కడతరిపోతుంది ఆడజన్మ. మొదటి సారి ఆడపిల్ల పుట్టిన వాళ్లు రెండోసారి మగపిల్లాడు కోసమే ఎదురు చూస్తున్నారు. మొదటిసారి ఆడపిల్ల పుట్టిన వారిమీద నిఘా ఉంచితే కొంతమంది ఆడపిల్లలనైనా మనం కాపాడుకోవచ్చు. ఇలాంటిది ఎన్నో రాష్ట్రాలలో అమలు చేసి విజయవంత అయ్యాయి. మన రాష్ట్రంలో కూడా ఇలాంటిది అమలు చేయాలి. ప్రభుత్వాలు కూడా ఆడపిల్లల కోసం బేటి బజావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, జననీ సురక్ష యోజన పథకాలను ప్రవేశపెట్టారు. అంగన్‌వాడిలు కూడా పాప కడుపులో ఉన్నది మొదలు పుట్టిన ఆరునెలల వరకు అన్ని మందులు ఆహార పదార్థాలు అందజేస్తున్నాయి. వాక్సిన్ల కూడా వేస్తున్నాయి. ఆడపిల్ల పుట్టకపోతే జాతి అభివృద్ధి ఒక్క అడుగు కూడా ముందుకు పడదు. తెలిసి తెలిసి ఆడపిల్లలకు అన్యాయం చేయవద్దు. ఆడపిల్లను బతికిద్దాం, కాపాడుకుందాం.

- కాసర సింధూరెడ్డి

30 పదులు వయసు మీదపడిన ఇంకా పెళ్లి కాని బ్రహ్మచారులు ఎంతోమంది ఉన్నారు. దీనికి కారణం ఆడపిల్లల సెక్స్ నిష్పత్తి దారుణంగా పడిపోవడమే. దేశంలో ప్రతి 1000మంది అబ్బాయిలకి 943 మంది ఆడపిల్లలు, ఆంధ్రప్రదేశ్‌లో 1000మందికి 993 మంది ఆడపిల్లలు మాత్రమే ఉన్నారు. దేశంలో 0-6 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలు అయితే 1000 మంది అబ్బాయిలకి 919 మంది ఆడపిల్లలు, ఆంధ్రప్రదేశ్‌లో 1000 మందికి 939 మంది ఆడపిల్లలు మాత్రమే ఉన్నారు



సహానుభూతితో మార్చుకోండి



వ్యథ ప్రతి గురువారం

తల్లిదండ్రులు ఎంత జాగ్రత్తగా పెంచినా ఈకాలం పిల్లలు ఎందుకో దారితప్పుతున్నారు. మమ్మల్ని మా అమ్మానాన్నలు పెంచిన విధంగానే మా పిల్లల్ని పెంచాం. అయితే లోపం ఎక్కడ వుందో తెలియడం లేదు. ఉన్న ఇద్దరు పిల్లలు ప్రేమలో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వారిని దారిలో పెట్టడం తెలియక సలహా కోరుతున్నాను. నా వయసు 32 ఏళ్లు. మా వారికి 35 సంవత్సరాలు. మాది మధ్యతరగతి కుటుంబం. ఆడపిల్లను ఎక్కువ చదివించడం మంచిది కాదని భావించి 15 ఏళ్ల వయసులోనే నాకు పెళ్లి చేశారు. నేను, మావారు ఇద్దరం 10వ తరగతి వరకు చదువుకున్నాం. స్వంతంగా చిన్నవ్యాపారం ప్రారంభించి సంసారం సాగిస్తున్నాం. కష్టపడి కూడబెట్టి స్వంత ఇల్లు కట్టుకున్నాం. పిల్లల్ని శక్తిమేరకు చదివిస్తున్నాం. మాకు ఒక అమ్మాయి, ఒక అబ్బాయి వున్నారు. మా అమ్మాయి ఇప్పుడు ఇంటర్ చదువుతున్నది. ఆమె పదవ తరగతిలో వుండగా ఒక అబ్బాయితో చనువుగా తిరగడం గమనించి మందలించాం. అతను ఒక మెకానిక్ షెడ్డులో పనిచేస్తున్నాడు. అతని తండ్రిని ఎవరో హత్యచేసి చంపేశారట. అతనిపైన ఒకటో, రెండో కేసులు కూడా వున్నాయని తెలిసింది. పైగా మా కులం కూడా కాదు. అమ్మాయిలో మార్పు రాకపోవడంతో హాస్టల్‌లో చేర్పించాం. అయినా మా కళ్లుగప్పి అతనితో ప్రేమ వ్యవహారం సాగిస్తున్నది. సెలవులు, పండుగలకు ఇంటికొచ్చినపుడు, గుళ్లు, స్నేహితులతో సినిమాల పేరు చెప్పి అతనితో తిరగడం చేస్తున్నది. ఇటీవల ఇద్దరు కలిసి వెళ్లిపోయి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. రాత్రిపూట మా సెల్‌ఫోన్ నుంచి రహస్యంగా అబ్బాయితో మాట్లాడటాన్ని మా అత్తగారు పసిగట్టడంతో తెలుసుకున్నాం. కాలేజీ మాన్పించి ఇంట్లోనే ఉంచేశాం. వారం క్రితం నెయిల్‌పాలిష్ తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. తెలుసుకుని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాం. తనకు అతనితో పెళ్లి చేయకుంటే ఏదో ఒకరోజు చచ్చిపోతానని మొండిగా వాదిస్తున్నది. ఆమె సమస్య ఇలా వుండగా ఎనిమిదవ తరగతి చదువుతున్న మా అబ్బాయి తనతోపాటు చదివే అమ్మాయితో తిరుగుతున్నాడని తెలిసింది. ఇద్దరు కలసి, క్లాసులు ఎగ్గొట్టి, సినిమాలకు వెళ్తున్నారు. అతని స్నేహితుని ద్వారా విషయం తెలుసుకుని అవాక్కు అయ్యాము. ఇంత చిన్నవయసులోనే అతను ఎందుకలా ప్రవర్తిస్తున్నాడో అర్థం కావడం లేదు. మా రెండు కుటుంబాలలోను ఎవరూ ఇలాంటి పనులు చేయలేదు. నేను, మావారు శ్రమను నమ్ముకుని గౌరవంగా జీవిస్తున్నాం. సాంప్రదాయబద్ధంగా జీవనం సాగిస్తున్నాం. పద్ధతైన మా కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఎందుకు దారితప్పుతున్నారో అర్థం కావడం లేదు. వారి మనసు మార్చి, సక్రమమైన దారిలో పెట్టేందుకు తగిన మార్గాలు చెప్పండి. -కె.లావణ్య, శ్రీకాకుళం

అమ్మా, ప్రేమలో పడటం అన్నది అంటు వ్యాధి కాదు. జన్యువుల ప్రభావం కూడా పెద్దగా ప్రభావం చూపదు. తల్లిదండ్రులు పద్ధతిగా ఉన్నంత మాత్రాన పిల్లలు ప్రేమలో పడకూడదని లేదు. అయితే కుటుంబ నేపథ్యం, పరిసరాలు, స్నేహితులు, హార్మోన్లు ఇతర అంశాలు వ్యక్తులను ప్రభావితం చేస్తుంటాయి. అలాగే మీడియా, సినిమాలు ప్రభావం చూపుతుంటాయి. మనం ఎంత జాగ్రత్తగా పెంచినా ఏదో ఒకదాని ప్రభావం మనిషిని దారి తప్పేలా చేయవచ్చు. దానినే పరిస్థితులు, పరిసరాల ప్రభావం అంటాం. మీ పిల్లలిద్దరూ అలా వున్నారంటే మీ పరిసరాలు బాగా వుండకపోవచ్చు. లేదా వారి స్నేహితుల ప్రభావం కూడా వుండవచ్చు. అన్నింటికంటే ముఖ్యం హార్మోన్లు కొందరిలో శృంగారకార రసాయనాలు ఎక్కువగా వుంటాయి. పరిసరాలు, పరిస్థితులు వాటిని ప్రేరేపిస్తాయి. ఆ సమయంలో అనుకూలంగా వున్నవారిపట్ల ఆకర్షణ పెంచుకుంటారు. దాని ప్రభావం వల్ల ఎదుటివారిలోని లోపాలను చూడలేరు. చదువులేని, నేరకుటుంబం నుంచి వచ్చిన అబ్బాయిని మీ అమ్మాయి ప్రేమించడానికి తపనే మూలం. అలాగే ఎనిమిదవ తరగతిలోనే మీ అబ్బాయి ప్రేమంటూ తిరగడాన్ని వ్యామోహంలాగే భావించాలి. ఇలాంటి వారిని హాస్టళ్లలో పెట్టడం వల్ల ప్రయోజనం ఉండదు. పైగా ఒక విధమైన వెసులుబాటు దొరుకుతుంది. ఇలాంటి పిల్లలకు అలాంటి స్నేహితులు దొరకుతారు. వారే వారిని మధ్యవర్తులుగా వ్యవహరించే అవకాశాలున్నాయి. కొంతమంది తమ స్నేహితుల ప్రేమ కోసం ఎలాంటి త్యాగం చేయడానికైనా సిద్ధపడుతుంటారు. వారి సెల్‌ఫోన్ల నుంచి మాట్లాడించడం, అవసరానికి డబ్బు సమకూర్చడం లాంటివి కూడా చేస్తుంటారు. ఇవన్నీ స్నేహానికి చిహ్నాలుగా భావిస్తుంటారు. అలాగే కొట్టి, హింసించి, గదిలో పెట్టి తాళం వేసి నియంత్రించలేం. దీనివల్ల కసి, క్రోధం పెంచుకుంటారు. డిప్రెషన్‌కులోనై ఆత్మహత్య ప్రయత్నాలు చేసే ప్రమాదం వుంది. కాబట్టి ఇద్దరు పిల్లల్ని మానసిక నిపుణుల వద్దకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ చేయించండి. వారు శాస్త్రీయమైన పద్ధతిలో వివేకాన్ని కల్పిస్తారు. లక్ష్యాన్ని నిర్దేశించి, దాని సాధనమీద దృష్టి పెట్టేలా చేస్తారు. 'ప్రవర్తన మార్పు' కోసం చికిత్సలు అందిస్తారు. కొన్ని ఉపశమన మార్గాలు, ధ్యానం, హిప్నాటిజం పద్ధతుల ద్వారా మనసును మార్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి, జీవితం, ఉద్యోగం, సంపాదన తదితర అంశాలకు వున్న సంబంధాలను వివరించి ఆలోచింపజేస్తారు. ఒకవేళ అవసరమైతే సైకియాట్రిస్టును కలిసి ఉద్వేగాలు, డిప్రెషన్ తగ్గడానికి మందులు వాడండి. తెలిసీ తెలియని వయసులో వున్న వారిపట్ల సహానుభూతితో వ్యవహరించండి. కౌన్సెలింగ్, చికిత్సలు పని చేయనప్పుడు కొంత కఠినంగా వ్యవహరించినా తప్పు లేదు. ❐



డాక్టర్ ఎన్.బి. సుధాకర్‌రెడ్డి


మేని ఛాయ



వేపాకును మించిన ఔషధమేదీ లేదని మనం తరచూ వింటూనే ఉంటాం. అయితే ఇది చర్మ సౌందర్యానికి కూడా ఉపయోగపడు తుందన్న విషయం చాలామందికి తెలియకపోవచ్చు. దీనిలో ఉండే యాంటిసెప్టిక్ గుణాలు గాయాలను పెరగకుండా, వాటివలన చర్మానికి ఎటువంటి హాని జరగకుండా కాపాడతాయి. అంతే కాకుండా విషజ్వరాలను అదుపుచేయగల శక్తిని కూడా వేపాకు కలిగి ఉంటుంది. కమిలిన, ఎర్రగా కందిపోయిన చర్మానికి వేపాకు ఇట్టే ఉపశమనాన్ని ఇస్తుంది. చర్మానికి ఎంతో చల్లదనాన్ని కూడా ఇస్తుంది. కొన్ని జ్వరాలు వచ్చి తగ్గాక వేపాకును స్నానానికి వాడటం మన సంప్రదాయంలో గమనించవచ్చు.

ఆధ్యాత్మికం వెంటనే ఫలితం!

సాయిబాబా కర్మసిద్ధాంతాన్ని గూర్చి సందర్శకులకు, భక్తులకు తెలిపేవాడు. అనేక గాథలతో ఆయన మనసు హత్తుకుపోయేవిధంగా కర్మను గురించి చెప్పేవాడు. చెడుపనులకు, చెడుఫలితం వుంటుంది. మంచి పనులకు మంచి ఫలితం ఉంటుంది. ఈ మంచి ఫలితమునుగాని, చెడుఫలితమునుగాని ఆ కర్త అనుభవించి తీరవలయును. ఆ అనుభవం ఈ జన్మలోనే జరుగవచ్చును. లేదా ఆ అనుభవం మరుజన్మలో జరుగవచ్చును. ఇందులకు ఉదాహరణగా సాయి రెండు మేకలగాథను తెలిపాడు. సాయిబాబా ఒకనాడు తాను చూచిన మేకల మందలోని రెండు మేకలను గమనించి, వానిని కొని, వాటికి కొంత శనగపప్పును కొని, అవి తినుటకు పెట్టాడు. ఆ మేకలు ఎంతో ప్రీతిగా తిన్నాయి. సాయి అలా చేయడం వింతగా తోచింది కొందరికి. వారు సాయిని ప్రశ్నించారు. సాయి అలా ప్రశ్నించిన ఒక వ్యక్తితో 'మీరు ఆ మేకల గాథను వినుడి. గత జన్మలో వారు (ఆ మేకలు)గా నుండెడివారు. వారిద్దరు ఒకే తల్లి బిడ్డలు. ఒకరిపై ఒకరికి గాఢమైన ప్రేమ యుండెడిది. రానురాను వారి సంపాదన పెరిగినది. వారి మధ్య శత్రుత్వం కలిగినది. అది పెరిగినది. ద్రవ్యమును అపహరింపదలచిరి. ఒకరి నొకరు చంపుకొనుటకు యత్నించిరి. ఒకనాడు అన్న తన సోదరుని బడితెతో కొట్టెను. చిన్నవాడు అన్నను గొడ్డలితో నరికెను. ఇరువురు చచ్చిరి. వారే ఈ జన్మయందు మేకలుగా పుట్టిరి' అని కర్మ సిద్ధాంతం ప్రకారం వారికి అట్టి హీనజన్మలు కలిగాయని చెప్పారు. ఒక్కొక్కసారి కర్మ సిద్ధాంతము వలన ఫలితము ఈ జన్మలోనే కలుగవచ్చును. సౌమిత్రి ఒకగాథను తెలిపారు. అది ఎండాకాలం. మిట్టమధ్యాహ్నం. వేది భరింపరానిదిగా ఉన్నది. భూమి అంతా మండుచున్నట్టు ఉన్నది. కాళీదాసు మహాకవి. ఏదో పని మీద వెళ్లి ఆ మండుటెండలో నగరానికి తిరిగి వస్తున్నాడు నడుస్తూ. ఆ మార్గంలో ఒక వ్యక్తి పాదరక్షలు లేకుండా నడుస్తున్నాడు. అతని కాళ్లు ఎండవేడికి బొబ్బ లెక్కిపోతున్నా యి. అతడు ఆ బాధను భరింపలేకుండా నడుస్తున్నాడు. కాళీదాసుకు ఆ వ్యక్తిమీద సానుభూతి కలిగింది. అపుడు కాళీదాసు తన పాదరక్షలను ఆ వ్యక్తికి ఇస్తూ 'నాయనా! నీవు వీటిని తొడుక్కొని ప్రయాణించు' అన్నా డు. ఆ వ్యక్తి కాళీదాసుకు కృతజ్ఞతలు తెలియచేసి ఆ చెప్పులు తొడు క్కొని హాయిగా వెళ్లిపోయాడు. కాళీదాసుకు పాదరక్షలు లేనందున ఆయన రికాళ్లు బొబ్బలెక్కుతు న్నాయి. అయినా, ఆ మహాకవి బాధపడక ఆనందించసాగాడు, ఎందుకంటే దుఃఖితుడైన వ్యక్తికి సాయం చేశానని. ఆ సమయంలో రాజుగారి పట్టపుటేనుగును తోలుకుంటూ మావటివాడు అటువైపుగా వచ్చి, కాలినడకన పోతున్న కాళీదాసు వద్ద ఆగి, ఆయనను ఆ మదపుటేనుగుపై ఎక్కించుకుని నగరానికి చేర్చాడు. భోజరాజు గజారూఢడైన కాళీదాసును చూచి 'మహాకవి! ఈ మదపు టేనుగు ఎక్కడ దొరికింది?' అన్నాడు. కాళీదాసు చెప్పులను దానం చేయటం వలన తనకు జరిగిన దాన్ని వివరంగా చెప్పాడు ఆదికవి.



-యం.పి.సాయినాథ్

అలవాటు మానాలంటే?

కొన్ని సరదాలు కాలక్రమంలో అలవాటుగా మారతాయి. ఇక అవి మానడానికి వారు పడేపాట్లు చూడాలి. అలాంటి అలవాట్లలో మనకు తెలీకుండా అలవాటయ్యేదే చాక్లెట్లు తినడం. చాలామంది అమ్మాయిలు క్యాడ్‌బరీస్, డైరీమిల్క్, ఫైవ్‌స్టార్ చాక్లెట్లంటే ఇష్టపడుతుంటారు. కొందరైతే రోజుకు ఒక్కటైనా తినకుండా ఉండలేరు. ఏమీ తోచకపోయినా, ఎక్కువ అలసిపోయినా, ఆలోచించాలన్నా వీరికి ఒక చాక్లెట్ కావల్సిందే. ఇలాంటి వారు అది అలవాటని తెలుసుకుని మానాలన్నా వారిలోని కోరికే గెలుస్తుంది. మీరు నిజంగా కోరికను జయించాలనుకుంటే ఈ చిట్కాలు పాటించండి.




- ఇలాంటి కోరిక జీవితకాలం చాలా స్వల్పం. ఆ సమయంలో కంట్రోల్ చేసుకోగలిగితే ఆ అలవాటుని మానడం చాలా తేలిక.
- మీరు చదువుతున్న పుస్తకం, లేదా పని పూర్తి చేసిన తర్వాత ఏమి తినాలనుకుంటున్నారో మనసులో అనుకోండి. లేదా ఏం చేయాలనుకుం టున్నారో ఆలోచించండి. దీనివల్ల మీ ఆలోచన చాక్లెట్ మీది నుండి దారి మళ్ళించబడుతుంది. లేదా మీ కోరిక బలీయత తగ్గించబడుతుంది. నీటిని ఎక్కువగా తాగడం వల్ల నోటికి రుచికరంగా ఏదైనా తినాలన్న కోరిక తగ్గుతుంది. నీరు ఎక్కువ తీసుకోవటం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇలాంటి వారు పూర్తిగా ఒకసారే చాక్లెట్లు మానేయకుండా ఇలా కోరిక కలిగినపుడు కొద్దిగా తినడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ❐

పిల్లలు ఇష్టంగా తినే గవ్వలు

కావలసినవి: మైదా-అరకేజి, పసుపు-చిటికెడు డాల్డా లేదా నూనె-మూడు టేబుల్‌స్పూన్లు కారంపొడి-ఒక టేబుల్‌స్పూన్లు, గరంమసాలా పొడి-అరటేబుల్‌స్పూన్, వాముపొడి-అర టేబుల్‌స్పూన్
ఉప్పు-తగినంత, నూనె-వేయించడానికి

తయారుచేసే విధానం: మైదా జల్లించుకుని కరిగించిన డాల్డా లేదా నూనె వేసి కలపాలి. ఉప్పు, కారంపొడి, గరంమసాలా పొడి, వాముపొడిచేసి, తగినన్ని నీళ్లు కలుపుకుంటూ గట్టిగా చపాతీపిండిలా చేసి మూత పెట్టి ఉంచాలి. గంట నానిన తర్వాత మళ్లీ బాగా పిసికి చిన్నచిన్న ఉండలు చేసుకుని దువ్వెన లేదా గవ్వలు పీటమీద బొటనవేలుతో గవ్వల్లా వత్తుకోవాలి. కడాయిలో నూనెవేడిచేసి ఈ గవ్వలను వేసి బంగారు రంగు వచ్చేవరకూ నిదానంగా వేయించుకోవా లి. చల్లారిన తర్వాత డబ్బాలో వేసుకోవాలి. గవ్వలను పలచగానే వత్తుకోవాలి. అలాగే పెద్ద మంట కాకుండా మధ్యస్తంగా వేడి ఉన్న మం ట మీద కాల్చుకుంటే బాగా కాలుతాయి. ❐





స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వం వహించిన చిత్రం ఇంటిలిజెంట్.. సాయిధరమ్‌తేజ్ హీరోగా నటించిన ఈసినిమా ఈనెల 9న రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా వినాయక్ మీడియాతో మాట్లాడారు..

ఒక పాటలో తేజ్‌ను చూస్తే చిరుసార్ కన్పించేస్తారు

సినిమా ఎలా వచ్చింది?
నిన్ననే కాపీ చూశాను.. చాలా హ్యాపీగా అన్పించింది.. సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుంది.

చిత్రం ఎలా ఉండబోతోంది?
ఇందులోయాక్షన్ తోపాటు మంచి హ్యూమర్ , ఎమోషన్స్ , ఫైట్లు , డాన్స్ అన్ని



ఉంటాయి.. 100శాతం కమర్షియల్ ప్యాకేజీ అనుకోండి.

ధరమ్‌తేజ్ ఎలా చేశాడు?
తేజ్ కష్టపడే మనస్థత్వం ఉన్న వ్యక్తి.. తన స్టైల్‌లో చాలా బాగా చేశాడు.. నటన చాలా బాగుంటుంది.. ముఖ్యంగా డ్యాన్సులు అదిరిపోయేలా చేశాడు.. ఒక పాటలో అయితే చిరంజీవిగారు కన్పించేస్తారు.

సినిమా కథ ఎలా ఉండబోతోంది?
చిన్నప్పటి నుంచి తన ఎదుగుదలకు కారణమైన ఒక వ్యక్తికి జరిగిన అన్యాయాన్ని హీరోఎదిరించి పోరాడుతూ, తన మైండ్ గేమ్‌తో స్నేహితులతో కలిసి ప్రతినాయకుడినిఎలా ఎదుర్కొన్నాడు. అనేదే సినిమా కథ.. ఇలా రేసీగా ఉంటుంది..

ఈ సినిమాకు తేజ్‌కు ఎలాంటి ఇమేజ్ వస్తుందో చెప్పగలరా?
ఈసినిమా తర్వాత తేజ్ పట్ల ఇతను ఎంత పెద్ద కథైనా మోయగలడు.. అనే నమ్మకం ఏర్పడుతుంది..

థమన్ సంగీతం గురించి చెప్పండి?
ఇంతకు ముందు నాయక్ సినిమా కోసం థమన్‌తో వర్క్‌చేశాను. .ఇపుడు ఈసినిమా కోసంచేశాను.. ఆయన సంగీతం చాలా బాగుంది.. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అయితే ఇంకా మెప్పిస్తుంది.. ఉన్న నాలుగు పాటలు సందర్భానుసారంగా వస్తూ మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తాయి..

చిరంజీవిగారితో వర్క్ చేయటానికి, తేజ్‌తో చేయటానికి తేడా ఏంటి?
చిరంజీవిగారితో వర్క్ చేసేటపుడు సెట్స్‌లో ఓ ఫోర్స్ ఉంటుంది.. నాలో కొంత టెన్షన్ ఉంటుంది. అదే తేజ్‌తో చేసేటపుడు చాలా రిలాక్స్‌గా చేశాను.. అంతే తేడా.. కానీ ఒక దర్శకుడిగా సినిమా అంటే ఉండే టెన్షన్ ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది.

> నాకైతే ఇపుడు రాజకీయాల్లోకి రావాలనే ఉద్దేశ్యం లేదు.. కొడాలి నాని ఒక సందర్భంలో సరదాగా అన్న మాట రకరకాల రూపాల్లో బయటికొచ్చింది.

ఈ మధ్య బయటి వాళ్ల కథలతోనే ఎక్కువ చేస్తున్నారు.. కారణం..
అన్ని కనథలూ చేయాలి..ఎప్పుడూ నా కథలేచేస్తే పెద్ద తేడా అన్పించదు.. రాఘవేంద్రరావుగారు చెప్పేవారు.. అపుడపుడు.. బయటి కథలుకూడ చేయాలని , అపుడే మనలోని కొత్త కోణాలు బయటికొస్తాయని.



న్యూఫోటో షూట్
-రాశీఖన్నా

మార్చి నుంచి ఎన్టీఆర్ మూవీ



నందమూరి యువ హీరో జూ.ఎన్టీఆర్ గత మూడేళ్లు ంలగా బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే.. టెంపర్ నుంచ్ఇ ఏమాత్రం స్పీడ్‌ను తగ్గించుకుండా జాగ్రత్తగా తనకుసెట్ అయ్యే కతళనే ఎంచుకుంటూ తన మార్కెట్ రేంజ్‌ను పెంచుకుంటున్నారు. చివరగా జై లవకుశతో మంచి హిట్ అందుకున్న తారక్ తదుపరి సినిమా కూడ అదే రేంజ్‌లో ఉండాలని ట్రైచేస్తున్నారు.. తన 28వ సినిమాకోసం అభిమానులు కూడ చాలానే ఎదురుచూస్తున్నారు.. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కబోయే ఈ ప్రాజెక్టు గత ఏడాది పవన్ అతిథ్యంలోపూజా కార్యక్రమాలను జరుపుకున్న సంగతి తెలిసిందే.. అయితే సినిమా షూటింగ్‌ని మరికొన్ని రోజుల్లో త్రివిక్రమ్ పట్టాలెక్కించేందుకు రెడీ అయ్యారు.. ఇప్పటికే ప్రీప్రొడక్షన్ వర్క్‌ను పూర్తిచేసినట్టు తెలుస్తోంది..

అలాంటి వాయిస్‌తో డబ్బింగ్ సరికాదు



టాలీవుడ్ బ్యూటీ అని స్వీటీగా జనాలు పిలుచుకునే సుందరి అనుష్క శెట్టి.. 2005లో ఇండస్ట్రీలోకి వచ్చిన ఈ భామ ..ఇప్పటికీ తన పాత్రలకు డబ్బింగ్ చెప్పుకోవటం లేదు.. నిన్నకాక మెన్నొచ్చిన హీరోయినర్లు కూడ తెలుగు పలుకులతో ఆకట్టుకుంటున్నా.. అనుష్క మాత్రం ఇప్పటి వరకు ప్రయత్నించలేదు.. తనకు తెలుగు మాట్లాడటం వచ్చినా.. ఉద్దేశ్య పూర్వకంగానే డబ్బింగ్ చెప్పటం లేదని అంటోంది స్వీటీ.. తను చేస్తున్న పాత్రలకు తన గొంతు అసలు సెట్ కాదన్నది ఈమె వాదన.. అప్పట్లో అరుంధతి నుంచి గత వారం వచ్చిన భాగమతి వరకు అనేక సినిమాల్లో సీరియస్ తరహాలోగా సాగే పాత్రలను పోషించానన్న స్వీటీ.. తన గొంతు మాత్రం ఈ పాత్రలకు ఏ మాత్రం అనువుగా ఉండదని అంటోంది.. తన స్వరం స్వీట్‌గా ఉంటుందని, అంటే చిన్నపిల్లలు మాదిరి మాడ్యులేషన్‌గా అన్పిస్తుందని అంటోంది.. భాగమతి లాంటి క్యారక్టర్లకు అలాంటి వాయిస్‌తో డబ్బింగ్ చెప్పటం సరికాదని కూడ సెలవిచ్చింది.

స్టార్ హీరోయిన్ రాశీఖన్నా వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు.. గతవారం టచ్‌చేసి చూడుతో ప్రేక్షకుల్ని పలకరించిన ఆమె ఈనెల 10వ తేదీన తొలిప్రేమతో మన ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.

పవన్‌కల్యాణ్ అభిమానులకు థ్యాంక్స్ చెప్పాలి..

సినిమా ఎలా ఉండబోతోంది?
సినిమా మొత్తం తొలిప్రేమ గురించే ఈ జనరేషన్‌లో యుక్త వయసులో ఉన్నవారిలో పుట్టిన మొదటిప్రేమ ఎలా ఉంటుంది.. వయసు పరిగి మెచ్యూరిటీ లెవల్స్ పెరిగే కొద్దీ అది ఎలా మారుతుంటుంది అనేదే ఈసినిమా కాన్సెప్ట్.

పవన్ తొలి ప్రేమకు ఈ చిత్రంకు ఏమైనా పోలికలున్నాయా?
లేదు. 8 నెలల క్రితం ఆ సినిమా చూశాను.. చాలా బాగుంది..కానీ దానికి దీనికి ఎలాంటి పోలిక ఉండదు.. రెండూ పూర్తిగా భిన్నంగా ఉంటాయి..

ఈసినిమా చేయటానికి మిమ్మల్ని ప్రేరేపించిన అంశం?
నా మొదటిసినిమా ఊహలు గుసగుసలాడే తర్వాత నాకు బాగా నచ్చిన లవ్‌స్టోరీ ఇదే..నా మనసుకు బాగా దగ్గరైంది..అందుకేచేశాను.. టీజర్‌ట్రైలర్ అన్నీబాగున్నాయి.. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది..

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?
ఇందులో నా పేరు వర్షం.. మొత్తం మూడు లుక్స్‌లో కన్పిస్తా.. ఒకటి 19 ఏళ్ల వయసులో ఇంకొకటి లండన్‌లో.. మరొకటి కాలేజ్‌రోజుల్లో చాలా అందమైన పాత్ర.. నా వాస్తవ జీవితానికి దగ్గరగా ఉంటుంది.

మీ నిజజీవితానికి ఈ సిపనిమా ఎలా కనెక్టయ్యింది?
అంటే నాకు 17 ఏళ్ల వయసులోఒక ప్రేమక కథ ఉండేది..నా సీనియర్ నాకు ప్రపోజ్‌చేశాడు..అదే నా తొలి ప్రేమ.. అందుకే ఈకథ బాగా నచ్చింది..

ప్రీరిలీజ్ ఈవెంట్‌లోవచ్చిన రెస్పాన్స్ ఎలా అన్పించింది?
చాలా సంతోషంగా అన్పించింది..ముఖ్యంగా పవన్ కల్యాణ్ అభిమానులకు థ్యాంక్స్‌చెప్పాలి. తొలిప్రేమ అనే టైటిల్ చూసి సెంటిమెంట్‌గా మాకు చాలా సపోర్ట్ చేశారు.

వరుణ్‌తేజ్‌తో వర్క్ ఎలా ఉంది?
వరుణ్‌తేజ్ చెప్పకోవటం లేదు కానీ ఈసినిమా కోసం చాలా కష్టపడ్డాడు.. వయసులో చిన్నగాకనబడటానికి రోజుకి మూడుసార్లు జిమ్‌కు వెల్లేవాడు.సరదాగా ఉంటాడు.. అతని క్యారెక్టర్ ఈసినిమాలో చాలాప్రత్యేకంగా ఉంటుంది..



మెగా హీరోతో జర్నీ బ్యూటీ

హీరోల ఇమేజ్ ఈ మధ్య సినిమాలు రిలీజ్ కాకముందే చాలా పెరిగిపోతోంది.. విడుదల తర్వాత రిజల్ట్ ఎలా ఉటుంది.. అనేది తర్వాత సంగతి.సినిమాకు క్రేజ్ ఏ రేంజ్‌లోవస్తుందనేది ఈ రోజుల్లో ముఖ్యం సినిమాలప్రీ ప్రొడక్షన్ పనులు నుండే చిత్రం యూనిట్ ప్రతి పినిలో సినిమాపై అంచనాలు పెరిగేలా చేస్తోంది.. అదే తరహాలో మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ కొత్తప్రాజెక్టుపై కూడ భారీ అంచనాలు పెరిగిపోతున్నాయి.. బోయపాటి దర్శకత్వంలో రాబోతున్న ఈసినిమాలో క్యాసి ్టంగ్ ఎక్కువగా ఆకర్షిస్తోంది.. ముఖ్యంగా బాలీవుడ్ నటీనులను దర్శకుడు ఓ సారి ఎక్కువగా పోగు చేశారు.. బాలీవుడ్ స్టార్ యాక్టర్ వివేక్ ఓబెరాయ్ సినిమాలో మెయిన్ విలన్‌గా కన్పించబోతున్నారు. హీరోయిన్ గా కైరా అద్వానీ సినిమాలోకన్పించనుంది.. ఇక కోలీవుడ్ నుంచి బోయపాటి ఒక హీరోయిన్‌ను సెట్ చేశారని తెలిసింది.. అమాయకంగా కన్పించే అనన్య ఈసినిమాలో సెకండ్‌హీరోయిన్‌గా సెలక్ట్ చేశారు..సినిమాలో నవీన్ చంద్ర కి జోడీగా ఆ బ్యూటీ నటించనుందట.

అమ్మడు కూడా అదేబాట!



మొన్నటిదాకా తెలుగులో కేవలం గ్లామర్ పాత్రలే ఇస్తున్నారంటూ మండిపడింది.. రకుల్‌ప్రీత్‌సింగ్.. కానీ ఒక్కసారి బాలీవుడ్‌లోాండో అవకాశం వచ్చిన తర్వాత మాత్రం అస్సలు టైం వేస్ట్ చేయటం లేదని అంటు న్నారు.. ఎలాగైనా అక్కడి హీరోయిన్ల తొలితొలి అడుగులు వేస్తున్నపుడు మ్యాగజైన్ల కోసం రచ్చ చేయటం మొదలెడతారో.. ఇపుడు రకుల్ కూడ అదే బాటలోవెళ్లాలని డిసైడ్ అయిపోయింది.. మనం చెప్పేదేముంది.. అక్కడ ఒక మ్యాగజైన్ తాజా సంచిక కవర్ పేజీలో అమ్మడు అక్కడ పిచ్చెక్కించటం స్టార్ట్ చేసింది.. బికినీలో తన మేని సొగసులను బాగా సానబెట్టి మరీ దారపోసిందనే కామెంట్స్ వచ్చాయి.. ప్రస్తుతం హిందీలో అయ్యారి రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్న రకుల్ తెలుగులో మాత్రం గ్లామర్ రోల్స్ చేయనంటూ మారం చేయటంతోఒ ఒక్కచాన్సు కూడ రావట్లేదని అంటున్నారు..



ఎట్టకేలకు క్లారిటీ

తెలుగులో వైవిఎస్ చౌదరి దేవదాసుతో పరిచయమై తక్కువ టైంలోనే స్టార్‌హీరోయిన్‌గా దూసుకుపోయిన ఇలియానా పరిశ్రమకు వచ్చి 12 ఏళ్లు అవుతోంది. ఇంకా అడపాదడపా అవకాశాలు కొట్టేస్తున్న ఇలియానాను ఎవరు పలకరించినా ఏద్దైనాఅడగండి తన పెళ్లి గురించి తప్ప అనేలా వ్యవహరిస్తోంది.. గతంలొఓ తన అబ్రాడ్ బోయ్‌ఫ్రెండ్ ఆండ్రూతో ఎప్పటి నుంచో చాలా క్లోజ్‌గా మూవ్ అవుతూ సోసల్‌మీడియాలో ఫిక్స్ కూడ షేర్ చేసుకునేది.. అజయ్‌దేవగన్ నటించిన రైడ్‌ట్రైలర్ లాంచ్‌లో మాత్రం పెళ్లి ప్రశ్నకు చాలా తెలివైన సమాధానం ఇచ్చింది.. ప్రపంచం ఇంకా తనను చూడాల్సింది చాలా ఉందని కెరీర్ పర్సనల్ లైఫ్ పట్ల తాను హ్యాపీగా ఉన్నానని చెప్పిన ఇలియానా పెళ్లి గురించి మాట్లాడటానికి ఇది సందర్భం కాదని తేల్చేసింది.. వ్యక్తిగత జీవితం గురించి పబ్లిక్‌గా చెప్పుకునే ఉద్దేశ్యం తనకు ప్రస్తుతానికి లేదని క్లారిటీ ఇచ్చింది.. తన పెళ్లి విషయంలోప్రపంచం చూడాల్సి చాలా ఉందన్న ఇలియానా అదేంటి అనే దాని గురించి స్పష్టత మాత్రం ఇవ్వలేదు.

వడ్డీరేట్ల సవరణపై వెనక్కితగ్గిన పటేల్!

ద్రవ్యోల్బణం పెరుగుదల అంచనాలు
ఆర్థికవృద్ధిలోనూ మందగమనమే
యథాతథంగా రెపోరేట్లు

ముంబయి,ఫిబ్రవరి 7: రిజర్వుబ్యాంకు తన మానిటరీ పాలసీ సమీక్షలో రెపోరేట్లను స్థిరంగా కొనసాగించింది. ఆరుశాతం వద్దనే రెపోరేట్లను ఉంచాలని నిర్ణయించింది. కేంద్ర బడ్జెట్ కారణంగా కొంత ద్రవ్యోల్బణం పెరిగేప్రమాదం ఉందని పసిగట్టింది. ద్రవ్యోల్బణం నాలుగోత్రైమాసికంలో 5.1శాతానికి చేరుకునే ప్రమాదం లేకపోలేదని రిజర్వుబ్యాంకు వెల్లడించింది. ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ తన ఆరో ద్వైమాసిక సమీక్షలో వడ్డీరేట్లు తగ్గించేందుకుగాని, పెంచేందుకుగాని అనువైన వాతావరణం లేదన్న వాదన వినవచ్చింది. ఆరుగురుసభ్యులున్న పాలసీ కమిటీలో ఐదుగురు మెజార్టీతో రేట్లు పెంచకూడదన్న నిర్ణయంతో ఉంటే ఒకరుమాత్రమే రేట్లు తగ్గించాలని సిఫారసులుచేసారు. డా.చేతన్‌ఘాటే, డా.పమిదువా, డా.వైరల్ వి ఆచార్య, డా.ఉర్జిత్ ఆర్ పటేల్, డా.రవీంద్ర ధోలాకియాలు యథాతథంగా కొనసాగించాలని నిర్ణయిస్తే డా.మైఖేల్ పాత్రా మాత్రం 25బేసిస్ పాయింట్లు పెంచాలని నిర్ణయించారు. మార్కెట్ అభిప్రాయాలకు అనుగుణంగానే వడ్డీరేట్ల నిర్ణయం ప్రకటించిందని పలువురు ఆర్థికరంగ నిపుణులు వెల్లడించారు. అందువల్ల రేట్లలో ఎలాంటి మార్పులు ఉండబోవని ఆర్‌బిఐ ఇప్పటికీ తన నిఘానేత్రం కొనసాగిస్తుందని ప్రకటించింది. మానిటరీ పాలసీ స్థూల విలువల జోడింపు 6.6 శాతంగా ఉంటుందని అంతకుముందు వేసిన అంచనాలకంటే తగ్గించినట్లు స్పష్టంచేసింది. ఈఏడాదిలో వృద్ధికి సంబంధించి అనేకఅంశాలు ప్రభావితంచేస్తాయని అన్నారు. జిఎస్‌టి అమలు కొంత స్థిరపడుతోందని, ఆర్థిక రంగ కార్యకలాపాలకు ఊతం ఇస్తోందని పేర్కొన్నారు. ఇక రెండో అంశంగా పెట్టుబడుల కార్యకలాపాలు పునరుద్ధరణ జరిగింది. రుణాలు తీసుకోవడంపెరిగింది. ప్రాథమిక మూలధనమార్కెట్ల నుంచి నిధుల సమీకరణ సైతంపెరిగింది. కేపిటల్‌గూడ్స్ ఉత్పత్తి, దిగుమ తులు పెరిగాయి. ఇక మూడో అంశంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల పునఃమూలధనీకరణ ప్రస్తుతం కొనసాగుతోంది. భారీస్థాయిలో సమస్యాత్మక రుణాలు తీసుకున్నవారిపై



దివాలా నియమావళి ప్రకారం రికవరీకి ఆదేశిస్తున్నారు. దీని వల్ల కొంత రికవరీ పెరుగుతుందన్న అంచనాలున్నాయి. అంతే కాకుండా ఈకారణంగా కొత్త పెట్టుబడులు కూడా పెరుగుతాయని మానిటరీ పాలసీ కమిటీ అంచనా వేసింది. ఇక నాలుగో అంశంగా ఎగుమతుల వృద్ధి మరింతపెరగాల్సి ఉంటుంది. ప్రపంచ స్థాయి డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తులధరలు సైతం పెరగాల్సివస్తే ధరలు వాటంతట అవేఉంటాయని అంచనా వేసింది. ముడిచమురు ఎక్కువ డిమాండ్‌తో ఉన్నట్లు తేలింది. స్థూల విలువల జోడింపు 2018-19 ఆర్థిక సంవత్సరానికి 7.2 శాతంగా ఉంటుంది. 7.3నుంచి 7.4 శాతంగా మొదటి అర్ధభాగంలోను, 7.1నుంచి 7.2శాతం రెండో అర్ధ భాగంలో ఉంటుందని ఎక్కువ సమస్యలున్నా సమన్వయంతో ముందుకు వస్తుందని ఆర్‌బిఐ కమిటీ అంచనా వేసింది. ఇక ద్రవ్యోల్బణం పరంగా చూస్తే 5.1శాతంగా ఉంది. రిజర్వు బ్యాంకు అంచనా వేసిన 4.3 నుంచి 4.7శాతంకంటే ఎక్కువగా ఉందని అంచనా వచ్చింది. డిసెంబరులో తన అచంనాలకంటే పెరిగే అవకాశం ఉందని ప్రకటించింది. డిసెంబరునెలలోనే రిటైల్ ద్రవ్యోల్బణం 7నెలల గరిష్టస్థాయికి చేరింది. 5.2శాతంగా నమోదయింది. ఆర్‌బిఐ లక్ష్యం 4శాతానికి మించి ఉంది.వాస్తవాలను పరిగణనలోకి తీసుకుంటే కీలక ద్రవ్యోల్బణం 4.6శాతంగా ఉంటుందని అంచనా వేసారు. ఆహార ఉత్పత్తులధరలు నవంబరునెలలో పెరగడమే ఇందుకు కీలకం. డిసెంబరులో ధరలు సడలింపు ఉన్నప్పటికీ శీతాకాలపు ఆహార ఉత్పత్తుల ధరలు స్వల్పంగా పెరిగాయని ఆర్‌బిఐ వెల్లడించింది. దేశీయంగా పెట్రోలు, డీజిల్ ధరలు జనవరిలనెలలో గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ ముడిచమురుధరలు పెరగడమే ఇందుకు కీలకం. సిపిఐ ద్రవ్యోల్బణం 2018-19 ఆర్థికసంవత్సరానికి 5.1 నుంచి 5.6శాతంగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ గణాంకాలు ప్రభావం చూపించాయని అంచనా. 4.5 నుంచి 4.6శాతం రెండో అర్థసంవత్సరంలో నిలుస్తుందని అంచనా. పటిష్టమైన బేస్ ప్రభావం వల్ల కొంత తగ్గుతుందని అంచనావేసింది. ఏడో వేతనసంఘం హెచ్‌ఆర్‌ఎ ప్రభావం, సానుకూలమన ఆహార ద్రవ్యోల్బణ అంచనాలు సాధారణస్థాయి రుతుపవనాలు ప్రభుత్వం సరఫరా యాజమాన్యం వంటివి కొంత ప్రభావితం చేస్తాయని అంచనా వేసింది. గతవారంలో బడ్జెట్ ప్రకటించిన తర్వాత మార్కెట్లు ఎక్కువ ద్రవ్యోల్బణం నమోదవుతుందని అంచనా వేసాయి. వ్యవసాయరంగానికి కొంత కనీస మద్దతుధరలు పెరుగుతాయని, సార్వత్రిక ఆరోగ్యబీమా పథకం వంటి వాటిపై ప్రభుత్వ వ్యయం పెరుగుతుందని అంచనా వేసాయి. గ్రామీణ, మౌలిక వనరుల రంగానికి బడ్జెట్‌లో ఎక్కువ కేటాయింపులు జరపడం కూడా కొంతమేలు కలిగించిందని అంచనా. ప్రభుత్వ వ్యయాలు పెంచడం వల్ల ప్రైవేటుఫైనాన్స్, పెట్టుబడుల కార్యకలాపాలను సైతం పెంచుతాయని ఆర్‌బిఐ మానిటరీపాలసీ అంచనా వేసింది.

లాభాలు / నష్టాలు
రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
అరబిందోఫార్మా	616.75	3.44
జెట్ఎయిర్‌వేస్	744.95	5.00
నీల్‌కమల్	1692.00	2.92
టాటాగ్లోబల్	280.10	4.97
జిడిఎల్	219.00	2.72
అశోక్‌లేలాండ్	132.90	4.77
కోల్‌ఇండియా	297.85	2.48
ఎన్‌సిఎల్‌ఇండియా	100.15	2.40
టాటాపవర్	84.75	2.36
శ్రీ ఇన్‌ఫ్రా	78.10	2.29
అపోలోటైర్స్	260.85	4.99

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

టిసిఎస్	2955.35	-1.34
అంబుజాసిమెంట్స్	245.40	-3.76
ఐడియా	84.00	-1.06
గ్లాస్కో	2425.00	-1.05
టెక్‌మహీంద్ర	600.00	-1.01
యాక్సిస్‌బ్యాంకు	558.70	-0.96
ఎంఅండ్ఎం	747.10	-0.96
భారతిఎయిర్‌టెల్	429.85	-2.03
విప్రో	289.45	-1.85
టాటాస్టీల్	660.55	-0.66
కోరమండల్	540.50	-0.74

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870
(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	66
డ్రెస్డ్	(Dressed)	88
విత్ స్కిన్	(with skin)	128
స్కిన్‌లెస్	(Skinless)	145

గుడ్ల ధరలు

Ph:040-23234068
నెక్ రేట్లు (8 - 2 - 2018) NECC RATES
వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	345	Hyderabad
(రిటైల్ ధర రూ.4.05		(Retail Price Rs.4.05)
విజయవాడ	350	Vijayawada
గోదావరి	350	Godavari
విశాఖపట్నం	340	Visakha
వరంగల్	347	Warangal
చిత్తూరు	373	Chittoor
చెన్నై	380	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	365	New Delhi
కోల్‌కతా	373	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు

	7 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30910	30910
22 క్యారెట్లు (10గ్రా)99.5	29030	29030
వెండి .999 (కేజి)	42476	42476
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30890	30890
22 క్యారెట్లు (10గ్రా)99.5	29010	29010
వెండి .999 (కేజి)	42465	42465
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30930	30930
22 క్యారెట్లు	29050	29050
వెండి బార్ (కేజి)	42477	42477
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30940	30940
22 క్యారెట్లు (10గ్రా)	29060	29060
వెండి (కేజి)	42490	42490
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30930	30930
22 క్యారెట్లు (10గ్రా)99.5	29050	29050
వెండి .999 (కేజి)	42476	42476
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30930	30930
22 క్యారెట్లు	29050	29050
వెండి బార్ (కేజి)	42476	42476

మార్కెట్లపై ఆర్‌బిఐ రెపో ఎఫెక్ట్!

ఏడోరోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలే

ముంబయి, ఫిబ్రవరి 7: ఆర్‌బిఐ సమీక్షలో రెపోరేట్లను స్థిరంగా కొనసాగించడంతో మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 113 పాయింట్ల దిగువన 34,127.31 పాయింట్లవద్ద ముగిసింది. ఆర్‌బిఐ తన రెపోరేట్లను యథాతథంగానే కొనసాగిస్తామని ప్రకటించడంతో మార్కెట్లుప్రతికూలంగా స్పందించాయనే చెప్పాలి. అంతేకాకుండా ఆర్థికవృద్ధి అంచనాలు కూడా తక్కువగానే ఉండచ్చున్న అభిప్రాయం ఆర్‌బిఐ వ్యక్తం చేసింది. ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న ఆందోళనలతోనే ఆర్‌బిఐ వడ్డీరేట్లను సవరించలేదు. ఆర్థికవృద్ధిని సైతం 6.,6శాతంగా అంచనావేసింది. అంతకుముందు 6.7శాతం అంచనాల నుంచి తగ్గించింది. రెపోరేట్లను మాత్రం ఆరుశాతం వద్దనే కొనసాగించింది. ప్రారంభంలో 470 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ చివరకు 68.63 పాయింట్ల నష్టంతో ముగిసింది. ఆర్‌బిఐ ప్రకటన వెలువడగానే నష్టాలు జోరందుకున్నాయి. ఇక సెన్సెక్స్‌పరంగాచూస్తే గడచిన ఆరుట్రేడింగ్‌లలో 2087.31 పాయింట్లు నష్టపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 21.55 పాయింట్లు లేదా 10,476.70 పాయింట్లు వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. ఆర్‌బిఐ నిర్ణయమే మార్కెట్లకు కీలకంగా పనిచేసిందని బ్రోకర్లు వెల్లడించారు. ఆర్థికరంగ వృద్ధితక్కువచేయడం మాత్రం మార్కెట్ సెంటిమెంట్లను బలహీనపరిచిందనే చెప్పాలి. బిఎస్ఇ బ్యాంకింగ్‌సూచి 0.09శాతందిగువన 29,169.66 పాయింట్లవద్దముగిసింది. ఇక బిఎస్ఇ రియాల్టీ సూచి 1.98శాతం పెరిగింది. ఇతర రేట్ల వాటాల్లో పంజాబ్‌నేషనల్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బ్యాంకు, ఇండస్ ఇండ్‌బ్యాంకు, యాక్సిస్



బ్యాంకులు 1.22శాతం చొప్పున ముగిసాయి. ఇక ఎస్‌బిఐపరంగాచూస్తే 0.75శాతం వద్ద స్థిరపడింది. బిఎస్ఇలో ప్రధానంగా ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ, విద్యుత్, హెల్త్‌కేర్‌సూచీలు లాభాల్లోనే నడిస్తే టెలికాం, ఐటి, టెక్ సూచీలు దిగజారాయి. ఇక మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలుసైతం 0.43 శాతం, 1.95శాతం చొప్పునపెరిగాయి. ఇక భారతీయ రూపాయి, బాండ్లధరలు మరింతగా పెరిగాయి. రిజర్వుబ్యాంకు రెపోరేట్లే కీలకమని నిపుణుల అంచనా. డాలరుతో రూపాయి మారకం విలువలు 64.14గా కొనసాగింది. 0.16శాతం పెరిగింది. ఉదయం ప్రారంభంలో 64.11వద్ద ప్రారంభం అయి చివరకు 64.04వద్దకురాగా చిట్టచివరిగా 64.14వద్ద ముగిసింది. పదేళ్ల బాండ్ల రాబడులు సైతం 7.552శాతంగా ఉన్నాయి. అంతకుముందు రోజుబాండ్ల రాబడులు 7.568 శాతంగా నిలిచాయి. ఇక యూరోపియన్ స్టాక్ మార్కెట్లు కొంత కోలుకున్నాయి. ముందురోజు భారీ నష్టాలు చవిచూసిన మార్కెట్లలో లండన్ ఎఫ్‌టిఎస్ఇ 1.0శాతం బుధవారం లాభపడిం ది. ఫ్రాంక్‌ఫర్ట్ డాక్స్ 309సూచి 0.6శాతం పెరిగింది. ప్యారిస్ సిఎసి40 0.4శాతానికిపెరిగింది. ఆర్థికవేత్తల అంచనాల ప్రకారం చూస్తే అమెరికా రికవరీ ట్రాక్ కొంత యూరోపియన్ స్టాక్స్‌కు రికవరీ ఇచ్చిందని అంచనా.

మందగించిన బులియన్ ధరలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: బులియన్ మార్కెట్లలో బంగారంధరలు రూ.50 తగ్గి పదిగ్రాముల విలువలు 31,550లకు పడిపోయాయి. బుధవారం స్థానిక జ్యుయెలర్లు, రిటైలర్ల నుంచి కొనుగోళ్లు మందగించడంతోపాటు విదేశీ మార్కెట్లట్రెండ్ కూడా నీరసించడంవల్ల ధరలు తగ్గాయని అంచనా వేస్తున్నారు. వెండిధరలు కూడాపసిడి రీతిలోనే కొనసాగాయి. కిలో ఒక్కింటికి 650 రూపాయలు తగ్గి రూ.39,350వరకూ పడిపోయాయి. పారిశ్రామికయూనిట్లు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడమే ఇందుకుకీలకం. ఒకదశలో కిలోవెండి 40వేల రూపాయలకుపైబడి నడిచింది. అమెరికా ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉంటుందన్న భావనతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను పసిడిరంగంనుంచి బాండ్లరంగంవైపునకు మళ్లించే అవకాశం ఉంది. దీనితోక్రమేపీ ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనా. అంతర్జాతీయంగా బంగారంధరలు 1.4శాతం క్షీణించి ఔన్స్ ఒక్కింటికి 1323.70 డాలర్లుగా నడిస్తే వెండిధరలు కూడా 0.54శాతం తగ్గిఔన్స్ ఒక్కింటికి 16.62 డాలర్లుగా న్యూయార్క్ మార్కెట్‌లో నడిచాయి. దేశరాజధాని పరిసర మార్కెట్లలో 99.9కేరట్లు, 99.5కేరట్లు బంగారం రూ.50చొప్పున తగ్గాయి. పదిగ్రాములు రూ.31,550, రూ.31,400లుగా ధరలుపలికాయి. అంతకుముందు పసిడిధరలు గడచిన రెండురోజుల్లో రూ.350లుగా పెరిగాయి. సవర్లలో చూస్తే పసిడిధరలు ఎనిమిదిగ్రాములకు రూ.24,800లుగా నడిచాయి.వెండిధరలు కూడా రూ.650లు తగ్గి కిలోఒక్కింటికి 39,350లుగా నడి



చింది. వారంవారం పంపిణీకింద రూ.405 దిగజారి కిలో రూ.38,555లుగా నడిచింది. వెండినాణేల పరంగా చూస్తే ప్రతి వందనాణేల కొనుగోళ్లకు 74 వేలు, విక్రయాలకు రూ.75వేలగా ధరలు పలికాయి.

వేలానికి వస్తున్న భారీ టెలికాం స్పెక్ట్రమ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7: కేంద్రప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనంతగాభారీ స్పెక్ట్రమ్‌ను వేలంకు తెస్తోంది. 3000 మెగాహెట్జ్‌ల రేడియో తరంగాలను రానున్న వేలంలో విక్రయించనున్నట్లు వెల్లడించింది. టెలికాం మంత్రి మనోజ్‌సిన్హా ఈ మేరకు పార్లమెంటుకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. 2016లో నిర్వహించిన వేలంలో ప్రభుత్వం మొత్తం 2354.55 మెగాహెట్జ్‌మొబైల్ వాయు తరంగాలను 700 ఎంహెచర్‌జడ్, 800 ఎంహెచ్‌జడ్, 900 ఎంహెచ్‌జడ్, 1800 ఎంహెచ్‌జడ్, 2300 ఎంహెచ్‌జడ్ స్పెక్ట్రమ్‌లలో విక్రయించింది. వీటివిలువ మొత్తంగాచూస్తే రూ.5.63 లక్షల కోట్లుగా వెల్లడించింది. అయితే సుమారు 60శాతం రేడియో తరంగాలు ప్రీమియం 4జి బాండ్లు మాత్రం అప్పటివేలంలో నిలిచిపోయాయి. ప్రభుత్వం రిజర్వుధరల పరంగా ట్రాయ్ సిఫారసులు కోరింది. ఇతర అంశాలకు సంబంధించి స్పెక్ట్రమ్ ఫ్రీక్వెన్సీ బాండ్లు 700 ఎంహెచ్‌జడ్, 800 ఎంహెచ్‌జడ్, 900ఎంహెచ్‌జడ్, 1800 ఎంహెచ్‌జడ్,2100 ఎంహెచ్‌జడ్, 2300 ఎంహెచ్‌జడ్, 2500 ఎంహెచ్‌జడ్, 3300-3400 ఎంహెచ్‌జడ్, 3400-3600 ఎంహెచ్‌జడ్ బాండ్లపై ట్రాయ్ సిఫారసులు రావాల్సి ఉందని మనోజ్‌సిన్హా వెల్లడించారు. 5జిసేవలకు సంబంధించిన స్పెక్ట్రమ్ వేలంపై సిన్హా స్పందిస్తూ ప్రామాణిక పనులు 5జి టెక్నాలజీపరంగా కొనసాగుతున్నాయని, ఇంటర్నేషనల్ టెలికాం యూనియన్‌లో వీటిని చర్చించ



చదలిచినట్లు తెలిపారు. స్విట్జర్లాండ్‌లోని ఇంటర్నేషనల్ మొబైల్ టెలికమ్యూనికేషన్స్ 2020లో వీటిని నిర్ణయిస్తామన్నారు. 5జి ప్రామాణికీకరణ 2020నాటికి పూర్తవుతుందని, ఇప్పటికే ఫ్రీక్వెన్సీ బాండ్లను వేలం వేస్తామని ప్రతిపాదించిన వాటిని సైతంవేలం వేస్తామని, కేవలం 5జిటెక్నాలజీ అమలుకు వచ్చిన తర్వాత ఈ స్పెక్ట్రమ్ బాండ్లు వినియోగంలోకి వస్తాయని కేంద్రమంత్రి వెల్లడించారు.

ఫండ్స్‌రంగానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: మ్యూచువల్‌ఫండ్స్‌లో ఇన్వెస్టర్లు జనవరి నెలలో లక్షకోట్లకుపైగా పెట్టుబడులు పట్టినట్లు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్‌ఫండ్స్ ఇండియా గణాంకాలు తేటతెల్లంచేస్తున్నాయి. దీనితో మొత్తం ఫండ్‌రంగం టర్నోవర్ లేదా నిర్వహణాస్తులు రూ.22.41లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించి వ్యక్తిగత స్థాయిల్లో కూడా పెట్టుబడులకు ముందుకురావడం వల్ల కొంతమేర ఫండ్స్ పెట్టుబడులు పెరుగుతున్నట్లు అంచనా. సాంప్రదాయ కొనుగోళ్లనుంచి ఇన్వెస్టర్లు ఆర్థికరంగంవైపు కొనుగోళ్లు పెంచుతున్నారు. సాంప్రదాయపరంగాచూస్తే రియల్‌ఎస్టేట్, బంగారం వంటి రంగాల్లో మాత్రమే పెట్టుబడులు పెడుతుంటారు. యాంఫీ గణాంకాల ప్రకారంచూస్తే ఇన్వెస్టర్లు జనవరినెలలో 1.06 లక్షల కోట్ల రూపాయలు కుమ్మరించారు. అదే డిసెంబరు నెలలో మార్కెట్ల నుంచి రూ.1.75 లక్షల కోట్లు వెనక్కి తీసుకున్నారు. ఈక్విటీ ఈక్విటీ ఆధారిత పొదుపు పథకాలు, నగదు లేదా లిక్విడ్ మార్కెట్ ఫండ్స్‌లోనే ఎక్కువ పెట్టుబడులుపెట్టారు. వ్యక్తిగతంగా



చూస్తే లిక్విడ్‌ఫండ్స్ ఇన్వెస్ట్‌మెంట్లు నగదు రూపంలో ట్రెజరీ బిల్లులు, సర్టిఫికేట్ ఆఫ్ డిపాజిట్, వాణిజ్యపత్రాలు వంటివాటిలోనే ఎక్కువ పెట్టుబడులు పెట్టారు. ఇవన్నీ స్వల్పవ్యవధితో కూడుకున్నవి మాత్రమే. మొత్తం 96,552కోట్లు నిధులు కుమ్మరించారు. ఈక్విటీ, ఈక్విటీ ఆధారిత స్కీంలలో రూ.15వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఇక ఆదాయఫండ్ల కేటగిరీలో 9800 కోట్లు వెనక్కిమళ్లాయి. బంగారం ఇటిఎఫ్‌లపరంగాచూస్తే 110 కోట్లు వెనక్కి తరలాయి. తాజా నిధులరాకను పరిశీలిస్తే దేశంలో 42ఏళ్ల మ్యూచువల్‌ఫండ్ రంగం గరిష్టంగా రూ.22.41లక్షల కోట్లకు చేరింది. జనవరినెల చివరిలో రూ.21.26లక్షలకోట్లుగా డిసెంబరు నెలలో నిలిచింది. బజాజ్ కేపిటల్ సిఇఒ రాహుల్ పరీఖ్ మాట్లాడుతూ డిజిటల్ ఇన్వెస్ట్‌మెంట్ వేదికలుకూడా ఫండ్స్‌రంగానికి కీలకంగా మారాయి. యువకులైన జీతభత్యాలకేటగిరీ పెట్టుబడులు డిజిటల్‌పరంగా ఊపందుకుంటున్నాయి. వీటితో పాటే గాడ్జెట్లు, కార్లు, బైక్‌లు వంటి వాటికంటే ఇపుడు ఫండ్స్‌రంగ పెట్టుబడులపై కీలకదృష్టి పెట్టారు.

పియాజియో నుంచి కొత్త బైక్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ఇటాలియన్ ఆటో దిగ్గజం పియాజియో 125సిసిబైక్‌ను ఆటో ఎక్స్‌పోలో ఆవిష్కరించింది. ప్రముఖ వెస్పా స్కూటర్ల తయారీ సంస్థ పియాజియో, దేశీయ మార్కెట్లోకి ఏప్రిలియా ఎస్ఆర్125ను విడుదల చేసింది. దీనికి ధరను రూ.65, 310(ఎక్స్‌ఫోరూమ్ పుణె)గా నిర్ణయించింది. వీటితో పాటు వెస్పా స్కూటర్లను కూడా ప్రదర్శించింది. వెస్పాజిటిఎస్, ట్యూనో 150, ఇ-స్కూటర్ ఎలక్ట్రికాలను 2018 ఆటో ఎక్స్‌పోలో షోకేస్ చేసింది.



ఈ సందర్భంగా ఒక కొత్త మొబైల్ కనెక్టివిటీ అప్లికేషన్ కూడా సంస్థప్రారంభించింది. 3వాల్వ్ ఇంజీన్, 14అంగుళాల వీల్స్, వైడర్ టైర్లతో సరసమైన ధరలో దేశవ్యాప్త డీలర్ల ద్వారా భారతీయ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని పియోజియో సిఇఒ అండ్ ఎండి డియాగో గ్రాఫీ వెల్లడించారు. ఈ లాంచింగ్‌లతో కొత్త కేటగిరీలలో దేశంలో తమ వారసత్వం కొనసాగుతుందన్నారు. దీంతో పాటు యూత్‌ను ఆకట్టుకునే లక్ష్యంతో స్పోర్టివెర్షన్ ఏప్రిలియా స్టామ్‌ను కూడా పరిచయంచేసింది. 125సిసి ఇంజీన్, వైడ్ టైర్రైన్ టూర్లు, 12అంగుళాల ప్రధాన ఫీచర్లతో ఈ ఏడాది చివర్లో కస్టమర్లకు అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఇక మార్కెట్ పోటీ విషయానికి వస్తే ఎస్ఆర్ 125 బైక్ ఇటీవల కొత్తగా విడుదలైన టివిఎస్ ఎన్‌టార్క్ 125,హోండా గ్రాజియా, సుజుకియాక్స్‌సలకు గట్టిపోటీ ఇస్తుందని మార్కెట్‌వర్గాలు భావిస్తున్నాయి.

త్వరలో మార్కెట్‌కు కియాకార్లు

నోయిడా, ఫిబ్రవరి 7: దక్షిణకొరియాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ కియా మోటార్స్ ఉత్పత్తి చేస్తున్న కార్లు త్వరలోనే భారత రోడ్లపై రానున్నాయి. 2019లో ఈ సంస్థ నుంచి భారత్ విపణిలోకి తొలి మోడల్‌ను విడుదల చేయనున్నట్లు కియా మోటార్స్ బుధవారం వెల్లడించింది. గ్రేటర్ నోయిడాలో జరుగుతున్న ఆటో ఎక్స్‌పో ప్రీ ఈవెంట్‌లో సంస్థ ఈ ప్రకటన చేసింది. ఎస్‌పి కాన్సెప్ట్ ఎస్‌యూవిని భారత్ మార్కెట్ కోసమే రూపొందించాం. 2019 రెండో అర్ధభాగంలో ఈ ఎస్‌యూవి విక్రయాలు చేపట్టనున్నాం అని కియా మోటార్స్ సిఇఒ హన్ కో పార్క్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలే ఏర్పాటు చేసిన తయారీ కేంద్రం నుంచి ఈ ఎస్‌పి కాన్సెప్ట్ ఎస్‌యూవిని విడుదల చేయనున్నారు. 2019 నుంచి 2021 వరకు పలు మోడళ్లను కియా భారత్‌లోకి తీసుకురానుంది. ఇప్పటికే పలు దేశాల్లో కియా కార్లను విడుదల చేయగా, భారత్‌లోకి కాస్త ఆలస్యంగా వస్తోంది. ఆలస్యంగా వస్తున్నప్పటికీ తాము వినియోగదారు



లను ఆకట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామని కంపెనీ సిఇఒఅంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎనిమిదో అతిపెద్ద ఆటోమొబైల్ సంస్థ అయిన కియో, 180దేశాల్లో ఏడాదికి 2.8మిలియన్ల యూనిట్లను విక్రయిస్తోంది.

మాల్యా అప్పులపై బిత్తరపోయే జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: బ్యాంకులకు వేల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన విజయ్‌మాల్యా అప్పులపై ఆర్థిక మంత్రిత్వశాఖ బిత్తరపోయే సమాధనమిచ్చింది. మాల్యా అప్పులకు సంబంధించి ఎలాంటి రికార్డులు తమ దగ్గర లేవని కేంద్ర సమాచార కమిషన్‌కి కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. మాల్యా అప్పులకు సంబంధించి వివరాలు కావాలంటూ రాజీవ్ కుమార్ ఖరే అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా ఆర్థికశాఖకు దరఖాస్తు చేశారు. అయితే ఆ వివరాలపై ఆర్థిక మంత్రిత్వశాఖ నుంచి సరైన స్పందన రాలేదు. అంతేకాకుండా తాము ఆ రికార్డులను ఇవ్వలేమని, వ్యక్తిగత భద్రత, దేశ ఆర్థిక ప్రయోజనాలపై ప్రభావంచూపే వివరాలు ఇవ్వకుండా ఆర్‌టిఐ చట్టంలో కొన్ని మినహాయింపులు ఉన్నాయంటూ ఆర్థిక శాఖ తెలిపింది. కానీ అంతకు



ముందు ఇదే విషయంపై పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రిత్వశాఖ సమాధానం కూడా ఇచ్చింది. ఆర్థిక శాఖ వైఖరితో షాక్ అయిన రాజీవ్, సమాచార హక్కు కమిషన్‌ను ఆశ్రయించారు. ఆ కమిషన్, ఆర్థిక శాఖను వివరాలు కోరింది. మళ్లీ అదేసమాధానాన్ని ఆర్థిక మంత్రి త్వశాఖకు చెప్పింది. మాల్యా అప్పులకు సంబంధించిన రికార్డులేవీ తమ దగ్గరలేవని, దరఖాస్తుదారుడు కోరుతున్న సమాచారం ఆయా బ్యాంకులు, రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా దగ్గర ఉండొచ్చని చెప్పింది. ఆర్థికశాఖ సమాధానంపై సమాచార హక్కు కమిషన్ అసంతృప్తి వ్యక్తంచేసింది. చట్టప్రకారం ఇది అస్పష్టమైన, అస్థిరమైన జవాబు అంటూ నిరసన వ్యక్తంచేసింది. రాజీవ్ దరఖాస్తును సంబంధిత పబ్లిక్ అథారిటీకి బదిలీ చేయాలని సూచించింది.

పవర్‌ఫుల్ ఉమెన్ అచీవర్‌గా షేక్ నౌహెరా

హైదరాబాద్, ఫిబ్రవరి 7: ప్రముఖ నెక్స్ బ్రాండ్ తాజాగా పవర్‌ఫుల్ ఉమెన్ అచీవర్ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో హీరా గ్రూప్ సిఇఒ షేక్ నౌహెరా అందుకున్నారు. షేక్ నౌహెరా తన 19ఏళ్ల ప్రాయంలో విద్యారంగంలో సేవలను ప్రారంభించింది. తరువాత ఆమె హీరా గ్రూప్ ఆఫ్‌కంపెనీస్ ప్రారంభించింది. ఈ గ్రూప్ ద్వారా విద్య బంగారం వ్యాపారం, పెట్టుబడులు, వస్త్ర ఉత్పత్తి, జ్యుయెలరీ, మినరల్ వాటర్, గ్రానైట్ టూర్స్ అండ్ ట్రావెల్స్, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రానిక్స్ తదితర వ్యాపారాలను నౌహెర నిర్వహిస్తున్నారు. ఈ గ్రూపులో వేల మంది సభ్యులున్నారు. తన తల్లిదండ్రుల ప్రోత్సహంతోనే ఈ స్థాయికి ఎదిగానని నౌహెర తెలిపారు.

భారత్‌రోడ్లపైకి గోల్డ్‌స్టోన్ విద్యుత్ బస్సులు

హైదరాబాద్,ఫిబ్రవరి 7: చైనా సాంకేతిక సహకారంతో భారత్‌కోసం నిర్మించిన విద్యుత్ బస్సులు ఇప్పటి వరకూ లక్ష కిలోమీటర్లు తిరిగే సామర్థ్యంతో ఉన్నట్లు గోల్డ్‌స్టోన్ ఇన్‌ఫ్రాటెక్ వెల్లడించింది. కంపెనీ భారతీయ రోడ్లపై



50వేల కిలోమీటర్లు తమ విద్యుత్ బస్సులు ప్రయాణించాయని బెంగళూరు, హైదరాబాద్, గోవా, రాజ్‌కోట్, చండీగఢ్, ఢిల్లీ నగరాల్లో తిరిగాయని జిఐఎల్ వెల్లడించింది. 10.2 టన్నుల టైల్‌పైప్ కార్బన్ ఉద్గారాలు విడుదలవుతున్నట్లు తేలిందన్నారు. ప్రతి పదివేల కిలోమీటర్లకు ఈ ఉద్గారాలు విడుదలువుతండటం పర్యావరణ పరిరక్షణకు నిదర్శనంగా వెల్లడించింది. నూరుశాతం విద్యుత్ బస్సులు ఉత్ప త్తిచేస్తామని, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విద్యుత్ బస్సులను ప్రజా రవాణాకు వినియోగించేందుకు ముందుకు వస్తునాయని, లక్ష కిలోమీటర్ల మైలురాయిని వచ్చే కొద్ది నెలల్లోనే సాధిస్తామని సంస్థ ఎండి ఎన్‌కె రావల్ వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్‌రోడ్‌వేస్, హిమాచల్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, బృహన్‌ముంబై ఎలక్ట్రిసిటీసప్లయి ట్రాన్స్‌పోర్టు అండర్‌టేకింగ్ వంటి సంస్థలకు నూరుశాం విద్యుత్ బస్సులు 31 సరఫరా చేసామన్నారు. కంపెనీకి రెండు రేంజిల్లో విద్యుత్ బస్సులు వస్తున్నాయి. ఇబజ్ కె7 తొమ్మిది మీటర్ల పొడవుతోను, ఇబజ్ కె9 12 మీటర్ల పొడవుతో ఉన్న బస్సులు ఉత్పత్తిచేస్తున్నట్లు వెల్లడించారు. చైనాకు చెందిన విద్యుత్ బస్సుల తయారీ దిగ్గజం బివైడిసహకారంతో గోల్డ్‌స్టోన్ ఇన్‌ఫ్రాటెక్ ఈ బస్సులనుతయారు చేస్తోంది. జిఐఎల్‌బస్సులు నూరుశాతం విద్యుత్ బస్సులని,ఉద్గారాలులేని పర్యావరణపరిరక్షణకు కేటయా ఇస్తామని, 31మందిప్యాసింజర్లు కూర్చునే సౌకర్యముందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ప్రధాని సతీమణికి గాయాలు



జశోదాబెన్

జైపూర్,ఫిబ్రవరి 7: ప్రధాని నరేంద్రమోడీ సతీమణి జశోదాబెన్ మరోఇద్దరు మహిళలు, ఎస్‌పిజికమాండో ఒకరు రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఎస్‌పిజి కమాండో పరిస్థితి తీవ్రంగా ఉన్న ట్లు తెలుస్తోంది. మరో ఇద్దరు మహిళలకు మాత్రం స్వల్పగాయాలయ్యాయి. కారు నడుపుతున్న డ్రైవర్‌ప్రమాదంలో మృతిచెందాడు. కోట ఛితోర్‌ఘర్ నాలుగుల్లే హైవేపై బుధవారం కారులో ప్రయాణిస్తుండగా బేగు వద్ద జరిగినప్రమాదంలో జశోదబెన్ తృటిలో తప్పించుకోగలిగారు. బారన్‌జిల్లాలోని అట్రునుంచి ఉదయ్‌పూర్‌కు వెళుతున్న కారు ట్రైలర్ ట్రకుక్కను ఢీకొట్టింది. ట్రక్కు డ్రైవర్ సడెన్‌బ్రేకులు వేయడంతో వెనువెంటనే వస్తున్న వీరికారుఢీకొట్టడంతో ప్రమాదంజరిగిందని పోలీసులు చెప్పారు. జశోదబెన్ ఇద్దరువమిళలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, చిత్తూర్ ఘర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వల్ప గాయాలకుచికిత్సలు జరిగాయన్నారు. కమాండో పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉందన్నారు. చనిపోయిన డ్రైవర్‌ను బసంత్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

గోవాలో 88 గనుల లీజులు రద్దు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11: గోవాలోని మాంగనీసు, ముడి ఇనుము ఉత్పత్తిచేస్తున్న అన్ని గనుల్లో కార్యకలాపాలు వచ్చే మార్చి 15నుండి నిలిచిపోతున్నాయి. సుప్రీం కోర్టు బుధవారం గోవాలోని మొత్తం 88 గనుల లీజులను రద్దుచేసింది. 2015లో రాష్ట్ర ప్రభుత్వం వీటిని రెన్యువల్ చేసింది. గనులు ఖనిజవనరుల అభివృద్ధి చట్టం వీటిని విధిగా లీజులను వేలం వేయాలని నిర్దేశిస్తుంటే రాష్ట్రం మాత్రం గనుల లైసెన్సులను రెన్యువల్‌చేసింది. గనులరంగంలోని మొత్తం కార్యకలాపాలు మార్చి15తో నిలిపివేయాలని ఆదేశించింది. బిజెపి ప్రభుత్వం 2015లో రెండోసారి గనుల లీజు లైసెన్సులను పునరుద్ధరించింది. మైనింగ్ కంపెనీలకు మరో 20 ఏళ్లపాటు 2007నుంచి అమలులోనికి వచ్చేటట్లు రెన్యువల్ చేసింది. జస్టిస్ మదన్ బి లోకూర్, దీపక్ గుప్తాల ఆధ్వర్యంలోని బెంచ్ వీటినిపరిశీలించి ప్రభుత్వం మైనింగ్ లీజుల దరఖాస్తులను పరిశీలించాలని, తాజాగా మరోసారి పరిశీలించి చట్టాలకుఅనుగుణంగా వేలం వేయాలని సూచించింది. ప్రస్తుతం జరిగిన రెన్యువల్ అక్రమమని చట్ట వ్యతిరేకమని వెల్లడించింది. స్వచ్ఛంద సంస్థ గోవా ఫౌండేషన్ సుప్రీంలో పిటిషన్ దాఖలుచేస్తూ ప్రభుత్వం లీజుల రెన్యువల్‌ను సవాల్‌చేసింది. బుధవారం సుప్రీంకోర్టు ఒకప్రత్యేక దర్యాప్తు కమిటీ (సిట్)నుఏర్పాటుచేసి చార్టెడ్ అకౌంటెంట్ల టీమ్‌ను కూడా ఏర్పాటుచేసి మైనింగ్‌కంపెనీల నుంచి రాబడులను స్వాధీనంచేసుకోవాలని చట్టాలను అతిక్ర మించి గనుల తవ్వకానికి వచ్చిన కంపెనీలనుంచి రాబట్టాలని కోరింది. రెండోసారి జరిగిన లీజు రెన్యువల్‌ను పక్కనపెట్టడమే కాకుండా వాటిని రద్దుచేస్తున్నట్లు బెంచ్ వెల్లడించింది.

విద్యుత్ రంగంలోనూ 'మేఘా'

యుపిలో ప్రారంభించిన ఎంఇఐఎల్



హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : మేఘా ఇంజనీరింగ్ ఇప్పుడు సక్సెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. గత 25 ఏళ్లుగా హైదరాబాద్ కేంద్రంగా ఏర్పడి దేశ, విదేశాల్లో తన కార్యకలాపాలను విస్తరిస్తూ మౌలిక వసతుల రంగంలో తనదైన ముద్రను వేసుకుంటూ వెళుతున్న మేఘా ఇంజనీరింగ్ కంపెనీ తాజాగా మరో మైలురాయిని అధిగమించింది. తాగు, సాగు నీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు మొదలైన వాటిలోనే కాకుండా విద్యుత్ సరఫరా రంగంలోనూ తనదైన ముద్రను చాటుకుంది. ఎటువంటి ప్రాజెక్టునైనా ఛాలెంజ్‌గా తీసుకుని సకాల్లంఓ ఆధునాతన పరిజ్ఞానం, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయగలమని నిరూపించుకునే క్రమంలో వెస్టన్ యూపీ పవర్ ట్రాన్స్‌మిషన్ కంపనీ లిమిటెడ్ ద్వారా కూడా తన సత్తాను చాటుకుంది. దేశంలోనే తొలిసారిగా అత్యంత పెద్దదైన విద్యుత్ సరఫరా పవర్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ నిర్మాణాన్ని లక్ష్యం మేరకు పూర్తి చేసి జాతికి అంకితం చేసింది. ఈ ప్రాజెక్టు 13,220 ఎంవీఏ విద్యుత్ సరఫరా చేసేందుకు ఉపయోగపడుతుంది. అంటే దేశంలోని 29 రాష్ట్రాలలో విద్యుత్ ఉత్పాదక సామర్థ్యంతో పోలిస్తే ఈ సరఫరా వ్యవస్థ 5వ స్థానంలో ఉంటుంది. దేశంలో మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యం తరువాత ఈ ప్రాజెక్టు విద్యుత్ సరఫరా సామర్థ్యం ఉందంటే ఎంత పెద్దదో అర్థం చేసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతంలో విద్యుత్ సరఫరా పంపిణి వ్యవస్థను మెరుగు పరిచేందుకు చేపట్టిన ప్రాజెక్టు వెస్టన్ యూపీ పవర్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్ (డబ్ల్యుయుపిపిటిసిఎల్) అంటే పశ్చిమ ఉత్తరప్రదేశ్ పవర్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్ పనులను ఎంఈఐఎల్ పూర్తి చేసింది. తద్వారా మేఘా సంస్థ దేశంలో విద్యుత్ సరఫరా, సబ్‌స్టేషన్ల నిర్మాణం, నిర్వహణలో ఉన్నత స్థాయి సంస్థగా అందులోనూ ప్రతిష్టాత్మకమైన పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ లాంటి సంస్థల సరసన చేరింది. ఈ తరహా ప్రాజెక్టులు దేశంలో ఉన్నప్పటికీ అవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రంగంలో మాత్రమే ఉన్నాయి. కానీ, ప్రైవేటు రంగంలో ఇంత పెద్ద స్థాయిలో ఇదే మొదటిది. ఇతర కంపెనీలు ప్రైవేటు రంగంలో సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ అవి పరిమితంగా ఉన్నాయి. వెస్టన్ యూపీ పవర్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్ అత్యంత అధునాతన ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో సరఫరా వ్యవస్థను మేఘా ఇంజనీరింగ్ నిర్మించింది. ఈ ప్రాజెక్టులో ప్రధానంగా ఏడు సబ్‌స్టేషన్లు, రెండు ట్రాన్స్‌మిషన్ లైన్లు ఉన్నాయి. వీటిని బూట్ పద్ధతిలో (బిల్డ్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) నిర్మించిన మేఘా ఇంజనీరింగ్ సంస్థకు 35 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలను కూడా అప్పగించారు. దేశంలోనే తొలిసారిగా 765 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సరఫరా వ్యవస్థను నిర్మించింది. 654 కి.మీ.ల పొడవైన 765/400 కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లైన్లను నిర్మించింది. 2011 మే 31న ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించిన మేఘా సంస్థ లక్ష్యం మేరకు 2018 ఫిబ్రవరిలో పూర్తి చేసి వెస్టన్ యూపీలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచింది. ఈ ప్రాజెక్టు పరిధి కింద పశ్చిమ యూపీలోని ప్రధానంగా పది జిల్లాలైన మొయిన్‌పురి, ఇటా మహామాయానగర్, అలీఘర్, బుంద్‌షర్ హాపూర్, ఘజియాబాద్, మీరట్, గౌతమబుద్ధ నగర్, బిజినూర్ జిల్లాల్లో విద్యుత్ సరఫరా ద్వారా వెలుగులు నింపుతోంది. 7 సబ్‌స్టేషన్లతో పాటు 836 సర్క్యూట్ కి.మీ.ల పొడవైన విద్యుత్ లైన్లను మేఘా నిర్మించింది. ఇందులో 765, 400,220,132 కిలోవాట్ల సింగిల్, డబుల్ సర్క్యూట్ లైన్లను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా 13,220 ఎంవీఏ విద్యుత్ సరఫరా ఆ ప్రాంతానికంతా సాధ్యమవుతుంది. ఇందులో భాగంగా హాపూర్, గ్రేటర్ నోయిడా, సికిందరాబాద్, ఇందిరాపురం, దాస్నా, నెహతౌర్, హాతౌర్ వద్ద నిర్మించింది. సరఫరా వ్యవస్థలో 765 కెవి ట్రాన్స్‌మిషన్ లైన్లను 475 కి.మీ .ల మేర, 400 కేవీ హైటెన్షన్ లైన్లు 358 కి.మీ.ల మేరు నిర్మించింది. జీఐఎస్ సబ్‌స్టేషన్లను ఒక భవనంలో ఏర్పాటు చేసి అందులో సల్ఫర్ ఎక్సా ఫ్లోరైడ్ గ్యాస్ వినియోగిత విద్యుత్ యంత్ర పరికరాలను ఏర్పాటు చేశారు. 400 కెవి, 200 కివి, 132 కెవి, 33 కెవి సబ్‌స్టేషన్లను దేశంలోనే తొలిసారిగా నిర్మించిన ఘనతను సాధించింది. ప్రాజెక్టులో భాగంగా 200 మంది సాంకేతిక నిపుణులతో పాటు 2000 మంది నైపుణ్యం కలిగిన కార్మికులు పాల్గొన్నారు. నిర్మాణ సమయంలో 18 రైల్వే క్రాసింగులు, 17 జాతీయ రహదారులు, 4 నదులు, 88 పవర్‌లైన్ల క్రాసింగులను అధిగమించడంతో పాటు అలాగే 12 క్లిష్టమైన అనుమతులు రక్షణ శాఖ నుంచి, 12 విమానయాన శాఖ నుంచి, 12 గ్యాస్‌పైప్‌లైన్లకు సంబంధించి 4తో పాటు మొత్తం 171 అనుమతులను సాధించగలిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులైన మిషన్ భగీరథ, పట్టిసీమ, హంద్రినీవా, పురుషోత్తపట్నం, భక్తరామదాసు లాంటి ప్రాజెక్టులతో పాటు ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టులోని కొన్ని ప్యాకేజీలను వేగంగా నిర్మిస్తూ తన ఘనతను చాటుకున్న మేఘా పవర్‌ట్రాన్స్‌మిషన్ రంగంలోనూ వెలుగులను విరజిమ్ముతోంది.

బాహుబలి సందేశాలు భారతావనికి దారిదీపం

కర్ణాటకలోని హాసన్‌జిల్లా శ్రావణబెళగొళలో జరిగిన భగవాన్ బాహుబలి 88వ మహామస్తకాభిషేకం మహోత్సవంలో రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్

బెంగళూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మానవళి శాంతికోసం తనజీవితాన్ని శాంతి సందేశంగా అందించిన భగవాన్ బాహుబలి సందేశాలు భారతీయ సమాజానికి దారిదీపం కావాలని రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ చెప్పారు. ఆయన బుధవారం కర్ణాటకలోని హాసన్‌జిల్లా శ్రావణబెళగొళలో జరిగిన భగవాన్ బాహుబలి 88వ మహామస్తకాభిషేకం మహోత్సవాలను ప్రారంభించారు. శాంతి, అహింస, కరుణ, త్యాగాలను అలవరుచుకోవాలని దేశ ప్రజానీకానికి బాహుబలి సందేశాన్ని అందించారు. దీనిని ప్రతిఒక్కరు ఆచరిస్తే భారతీయ సమాజం ప్రపంచానికే మార్గదర్శకం అవు తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అహింస సాకార మూర్తిగా ఉన్న బాహుబలి విగ్రహాన్ని వీక్షించి తాను కృతార్థుడిని అయ్యాయని రామనాథ్ కోవింద్ చెప్పారు. భారతీయ సమాజంలో జైనమతం అంటేనే పరమతసహనానికి పేరుపెట్టిందన్నారు. త్యాగబలిదానాలు, సత్ప్రవర్తన, సమాజ సంక్షేమం, ఇతరులకు సాయపడటం ఈ మతం విశిష్టతను చాటిచెబుతున్నాయన్నారు. సమాజంలో అశాంతి తొలగిపోవాలంటే భగవాన్ బాహుబలి సందేశాలను ప్రతి ఒక్కరు అల వర్చుకోవాలని కోరారు. మహారాజు చంద్రగుప్త మౌర్యుడు తన జీవిత కాలంలో అనేకయుద్ధాల్లో పాల్గొని విజయం సాధించి సామ్రాజ్యాన్ని విస్తరించారు. అంతటి మహారాజు విరాగిగా మారి శాంతి సందేశాన్ని ప్రబోధించేందుకు ఇక్కడి చంద్రగిరి పర్వతంపైన సల్లేఖన వ్రతాన్ని ఆచరించి



బుధవారం భగవాన్ బాహుబలి మహామస్తకాభిషేకం మహోత్సవాలను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి రామనాథ్ కోవింద్, ముఖ్యమంత్రి సిద్దరామయ్య. చిత్రంలో కర్ణాటక గవర్నర్ వజూభాయివాలా, మాజీ ప్రధాని హాసన్ ఎంపీ హెచ్‌డి.దేవెగౌడ తదితరులు ఉన్నారు

తన జీవితాన్ని పావనం చేసుకున్నారని తెలిపారు. జైన మతంలోనే ప్రకృతి సంరక్షణ నిబిడీకృతమై ఉందన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనటం తనకెంతో సంతోషాన్ని కలిగించిందని రాష్ట్రపతి చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య మాట్లాడుతూ కన్నడిగులు శాంతికాముకులని చెప్పారు. మహాకవి కువెంపు చెప్పినట్లు కర్ణాటకలో పరమత సహనం మొదటినుంచి అమల్లో ఉందన్నారు. సకలజనులకు మేలుజరగాలన్న కవివాణి ప్రకారం అన్ని కులాలు మతాలువారు ఇక్కడ అన్యోన్యంగా మసలుతున్నారు. ఇది ఈ మట్టిమహిమ అని చెప్పారు. సకల జనులకు శాంతిని చేకూర్చే ఉద్యాన వనం కర్ణాటక సమాజం అని చెప్పారు. ఈమధ్యకాలంలో కొన్నిచోట్ల మత సంఘర్షణలను రెచ్చగొట్టే సంఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటికి కన్నడిగులు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా మన రాష్ట్ర గౌరవాన్ని కాపాడుకోవాలని మనవి చేశారు. ప్రజాసంక్షేమం ధ్యేయంగా పని చేసేవారికి భగవాన్ బాహుబలి సందేశాలు అనుసరణీయం అని చెప్పారు. చరిత్ర ప్రసిద్ధికెక్కిన శ్రావణ బెళగొళ క్షేత్రం నుంచి ఈసారి బాహుబలి మహామస్తకాభిషేకం ద్వారా సమాజానికి గట్టి సందేశం అందుతుందని చెప్పారు. సమాజంలో శాంతి సౌహార్ధతలు నెలకొంటే అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. ప్రతి మతధర్మాన్ని గౌరవిస్తూనే తన సొంత మతాన్ని కాపాడుకునే వారు అభివృద్ధిశీలురని చెప్పారు. కర్ణాటక చరిత్రలో మతాలమధ్య సామరస్యం, కులాలమధ్య సౌహార్ధతలు నెలకొని ఉన్నట్లు అనేక రుజువులు ఉన్నాయి. సమాజంలో శాంతి నెలకొనాలంటే ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల సోదరభావాన్ని పెంపొందించుకోవాలని మనవి చేశారు. భగవాన్ బాహుబలి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రేయింబవళ్ళు కృషిచేసిన హాసన్ జిల్లా యంత్రాగాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. శ్రవణబెళగొళ జైనమహాపీఠం జగద్గురువు చారుకీర్తి భట్టారక స్వామీజి నేతృత్వంలో మహామస్త కాభిషేకం ఉత్సవాలను విజయవంతం కావాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగనీయకుండా పాలనా యంత్రాగం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని చెప్పారు. సభలో ధర్మస్థల మంజునాథస్వామి దేవాలయం ముఖ్యస్తులు డాక్టర్ వీరేంద్ర హెగ్డే, మాజీ ప్రధాని హెచ్‌డి.దేవెగౌడ, శ్రావణ బెళగొళశాసనసభ్యుడు సిఎన్.బాలకృష్ణ, జిల్లా ఇంఛార్జిమంత్రి ఎ.మంజు తదితరులు పాల్గొన్నారు.

నాయనమ్మ బాటలో రాహుల్‌గాంధీ

క్షేత్రస్థాయి కేడర్‌తో ముఖాముఖి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఒకప్పుడు తన నాయనమ్మ ఇందిరాగాంధీ అనుసరించిన సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన వివిధ ప్రతినిధి బృందాలతో ముఖాముఖి చర్చించారు. ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో ఆయన పలువురు క్షేత్రస్థాయిప్రతినిధిబృందాలను కలుసుకున్నారు. పార్టీ వివరాలప్రకారం గాంధీ 24 అక్బర్‌రోడ్డులోని పార్టీ కార్యాలయానికి వచ్చారు. ఉదయం 9.15 గంటలకే వచ్చిన రాహుల్ వివిధ రాష్ట్రాలనుంచి వచ్చినప్రతినిధులను కలిసి ముచ్చటించారు. ఢిల్లీ, రాజస్థాన్, ఎన్నికలు జరగనున్న కర్నాటకరాష్ట్రాల నుంచి పలువురుప్రతినిధి బృందాలు రాహుల్‌ను కలిసేందుకు ఢిల్లీకి వచ్చాయి. అంతకుముందే ఈ బృందాలు పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీని కలిసేందుకు అపాయింట్‌మెంట్ తీసుకున్నాయి. అంతకుముందే ఈ ప్రతినిధిబృందాలు ఛీఫ్‌ను కలవాలని నిర్ణయించుకున్నాయి. గతంలో జరిగిన చర్చలఫలితంగానే నేడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుణ్ణి



ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో పలువురు క్షేత్రస్థాయిప్రతినిధి బృందాలతో రాహుల్ గాంధీ

సులువగాకలుసుకోగలిగామని వీరు చెపుతున్నారు. ఎఐసిసి కేంద్ర కార్యాలయం కొన్నేళ్లపాటు మూసివేసి ఉంది. మాజీ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి వచ్చినపుడే ఈ కార్యాలయం తెరు చుకుంది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు మినహా మరెప్పుడూ తెరుచుకోలేదు. కొంతలో కొంత సోనియా పార్టీ సమావేశాలను కేంద్ర కార్యాలయంలో నిర్వహించేందుకే ఆసక్తిచూపించారు. ఎఐసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీ కార్యాలయానికి తరచూ వస్తున్న రాహుల్‌గాంధీ వారం వారం పార్టీ కార్య కర్తలతో చర్చలు జరుపుతున్నారు. బుధవారం నుంచి మరింతగాపెరిగాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రతి వారంలోను గంట పాటు కార్యాలయంలో గడిపి పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలతో మాట్లాడాలన్నది రాహుల్‌రపణాళిక అని వెల్లడించారు. గతంలో కూడా కాంగ్రెస్ అధ్య క్షులు ఇందిరాగాంధీ వంటి వారు పార్టీ కార్య కర్తలను జనతాదర్బార్ పేరిట పార్టీకేంద్ర కార్యాలయంలో తరచూ కలుస్తుండేవారు.

ప్రతిపక్షాలను విమర్శించడంకంటే ప్రజల ప్రశ్నలకు జవాబివ్వండి

మోడీ కాంగ్రెస్ విమర్శలపై ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7: ప్రజలనుంచి వచ్చే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, ప్రతిపక్షాలను విమర్శించడం మానుకోవాలని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాఫెల్ డీల్‌పై ఎందుకు మౌనంగా ఉన్నారో స్పష్టం చేయాలని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సమస్యలపై మూడున్నరేళ్లలో ఏంచేసారో కూడా చెప్పలేకపోయారని ఆయన గంటపాటు చేసినప్రసంగం అంతా ప్రతిపక్షాలను విమర్శించేందుకే కేటాయించారన్నారు. గంటకుపైగా మాట్లాడిన మోడీ రాఫేల్‌డీల్‌పై ఒక్క మాటకూడా చెప్పలేదని అలాగే రైతులు, యువతకు ఉపాధికల్పనపై కూడా నోరు విప్పలేదని రాహుల్ విమర్శించారు. ఆయనప్రసంగం మొత్తం రాజకీయప్రసంగంగా నడిచిందని అన్నారు. ప్రధానిమోడీ ప్రతిపక్షాలను విమర్శించడమేపనిగా పెట్టుకున్నారని, ప్రజలు అడిగే ప్రశ్నలకు జవాబులు ఆయనవద్దలేవన్నారు. రక్షణ మంత్రి నిర్మలాసీతారామన్ స్వయంగా రాఫెల్ డీల్ వివరాలు వెల్లడించలేమని, రక్షణరంగప్రాజెక్టు కావడంతో వెల్లడించబోమని అని చెప్పిన అంశాన్ని రాహుల్ ఈసందర్భంగా ఉటంకించారు. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ కూడా మోడీ సగం నిజాలు, సగం అబద్ధాలు చెపుతున్నారని, తప్పుడు సమాచారంతో తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ప్రధాని మోడీ అనర్గళంగా ప్రసంగించగలరని ఆయితే ఆప్రసంగంలో సగంతప్పులే ఉంటాయని, మరో సగం అవాస్తవాలుంటాయని శశిథరూర్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీని విమర్శించకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాలను వెల్లడించాలని దీర్ఘకాలంగా బిజెపికి మిత్రపక్షంగా వ్యవ హరించిన శివసేన మోడీకి చురకలు వేసింది. కాం గ్రెస్‌పట్ల విసుగుచెందిన ప్రజలు మీపై నమ్మకంతో మీకు ఓట్లువేశారు. మీపాలనలో నాలుగేళ్లు దగడచిపోయింది. ప్రజలు మీస్కీంలు వినేందుకు ఆసక్తి చూపిస్తున్నారే కానీ కాంగ్రెస్‌పై విమర్శలు కాదని శివసేన నాయకుడు మనీషా కాయాండే పేర్కొన్నారు. ప్రతిపక్ష ఎంపిలు కాంగ్రెస్‌తోసహా అందరూ లోకసభనుంచి వాకౌట్ చేశారు. ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని లోక్‌సభలో కొనసాగిస్తుండగానే వీరంతా వాకౌట్ చేశారు. మోడీ తన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ పునర్‌నిర్మాణ చట్టం గురించిన ప్రస్తావనే లేదని అన్నారు.

గెయిల్ ఇండియా కొనుగోలుకు ఐఒసి, బిపిసి సిద్ధం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7: ప్రభుత్వరంగంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్‌పెట్రోలియం కార్పొరేషన్‌లు రెండూ కూడా గ్యాస్ వినియోగసంస్థ గెయిల్ ఇండియాను కొనుగోలుచేసేందుకు ఆసక్తితో ఉన్నాయని చమురుశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఐఒసి, బిపిసిఎల్ రెండు సంస్థలు కూడా గెయిల్‌ను టేకోవర్‌చేసేందుకు ఆసక్తిచూపిసుత్నన్నాయని, తమ చమురుశుద్ధి, గ్యాస్ మార్కెటింగ్ బిజినెస్ విస్తరణకు గెయిల్‌ను కొనుగోలుచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ఆర్ధికమంత్రి అరుణ్‌జైట్లీ గత బడ్జెట్‌లోనే ప్రభుత్వప్రనాళికను వెల్లడించారని, ప్రభుత్వ రంగంలో చమురుసంస్థల పునరేకీకరణ మేజర్ సంస్థగా ఏర్పాటును వెల్లడించారన్నారు. ఇందుకోసం ప్రస్తుతం ఉన్న సంస్థలను విలీనం చేసి ఒకే పెద్ద సంస్థగా ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయంగాను, దేశీయంగా ప్రైవేటు కంపెనీలకు పోటీగా పెట్టుబడుల నిర్ణయాల్లోను, గరిష్టస్థాయికి తీసుకెళ్లే సామర్థ్యం ఉందని ఎన్ని సమస్యలు వచ్చినా ఎదుర్కొనే సాహసం ఈ సంస్థలకు ఉన్నదని ధరేంద్రప్రధాన్ వెల్లడించారు. ఐఒసిఎల్, బిపిసిఎల్ ఇప్పటికే మంత్రిత్వానికి గెయిల్‌ను సమీకరించేందుకు లేఖను రాసాయని అయితే ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయంతీసుకోలేదని అన్నారు. గెయిల్‌ను విభజించే అంశంపై మాట్లాడుతూ దశాబ్దకాలంనాటి విధానంలో సహజవాయు రవాణా సంస్థకు ఇంధన మార్కెటింగ్ ఆసక్తి లేదని వెల్లడించారు. 1984లో ఒఎన్‌జిసి స్పిన్నింగ్ గ్యాస్ బిజినెస్‌ను విలీనంచేసుకుంటూ గెయిల్ ఇండియా సొంతంగా 11వేల కిలోమీటర్ల గ్యాస్‌పైపులైన్లను నిర్వహిస్తోందన్నారు. అలాగే 60శాతం గ్యాస్‌ను విక్రయిస్తున్నది. 2006లో



ప్రభుత్వం సహజవాయు పైపులైన్లను నగరంలోను, లేదా స్థానిక గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్లద్వారా పంపిణీకి నిర్దేశించిందని ఈ ఉత్తర్వులు 2006లో వచ్చాయన్నారు. పెట్రోలియం నేచురల్‌గ్యాస్ రెగ్యులేటరీబోర్డు చట్టం 2006 ప్రకారంచూస్తే అన్ని సంస్థలు విధిగా గ్యాస్ పైపులైన్లు వేయాల్సి ఉంటుందని, గెయిల్‌తో సహా పైపులైన్ల నిర్మాణంచేపట్టి మౌలికవనరులను ఏర్పాటు చేయాలని సూచిస్తోందని కేంద్రమంత్రి వివరించారు. పిఎన్‌జిఆర్‌బి నిర్ధారించిన రేట్లపై గ్యాస్ రవాణా థర్డ్‌పార్టీలకు సరఫరాచేస్తుందన్నారు. గెయిల్‌లోని మార్కెటింగ్ బిజినెస్‌ను విభజించి ప్రత్యేకసంస్థ ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనలు కూడా అనేకమార్లు సమావేశాలు జరిగాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని పాటాలో గెయిల్‌కు పెట్రోకెమికల్‌ప్లాంట్ ఉందని, ఈ యూనిట్‌ను కూడా ఐఒసి లేదా బిపిసిఎల్‌కు విక్రయిస్తుందని అన్నారు. గెయిల్ మార్కెటింగ్ బిజినెస్ గత ఏడాదిలో 71శాతం పెరిగింది. 25శాతం పన్నుల ముందస్తు లాభాలను ఆర్జించింది. గెయిల్ ఇండియాలో ప్రభుత్వానికి 54.89శాతం వాటా ఉంది.

ఎర్రకోట దాడి నిందితుడికి బెయిల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7: రాజధానిలోని ఎర్రకోటపై దాడిచేసిన కేసుకు సంబంధించి అరెస్టుచేసిన లష్కరేతోయిబా ఉగ్రవాది బిలాల్ అహ్మద్‌కావాకు ఢిల్లీకోర్టు బెయిల్ మంజూరుచేసింది. 2000వ సంవత్సరంలో ఎర్రకోటపై దాడికేసులో పోలీసులు కావాను అరెస్టుచేసారు. ఇతర సహనిందితులు అందరిపైనా ఈకేసు కొట్టివేయడం జరిగింది. కావా ఒక్కడే ఈకేసులో ఇప్పటివరకూ జైలులో ఉన్నాడు. అదనపు సెషన్స్‌జడ్జి సిద్దార్థ్ శర్మ మాట్లాడుతూ విచారణకోర్టు, ఢిల్లీ హైకోర్టులు కూడా కావాపై ఎక్కువ తీవ్రస్థాయి ఆరోపణలు న్నట్లు గుర్తించాయి. ఇక ఢిల్లీకోర్టు కావాకు ఉప శమనం కలిగిస్తూ వ్యక్తిగతంగా రూ.50వేల పూ చీకత్తు ఇవ్వాలని, దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించింది. ఢిల్లీఎయిర్‌పోర్టు టెర్మినల్3వద్ద కావాను



బిలాల్ కావా

జనవరి పదవ తేదీ ఢిల్లీపోలీసులు, గుజరాత్ యాంటీ టెర్రర్‌స్క్వాడ్ పోలీసులు అరెస్టుచేసారు. ప్రస్తుతం కావా జుడిషియల్‌కస్టడీలో ఉన్నాడు. ఆతని బెయిల్‌అభ్యర్ధలో కావా తనను ఎంతకాలం ఉంచినా ప్రయోజనం లేదని వాదించాడు. పాకిస్తాన్‌నుంచి ఎర్రకోటపై దాడిచేసేందుకుగాను పాకిస్తాన్ 29.5 లక్షలు పంపిణీచేసిందని, 2000వ సంవత్సరం డిసెంబరు 22వ తేదీ ఎర్రకోటపై దాడిచేయడంతోముగ్గురు పౌరులు, ఇద్దరు ఆర్మీజవాన్లు చనిపోయినట్లు కోర్టుకు ఛార్జిషీటు అందింది. ఈకుట్రదారుల్లో కావా కీలకమని 17 ఏళ్లపాటు పరారీలో ఉన్న తర్వాత ఆతను ఉద్దేశ్య పూర్వకంగానే పరారీలో ఉన్నట్లు గుర్తించారు. కావా పరారీలో ఉండగానే విచారణకోర్టు 2005 అక్టోబరులో పాకిస్తాన్ కేంద్రంగా ఉన్న ఎల్ఇటీ ఉగ్రావాది వమ్మద్ ఆరిఫ్ అలియాస్ అష్ఫాక్‌కు మరణశిక్ష విధించింది. మరో ఇద్దరు కుట్రదారులు నజీర్‌అహ్మద్‌ఖాసిద్, ఆయన కుమారుడు ఫరూఖ్ అహ్మద్ ఖాసిద్‌లలకు జీవితఖైదు విధించింది. అదనపు సెషన్స్ జడ్జి ఒపి సైనీకూడా ఏడేళ్ల జైలుశిక్షను విధించారు అష్ఫాక్ భార్య రహమానా యూసుఫ్ ఫరూఖీ కీలక నిందితులకు ఆశ్రయం ఇచ్చారని ఆరోపించారు. ఇతరనిందితుల్లో బాగర్‌మొహిసన్ భాగ్‌వాలా, సాదాఖత్‌ఆలి, మత్లూబ్‌ఆలమ్ వంటివారికి ఏడేళ్ల కఠిన కారా గారశిక్ష విధించారు. ఇక2007 సెప్టెంబరులో ఢిల్లీ హైకోర్టు వీరిపై విధించినమరణశిక్షను నిర్ధారించింది. ఉగ్రవాదులకు జీవిత విలువలు తెలియవని, వీరికి కఠినశిక్షలే అవసరమని అబి .ప్రాయపడింది. హైకోర్టు తదుపరి విచారణలో ఆరుగురిని మాత్రం విడుదలచేసింది. వారిలో ఫరూఖిపై మోపిన నేరాలకు ఆధారాలు, సాక్ష్యాలు లేవని కొట్టివేసింది.

మళ్లీ వడ్డీ వ్యాపారులే గతి

అప్పుల కోసం తిప్పలు, సరిపడా రుణాలు ఇవ్వని బ్యాంకులు

అరకొరగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, పెట్టుబడుల కోసం రైతుల పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్తతెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత యాసంగి సీజనులో వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం బ్యాంకులు అమలు చేస్తున్న స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రైతుల పాలిట శాపంగా పరిణమించింది. అరకొరగా రుణ పరిమితిని నిర్ణయించడంతో సాగుకు పూర్తి స్థాయిలో బ్యాంకులు రుణాల మంజూరు చేయకపోవడంతో అత్యధిక మంది రైతాంగానికి ప్రైవేటు వడ్డీ వ్యాపారులే గతవుతున్నారు. సాగు నిమిత్తం క్షేత్ర స్థాయిలో పెట్టుబడులను పరిగణలోకి తీసుకోకుండా రుణ పరిమితిని నిర్ణయించడంతో రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. వ్యవసాయ పంట రుణాలకు సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెట్టుబడులు పెరుగుతున్నా అందుకు అనుగుణంగా రుణ పరిమితి మాత్రం పెరగడం లేదు. ఈమేరకు ప్రస్తుత సంవత్సరంలో వ్యవసాయ పెట్టుబడులకు సంబంధించి పంటల వారీగా బ్యాంకులు ఇవ్వాల్సిన ఏకీకృత రుణ పరిమితిని రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ గతంలోనే నిర్ణయించింది. ఇందులో భాగంగా 2017-18 యాసంగి సీజనులో సాగునీటి వనరులున్న ప్రాంతాల్లో ఎకరానికి 28 వేల రూపాయల నుండి 30 వేల రూపాయల వరకూ రుణం ఇవ్వాలని నిర్ణయించింది. అదేవిధంగా ఆహార ధాన్యాలు, ఉద్యాన, నూనెగింజల పంటలకు సంబంధించి మొత్తం 70 పంటలకు గాను రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఖరారు చేసింది. అత్యధికంగా చెరకు, పసుపు పంటలకు 50 వేల రూపాయల నుండి 55 వేల రూపాయలకు, ద్రాక్ష పంటకు 80 వేల రూపాయల నుండి 85 వేల రూపాయల వరకూ రుణ పరిమితిని నిర్ణయించింది. అత్యంత తక్కువగా సజ్జ, రాగి పంటలకు 8 వేల రూపాయల నుండి 9 వేల రూపాయలు చేశారు. ఉల్లికి ఎకరానికి 18 వేల రూపాయల నుండి 22 వేల రూపాయలుగా నిర్ధారించారు. టిష్యూ కల్చర్‌లో పండించే అరటికి 75 వేల రూపాయల నుండి 80 వేల రూపాయలుగా నిర్ణయించారు. జామ తోటలు వేసే రైతులకు 18 వేల రూపాయల నుండి 22 వేల రూపాయలకు, సపోటాకు 18 వేల రూపాయల నుండి 20 వేల రూపాయలుగా నిర్ణయించింది. కాగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను నిర్ణయించడంలో సాంకేతిక కమిటీ వ్యవహరిస్తున్న తీరును పలువురు రైతులు తప్పుపడుతున్నారు. వాస్తవ పరిస్థితులకు భిన్నంగా నిర్ణయాలు తీసుకోవడం సమంజసంగా లేదని విమర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 వేల హెక్టార్లలో ఉల్లి సాగు చేస్తున్నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి.

ఈ సాగును ప్రస్తుత ఖరీఫ్ సీజనులో మరో 10 హెక్టార్లకు అయినా పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని నిమిత్తం ప్రత్యేకంగా రాష్ట్రంలో ఉల్లి క్లష్టర్లను ఏర్పాటు చేసి సాగు చేస్తున్న రైతులను గుర్తించింది. ఉల్లి సాగుకు ఎకరానికి 60 వేల రూపాయల వరకూ రైతులు ఖర్చు చేస్తే కేవలం 6 టన్నులు మాత్రమే దిగుబడి అవుతోంది. కొత్త విత్తనాన్ని వినియోగిస్తే ఎకరానికి 12 టన్నుల దిగుబడి సాధించవచ్చని సంబంధిత అధికారులు తెలిపారు. ప్రస్తుతం కిలో ఉల్లిని ఉత్పత్తి చేసేందుకు రైతులకు సుమారు 10 రూపాయలు ఖర్చవుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులే చెబుతున్నారు. అయితే రాష్ట్ర సాంకేతిక కమిటీ మాత్రం బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణ పరిమితిని ఎకరానికి 22 వేల రూపాయలుగా నిర్ణయించింది. దీంతో బ్యాంకులు ఇచ్చిన 22 వేల రూపాయలు కాకుండా, మిగిలిన పెట్టుబడి నిమిత్తం దాదాపు 38 వేల రూపాయలను సంబంధిత రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

అదేవిధంగా మద్దతు ధరలను నిర్ణయించడంలో కేంద్రంలోని ధరల నిర్ణయాక కమిటీ ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రైతాంగాన్ని అన్యాయం చేస్తుండగా, దీంతోపాటు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను కూడా నిర్ధారించడంలో తమకు తీరని ద్రోహం జరుగుతోందని రెండు రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను నిర్ధారించడంలో సాంకేతిక కమిటీ తీరు వల్లే బ్యాంకులు పూర్తిస్థాయిలో పెట్టుబడులకు అవ సరమైన రుణాలను ఇవ్వడం లేదని పలువురు అంటున్నారు. ఇందువల్ల వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానిస్తున్నారు. వ్యవ సాయ పెట్టుబడుల నిమిత్తం పంట రుణాలను సకాలంలో, సరిపడా బ్యాంకులు ఇవ్వకపోవడంతో అత్యధిక మంది రైతులు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ప్రైవేటు సంస్థలు, ఫైనాన్స్ కంపెనీలు, వడ్డీ వ్యాపారుల వద్ద 10 నుండి 25 రూపాయల వరకూ అధిక వడ్డీ చెల్లించేలా అప్పులు తెస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. ఈవిధంగా తెలంగాణలో రైతులు వ్యవసాయం నిమిత్తం వానాకాలం, యాసంగి సీజన్లలో ఏటా దాదాపు 22 వేల కోట్ల రూపాయల వరకూ ప్రైవేటు అప్పులు చేస్తున్నట్లు అధికారిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఈనేపథ్యంలోనే రైతులకు అవసరమైన పెట్టుబడులను బ్యాంకులు తీర్చడంలో ఘోరంగా విఫలమవుతుండ దంతోపాటు, దాని పర్యవసానంగా అధిక వడ్డీలకు ప్రైవేటు సంస్థలను ఆశ్రయించి వాటిని తీర్చలేక రైతాంగం పరిస్థితి దయనీయంగా తయారైంది.

కెసిఆర్ జారీ చేసిన జివోను తుంగలో తొక్కుతున్న కార్పొరేషన్ అధికారులు : బిల్డర్స్ అసోసియేషన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బి.మదన్‌మోహన్

సైఫాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా కాంట్రాక్టర్ల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ జారీ చేసిన జివో నెంబరు 66ను తుంగలో తొక్కి తెలంగాణ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అధికారంలు పెద్దపెద్ద కాంట్రాక్టర్లతో కుమ్మకైయి టెండర్లు పిలుస్తున్నారని హైదరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ఆరోపించింది. దీంతో ప్రభుత్వానికి 150 నుంచి 200 కోట్ల వరకు నష్టం వచ్చే అవకాశం ఉందని అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి బి.మదన్‌మోహన్, సభ్యుడు మురళికృష్ణ, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ తదితరులు మాట్లాడుతూ కార్పోరేషన్ ఇటీవల 1179 కోట్ల రూపాయలు విలువగల 90 వర్కులకు గాను 4 నుంచి 5 వర్కులను కలుపుకుని ప్యాకేజీ రూపంలో 25 టెండర్లకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. కార్పొరేషన్ పరిపాలనా విభాగం మాత్రం ప్రతి యొక్క వర్కుకు 13.10 కోట్లు ప్రత్యేకంగా శాంక్షన్ చేయడం జరిగింది ఒక్కొక్క ప్యాకేజికి 30 నుంచి 60 కోట్లు కేటాయించిందని, జివో నెంబరు 94 ప్రకారం టెండర్‌లో పాల్గొనదలిచిన కాంట్రాక్టర్ 50 శాతం వర్కు చేసి ఉండాలని, అలాగె మరో 50 శాతం క్వాంటిటిస్ చేసి ఉండాలని ఉందని, దీంతో 1000 మంది చిన్న, మధ్యతరహా కాంట్రాక్టర్లు అనర్హులుగా పనులు కోల్పోయే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ చిన్న, మధ్యతరహా కాంట్రాక్టర్ల గురించి జివో నెంబరు 66ను తీసుకురావడం జరిగిందని వారు ఈ సందర్భంగా గురు్తు చేశారు. ఈ ప్యాకేజిల విధానం వల్ల పనిలో నాణ్యత ఉండదని, సకాలంలో పని పూర్తి చేయడం జరగదని వారు ఆరోపించారు. ప్యాకేజి రూపంలో కాకుండా సింగల్‌గా ఈ వర్కులకు టెండర్‌లు పిలిస్తే ప్రభుత్వానికి వంద నుంచి 200 కోట్లు ఆదాయం వస్తుందని, ఈ డబ్బులతో ఇంకొక పది రెసిడెన్షియల్ భవనాలను నిర్మించవచ్చునని, ఈ విషయంలో కెసిఆర్ జోక్యం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్యాకేజీ వర్కులు వద్దని ఈ మేరకు చిన్న, మధ్యతరహా కాంట్రాక్టర్లు నిరసన తెలియజేయడం జరిగిందని, దీంతో టెండర్‌లు ఈ నెల 7వ తేదీ నుంచి 12వ తేదీకి మార్చడం జరిగిందని వారు తెలిపారు. కారోరేషన్ జివో నెంబరు 66 ప్రకారం నడుచుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

వివాదాస్పదంగా మారిన రూ.332 కోట్ల భూములు

కొత్వాల్‌గూడ గ్రామస్తుల ఆందోళన

మా భూములు అమ్ముకోవడానికి వారెవ్వరు?



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

శంషాబాద్, ఫిబ్రవరి 7,ప్రభాతవార్తకొత్వాల్‌గూడ గ్రామానికి చెందిన భూములను తాకెట్టు పెట్టి మూడు వందల ముప్పయి కోట్లరుణం తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు గ్రామస్తులు బుధవారం ఆందోళన చేపట్టారు. మా భూములను తాకట్టుపెట్టడానికి వారెవ్వరు విచారణ జరిపి వాస్తవాలు తెలుసుకోకుండా అంతపెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వడానికి వీరెవరు అని పేర్కొంటూ గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళనకుదిగారు. ఇది కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నపుడు జరిగిన కుంభకోణమని దీనిపై సమగ్ర విచారణ జరిపి అసలు దోషులను శిక్షించాలని భారతీయ జనతాపార్టీ నాయకులు డిమాండ్ చేస్తు ఆందోళన చేపట్టారు. గోవాకు చెందన బోగస్ కంపెనీకి కొత్వాల్‌గూడ భూములపై రుణం ఇవ్వడం ఏమిటని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మేం పది వేల రూపాయల రుణం అడిగితే చెప్పులు అరిగేలా తిప్పే బ్యాంకు అధికారులుఎలాంటి విచారణ లేకుండా 332 కోట్ల రుణాన్ని ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు.

గోవా ఎక్కడ కొత్వాల్‌గూడ ఎక్కడ?

గోవాకు చెందిన పైసిస ఎగ్లిమ్ ఇండియా లిమిటెడ్ అనే బోగస్ కంపెనీని సృష్టించి వాణిజ్య మంత్రిత్వశాఖను నిలువునా ముంచిన సంస్థకు కొత్వాల్‌గూడకు ఎలాంటి సంబంధం లేదని గ్రామ సర్పంచ్ ప్రసన్నలింగం, మాజీ సర ్పంచ్‌లు కృష్ణ యాదవ్, నర్సింహ, పగుడాల సిద్దేశ్వర్ తదితరులు ఆందోళన వ్యక్తంచేశారు. నాలుగు తరాలుగా ఈ భూములను గ్రామానికి చెందిన రైతులు సాగు చేసుకుని జీవిస్తున్నారని అన్నారు.

తమ వద్ద పట్టాదారు పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్లు, రెవెన్యూ రికార్డులలో తమ పేర్లు వస్తుండగా ఇతరుల పేర్ల మీద రుణాలు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. తమ భూముల జోలికి ఏ వ్యక్తి వచ్చిన ప్రభుత్వాలు వచ్చినా తాము సహించబోమని హెచ్చరించారు.

కుట్ర వెనుక ఆనంద్‌శర్మ హస్తం : ప్రేంరాజ్

కొత్వాల్‌గూడ గ్రామస్తులకు మద్దతుగా భారతీయ జనతాపార్టీ నాయకులు ఆందోళన నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రేంరాజ్, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతూ కుంభకోణం వెనుక అప్పటి కేంద్ర వాణిజ్యశాఖామంత్రి ఆనంద్‌శర్మ హస్తం ఉందని ఆరోపించారు. ఆయన ప్రోత్భలంతోనే హడావిడిగా 332 కోట్లరుణాన్ని ఇచ్చారని ఆరోపించారు. ఈ కుంభకోణంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పైసిస్ ఎగ్లిమ్ ఇండియా లిమిటెడ్ బోగస్ కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్, శ్యాంలాల్ రాథోడ్, శంతన్‌శర్మ, సౌమిత్‌రంజన్, వారికి సహకరించిన ఎం.శివభూషన్, అప్పట్లో ఎల్‌బినగర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన రమేష్ చంద్రారెడ్డిలపై విచారణ జరిపి ప్రభుత్వ సొమ్ము రికవరీ చేయాలని డిమాండ్‌చేశారు. రైతుల భూములకు ఎలాంటి నష్టం జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రేంరాజ్, నర్సింహారెడ్డి డిమాండ్‌చేశారు.

రైతుల నెత్తిన గుదిబండ

మొదటి నుంచి కొత్వాల్‌గూడ భూములు వివాదాస్పదంగా మారాయి. ఈ భూవివాద రైతుల నెత్తిన గుదిబండగా మారింది. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నిజాం ప్రభుత్వంలో జాగీర్‌దార్‌గా ఉన్న అసన్ అనే వ్యక్తి పేర కొత్వాల్‌గూడ గ్రామానికి చెందిన మొత్తం 2400 ఎకరాలు ఉండేవి. తెలంగాణకు విముక్తి కలుగగానే అసన్ అనే వ్యక్తి కుటుంబం పాకిస్తాన్‌కు వెళ్లిపోయింది. అప్పట్లో సాగుచేసుకుంటున్న రైతుల దగ్గర డబ్బులు తీసుకుని భూములు వారికి అప్పగించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అసలు ఈ భూములు ఎవాక్యు ఆస్తులా లేక జాగీర్ అబలేషన్ భూములా ఎనిమి భూములా అనేది ప్రభుత్వం స్పష్టం చేయాల్సి ఉంది.

తెలంగాణ మాదిగ స్టూడెంట్స్ జెఎసి చైర్మన్ అంజిబాబు బిజెపిలో చేరిక



ఓయూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులతో గద్దల అంజిబాబు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త: తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఓ యూ విద్యార్థి నాయకుడు, తెలంగాణ మాదిగ సూడెంట్స్ జేఏసీ చైర్మన్ గద్దల అంజిబాబు తన అనుచరులతో కలిసి బుధవారం బిజెపిలో చేరారు. చేరిక ముందు ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి విద్యార్థులు, తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలు, నాయకులతో కలిసి వందల సంఖ్యలో వాహనాలర్యాలీతో నాంపల్లి రాష్ట్ర బిజెపి కార్యాలయానికి చెరుకున్నారు.కొత్తపల్లి గ్రామం, శాలిగౌరారం మండలం, తుంగతుర్తి నియోజకవర్గం, నల్లగోండ జిల్లాకు చెందిన గద్దల అంజిబాబు నియోజకవర్గంలో, ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి నాయకునిగా,ఉద్యమకారునిగా,విద్యావేతగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో అన్ని వర్గాల ప్రజలతో, యువతతో మమేకమై ముందుకు సాగుతున్నారు. ర్యాలీకి ముందు ఓయూలో గద్దల అంజిబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టిలతో పొల్చుకుంటే దళితులకు బిజేపి పార్టి అధిక ప్రా ధాన్యత ఇస్తూ అవకాశాలు కల్పిస్తుందన్నా రు.అలాగే ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో సామాన్యులకు ఎంతో అను కూలంగా ఉందన్నారు. ఎస్సీ వర్గికరణకు కూడా బిజేపి కట్టుబడి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడి నాయకత్వాన్ని ప్రజలు బల పరుస్తున్నారని అందుకే తాను బిజేపిలోకి చేరు తు న్నామని తెలిపారు.బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెకంటేశ్వర్లు ఆశీస్సులతో బిజెపి జాతీ య ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, రాష్ట్ర అధ్య క్షులు డా.లక్ష్మన్, ఎమ్మెల్సీ రామచందర్‌రావుల సమక్షంలో బిజేపిలో చేరు తు న్నట్లు తెలిపారు.

నకిలీ డెత్‌సర్టిఫికెట్‌తో ఎల్ఐసికి రూ.14లక్షల టోకరా



అరెస్టయిన నిందితుల వివరాలను విలేకరులకు వివరిస్తున్న డిసిపి శశిధర్‌రాజ్

అఫ్జల్‌గంజ్,ఫిబ్రవరి 7ప్రభాతవార్త: బతికి ఉండగానే చనిపోయిన నకిలీడెత్ సర్టిఫికెట్‌ను ఎల్ఐసికి సమర్పించి ఓ పూజారి ఏకంగా 14లక్షలను దండుకున్నారు.తిరిగి మరోసారి ఎల్ఐసిని10లక్షలకు మోసం చేసే ప్రక్రియలో భాగంగా అధికారులకు అడ్డంగా దొరికి కటకటాలపాలయ్యాడు. నిందితునికి సహకరించిన అతనిభార్య,మరో ముగ్గురుపై సుల్తాన్‌బజార్ పోలీసులు కేసు నమోదు చేసిన నలుగురిరి రిమాండ్‌కు తరలించారు.నిందితుని భార్య పరారీలో ఉంది.బుధవారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఎసిపి చక్రవరి,ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌రావు, డిఐ వంశీకృష్ణారావు, ఎస్ఐ మధుసూధన్‌లతో కలిసి డిసిపి శిధర్‌రాజు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా త్రిపురాంతకంకు చెందిన ఆరిపిరాల రవి శంకర్(38)భార్య ఉషశ్రీతో కలిసి నగరానికి వచ్చి నగరంలోని దూలపల్లి ప్రాంతంలో నివాసం ముంటూఆలయాలు,వ్యాపార సంస్దల్లో పూజలు నిర్వహించేవాడు.కాగా 2016 సంవత్సరంలో ఆ తను తాను చనిపోయినట్లు నకిలీ సృష్టించి అతను చేసిన పాలసీల కింద ఎల్ఐసి పుత్లీబౌలి శాఖలో రూ:3.31లక్షలు,చైతన్యపురిశాఖలో 10లక్షల 80 లక్షలు క్లెయిం చేశాడు.కాగా ఇటీవల చైతన్య పురి శాఖలోనే రెండున్నర ఏళ్ల క్రితం చేసిన 10లక్షల విలువగల రెండు ఎల్ఐసిపాలసీలు(ఒక్కొటి ఐదు లక్షల)క్లెయిం చేసేందుకుగా భార్యతో కలిసి మారో మారు మోసానికి తెరలేపాడు.వీరికి పాత పరిచయం ఉన్న ఎండి ముజీబ్‌ల్లాఖాన్ నల్గొండ ఆరిఫోద్దిన్,ఎల్ఐసి ఏజెంట్‌గా పని చేస్తున్న పులారెడ్డిలు సహకరించారు.మోసంలో భాగంగా రవి శంకర్‌శర్మ నల్గొండలో ద్రువీకరణ పత్రం సృష్టించి అతని పేరుమీద ఉన్న రె ండు రూ5లక్షలు పాలసీలను క్లెయింం చేసి భార్యకు ఆమొత్తాన్ని ఇవ్వాలిగతంలో క్లెయిం చేసిన పాలసీలు మూడేళ్ల గడువు దాటడంతో ఎల్ఐసి అధికారులు ఎలాంటి విచారణ లేకుండా మొత్తాన్నిబాదలాయించడం కోసం చేసిన పాలసీలు మూడేళ్ల గడువు పూర్తి కాకపోవడంతో ఎల్ఐసి అధికారులు నల్గొండకు విచారణ నిమిత్తం వెళ్లారు.దీంతో మున్సిపల్ కార్యాలయంలో డెత్ సర్టిఫికెట్ విషయమై ఆరా తీయగా అది నకీలిదని తేలింది.దీంతో వారు ఎల్ఐసి కార్యాలయమైన పుత్లీబౌలి ఎల్ఐసి శాఖ మేనేజర్ పిపిరామారావు సుల్తాన్‌బజార్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది.దీంతో రవిశంకర్‌శర్మతోపాటుఅందుకు సహకరించినవారిని సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును సుల్తాన్‌బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం పేదల భూమిని కబ్జా చేసిన పభుత్వం: లోక్ జనశక్తి, బాధితులు ఆరోపణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇనుగాల భీమారావు

సైఫాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: పేద ప్రజలు కొనుగోలు చేసుకున్న స్థలాలను ప్రభుత్వం కబ్జా చేసి డబల్ బెడ్‌రూంలు నిర్మించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ కాలనీగా నామకరణ చేశారని లోక్ జనశక్తి పార్టీ, బాధితులు ఆరోపించారు. ఇదేక్కడి న్యాయమని జిల్లా కలెక్టర్‌ను అడిగితే మహిళలపై దురుసుగా ప్రవర్తించారని, తక్షణమే చట్ట ప్రకారం జిల్లా కలెక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బషీంబాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షుడు ఇనుగాల భీమారావు, ప్రధాన కార్యదర్శి నస్రీన్, ఉపాధ్యక్షుడు పెండ్యాల నర్సింగ్‌రావు, మహిళా విభాగం అధ్యక్షురాలు మేకల విజయలక్ష్మి, బాధితులు మాట్లాడుతూ 19 90లో జగిత్యాల జిల్లా కోరట్ల మండలంలో 60 మంది నిరుపేదలు ఒక్కొక్కరు 240 గజాలు చొ ప్పున స్థలాలు కొనుగోలు చేయడం జరిగిందని చెపారు. కాగా ఇటీవల జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారుల ఈ స్థలాలను ప్రభుత్వ స్థలాలుగా ప్రకటించి, దీనికి కెసిఆర్ కాలనీగా నామకరణం చేసి డబల్ బెడ్ రూంలు నిర్మించేందుకు పూనుకున్నారని, ఈ మేరకు లోక్‌సభ సభ్యురాలు కల్వకుంట్ల కవిత భూమి పూజ కూడా చేయడం జరిగిందని వారు ఆరోపించారు. ఈ అన్యాయంపై జిల్లా కలెక్టర్ శరత్‌కు విజ్ఞప్తి చేస్తే ఆయన మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించి, జైలుకు పంపుతామని బెదిరించారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పేదల ఇళ్ళ స్థలాలు వారికే కేటాయించాలని, లేని పక్షంలో డబల్ రూంలు నిర్మిస్తే ముందుగా వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

విద్యుత్ ఉద్యోగుల విభజనపై ప్రభుత్వం స్పందించాలి

తెలంగాణ విద్యుత్ జెఎసి డిమాండ్

పంజాగుట్ట,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : విదు ్యత్ ఉద్యోగుల విభజనపై జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్ద యాజమాన్యం తక్ష ణమే స్పందించాలని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి డిమాండ్ చేసింది.

ఎన్నో పోరాటాలు,ఉద్యమాల ఫలితంగా సాదించుకున్న తెలంగాణలో మూడున్నర సంవత్సరాలు గడిచిన ఉద్యోగ విభజనలో ఆంద్రా ఉద్యోగుల పెత్తనం కొన సాగుతునే ఉందని, ఇక ముందు ఇలాంటివి సాగ నివ్వమని హెచ్చరించారు. బుధవారం సోమా జిగూడ ప్రెస్‌క్లబ్‌లో విద్యుత్ సంస్దలో ఉద్యోగుల విభజన,హైకోర్టు ఉత్తర్వులు ,ఎదురువుతున్న సవాళ్లు-పరిష్కారాలు అనే అంశంపై తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎన్.శివాజీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈసమావేశానికి టీఎన్జీవో అద్య క్షులు కారం రవీందర్‌రెడ్డి,ఉపాధ్యాక్షులు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి హాజరై మాట్లాడారు.

రాష్ట్ర విడిపోతే అనేక సమస్యలతో పాటు విద్యుత్ సమ స్యల జఠిలమవుతుందని చెప్పిన ఆంద్ర పాలకులు అక్కడి ఉద్యోగులకు కనువిప్పు కలిగేలా వ్యవ సాయానికి 24గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేసి చూ పించిన ఘనత తెలంగాణ ఇంజ నీంర్లు,ఉద్యోగుల ఫలితమేన్నారు. పవర్ పర్చేస్ అగ్రిమెంట్ ఆదారంగా ఇవ్వవాల్సిన విద్యుత్ ఏపి ఇవ్వవని తేల్చిసినా, స్వరాష్ట్రంలో విద్యుత్ వెలుగులు నింపామన్నారు.దాదాపు మూడేళ్లుగా హైకోర్టు లో పెండింగ్‌లో ఉన్న ఎలక్ట్రిసిటి ఉద్యోగుల విభజన వివాదాల సంబంధించి ఫిబ్రవరి 2న హైకోర్టు ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. వివాదాల పరిష్కారం కోసం తెలంగాణ విద్యుత్ సంస్దలు చివరి నిమిషం వరకు ఎన్ని ప్రయత్నాలు చేసిన ఆంద్ర ప్రభుత్వం అక్కడి విద్యుత్ సంస్దలు ఒక అడుగు కూడ దిగిరాలేదన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్దలు రీలీవ్ చేసిన ఆంద్ర ఉద్యోగులను ప్రస్తుతానకి తెలంగాణలో కొనసాగిస్తూ ఆంద్రా,తెలంగాణ విద్యుత్ సంస్దలు కలిసి ఉమ్మడి కమిటీని ఏర్పాటు చేసుకుని రెండు నెలల గడువు లోపల విభ జన మార్గదర్శకాలను రూపొందించాలని కోర్టు తీర్పు ఇవ్వడం మళ్లీ సమస్య మొదటికి వచ్చిందన్నారు. ఆంద్రలో పనిచేస్తున్న 250మంది తెలంగాణ ఉద్యోగులను స్వరాష్ర్టానికి పారిపోయేదాకా ముప్పుతిప్పలు పెట్టిన ఆంద్ర విద్యుత్ సంస్దలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మల్కాపూర్ శివారులో చిరుతపులి కలకలం

పులి అడుగులను గుర్తించిన ఫారెస్ట్ అధికారులు

భయాందోళనలో పరిసర గ్రామస్థులు



చిరుతపులి అడుగుల

తాండూరు టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామశివారులోని చిరుతపులి సంచరిస్తున్నాట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత మూడు రోజులుగా మల్కాపూర్ గ్రామ శివారులోని ఐసిఎల్ కర్మాగారం సమీపంలో ఉన్న మైనింగ్ ఏరియాలో చిరుతపులి సంచరిస్తున్నట్లు కార్మికులు గుర్తించారు. చిరుతపులి అడుగులను గుర్తించి ఆందోళనకు గురయ్యారు. కార్మికులు పులి సంచరిస్తున్నట్లు ఐసిఎల్ కర్మాగారం ఉన్నతాధికారులకు తెలియజేశారు. మంగళవారం రాత్రి కార్మికుల తాత్కాలిక నివాసాల వద్ద ఉండే క్కను పులి చంపేసిందని చెప్పారు. కర్మాగారం అధికారులు వెంటనే అటవిశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవిశాఖ అధికారులు కర్మాగారం పరిసరాల్లో పరిశీలించారు.

చిరుతపులి అడుగులను గుర్తించినట్లు సమాచారం. మరోవైపు చిరుతపులి సంచరిస్తున్నట్లు పుకార్లు శికార్లు కావ దంతో ఐసిఎల్ కర్మాగారం ఉద్యోగులతో పాటు శివారులోని సంగెంకలాన్, కరణ్‌కోట్, గుతబాస్పల్లి తదితర గ్రామాల ప్రజలు తీవ్రభయాందోళనలో ఉన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గాజుల నర్సయ్య

సైఫాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు, కులాలకు వరాలు కురిపిస్తూ రెండు ల లక్షల 25 వేల మంది పెన్షనర్స్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ పెన్షనర్స్ జెఎసి ఆరోపించింది. పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి, అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని జెఎసి నా యకులు విమర్శించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జెఎసి చెర్మన్ గాజుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్. నాగభూషణం తదితరులు మాట్లాడుతూ..70 సంవత్సరాలు నిండిన పెన్షనర్స్‌కు రాష్ట్ర క్యాబినేట్‌లో చేసిన తీర్మానం ప్రాకరం క్యాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను మంజూరు చేయాలని, తెలంగాణ ఇన్‌సెంటివ్ మంజూరు చేయాలని, హెల్త్‌కార్డులు, వేములవాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, వాటర్ వర్క్స్ గ్రంధాలయాలు, వ్యవసాయ మార్కెట్, డిసిసిబిలో పనిచేసి రిటైర్డ్ ఉద్యోగులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాత జిల్లాల్లో వెల్‌నెస్ సెంటర్లను తక్షణమే ప్రారంభించాలని, పెన్షనర్‌లకు బస్సు ప్రయాణంలో 25శాతం రాయితీ కల్పించాలని కోరారు. తమ డిమాండ్‌లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయకపోతే మార్చి మాసంలో రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూ పోంది స్తామని వారు హెచ్చరించారు.

కాలం చెల్లిన 'కృష్ణ'కు రూ.4కోట్లు ఖర్చు

స్క్రాప్ విభాగానికి రూ.1 కోటి కొత్త విడిభాగాలు
సింగరేణి సిరులు అవినీతి అధికారుల పాలు
సంక్షోభం దిశగా సింగరేణి పయనం

మణుగూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త తెలంగాణకు తలమానికంగా నిలుస్తున్న సింగరేణి సిరులు అవినీతి అధికారుల పాలవుతున్నాయి. 60 మిలియన్ టన్నుల వార్షిక ఉత ్పత్తి లక్ష్యంతో ఏటా వెయ్యి కోట్ల లాభాన్ని అర్జిస్తున్న సింగరేణి సంస్థ తిరోగమనం దిశగా ప్రయాణం చేస్తున్నట్లుగా సంస్థలో జరుగుతున్న పరిణామాలు సూచిస్తున్నాయి. 2015-16 ఆర్థిక సంవత్సరంలో 60 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన సింగరేణి సంస్థ ఆ యేడు ప్రకటించిన లాభాలు వెయ్యి కోట్లు. 2016-17లో సింగరేణి సంస్థ మరో అడుగు ముందుకేసి 61 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినప్పటికీ సంస్థలో ఒక్కసారిగా పెరిగిన ఖర్చులతో లాభం అమాంతం రూ.396 కోట్లకు పడిపోయింది. ఈ ఆర్థిక సంవత్సరం 2017-18లో కూడా సింగరేణి సంస్థ వార్షిక ఉత్పత్తి లక్ష్యం 62 మిలియన్ టన్నులు కాగా లాభాలు సుమారు రూ. 1400 కోట్లకు ఉండవచ్చునని భావిస్తున్నారు. కానీ ఈ మధ్య కాలంలో కొందరు అవినీతి అధికారులు యంత్రాల కొనుగోళ్లు, కాలం చెల్లిన యంత్రాలకు మరమ్మత్తుల పేరుతో చేస్తున్న దుబార ఖర్చు లాభాల ప్రకటనపై పెనుప్రభావం చూపనున్నాయని కార్మికులు భావిస్తున్నారు. 1990వ దశకంలో సింగరేణి సంస్థ మూసివేత దిశగా ప్రయాణం చేయగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సంస్థను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రత్యేక మారిటోరియం ప్రకటింపజేసి సంస్థను ఆదుకుంది. ఒకానొక దశలో ఒక్క మణుగూరు ఏరియా ఉత్పత్తి ద్వారానే రోజుకు రూ.1 కోటి రూపాయల లాభాన్ని అర్జించిన సింగరేణి సంస్థ నేడు అధికారుల నిర్లక్ష్యపు పని తీరు, ధన దాహం మూలంగా నష్టాలను చూస్తుంది. వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు ప్రతి ఏటా పెరుగుతుండగా పెరిగిన ఉత్పత్తికి అనుగుణంగా లాభాలు పెరగాల్సిన చోట పెరిగిన ఖర్చుల పేరిట రూ.100ల కోట్ల వ్యత్యాసంతో దిగజారిన లాభాలను సంస్థ ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అవినీతి అధికారులు కాసుల కక్కుర్తి కోసం కమీషన్లకు ఆశపడి చేస్తున్న వృథా ఖర్చులు సంస్థ మనుగడను డోలాయమానంలో పడవేస్తున్నాయి. ఇందుకు ఉదాహారణగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి సంస్థ కార్యాలయం

మణుగూరు ఏరియాలో ఓసి -2 గనిలో జరిగిన ఓ దుబార ఖర్చును ప్రత్యక్ష ఉదాహారణగా పేర్కొనవచ్చు. 1989లో మణుగూరు ఏరియా అధికారులు రూ.29కోట్ల వ్యయంతో కొనుగోళ్లు చేసిన అతి భారీ యంత్రం "కృష్ణ" తన సుదీర్ఘ పని కాలంలో అలసి విశ్రాంత స్థితికి చేరుకుంది. 10 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన ఈ భారీ యంత్రం గడిచిన 27 ఏళ్లలో సంస్థ అర్జించిన లాభాల్లో తనవంతు బాధ్యతను కీలకంగానే పోషించిందని చెప్పాలి. పిఅండ్‌హెచ్ కంపెనీకి చెందిన ఈ భారీ యంత్రం మణుగూరు ఓసి -2 గనిలో ఓవర్ బర్డన్ వెలికి తీయడానికి వినియోగించేవారు. 400 టన్నుల బరువు కలిగిన ఈ భారీ యంత్రాన్ని గనిలో పని ప్రదేశంలోకి చేర్చాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలు ఒనర్చాల్సి ఉంటుంది. పూర్తిగా విద్యుత్ ఆధారిత ఈ రోప్ శావెల్ సాంకేతిక పరంగా అనేక ప్రత్యేకతలు కలిగిన యంత్రమనే చెప్పాలి. ఇటువంటి యంత్రాలు మణుగూరు ఓసి-2లో గత ఆర్థిక సంవత్సరం వరకు ఐదు యంత్రాలు మణుగూరు ఏరియా ఉత్పత్తిలో కీలక భూమిక పోషించాయి. గడిచిన రెండు సంవత్సరాలుగా నిరంతరం బ్రేక్ డౌన్లకు గురవుతున్న "కృష్ణ" కాలం చెల్లిన యంత్రంగా సింగరేణి సంస్థ ప్రకటించాల్సి ఉంది. కాని అవినీతి అధికారులు ఈ కాలం చెల్లిన యంత్రాన్ని తమ ఆదాయ వనరుల పెంపుకోసం విరివిగా వాడుకున్నారు. ఈ యంత్రం పూర్తి స్థాయిలో పని చేయాలంటే ప్రొఫెల్లర్ మోటర్ కీలకం. అటువంటి మోటర్ మర మ్మత్తులకు కూడా అవకాశం లేని స్థితికి చేరు కున్నప్పటికీ యంత్రాన్ని మరమ్మత్తులు చేసి వినియోగించవచ్చునంటూ ఈఅండ్ఎం శాఖ ఉన్నతాధికారి ఇచ్చిన నివేదిక ఇచ్చేశారు. దీనిని ఆసరాగా చేసుకుని ఏకంగా రూ.4కోట్ల మరమ్మత్తుల అంచనాతో ప్రయివేటు సంస్థకు మరమ్మత్తులను అప్పగించారు. ఈ సందర్భంగా ఆరు నెలల క్రితం "కృష్ణ" గని ప్రదేశం నుంచి అనేక కష్టాలను ఓర్చి ఎస్అండ్‌డి సెక్షన్‌కు తరలించారు. నెల రోజుల పాటు అన్ని మరమ్మత్తులు చేసినట్లుగా పని చేశారో..? నటించారో..? తెలియదు కాని మరమ్మత్తులు పూర్తయ్యాయని ప్రకటించి రూ.4కోట్లను విడుదల చేయించేసుకున్నారు. అనంతరం యంత్రాన్ని గనిలోకి తరలించిన అధికారులు గడిచిన ఆరు నెలల కాలంలో యంత్రంతో ఒక్క బకెట్ మట్టినివెలికి తీయలేకపోయారు. శావెల్ యంత్రంలో ప్రధాన భాగమైన ప్రొపెల్లర్ మోటర్ పని తీరును మరమ్మత్తు సందర్భంగా పరిశీలన చేయకుండా యంత్రం పని తీరు మెరుగుపడిందంటూ ఇఅం డ్ఎం అధికారులు ఎలా నిర్ధారించారో అర్థంకాక అపరేటర్లు విధి నిర్వహణ సందర్భంగా తలలు పట్టుకున్నారు. మరమ్మత్తులు పూర్తయ్యాయని ఇఅండ్ఎం శాఖ ప్రకటించిన తరువాత పని ప్రదేశంలోకి చేరుకున్న "కృష్ణ" తో పనికి ఉపక్రమించేందుకు చేసిన ప్రయత్నంలో భాగంగా 30 మీటర్ల రేడియంట్ కలిగిన ఓబి ప్రాంతానికి చేరుకోలేకపోయింది. యంత్రం మరమ్మత్తులలో మరో ప్రధాన అంశమైన బ్రేక్‌లను సరి చేయకుండానే తంతు పూర్తయినట్లుగా నిర్ధారించడం మూలంగా గనిలో మరమ్మత్తుల తరువాత తొలిరోజే ఒక బెంచ్ పై నుండి మరో బెంచ్‌కు "కృష్ణ" పడిపోయే పరిస్థితులుఏర్పడ్డాయి. సమీపంలో ఉన్న డోజర్ ఆపరేటర్లు చాకచక్యంగా వ్యవహారించడంతో ప్రమాదం తప్పినట్లుగా తెలియవచ్చింది. గడిచిన ఈ ఆరు నెలలుగా యంత్రంతో పని చేయించేందుకు చేయని ప్రయత్నం లేదనే చెప్పాలి. విసిగి వేసారిన గని అధికారులు గత నెల 10వ తెదీన "కృష్ణ"కు కాలం చెల్లిందంటూ నిర్ధారించి మరో రూ.4 లక్షల ఖర్చు చేసి గని వెలుపలకు తీసుకువచ్చారు. కొసమెరుపు ఏంటంటే ఇదే "కృష్ణ" యంత్రానికి ఉపయోగించాలంటూ రూ.1కోటి రూపాయల విడి భాగాలను ఈ మధ్య కాలంలోనే ఈఅండ్ఎం శాఖ కొనుగోళ్లు చేసి స్టోర్స్‌లో భద్రపరిచింది. మరే యంత్రానికి ఈ విడి విభాగాలు ఉపయోగించడానికి అవకాశం లేదు. సదరు విడిభాగాలు అమ్మిన సంస్థలు కూడా వీటిని తిరిగి వెనక్కి తీసుకోవు. సంస్థ క్షేమాన్ని పట్టించుకోకుండా బిల్లులు చెల్లించడం, యంత్రాలు, విడిభాగాలు కొనుగోళ్లు చేయడం మూలంగా వచ్చే కమిషన్ల కక్కుర్తి కోసం సంస్థలోని కొందరు

ఉన్నతాధికారులు అను సరి స్తున్న తప్పుడు విధానాలు సంక్షోభం దిశగా సింగరేణి సంస్థ పయనించడానికి కారకులవుతున్నారు.

పల్లెల్లో తాగునీరు కరవే..
నీళ్ల మందు,సారాకు కొదవ లేదు


పోలీస్‌ల దాడుల్లో పట్టుబడిన సారా తయారు బట్టీలు

కదిరి, అనంతపురం జిల్లా ,పిబ్రవరి7, ప్రభాతవార్త: ఎక్సైజ్ శాఖ ఆధికారులకు బెల్టుషాపులు కనిపించక పోవడం ఆశ్చర్యానికిగురిచేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో మద్యపాన ప్రియులకు కల్తీ మందు.. నాటు సారా ప్రియులకు మాత్రం నాటుసారా ఘటు బాగా కిక్కెకి తూగుతూ తూలుతూన్నారు కదిరి ప్రాంతంలో బెల్టుషాపులు,నాటుసారా తయార ఎరులై పారుతుందన్న వాదనలు బలంగా ఉన్నాయి. బెల్టుషాపుల నియంత్రణ కోసం ఎక్సైజ్‌పోలీసులు పడుతున్న తంటాలు అన్నీ ఇన్నీ కావు. పదుల కొద్దీ సంఖ్యలో బలగాలు మారుమూల గ్రామాల్లో దాడులు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. ఇంత చేసినా ఉన్నతాధకారుల నుండి ఏమీ చేయలేదని మందలింపులు. అయితే ఎక్సైజ్ పోలీసులకు ఉన్నతాధికారులనుండి వస్తున్న ఒత్తిళ్లను సారా వ్యాపారులు బాగా ఉపయోగించుకుంటున్నారు. ఎక్సైజ్ పోలీసులు గ్రామాల్లోకి వెళ్లి బెల్టుషాపుల కోసం వెతుకుతున్నారే కాని సారా వ్యాపారులపై ఆరా తీయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఫలితంగా బెల్టుషాపులు కొన్నాల్లు బంద్‌అయినట్లు కనిపించినా తిరిగి బెల్టుషాపులు మాడు పూలు ఆరుకాయలుగా క్రయవిక్రయాలు జరుగుతున్నాయన్న వాదనలు బలంగా ఉన్నాయి. అదేస్థాయిలో నాటు సారా వ్యాపారులు కూడా తమ వ్యాపారాలు మూడు పూవ్వలు, ఆరు కాయలు గానే క్రయ విక్రయాలు చేస్తు న్నట్లు ప్రచారంసాగుతుంది. ఇదే సమయంలో ఎక్సైజ్ అధికారులు టార్గెట్లను సాధించుకోవడానికి పడుతున్న పాట్లను సారా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. ఇటు పోలీసు, అటు ఎక్సైజ్ అధి.కారుల ఉదాసీనత ఫలితంగా మద్యం ఏరులై పారు తోంది,గతంలో కదిరికి కూత వేటు దూరంలో ఉన్న ఎర్రదొడ్డితాండాలో దాడిచేసి 250 లీటర్ల నాటు సారా ఊట,55లీటర్ల నాటు సారా, 2 సంచులసారా తయారు చేసుకొనే తుమ్మచెక్కను స్వాధీనం చేసుకొన్న సంఘటన పై అప్పటి పట్నం పోలీస్‌లు కేసులు నమోదుచేయడం అద్దం పడుతుంది. కదిరికి సమీపంలోని గ్రామాల్లో నే ఇంత పెద్ద ఎత్తున నాటుసారా తయారు చేస్తుంటే ఇక మారు మూల గ్రామాల్లో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు పోలీస్‌లు ఇటీవల కాలంలో నాటుసారా తయారు చేస్తున్న బట్టీల పైకానీ ,బెల్టు షాపులపైకానీ పెద్దగా దృష్టి పెట్టక పోవడంతో కదిరి పరిసర ప్రాంతాలల్లో నాటుసారా తయారు కుటీర పరిశ్రమలుగా తయా రైతున్నాయి, అదే విధంగా బెల్టుషాపులు మాత్రం మామూలుగా కొనసాగుతున్నాయి ప్రభుత్వం మాత్రం బెల్టుషాపులకు మద్యం అమ్మకాలు జరిపితే షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని పత్రికల్లో గొప్పగా చెపుతున్నారు నాయకులు,అధికారులు,కానీ ఎక్కడా కూడా బ్రాందీషాపుల లైసెన్సులు రద్దు కాలేదు. బెల్టుషాపులు తీసేయనులేదు, కదిరి పరిసర ప్రాంతాలల్లో బెల్టుషాపులు మూడుపువ్వలు ఆరు సీసాలుగా సాగుతున్నాయి. ఎక్సైజ్ పోలీసులు మాత్రం తూతూ మంత్రంగా అక్కడక్కడా కింత మందిని అదుపులోకి తీసుకోవడం కేసులు పెట్టి పంపడం బెల్టు షాపు నిర్వాహకులకు ఇది మామూలు కావడం జరుగుతుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలకు లోబడి ఎక్సైజ్ పోలీసులు కేసులు నమోదు చేస్తే నాటుసారా తయారు కానీ,బెల్టుషాపుల నిర్వాహన కానీ అరికట్ట వచ్చు, అధికారులే ఆవైపు చూడక పోతే వాటిని ఎవరు అరికడతారన్న ప్రశ్న ఇక్కడ ఉత్ప న్నమైతుంది, తలుపుల మండలంలో పులివెందల సమీపంలోని తాండాలల్లో నాటుసారా విచ్చలవిడిగా తయారు అవుతుంది, తలుపుల. నంబులపూలుకుంట,గాండ్లపెంట,నల్లచెరువు,తనకల్లు,అమడగూరు. ఓడిచెరువు. ముదిగుబ్బ, కదిరి రూరల్ మండలాలల్లో ఆటుసారా తయారు కుటీర పరిశ్రమలుగా తయారైతున్నాయి,మద్యప్రాణ ప్రియులు నాటుసారా ఘాటుగా తాగి మత్తులో చిత్తై తూగుతూ తూలుతూ రోడ్ల పక్కనే పడిపోతున్న తాగుబోతులసమస్య పెద్ద సమస్యగా మారిపోతుందన్న వాదనలు విన్నంటుతున్నాయి.మండల పరిధిలోని రాచువారిపల్లితాండా, కట్టెల తాండా, సున్నపుగుట్ట తాండా, బాలప్పగారిపల్లి తాండాలతో పాటు నల్లచెరువు,గాండ్లపెంట, ఎన్.పి.కుంట మండలాల్లోని పలు తాండాలు నాటుసారా తయారీ కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయి. ఇక్కడ తయారైన నాటుసారాను పరిసర గ్రామాల్లో విక్రయించే వారు కొందరైతే,మరికొందరు నేరుగా కదిరికి తరలించే వారు కొందరు మరోవైపు కర్నాటక రాష్ట్రంలో సారా అమ్మకాలను నిషేధించడంతో ఇక్కడ కాచిన నాటు సారా కర్నాటకకు కూడా తరలించడంతో పాటు అక్కడి ప్రభుత్వం విక్రయించే మద్యం ప్యాకెట్లు ఇక్కడకు తెచ్చి క్రయవిక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. కదిరి పట్టణంలోని రైల్వే స్టేషన్‌రోడ్డు, నిజాంవలికాలనీ, మూర్తిపల్లి, సైదాపురం, కుటాగుళ్లగ్రామాల్లో చీకటి పడగానే నాటు సారా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కోట్లు కుమ్మరించి మద్యం వ్యాపారులు పొందుతున్న లాభాల కంటే పెట్టుబడే లేకుండా నాటుసారా వ్యాపారులు నెలనెలా లక్షలు గడిస్తున్నారు. కట్టెలతాండా, బాలప్పగారిపల్లి తాండాల్లో సారా సేవించి పట్టపగలే రోడ్డుకిరువైపులా రహదారులకు ఇరువైపులా తాగి పడిపోయిన వారు చీకటి పడగానే రోడ్డుకిరువైపులా కన్పిస్తారు.పోలీసులు మాత్రం ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు బెల్టు షాపులపై దృష్టి కేంద్రీకరిస్తూ నాటు సారా వ్యాపారుల జోలికి పోవడం లేదు. జిల్లా ఎస్పీ కొత్తగా వచ్చినపుడు నాటుసారాపై ప్రకటించిన యుద్ధాన్ని ఎందుకనో ఇటీవల విరమించుకున్నారు. మరోవైపు నాటుసారా వ్యాపారులకు రాజకీయ అండదండలతో పాటు కుల బలం కూడా ఉండటంతో ఎక్సైజ్ అధికారులు వారి వాడల్లోకి వెళ్ళడానికి కూడా జంకుతున్నారు.సారా వాపారులతో కొంత మంది ఎక్సైజ్ శాఖ సిబ్బంది లోపాయకారీ ఒప్పందం కుదుర్చుకుని సారా విక్రయ దారులపై దాడులు చేయకుండా మిన్నకుండిపోయారని బహిరంగ విమర్శలున్నాయి.తామూ ఉన్నామని పించు కోవడానికి గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు, వేలాది లీటర్ల ఊట ధ్వంసం చేసినట్లు, నిందితులు పరారైనట్లు రికార్డుల్లో రాసుకోవడం రివాజుగా మారింది.

జర్మనీలో సంకీర్ణ కూటమికి ఒప్పందం

ఫలించిన ఏంజెలా మెర్కెల్ సంప్రదింపులు

బెర్లిన్,ఫిబ్రవరి 7: జర్మన్‌ఛాన్సలర్ ఏంజెల్లామార్కెల్ కన్సర్వేటివ్స్, దేశంలోని ప్రధాన కేంద్ర వామపక్ష పార్టీలు రెండూ కూడా ఒక ఒప్పందానికి వచ్చి కొత్త కూటమిప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు నిర్ణయించాయి. తుదివిడత సంప్రదింపులు 24 గంటలపాటు కొనసాగాయి. సంతృప్తికరంగా ముగిసినట్లుమార్కెట్ చీఫ్ స్టాఫ్ పీటర్ఆల్ట్‌మెయిర్ వెల్లడించారు. ఛాన్సలర్ ఏంజెల్లా మార్కెల్ సెడియి, అనుబంధ పార్టీ సిఎస్‌యు, కేంద్రవామపక్ష సోషల డెమొక్రాట్లు తక్షణమే జర్మనీ రాజకీయ సంక్షోభానికిమ ముగింపు పలకలేరని అంతర్జాతీయ పరిశీలకులు మాత్రం విశ్లేషిస్తున్నారు. సంకీర్ణ ఒప్పందం వల్ల అనేకమంది పౌరులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గడచిన కొంత కాలంగా స్తంభించి ఉన్న చర్చలకు తిరిగి కొనసాగిఒంచి ముగింపు పలికామని అన్నారు. ఎంజెల్లాకు చెందిన క్రిస్టియన్ డెమొక్రిటిక యూనియన్ అనుబంధ పార్టీ క్రిస్టియన్ సోషల్ యూనియన్, కేంద్ర వామపక్ష సోషల్ డెమొక్రాట్‌లమధ్య జరిగిన ఒప్పందం వల్ల రాజకీయ పరిష్కారానికి సత్వరముగింపు రాబోదని అంచనా వేస్తున్నారు. 2017 సెప్టెంబరు 24లో జరిగిన ఎన్నికలఅనంతరం ఏర్పడిన ఈ సంకీర్ణ ఒప్పందంపై కొంత సానుకూలత ఉంటుందని రెండు వైపులా అంగీకరిస్తుంటే నిపుణులు మాత్రం అంత సత్వరమే ప్రభావం ఉండకపోవచ్చని చెపుతున్నారు. జర్మనీ ఇప్పటికే రెండోప్రపంచ యుద్ధం రికార్డును బద్దలుకొట్టి ప్రభుత్వప్రమాణ స్వీకారానికి సుదీర్ఘ వ్యవదిని తీసుకుంది. సిఎస్‌యు కేవలం వాయవ్యప్రాంతంలోని బవారి యా రాష్ట్రంలోనే మాత్రమే ఉనికిలో ఉంది. ఈ డీల ప్రకారం చూస్తే సోసల్ డెమొక్రాట్లు 4.60 లక్షల మందిక పైగా సభ్యులున్నారు. బ్యాలెట్ నిర్వహణకు కొన్ని వారాలు పడుతుందని అంచనా. కొందరు సభ్యులు ఎన్నికల్లో అధ్వాన్న ఫలితాల అనంతరం భారీ సంకీర్ణ డీల్‌కుముందుకువచ్చింది. మెర్కెల్ కన్సర్వేటివ్స్‌తోపాటు పార్టీ జూనియర్ భాగస్వామిగా కొనసాగుతుంది. జర్మనీలోప్రభుత్వం ఏర్పాటుకు ఇదే తరుణమని ఇదొక శుభోదయమని కొందరు సీనియర్లుపేర్కొంటున్నారు. డిపిఎ న్యూస్‌ఏజెన్సీ తన కథనంలో సోషల్ డెమొక్రాట్లు విదేశీ, కార్మిక, ఆర్థిక మంత్రిత్వశాఖలు కోరుతున్నట్లు ఉటంకించింది. మెర్కెల్ సిడియు ఈ పోర్టుఫోలియోలను గడచిన ఎనిమిదేళ్లుగా నిర్వహిస్తోంది.

అంతర్గత వ్యవహారాలమంత్రిత్వశాఖను సైతం గతంలో సిడియు చేపట్టింది.ఇపుడు సిఎస్‌యుకు వెళు తున్నది. మెర్కెల్ఆధ్వర్యంలోనిమైనార్టీ ప్రభుత్వం లేదా ఎన్నికలకు పోవడం రెండేరెండు మార్గాలు న్నాయని సోషల్ డెమొక్రాట్ అభ్యర్థులు కొందరు వెల్లడించారు. నవంబరులో కుప్పకూలిన తర్వాత ఏంజెల్లా మెర్కెల్ రెండుచిన్న పార్టీలను ఏకం చేసారు. సోషల్ డెమొక్రాట్ నేత మార్టిన్ షుల్జ్ మాట్లాడుతూ జర్మఈ అతిపెద్ద పార్టీలనుకలుపుకుని పోయే అవకాశం లేకపోలేదని వెల్లడించారు.

గడచిన అక్టోబరునుంచి మెర్కెల్ ఆపద్ధర్మప్రభుత్వాన్ని నడుపుతున్నారు. రోజువారి వ్యవహారాలకు సంబంధించి ప్రభుత్వపరంగా ఎలాంటి సమ స్యలులేవని, యూరోపియన్ యూనియన్‌లో అ త్యంత కీలకమైన దేశంగా ఉన్న జర్మనీ ఇప్ప టివరకూ ఇయు పరంగా ఎలాంటి కీలక కార్యాచ రణలుచేపట్టలేదని, యూరోపియన్ యూనియన్ భవిష్యత్తుపై కూడా ఉఎలాంటి విశేషపాత్ర పోషించడం, లేదా చర్చించడం కానీచేయలేదని, ప్రస్తుతంఇయుకు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యు యేల్‌మాక్రాన్ అధ్యక్ష తనయూనియన వ్యవహారాలు కొనసాగుతున్నట్లు మెర్కెల్ వ్యతిరేకులు ప్రచారంచేస్తున్నారు.

పక్కదారి పట్టిన ప్రజాపంపిణీ వ్యవస్థ

జెడి, డిఎస్‌ఒల పాస్‌వర్డ్‌ల ట్యాంపరింగ్
పేదల బియ్యం బొక్కేస్తున్న వైనం-తాజాగా ఇ-పాస్ డేటా మాయం

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ పక్కాగా పక్కదారి పట్టింది. పేదలకు పట్టెడు అన్నం పెట్టాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం రూ. 1కి కిలో బియ్యం అందజేస్తుండగా పెద్దలకు అది చేరుతున్న నేపధ్యంలో కార్డుదారులకు ఖచ్చితంగా సబ్సిడీ సరకులు అందజేయాలని సాంకేతికతను ఉపయోగించుకొని ఈ-పాస్ ప్రక్రియ ద్వారా వాటిని అందజేసే పద్ధతి ప్రారంభించగా అదే సాంకేతికతను వాడుకుంటూ జిల్లాలో బియ్యం బొక్కేస్తున్న ఘటనలు వెలుగులోకి రావడం జరిగింది. వేలిముద్రలు, కనుబొమ్మలు పడని కార్డుహోల్డర్లకు ఆయా గ్రామాల రెవెన్యూ అధికారుల అథెంటికేషన్‌తో సరకులు అందజేస్తుండగా పౌరసరఫరాలశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, డీలర్లు కుమ్మక్కై సాక్షాత్తూ జాయింట్ కలెక్టర్, జిల్లా పౌరసరఫరాలశాఖాధికారుల పాస్‌వర్డును ట్యాంపరింగ్ చేసి నెలనెలా అటువంటి వారికి అందజేయాల్సిన బియ్యాన్ని బొక్కేయడం జరుగుతోంది. ఇందుకు సంబంధించి స్పష్టమైన ఫిర్యాదులు అందుకున్న కలెక్టర్, జేసీలు దీనిపై సమగ్ర విచారణ జరపాలంటూ పోలీస్‌శాఖను ఆదేశించడం, సీసీఎస్ పోలీసులు పక్కాగా విచారణ జరిపి బియ్యం స్కామ్‌కు పాల్పడుతున్న రేషన్‌షాపు డీలర్లను, కంప్యూటర్ ఆపరేటర్లను అరెస్ట్ చేయడం జరిగింది. రూ. 10 లక్షల రూపాయల విలువైన బియ్యం బొక్కేసిన ఈ రేషన్‌షాపు డీలర్లను తొలగిస్తూ ఆదేశాలు జారీచేసిన జిల్లా అధికారులు వీరి స్థానంలో కొత్తగా డీలర్లను నియమించేందుకు నోటిఫికేషన్ కూడా జారీచేశారు. ఇదిలా వుండగా పోలీస్ అధికారులు తమ విచారణలో వెల్లడైన వివరాల మేరకు ముందుగా కంప్యూటర్ ఆపరేటర్లను వారు అందించిన సమాచారం మేరకు 38 మంది రేషన్‌షాపు డీలర్లను అదుపులోకి తీసుకోవడం జరిగింది. దీనితో జిల్లాలో వెలుగులోకి వచ్చిన రేషన్ బియ్యం స్కామ్‌కు తెరపడినట్టేనని భావిస్తుండగా 2017 జనవరి నుండి అక్టోబర్ వరకు చెందిన ఈ-పాస్ డేటా మాయం కావడంతో ఈ పరంపరకు తెరపడలేదని స్పష్టమవుతోంది.


రేషన్ సరకుల పొందేందుకు బారులు తీరిన వినియోగదారులు

మాయమైన ఈ-పాస్ డేటా..ఇదిలా వుండగా జిల్లాలో రేషన్ సరకుల పంపిణీకి సంబందించిన ఈ-పాస్ డేటా మాయం కావడంతో ఈ స్కామ్‌లో ఇంకా చాలామంది వున్నారన్న అను మానాలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరు జిల్లాలో 8.74 లక్షల తెల్లకార్డులున్నాయి. ఈ కార్డుహోల్డర్లక నెలనెలా 15 వేల మెట్రిక్‌టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరుగుతోంది.గతంలో మాన్యువల్‌గే జరుగుతున్న ఈ ప్ర క్రియ 2015 నుండి ఈ-పాస్ పద్ధతిన అమలవుతోంది. ఇందులో భాగంగా కార్డుహోల్డర్ల ఆధార్‌నెంబర్లను రేషన్‌కార్డులకు అనుసంధానం చేయడం, కార్డుదారులు వేలిముద్ర వేస్తేనే సరకులు ఇచ్చే ప్రక్రియ చేపట్టారు. అక్రమార్జనకు అలవాటుపడ్డ డీలర్లు ఇందుకు సంబందించి మొదట ఇబ్బందులు పడ్డా కంప్యూటర్ అపరేటర్లు, టెక్నికల్ సిబ్బందితో కుమ్మక్కై అదే సాంకేతికతను వినియోగించుకొని ఈ-పాస్ ట్యాంపరింగ్‌కు పాల్పడుతూ బియ్యం బొక్కేయడం ప్రారంభించారు. 35 కిలోల బియ్యాన్నిచ్చే అంతో ్యదయ అన్నయోజన (ఏఏవై) కార్డులను రూపొందించడంతోపాటు బోగస్ ఆధార్ నెంబర్లను సృష్టించారు. రూపాయికి ఇచ్చే కిలో బియ్యాన్ని రూ. 18 నుండి రూ. 20 రూపాయలకు డీలర్లు విక్రయిస్తుండగా అవి కొనుగోలు చేసిన దళారులు రైస్‌మిల్లులలో తిరిగి పాలిష్ చేసి బహిరంగ మార్కెట్‌కు తరలించి కిలో రూ. 40 నుండి రూ. 50 రూపాయలకు వినియోగదారులకు అమ్ము తుండడం జరుగుతోంది. జిల్లాలో ఈ రీస్లైకింగ్ యదేచ్ఛగా సాగుతుండడం గమనార్హం.

అయితే జిల్లా యంత్రాంగానికి ఇందుకు సంబంధించి స్పష్టమైన ఫిర్యాదులు అందడంతో 2017 నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన ఈ-పాస్‌డేటా మేరకు పోలీస్‌శాఖ సహ కారంతో విచారణ జరిపించడం, బియ్యం బొక్కే స్తున్న కొంతమందిని పట్టుకోవడం జరిగింది. ఇదిలా వుండగా ఈ-పాస్ ప్రక్రియ మొదలయినప్పటి నుండి ఈ స్కామ్‌లో పండిపోయి తాజా దాడులలో తప్పించుకున్న పలువురు రేషన్ షాపుల డీలర్లు ఇందులో నుండి శాశ్వతంగా తప్పించుకొనేందుకు ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా 2017 జనవరి నుండి నవంబర్ నెలలకు చెందిన ఈ-పాస్‌డేటాను మాయం చేయడంలో వీరు విజయం సాధించినట్లు తెలుస్తోంది. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఈ-పాస్ డేటా అత్యంత కీలకమైంది. ఏ కార్డుదారుడు ఏ రేషన్‌షాపులో ఎంతమేర సంకులు తీసుకుందీ ఈ డేటాలో వుంటుంది. కీలకమైన ఈ డేటాను మాయం చేస్తే ఇక తమను పట్టుకొనేవారే వుండరన్న ధీమాతో రేషన్‌షాపుల డీలర్లు ఏకంగా దాన్నే మాయం చేసినట్లు తెలుస్తోంది. బడా డీలర్లే ఈ పనిచేసివుంటారని నిరారణకు వచ్చిన జిల్లా యంత్రాంగం ఇక్కడ మాయం చేసిన డేటాను విజయవాడ నుండి తెప్పించుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ డేటా జిల్లాకు వస్తే మరెంతమంది డీలర్లు ముందుగా జైల ుబాట, తర్వాత ఇంటిబాట పడ్తారో వేచి చూడా ల్సివుంది. అయితే 38 మంది రేషన్‌షాపు డీలర్లను జైలుకు తర్వాత ఇంటికి పంపిన నేపధ్యంలో జిల్లాలో ప్రస్తుతం ప్రజాపంపిణీ వ్యవస్థ గాడిలో పడినట్టేనని అధికారులు భావిస్తున్నారు.

కొండపై మూతబడిన హోటళ్లు తెరచుకునేదెప్పుడు!

టెండర్లు జాప్యంపై వీడని అనుమానాలు!?

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: పిబ్రవరి7, ప్రభాతవార్త: రోజుకు లక్షల మంది వరకు భక్తులు....లక్షల్లో వ్యాపారం...ఇదీ కలి యుగవైకుంఠం తిరుమలలో ప్రస్తుతం వున్న పరిస్థితి.తిరుమలకు చేరుకున్న భక్తులు ఆకలితో అలమటించకుండా టిటిడి అన్నప్రసాదకౌంటర్లు నిర్వహిస్తున్నా....భక్తులకు పూర్తిస్థాయిలో ఆహా రం అందించలేకపోతోంది. దీంతో తిరుమలకు వ చ్చిన భక్తులు అధికశాతమంది స్థానికంగా నడు స్తున్న ప్రైవేటు హోటళ్ళు,జనతాక్యాంటీన్లు, ఫాస్టుఫుడ్‌సెంటర్లపై ఆధారపడుతున్నారు. ఇలా ఒక్కోహోటల్‌లో వేలల్లోనే రోజువారీ ఆదాయం. తిరుమలలో దాదాపు యాభైవరకు ఫాస్టుపుడ్ సెంటర్లు, అదేసంఖ్యలో హోటళ్ళు వున్నాయి. జనతాక్యాంటీన్ల నిర్వహణను టిటిడి టెండర్లుద్వారా ఆసక్తిగల వ్యాపారులకు అప్పగించింది. ఇలా తిరు మలలో అనేకప్రాంతాల్లో వ్యాపారం చేసుకుంటున్న హోటళ్లు, ఫాస్టుపుడ్‌సెంటర్లులో ధరలు అధికంగా వున్నాయని పలుఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులతోబాటు ప్రజావ్యాజ్యంగా హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌తో హైకోర్టు న్యాయ స్థానం తీవ్రంగా స్పందించింది. ఈ స్పంద నతో తిరుమలలో ధరలను నియం త్రించాలని, పేర్కొన్న ధరలను సూచికబోర్డులుగా హోటళ్ళముందు ప్రదర్శించాలని ఆదేశించింది. ఈ ఆదేశాలు చాలావరకు అమలుచేయకపోగా ఇష్టానుసారంగా హోటళ్లలో ఆహారపదార్థాల ధరలు విక్ర యి స్తున్నారు. ఈ నేపధ్యంలో అధికధరలకు విక్ర యిస్తున్న హోటళ్ళపై చర్యలకు హైకోర్టు ఆదేశించడంతో టిటిడి ఉపక్రమించింది. ఈ దశలో భాగంగా ఆహారనాణ్యత పాటించని హోటళ్ళపై కొరఢా ఝుళిపించింది. ఇలా నాలుగువరకు హోటళ్ళనను టిటిడి రెవెన్యూ,ఆరోగ్యశాఖ తనిఖీలుచేసి మూసివేయించింది. అదేకోవలో టిటిడికి చెల్లించాల్సిన బకాయిలుతోబాటు అధికధరల నెపంతో తిరుమలలో ఒక్కసారిగా టిటిడి 12వరకుహోటళ్ళను రెండునెలలక్రిందట మూసివేసింది. ఈ హోటళ్ళ యాజమాన్యం చెల్లించాల్సిన బకాయిలు ఫెండింగ్ వుండటం, నిర్దేశించిన ధరలను అమలు చేయక పోవడం కారణంగా చూపింది. అన్ని ప్రాంతాల్లో వున్న 12వరకు హోటళ్ళను సీజ్ చేయడంతో చేసేది లేక హోటళ్ళయాజమాన్యం చేతులుముడుచుకుంది. గతనెలలో వైకుంఠ ఏకా దశి,ద్వాదశి పర్వదినాలకు తిరుమలకు పోటె త్తిన భక్తులతో టిటిడి పూర్తిస్థాయిలో తాగునీరు, అన్నప్రసాదాలు అందించలేని పరిస్థితి ఎదురై చేతు లెత్తేసింది. దీంతో తిరుమలలో ఔటర్‌రింగురోడ్డులో వున్నభక్తులు ఆకలిదప్పులతో అలమటిస్తున్నారు. అప్పట్లో హోటళ్ళు మూత బడటమే దీనికి ప్రధా నంగా టిటిడి భావించింది. హోటళ్ళన్నీ మళ్ళీ తెరచుకునేందుకు రీటెండర్లు పిలవాలని నిర్ణయించింది.

ఇకపై రోజువారీ ఆప్ ఎమ్మెల్యేల అనర్హతవేటు విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలపై అనర్హతవేటును సవాల్‌చేస్తూ ఎమ్మెల్యేలు దాఖలుచేసిన పిటిషన్లపై రోజువారి విచారణ కొనసాగిస్తామని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. గురువారం నుంచి వీరి పిటిషన్లను రోజువారి విచారణచేస్తామని వెల్లడించింది. సీనియర్‌న్యాయవాది మోహన్ పరాశరన్ డివిజన్ బెంచ్ సంజీవ్‌ఖన్నా,జస్టిస్ చంద్రశేఖర్‌ల సమక్షంలో మాట్లాడుతూ ఈ నోటిఫికేషన్ సహజన్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని, ఎన్నికల సంఘానికి వచ్చిన పిటిషన్‌పై నిర్ణయం తీసుకుందని, అత్యంత హేయంగాను, అసహజంగాను ఉత్తర్వులున్నాయని పిటిషనర్ల వాదన వినిపించేందుకు అవకాశమే లేకుండా నోటిఫికేసన్ ఇవ్వడం రాజ్యాంగంలో ఎక్కడాలేదన్నారు. భారత రాజ్యాంగంలోని 14వ అధికరణంలోని న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని, ప్రజా స్వామ్య మౌలికసూత్రాలపై దాడిచేసినట్లుగా ఉందని ఆప్ ఎమ్మెల్యే తన పిటిషన్‌లో వివరించారు. ఎన్నికల సంఘం నిర్ణయం తప్పుడునిర్ణయమని అన్నారు. ఎమ్మెల్యేలకు ఒక్కసారి కూడా అవకాశం ఇవ్వలేదని, వారి సమస్యలను ఎన్నికల సంఘం ముందుంచే అవకాశం లేకుండాపోయిందని అన్నారు.

సయీద్ నసీమ్‌జైదీ పదవీవిరమణ త ర్వాత సునీల్ అరోరాను ఎన్నికల సంఘం కమి షనర్‌గా నియమించారని, ఆయన ఎప్పుడూ ఈ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై అవగాహనకు రాలేకపోయారని, ఈకేసుకుసంబంధించి మౌలిక అంశాలను వివరించలేకపోయారని కోర్టుకు నివేదించారు. ఆమ్ ఆద్మీపార్టీ ఎమ్మెల్యేలు వివిధరకాల దరఖాస్తులు తమకు చేసారని, వారి అనర్హత వేటుకు వ్యతిరేకంగా లాభదాయకపోస్టుల్లో ఉన్నారన్న అభియోగాలపై వచ్చిన పిటిషన్లు పరిశీలించే అవకాశమేలేదని వెల్లడించింది. రాష్ట్రపతి ఉత్తర్వులను ఎమ్మెల్యేలు సవాల్‌చేయలేదని, లాభదాయక పోస్టులైన పార్లమెంటరీ కార్యదర్శులుగా కొనసాగుతున్నారన్న అభియోగాలపై రాష్ట్రపతి ఎన్నికల సంఘం సిఫారసులను ఆమోదించిందని హైకోర్టుకు నివేదించింది. ఎమ్మెల్యేలు గతనెలలోనే ఢిల్లీ హైకోర్టులో పిటిషన్లు వేసి తమ అనర్హతవేటు చెల్లనేరదంటూ సవాల్‌చేసిన సంగతి తెలిసిందే.

నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తూ పూజలందుకున్న దివ్య క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.భ్రమరాంబ బుధవారం తెలిపారుచిత్తూరుజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భోళాశంకరుడు స్వయంభువుగా వాయులింగేశ్వరుడుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిసున్నాడన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ పని చేయటం తన పూర్వ జన్మసుకృతం కాగా వరుసగా మూడవ సంవత్సరం శివరాత్రి బ్రహ్మోత్సవాల్ని నిర్వహించటం తనకు మహాశివుడు దేవేరి జ్ఞాన ప్రసూనాంబ ఇచ్చిన వరంగా భావిస్తున్నారన్నారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల్లో ఎన్నో ప్రత్యేకతలు: శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఈ ఏడాది ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకున్నాయని ఇఓ డి.భ్రమరాంబ తెలిపారు. గత ఏడాది మహాకుంభాభిషేకం జరిపి ఆలయంలో పలు కలశాలు బంగారు మయం చేశామని ఈ ఏడాది ఆలయంలోని భక్తకన్నప్ప, గురుదక్షిణామూర్తి, రాతిపోతికలకు బంగారు సొబగులు కల్పించటమే కాకుండా శతాబ్దాలుగా చెక్క వాహనాలకు వెండిఅలంకరణలో సాగే ఉత్సవాలు ఈ ఏడాది స్వామి అమ్మవార్లు బంగారు వాహనాలపై దర్శనం ఇస్తారన్నారు. ఎందరో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బంగారు మయం చేయటానికి సహాకరించారన్నారు. ఇదంతా చేయటం తన అదృష్టంగా


శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చిత్రం

భావిస్తున్నానని ఇఓ వివరించారు.

రూ.2.2కోట్ల బడ్జెట్‌తో నిర్వహణ: ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను అనుమతించిన బడ్జెట్‌తో సంబంధం లేకుండా 'నభూతో నభవిష్యత్తు'అన్నట్లు నిర్వహించనున్నట్లు వివరించారు. దేవాదాయశాఖ రూ.2.2కోట్ల బడ్జెట్‌ను అనమతించిందని వివరించారు. దేవాదాయశాఖ కమిషనర్ అనుమతించిన బడ్జెట్‌తోనే గతంలో ఎన్నడూ నిర్వహించని రీతిలో ఉత్సవాలు నిర్వహించుటకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా బ్రహ్మోత్సవాలు అంటే పది రోజుల పాటు నిర్వహించటం జరుగుతోందని అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13రోజుల పాటు నిర్వహించటం సంప్రదాయమని వివరించారు. మొదటి ఉత్సవాన్ని భక్తజన వల్లభుడు భోళాశంకరుడు వాయులింగేశ్వరుడు 'భక్తకన్నప్ప' ధ్వజారోహణానికి ఇవ్వటం గమనించదగ్గ విషయం అన్నారు. స్థానిక నాయకులు, భక్తుల సూచనల మేరకు ఏర్పాట్లు చేసామన్నారు. గత ఏడాది లక్ష మంది భక్తులు వచ్చినట్లు అంచనా కట్టారని ఈ ఏడాది రెండు లక్షల మంది వస్తారని అంచనా వేసి ఈ మేరకు ఏర్పాట్లు చేసామన్నారు. గురువారం భక్త కన్నప్ప ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతాయన్నారు. అదే రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమౌతాయని వివరించారు. ఈ సారి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. 13రోజుల కార్యక్రమాలకు 130 రంగస్థల నాటకాలకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అయితే 52 మందికి మాత్రం అవకాశం కల్పించామన్నారు. అలాగే ప్రతి రోజు సాయంత్రం పురాణ ప్రవచనాలు, ఓ ప్రముఖునితో కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. భద్రత దృష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా జిల్లా కలెక్టర్, ఐజి, ఎస్పితో చర్చించామన్నారు. స్థానిక నాయకులతో ఎప్పటికప్పుడు చర్చించుకుంటూ ముందడుగువేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేసామన్నారు. తనకు శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవ సారి కాబట్టి గతానుభవాల దృష్ట్యా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. భక్తుల భాగస్వామ్యంకు పిలుపు నిచ్చామని గణనీయంగా స్పందన వచ్చిందన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ ఐదు వేల మంది భక్తులకు అన్నదానంలో అవకాశం కల్పించుటకు చర్యలు తీసుకున్నామని శివరాత్రి జనజాగరణ రోజు పదివేల మందికి అన్నదానం నిర్వహించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చే యాత్రికులకు బస సదుపాయం కల్పించామన్నారు. వారికి కనీస సదుపాయాలు చేపట్టామన్నారు. స్నానఘట్టాలను సువర్ణముఖి నదిలో ఏర్పాటు చేసామన్నారు.

విద్యతో పాటు పరిశోధనలు చాలా అవసరం

విద్యాశాఖాధికారి ఎన్.జనార్ధనాచార్యులు

అనంతపురము సిటి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : విద్యార్థులు తమ చదువుతున్న అధ్యాయనం చేసుకుంటు వాటిపై పరిశోధనలు చాలా అవసరమని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.జనార్ధనాచార్యులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పివికెకె పాలిటెక్నిక్ కళాశాలలో స్వ అద్యాయ - 18 మూడు రోజుల సైన్స్ఎగ్జిబిషన్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన రెయిన్ డిటెక్టర్, సిమెంట్‌ఫ్యాక్టరీ నమూన, హైడ్రాలిక్ బ్రిడ్జ్, వివిధరకాల ఇళ్లు, విన్డ్‌మిల్, ఏ.సి.ఒల్ట్‌టెజి, మొబైల్ కమ్యూనికేషన్, తడిఉన్నచోట నీరు అందించకుండా తడిలేని చోట నీరు విడుదల నమూనా అందరిని అకట్టుకుంది. థర్మల్ పవర్‌స్టెషన్ , 3.డి ప్రింటర్, అటోమెటిక్ డ్రైనేజి క్లీనింగ్ నమూన, డిప్లొమా కోర్సుల పై అవగాహన , వివిధరకాల నమూనాలను తిలకించారు. ఈ కార్యక్రమానికి డిప్లొమా కోర్సు ప్రిన్సిపాల్ జి.ఎన్.ఎస్ వైబవ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిదులుగా జిల్లా విద్యశాఖాధికారి ఎన్.జనార్ధనాచార్యులు, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సి.కేశవచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ... విద్యార్థుల సృజనాత్మకత శక్తి పెంపొంది మానసిక వత్తిడి తగ్గి మనోవికాసానికి ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కేశవచంద్ర మాట్లాడుతూ... విద్యార్థులు తాము ఏమి చేప్పలనుకున్నాడో దానిని చిన్నచిన్న పరికరాలు ద్వారా అతి తక్కువ ఖర్చుతో వాటిని ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఇలా చేయడం వలన జీవితంలో ఎప్పుడూ జ్ఞాపకం ఉంటుందన్నారు. ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు పాల్గొనడం వలన వారిలోని సృజానత్మకతను వెలికితీసిన వారుఅవుతారన్నారు. ప్రిన్సిపాల్ వైబవ్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఇటువంటి సైన్స్ఎగ్జిభిషన్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ స్వఅద్యాయ-18 ప్రదర్శనలో సివిల్, ఈ.సి, ఈ, ఈ.ఈ.ఈ, యం. ఈ.సి.హెచ్ విభాగాల విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. పట్టణంలోని వివిధ కళాశాల విద్యార్థులు సైన్స్ఎగ్జిబిషన్ తిలకించడానికి బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాలిసెట్ -2018 గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధ్యాపకులు ఫణిప్రకాష్, సురేష్‌బాబు, ఐ.టి.ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, ఎస్.ఓ శ్రీనివాసుల రెడ్డి, అనురాగరెడ్డి, వివిధకళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సస్పెండ్ అయినా వెనుకంజ వేయొద్దు

పార్టీ ఎంపిలకు సూచించిన సిఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: పార్లమెర్ నుంచి సస్పెండ్ చేసినా వెనుకంజ వేయవద్దని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎంపీలకు సూచించారు. బుధవారం ఉదయం ఢిల్లీలో ఉన్న ఎంపీలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ సమస్యలను జాతీయస్థాయి ఆజెండాగా మార్చామన్నారు. అలాగే ఏపీకి జరిగిన అన్యాయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం చేశామని, దీనిని హేతబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రయోజనాలను సాధించాలని ఏంపీలకు చంద్రబాబునాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో 6నెలలపాటు పార్లమెంటులో పోరాటం చేశామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తక్కువ మంది ఎంపీలతోనే ఆనాడు సభను స్తంభింపచేశామని, అన్యాయాన్ని ప్రతిఘటించామన్నారు. ప్రజా ప్రయోజనాలే మనకు ముఖ్యం. రాష్ట్రాభివృద్ధే మన లక్ష్యం అని ఎంపీలకు సూచించారు. ఏ పార్టీ అయినా ప్రజాభిప్రాయం మేరకే నడుచుకోవాలని, సభ సాక్షిగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని అందరూ వినాలన్నారు. అందరూ కలిసి మాకు న్యాయం చేయాలని, రెండు ప్రభుత్వాల మధ్య సమస్య ఇది అని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగే బంద్‌ల ద్వారా జనజీవనానికి ఇబ్బందులు కల్పించడం మంచిదికాదని ఆయన విపక్షాలకు సూచించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన

ఉద్యోగ సంఘాల జెఎసి ఛైర్మన్ పి అశోక్‌బాబు

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని ఉద్యోగ సంఘాల జెఎసి ఛైర్మన్ పి అశోక్ బాబు తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విజయవాడ ఏపి ఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఉద్యోగ సంఘాల జెఎసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం గతంలో మండలస్థాయిలో ధర్నాలు నిర్వహించామన్నారు. ఈ నెల 10న 13 జిల్లాల వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు.

బడ్జెట్ కేటాయింపుల్లో ఏపికి అన్యాయం:

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో ఏపికి నష్టం జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం, రైల్వే ప్రాజెక్టులు, రాజధాని నిర్మాణం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇన్‌కంటాక్స్ శ్లాబ్ రేటు పెంచకపోవడాన్ని ఆయన నిరసించారు. ఇప్పటికైనా ఉద్యోగులకు జరిగిన ఈ నష్టాన్ని



బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జెఎసి ఛైర్మన్ అశోక్ బాబు

నివారించకుంటే ఉద్యోగులందరూ చేపట్టే నిరసనను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సిఎం దాస్, ఏపిజెఎసి వైస్ ఛైర్మన్ బండి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ ఎన్ చంద్రశేఖరరెడ్డి, కో ఛైర్మన్ యు కుళ్ళాయప్ప, కార్యదర్శి ఎవి నరసింహారావు, ఉపాధ్యఓఉలు కెకెవి భాస్కరరావు, మహిళా ప్రతినిథులు పివిఎల్ఎస్ రత్న, ఎం రాజ్యలక్ష్మి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంగం సమైఖ్య జనరల్ సెక్రటరీ డిఎస్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జలవనరుల శాఖ ఎస్ఇ శ్రీధర్‌కు పదోన్నతి

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖలో ఇటీవల చేపట్టిన పదోన్నుతుల్లో భాగంగా విజయవాడ కమీషనర్ ఆఫ్ టెండర్స్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న వి శ్రీధర్‌కు క్వాలిటీ కంట్రోల్, విజిలెన్సు, ఏపి ఇంజనీరింగ్ రీసెర్చ్ లాబొరేటరీస్ ఛీఫ్ ఇంజనీర్‌గా పదోన్నతి లభించింది. బుధవారం ఆయన తన విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయనను సహోద్యోగులు, శాఖ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ క్వాలిటీ కంట్రోల్ విభాగాన్ని పటిష్టపరిచేలా చర్యలు తీసుకుంటానన్నారు. జలవనరుల శాఖలోని అన్ని ప్రాజెక్టులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం ప్రాజెక్టు పర్యవేక్షణలో భాగంగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు.

ప్రపంచ ఉత్తమ యూనివర్సిటీ ర్యాంకులో జెఎన్‌టియు

అనంతపురము సిటి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ది టైమ్స్ హైయర్ ఎడ్యుకేషన్ ఏషియన్ యూనివర్సిటీ ప్రకటించినటువంటి ప్రతిష్టాత్మకమైన ప్రపంచ ఉత్తమ యూనివర్సిటీ 2018సం ..ర్యాంకింగ్‌లో 301-350ల మధ్య జెఎన్‌టియూ ర్యాంకు సాధించినదని ఉపకులపతి కె.శ్రీనివాసకుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యూనివర్సిటీలలో జెఎన్‌టియూ విశ్వవిద్యాలయానికి మూడస్థానం దక్కిందన్నారు. పరిశోధనలు, ఫ్యాకల్టీ, విద్యార్థుల నైపున్యతలు వివిధ అభివృద్ధి పథకాలను పరిగణలోనికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపురావటం వలన ఇక్కడ పని చేస్తున్న అధ్యాపకులకు, చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తుల్లో పరిశోధనలు చేయడానికి ఉన్నతమైన చదువులు చదవడానికి ఎంతగానో ఉపయో గపడుతుందన్నారు. జెఎన్‌టియూ అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకు రావడానికి కష్టపడి పనిచేసిన ప్రతి


జెఎన్‌టియూ ముఖచిత్రం

ఒక్కరికి ఉపకులపతి.ఎస్ .శ్రీనివాసకుమార్, రెక్టార్ డి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ఎస్.క్రిష్ణయ్య, డి.ఐ.ఆర్.పి జి.ప్రశాంతి అభినందనలు తెలిపారు.

ముగ్గురు మిలీషియా సభ్యుల లొంగుబాటు

నర్సీపట్నం (విశాఖపట్నం), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: గాలికొండ ఏరియా కమిటీకి చెందిన ముగ్గురు మిలీషియా సభ్యులు నర్సీపట్నం ఎఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ ఎదుట లొంగిపోయారు. ఇందుకు సంబంధించి బుధవారం ఎఎస్పీ హాఫీజ్ విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి లొంగిపోయిన ముగ్గురు మిలీషియా సభ్యులను మీడియా ముందు చూపారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీ రేవల్లకోట గ్రామానికి చెందిన గెమ్మెలి లింగు 2012 నుంచి 2017వరకు దళంలో మిలీషియా సభ్యునిగా పనిచేశాడన్నారు. గ్రామానికి మావోయిస్టులు వచ్చే సమయంలో భోజనాలు పెట్టేవాడు. బురదకొండ మీటింగ్‌లో సెంట్రీ డ్యూటీ చేశాడన్నారు. అదేవిధంగా మావోలకు అడవిలో దారి చూపించేవాడు. కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీ దబ్బలంక గ్రామానికి చెందిన కొర్రా బంగార్రాజు 2012-2017వరకు మిలీషియా సభ్యునిగా పనిచేశాడు. ఇతను కూడా మావోయిస్టులకు భోజనాలు పెట్టడం, దారి చూపడంతోపాటు సమావేశాల్లో సెంట్రీ డ్యూటీ చేయడం వంటివి చేశాడన్నారు. అదేవిధంగా చీడిపాలెం పంచాయతీ తోలంచిలక గ్రామానికి చెందిన గెమ్మెలి శివయ్య కూడా 2012 నుంచి 2017 వరకు మిలీషియా సభ్యునిగా పనిచేశారు. శివయ్య కూడా మావోయిస్టులకు భోజనాలు పెట్టడంతో పాటు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎఎస్పీ హాఫీజ్ సర్కిల్ లొంగిపోయిన మిలీషియా సభ్యులు

సమావేశాల్లో పాల్గొని సెంట్రీగా పనిచేయడం మావోయిస్టులు చెప్పిన పనులన్నీ చేసి వారికి సహకరించడం వంటివి చేసేవాడు. ఈ ముగ్గురు కూడా గాలికొండ మావోయిస్టు దళానికి మిలీషియా సభ్యులుగా పనిచేసేవారు. మావోయిస్టు కార్యకలాపాలతో విసుగుచెంది వారి పనులను విభేదించి వారు చంపేస్తారని భయంతో ఈ ముగ్గురు స్వచ్ఛందంగా లొంగిపోయారన్నారు. ఈ విషయంలో కొయ్యూరు సిఐ పివిబి ఉదయభాస్కర్, ఎస్ఐ డి.శ్రీనివాస్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించారని ప్రశంసించారు. మావోయిస్టులకు సహకరిస్తున్న మిలీషియా సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోవాలని అలా లొంగిపోయిన వారిపై ఎటువంటి వేధింపులు గాని, కేసులు గాని వుండవని అంతేగాకుండా ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ చెప్పారు.

వెనుకబడ్డ రాయలసీమకు అన్యాయం చేస్తే సహించం..!

కోర్టులోకి వెళ్లకుండా ఎపిపి, ఎజిపిల అడ్డుకున్న న్యాయవాదులు

కొనసాగిన విధుల బహిష్కరణ, సీమలో హైకోర్టు ఏర్పాటుకు డిమాండ్

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: వెనుకబడిన రాయలసీమలోనే హైకోర్టును ఏర్పాటు చేయాలని న్యాయవాదులు చేస్తున్న ఆందోళన రోజు రోజుకు ఉధృతమవుతోంది. సీమ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ప్రతిఒక్కరూ హై కోర్టు సాధన ఉద్యమంలో భాగస్వాములు కావాలని న్యాయవాదులు పిలుపునిస్తున్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని స్థానిక మున్సిఫ్ మేజిస్రేట్ కోర్టులో బుధవారం విధులను బహిష్కరించిన న్యాయవాదులు కోర్టులోకి వెళు తున్న ప్రభుత్వ న్యాయవాదులైన ఏపీపీ శ్యామల, ఏజీపీ లీలావతిలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఉరవకొండ బార్ అసోసియేషన్ కార్యదర్శి దామోదరనాయుడు, సభ్యులు ఆదినారాయణరెడ్డి, రాంమోహన్, జయరాజ్, తుకారం, నాగేంద్ర, శీనప్ప తదితరులు మాట్లాడుతూ పాలకులు అభివృద్ధి వికేంద్రీకరణపై దృష్టిపెట్టాలని తద్వారానే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అంతేగాని కోస్తా ప్రాంతమైన విజయవాడ, గుంటూరు జిల్లాల్లోనే అన్ని సంస్థలు ఏర్పాటు చేయడంవల్ల ఎలాంటి ప్రయోజనం వుండదన్నారు.


బుధవారం మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు ఆందోళన చేస్తూ కోర్టులోకి వెళుతున్న ఎపిపి ఎజిపిలను అడ్డుకొంటున్న న్యాయవాదుల దృశ్యం

నాడు రాష్ట్రానికి రాజధానిగా కర్నూల్ వుండగా దాన్ని హైదరాబాద్‌కు మార్చి అక్కడే అన్ని సంస్థలను ఏర్పాటుచేసి అన్యాయం చేశారని రాజధాని కర్నూల్‌లోనే కొనసాగివుంటే రాయలసీమ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెంది వుండేదన్నారు. గతంలో అభివృద్ధి మొత్తం హైదరాబాద్‌లోనే జరుగడంవల్ల రాష్ట్ర విభజన ద్వారా మనం హైటెక్ సిటీ హైదారాబాద్‌ను కోల్పోయి రాష్ట్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని వపునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం వుందన్నారు.


బుధవారం తిరుమలలో విశ్వప్రసన్నతీర్థస్వామి కి స్వాగతం పలుకుతున్న దృశ్యం

శ్రీవారిని దర్శించుకున్న విశ్వప్రసన్నతీర్థస్వామి

తిరుమల,ఫిబ్రవరి 7 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారిని ఉడిపి మఠంఅధిపతి శ్రీవిశ్వప్రసన్నతీర్థస్వామి దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆలయంవద్దకు చేరుకున్న స్వామి వారికి తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు ,ఆలయ డిప్యూటీ ఇవోపి.హరీంధ్రనాథ్ ఆలయ సాంప్రదాయప్రకారం స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనపర్పాట్లుచేశారు. అనంతరరంరంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర వ్చనం చేశారు.

శ్రీవారి దర్శనానికి 8గంటలు

తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో బుధవారం భక్తులు రద్దీ ఓమోస్తరుగా వుంది. తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో బుధవారం సాయంత్రానికి వైకుంఠం-2లో 26కంపార్టుమెంట్లలో భక్తులువుండి సర్వదర్శనం 8గంటల్లో ముగుస్తోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 38,241వేలమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి హుండీ లెక్కింపుల్లో ఆదాయం 3.02కోట్లరూపాయలుచేకూరింది.



శ్రీవారి ఆశీస్సులందుకున్నాం

బిసిశాసనమండలి ఛైర్మన్ తిప్పయ్య స్వామి

తిరుమల,ఫిబ్రవరి 7 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని స్వామి వారిని ప్రార్థించినట్లుబిసి శాసనమండలి కమిటీ ఛైర్మన్ తిప్పయ్యస్వామి తెలిపారు. శ్రీవారి దర్శనార్థం బుధవారం ఉదయం కమిటీ సభ్యులతు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు స్వామివారికి వేదాశీర్వచనంచేశారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంధ్రనాథ్ స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రాన్ని బహుకరించి చిత్రపటాన్ని అందించారు. వీరివెంట డిప్యూటీ ఇవో బాలాజీ, ఓఎస్‌డి లక్ష్మీనారాయణయాదవ్ వున్నారు.

అనంత బంద్‌కు అన్ని పార్టీలు, ప్రజాసంఘాల మద్దతు

హైకోర్టు ఏర్పాటు కోసం సీనియర్ న్యాయవాది నారాయణ రెడ్డి ఆమరణ దీక్ష

అనంతపురం, ప్రభాతవార్త : అనంతపురం జిల్లా బంద్‌కు అన్ని పార్టీల నుండి సంపూర్ణ మద్దతు లభించింది. వామపక్షాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన ఈ బంద్‌లో పాల్గొనేందుకు వైకాపా, సిపిఎం, సిపిఐ పార్టీలే కాకుండా న్యాయవాదులు, ప్రజాసంఘాల నుండి పూర్తి స్థాయిలో పాల్గొననున్నాయి. విభజన చట్టంలోని హామీలే కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం నెరవేర్చలేదని ఆరోపిస్తూ ఈ బంద్‌కు వామపక్షాలు పిలుపునిచ్చాయి. అయితే అనంతపురంలో జరిగే బంద్‌లో హైకోర్టు ప్రధానాంశం కానుంది. హైకోర్టు ఏర్పాటు కోసం న్యాయవాదులు చేస్తున్న ఆందోళనకు పెద్దఎత్తున ప్రజల నుండి స్పందన వస్తుండడంతో రాజకీయ పార్టీలు అన్నీ న్యాయవాద శిబిరాలకు వచ్చి, తమ మద్దతును తెలియజేస్తున్నాయి. నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది నారాయణరెడ్డి ఆమరణనిరాహారదీక్షను బుధవారం నుండి ప్రారంభించారు. ఆయనకు సంఘీభావంగా న్యాయవాదులు నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. వైకాపా ఎంఎల్‌సి వెన్నపూస గోపాల్ రెడ్డి దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హైకోర్టు ఏర్పాటు చేసేంతవరకూ వైకాపా నిరంతర పోరాటం చేస్తుందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు అంకాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ హైకోర్టు ఏర్పాటు రాయలసీమ ప్రజల ఆకాంక్ష అన్నారు. సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది అయిన నారాయణరెడ్డి ఆమరణనిరాహారదీక్షకు దిగడంతో సీమ ప్రజల ఆకాంక్షను ప్రజలకు తెలియజేశారని ఆయన కొనియాడారు. తనకల్లు మండలం చీకటిమానుపల్లికి చెందిన నారాయణరెడ్డి బుధవారం నుండి ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. ఎస్‌కెయులో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం వైకాపా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. మొదటి ప్రజా సమస్యలపై స్పందించే నారాయణరెడ్డి 20 సంవత్సరాలుగా నగరంలో న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రాణత్యాగానికైనా సిద్ధమన్నారు. దీక్ష చేస్తున్నట్లు ప్రకటించగానే న్యాయవాదులు అభినందనలు సంతోషాన్ని కల్గించిందన్నారు.


బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూన్న సీఎస్ దినేష్‌కుమార్

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి

అధికారులను ఆదేశించిన సిఎస్ దినేశ్‌కుమార్

అమరావతి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలతో పాటు గ్రానైట్ అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఆదేశించారు. ప్రజలకు ఉపాధి, పరిశ్రమలు ముడిసరుకు, ప్రభుత్వానికి ఆదాయం, ఇదీ గ్రానైట్ మైనింగ్ లక్ష్యం కావాలని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో గనులు, భూగర్భ శాఖాధికారులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలకు లబ్ది కలుగజేయడంతో పాటు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోడానికే ప్రభుత్వం ఇసుక పాలసీ తీసుకొచ్చిందన్నారు. అయినా, ఇసుక అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతోందన్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోడానికి తీసుకుంటున్న చర్యలేమిటని అధికారులను ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్లు అధ్యక్షతన ఏర్పాటైన జిల్లాస్థాయి కమిటీలు సూచించిన ధరలకే ఇసుక వి క్రయాలు జరుగుతున్నాయా? లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి ఇసుకను అధిగ ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. నిర్ణయించిన ధరకంటే ఇసుకను అధికంగా విక్రయించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ దినేశ్‌కుమార్ ఆదేశించారు. చర్యలు తీసుకోవడమే కాకుండా వాహనాలను కూడా సీజ్ చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాలో అధికారుల పాత్ర ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.

-గ్రానైట్ మైనింగ్‌తో మేలు కలగాలి...

గ్రైనెట్ మైనింగ్‌తో అటు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతో పాటు ప్రజలకు ఉపాధి లభించాలని, అదే సమయంలో స్థానిక యూనిట్లకు ముడిసరుకులు లభ్యం కావాలని ఇదే గ్రానైట్ లక్ష్యమని సీఎస్ స్పష్టం చేశారు. గ్రానైట్ ఇతర రాష్ట్రాలకు తరలిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే గ్రానైట్ మైనింగ్ జరగాలన్నారు. రెండేళ్ల నుంచి గ్రానైట్ మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మేరకు ఆదాయమొచ్చిందని, నెలలవారీగా ఆదాయంపు వివరాలు అందజేయాలని అధికారులను సీఎస్ ఆదేశించారు.

అపారిశుధ్యమే పిల్లల అనారోగ్యానికి ప్రేరకం

దాదాపు 13,000ల కుటుంబాలను లక్ష్యంగా పెట్టు కొని అధ్యయనాలు సాగాయి. నీటి పరిశుభ్రత మరుగుదొడ్ల పారిశుద్ధ్యం, నీటితో చేతులు కడుక్కో వడంతదితర పరిశుభ్రత పనులు ఎంపిక చేసిన కుటుంబాల్లో అంటువ్యాధి విస్తరణను నివారించడానికి చాలవని అధ్యయనాల్లో బయటపడింది.



పరిసరాలు పరిశుభ్రత, మురికినీటి నిర్మూలన, నీటితో పరిశుభ్రం చేసుకోవడం తదితర విధానాలు పాటించకపోవడం వల్లనే వర్ధమాన దేశాల్లో మురికివాడలు కుప్పలు తెప్పలుగా పెరిగి అక్కడి పిల్లలు ఎదుగుదల లేక అంటు వ్యాధులకు గురవుతున్న దృశ్యాలు నిత్యం సాక్షాత్కరిస్తున్నాయి. ఆరుబయలు ప్రదేశాల్లో మల విసర్జన చేస్తుంటారు. మురికినీటి కూపాలు అడుగడుగునా తాండవిస్తుంటాయి. ఇవన్నీ పెరిగే పిల్లల ఆరోగ్యంపై విపరీత ప్రభావాన్ని చూపిస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. వ్యాధికారిక సూక్ష్మజీవులు డయేరియా వంటి వ్యాధులను పిల్లలకు సంక్రమింప చేయకున్నా పూర్తిగా ఆరోగ్యం ఉన్నట్టని భావించకూడదు. ఈ పరాన్న సూక్ష్మజీవుల ప్రభావం ఇంతా అంతా కాదు. ఇవి చిన్న పేగుల్లో ప్రవేశించి ఆహార జీర్ణ ప్రక్రియకు అడ్డంకిగా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్, కెన్యా, దేశాలు సాగించిన అధ్యయనాలు పరిశుభ్రతకు, ఆరోగ్యానికి సంబంధం ఎంత వరకు? అన్నది సరిగ్గా తేల్చలేకపరి శోధకుల సిద్ధాంతాన్ని పునరాలోంచించవలసిన అవసరాన్ని తెలియ జేస్తున్నాయి. దాదాపు 13,000ల కుటుంబాలను లక్ష్యంగా పెట్టు కొని ఈ అధ్యయనాలు సాగాయి. నీటి పరిశుభ్రత మరుగుదొడ్ల పారిశుద్ధ్యం, నీటితో చేతులు కడుక్కోవడం (వాష్ ఇంటర్ వెన్షన్స్) తదితర పరిశుభ్రత పనులు ఎంపిక చేసిన కుటుంబాల్లో అంటువ్యాధి విస్తరణను నివారించడానికి చాలవని అధ్యయనాల్లో బయటపడింది. ఈ అధ్యయనాల ద్వారా కనుగొన్నవి జనవరి 29 న "దిలాన్సెట్ గ్లోబల్‌హెల్త్" పేరున వెలుగులోకి తెచ్చారు. రెండు అంశాలను ఇందులో ప్రధానంగా పేర్కొన్నారు. మొదటిది నీటితో పరిశుభ్రం చేసుకొనే పనులు. ఇవి బాగా మార్పుతెచ్చేలా విస్తరింప చేయవలసిన అవసరం ఉంది. రెండవది, నీటితో పరిశు భ్రత కన్నా ఇతర విధానాలు అంటువ్యాధుల వ్యాప్తికి కీలకంగా చెప్పవచ్చు, ఈ రెండవ అంశం వర్ధమాన దేశాల్లో ఎక్కువగా కనిపిస్తుందని ఆమేరకు ఆరోగ్యం, పరిశుభ్రత పురోగతిలో ఉందని ఢిల్లీకి చెందిన ట్రాన్సేషనల్ హెల్త్‌సైన్స్ అండ్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ గంగదీప్‌కాంగ్ పేర్కొన్నారు. ఈ అధ్యయనాల్లో కాంగ్ పాలు పంచుకోకపోయినా తన అనుభవాలను వివరించా రు. కొన్నిదశాబ్దాల క్రితం నీళ్ల వాస్తవంగా అంటు వ్యాధుల నెలవుగా ఉన్నప్పుడు ఈ పరిస్థితిలో మార్పు రావాలని అనుకునే దాన్ని అని ఆమె చెప్పారు. కానీ ఈ రోజు ఎప్పుడైతే జనం అంటు వ్యాధుల బారిన పడడం తక్కువయినందున ఇక నీటితో పరిశుభ్రత పాత్ర క్షీణించిపోతుంది. నీటితో పరిశుభ్రం చేసుకొనే పనులవల్ల పేగుల్లో బాధతగ్గుతుందా, అలాగే వ్యాధులు వెంటాడడం ఆగిపోతుందా అన్న విషయాలను పరీక్షించడానికి 2012లో రెండు అధ్యయనాలు ప్రారంభమయ్యాయి. అమెరికాకు చెందిన స్టాన్‌ఫర్డ్ 'ఉడ్స్' ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్‌కు చెందిన స్టీఫెన్‌లూబీ ఒక గ్రూపునకు నాయకత్వం వహించారు. ఢాకాకు చెందిన 5551 మంది గర్భిణులను తమ అధ్యయనంలో చేర్చుకున్నారు. ఆ కుటుంబాలను ఏడు గ్రూపులుగా విడగొట్టారు. ఇందులో మూడు గ్రూపులు నీటితో పరిశుభ్రం చేసుకునే పనులు సాగించే ముగ్గురిని తీసుకోగా, నాలుగోగ్రూపు పోషకాహార కౌన్సెలింగ్, పిల్లలకు కావలసిన ఆహారం సరఫరా చేయడం తదితర బాధ్యతలను చేపట్టింది. అయిదో గ్రూపు కూడా నీటితో పరిశుభ్రం పనులు సాగించే ముగ్గురిని, ఆరవ గ్రూపు నీటితో పరిశుభ్రత, పోషకాహారం అందించడం వంటి బాధ్యతలను తీసుకుంది. ఏడవగ్రూపు నియంత్రణ బాధ్యతలు చేపట్టింది. ఎవరైనా గర్భిణి బిడ్డను ప్రసవిస్తే అంటువ్యాధుల వ్యాప్తి, డయోరియా సోకడం, మరణాలశాతం వంటివి ఆ పిల్లల్లో ఎలా ఉన్నాయో రెండేళ్ల పాటు పర్యవేక్షించారు. అమెరికా మేథమెటికా పాలసీ రీసెర్చి సంస్థ పిల్లల ఆరోగ్య పరిశోధకులు క్లయిర్‌నల్ మరో పరిశోధన గ్రూపునకు నాయకత్వం వహించారు. కెన్యాకు చెందిన 8246 మంది గర్భిణులపై పై విధంగా ప్రయోగాన్ని చేపట్టారు. రెండేళ్ల తరువాత బంగ్లాదేశ్ అధ్యయనంలో నీటితో పరిశుభ్రం చేసుకునే పనుల గ్రూపుకు చెందిన పిల్లలు ఎలాంటి నియంత్రణ పాటించడం లేదని తేలింది. పోషకాహారం ఎక్కువయినా ఎలాంటి తేడా రెండు విధాలా కనిపించలేదు. ఆరవ గ్రూపు లోని పోషకాహార గ్రూపులల్లోని పిల్లల్లో మాత్రం పొడవు పెరగడం ఎదుగుదలలో మార్పు కనిపించింది. కెన్యా అధ్యయనం కూడా ఇవే ఫలి తాలను అందించిం ది. పరిశోధన బృందం మార్గదర్శి లూబీకి ఈ ఫలి తాలు ఆశ్చర్యం కలిగించాయి. ఎందుకంటే ఇదివర కటి అధ్యయనం పరిశుభ్రతకు, వ్యాధుల వ్యాప్తికి సంబంధాన్ని బలపరిచింది. కానీ ఈ సంబంధం చాలా వేగంగా రద్దవుతుంది. ఎందుకంటే నీటితో పరిశుభ్రత పనులు మలమూత్ర విసర్జనలను పూర్తిగా నిర్మూలించడంలోను, పేగుల్లో బాధను నివారించడంలోనూ పూర్తిగా విఫలం కావచ్చు. మలమూత్ర విసర్జనలను కొంతవరకు తగ్గించ గలిగినా ఆ పర్యావరణంలో ఉన్న పెద్దరిజర్వాయర్ వద్దకు పిల్లలు వెళ్లి మలవిసర్జన చేయడం కొనసాగిందని లూబీ చెప్పారు. అంటువంటివి అనేక రూపాల్లో సంభవిస్తాయి. కుటుంబాల ఆవరణ వరకే మలవిసర్జన వంటి ఈ విధానాలు పరిమితం చేసినా పిల్లలు కూడా బయటకురావడం, జంతువుల మల విసర్జనలు వంటివి కొనసాగా యి, ఇదిలా ఉండగా క్రిమిసంహారిణిగా వాడుకలో ఉన్న క్లోరైన్ జియార్టియా లాంబ్లియా వంటి బ్యాక్టీరియాను నిరోధించడంలో ఏమాత్రం పనిచేయ లేదు. వీటన్నిటికి ప్రత్యామ్నాయం నీటితో పరిశుభ్రం చేసే పనులుకన్నా గర్భిణికి పౌష్టికాహారం అందించడం ముఖ్యంగా క్లయిర్‌నల్ సూచించారు. అయితే నీటితో పరిశుభ్రం చేసుకునే పనులపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని కాంగ్ సూచించారు. కానీ అంటు వ్యాధుల సమస్యను పారిశుధ్యం, పరిశుభ్రత పరిష్కరిస్తాయని మనం అనుకోవచ్చా? లేదా అన్నదే ప్రశ్నగా కాంగ్ పేర్కొన్నారు.

-వార్త రీసెర్చ్ డెస్క్

రైల్వే హైదరాబాద్ ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యేనా?

సందేహాలు వ్యక్తం చేస్తున్న నిపుణులు

బహుళ ప్రయోజనకారిగా ఉన్న వీటిని వేగంగా పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్, విజయవాడ, ముంబాయి జాతీయ రహదారులపై తగ్గనున్న రోడ్ ట్రాఫిక్

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్‌లో రైల్వేకు సంబంధించి హైదరాబాద్‌కు ప్రకటించిన ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యే అంశంపై రైల్వే అధికారుల వద్దే పూర్తి నిపుణులు కూడా సందేహం వ్యక్తం చేయసాగారు. గతంలో ప్రకటించిన రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఇలా జరగడం వల్లే ఈ అనుమానాలు వ్యక్తమవసాగాయి. అయితే బహుళ ప్రయోజనకారిగా వున్న ఈ ప్రాజెక్టులు అనుకున్న సమయంలో పూర్తయితే మహానగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌కు రవాణా అవసరాలు మరింత మెరుగుపడతాయని నిపుణులతో పాటు ఆయా ప్రాంతాల ప్రజలు అంటున్నారు. ఇదే సమయంలో ఈ ప్రాజెక్టులు పూర్తయితే మహబూబ్‌నగర్, విజయ వాడ, ముంబాయి జాతీయ రహదారులపై రోడ్డు ట్రాఫిక్ భారీగా తగ్గే వీలుండడం మరో ముఖ్యాంశం.

దేశంలోని ఐదవ అతిపెద్ద నగరంగా హైదరాబాద్‌కు పేరున్నా రవాణా అవసరాల విషయంలో పూర్తిగా వెనుకబడి వుండడంతో ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తుండడం తెలిసిందే. హైదరాబాద్ వరకు వచ్చే రవాణా అవసరాలు అంటే బస్సులే దిక్కుగా వున్నాయి. రైల్వే, మెట్రో రైలు సర్వీసులు పరిమిత ప్రాంతాలకే వుండడంతో ఇవి ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడడం లేదు. ఈ నేపథ్యంలోనే జంట నగరాలు, శివారు ప్రాంతాలు, పొరుగునే వున్న జిల్లాలను కలుపుతూ రైల్వే విభాగంలో కొత్త ప్రాజెక్టులు చేపట్టాలని ప్రజాప్రతినిధులతో పాటు ఆయా ప్రాంతాల ప్రజలు చాలా కాలంగా కోరుతున్నారు. ఇందులో ముఖ్యమైనది శంషాబాద్ రైల్వే స్టేషన్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు ప్రత్యేక రైల్వే లైన్ ఏర్పాటు చేయడం. ఇదే సమయంలో పాతబస్తీలోని ఫలక్‌నుమా స్టేషన్ వరకు వున్న డబుల్‌లైన్‌ను శంషాబాద్ విమానాశ్రయం వరకు పొడిగించడం. ఈ రెండు అంశాలు పట్టాలు పైకి పెండింగ్‌లో వున్నాయి. శంషాబాద్ విమానాశ్రయానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు వున్నా అవి ప్రజల అవసరాలను తీర్చలేక పోతుండడంతో అందరూ ఖరీదుగా వున్న క్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తోంది. పట్టుమని 50 కోట్ల రూపాయలు కూడా ఖర్చుకాని ఈ ప్రాజెక్టును రైల్వే శాఖ ఎందుకు అమలు చేయడంలేదనే అంశంపై ప్రజల నుంచి నిరసనలు వ్యక్తం అవుతూనే వున్నాయి. అయితే ఈసారి ఆ తరాను అధిగమించి ఈ ప్రాజెక్టుకు రైల్వే శాఖ తాజా బడ్జెట్‌లో ఆమోదం తెలిపింది. శంషాబాద్ విమానాశ్రయానికి రైల్వే లైన్ ఏర్పాటు చేయడంతో పాటు ఇదే మార్గం లో వంద కిలోమీటర్ల దూరంలో వున్న మహబూబ్‌నగర్ వరకు డబుల్ లైన్‌కు మోక్షం లభించింది. రైల్వే బడ్జెట్‌లో ఈ ప్రాజెక్ట ఎంతో కీలకమైనదిగా నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 250 కోట్ల రూపాయలను కేటాయించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అంటే 2019 మార్చి నాటికి దీనికి సంబంధించిన పనులు పూర్తి కావాల్సి వుంది. అనుకున్న సమయానికి లేదా కాస్త అటు ఇటుగా ఈ ప్రాజెక్టు పూర్తయితే శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే ప్రయాణీకుల రవాణా అవసరాలు తీరే అవకాశాలున్నాయి. ఇదే సమయంలో ఈ మార్గంలో అంటే హైదరాబాద్, మహబూబ్‌నగర్ మధ్య రోడ్డు ట్రాఫిక్ చాలా వరకు తగ్గే వీలుంది.

ఇక రైల్వే ప్రాజెక్టుల్లో ముఖ్యమైనది ఎంఎంటిఎస్‌ను యాదాద్రి వరకు పొడిగించడం. విజయవాడ మార్గంలో వున్న యాదాద్రి (పూర్వపు యాదగిరిగుట్ట)ని రాష్ట్రం అభివృద్ధి చేస్తుండడం తెలిసిందే. ఈ మార్గంలో మౌలాలి వరకు మాత్రమే ఎంఎంటీఎస్ సర్వీసులు వున్నాయి. దీనిని మొదట ఘట్‌కేసర్ వరకు ఆ తరువాత యాదాద్రి వరకు విస్తరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకోసం ఏకంగా 330 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. యాదాద్రి వరకు ప్రస్తుతం రైల్వేలైన్ లేదు. విజయవాడ మార్గంలో రాయగిరి మీదుగా ఎడమ వైపున యాదాద్రి వుంది. రాయగిరి నుంచి నాలుగు కిలోమీటర్ల మేరకు రైల్వే లైన్ వేయాల్సి వుంది. ఇలా చేయడం ద్వారా రాయగిరి రైల్వే స్టేషన్ జంక్షన్‌గా మారనుంది. హైదరాబాద్ నుంచి యాదాద్రికి నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు వెళుతుంటారు. శని, ఆదివారాలు, ఇతర సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత వుంటుంది. యాదాద్రికి వచ్చిన్న ప్రయాణికుల్లో 80 శాతం ఆర్టీసీ బస్సుల్లోనే వస్తుండడం గమనార్హం. ఈ మార్గంలో రైల్వే లైన్ ఏర్పాటై యాదాద్రి వరకు ఇది వుంటే ప్రయాణికులకు వేగవంత రవాణా అందుబాటులోకి వస్తుండడంతో ఎలాంటి సందేహం లేదు. ఇదే సమయంలో భువనగిరి నుంచి హైదరాబాద్‌కు వచ్చున్న ఉద్యోగులు, ప్రయాణికులకు మరింత వెసులుబాటు వుంటుంది. దేశంలోని కీలకంగా వుండే జాతీయ రహదారుల్లో విజయవాడ మార్గం ఒకటిగా వుండగా యాదాద్రి వరకు రైల్వే లైన్ ఏర్పాటైతే హైదరాబాద్ నుంచి భువనగిరి, ఆలేరు వరకు రోడ్ ట్రాఫిక్ చాలా వరకు తగ్గుతుంది. సిఎం కెసిఆర్ ఈ ప్రాజెక్టు విషయంలో ఎంతో ఆసక్తిగా వుండడంతో అనుకున్న సమయంలో మెట్రో రైలు ప్రాజెక్టును ఏర్పాటు చేయాలనుకున్నా ఇదే మార్గంలో రైల్వే లైన్ అందుబాటులో వుండడంతో ఎంఎంటిఎస్ సేవలను అమలుకోవాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది.

చర్లపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు...25 కోట్లు ఇచ్చి వుంటే బాగుండేదన్న నిపుణులు

ఇదిలావుండగా రైల్వే ప్రాజెక్టులో చర్లపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ఐదు కోట్ల రూపాయలను కేటాయించడం. నాంపల్లి, సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై వున్న భారాన్ని తగ్గించేందుకు చర్లపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయడం, ఇక్కడ మరిన్ని రైల్వే లైన్లను ఏర్పాటు చేయడం కోసం ఈ నిధులను వెచ్చించనున్నారు. భవిష్యత్తులో పలు రైళ్లను చర్లపల్లి నుంచి పంపేందుకు ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. బెంగళూరులో యశ్వంత్‌పూర్‌లో వున్నట్లుగా చర్లపల్లిలో రైల్వే స్టేషన్‌ను బడా స్టేషన్‌గా తీర్చిదిద్దాలని రైల్వే అధికారులు చాలా కాలంగా చెబుతున్నారు. చర్లపల్లిలో గ్యాస్, పెట్రోలియం గోదాములు వుండడం, ఔటర్ రింగ్ రోడ్డుకు దగ్గరగా వుండడంతో ఇక్కడ బడా స్టేషన్‌ను ఏర్పాటు చేస్తే కాచిగూడ, సికింద్రాబాద్, నాంపల్లిలపై భారం తగ్గించవచ్చని రైల్వే అధికారుల భావన. అయితే ఈ ప్రాజెక్టుకు ఐదు కోట్ల రూపాయలు ఎంత మాత్రం సరిపోవని వారంటున్నారు. కనీసం 25 కోట్ల రూపాయలైనా కేటాయించి వుంటే బాగుండేదని వారంటున్నారు. ఐదు కోట్ల రూపాయలతో కొన్ని లైన్లను నిర్మించే వీలున్నా ప్రయాణీకుల అవసరాల కోసం మౌలిక వసతులను కల్పించడం కష్టమని వారంటున్నారు. చర్లపల్లితో పాటు శంకర్‌పల్లి స్టేషన్‌ను కూడా అభివృద్ధి చేయాలని అధికారులు భావించినా బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం గమనార్హం. అయితే గుడ్డిలో మెల్ల అన్నట్లుగా చర్లపల్లి మార్గంలో ఎంఎంటిఎస్ ఫేస్ 2 ప్రాజెక్టుకు కేంద్రం నుంచి కొంత మేర నిధులు మంజూరయ్యాయి.

సంగారెడ్డి మార్గంలో రైల్వే లైన్‌కు మోక్షం లభించేనా...?

ఇక రైల్వే ప్రాజెక్టుల్లో మరో ముఖ్యమైనది పటాన్‌చెరు-సంగారెడ్డి మార్గంలో నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేసి దీనిని జోగిపేట్ వరకు పొడిగించడం. 95 కిలోమీటర్ల దూరం మేరకు గల ఈ మార్గంలో రైల్వే లైన్ నిర్మించాలన్న డిమాండ్ దశాబ్దాలుగా వుంది. ముంబాయి జాతీయ రహదారిపై వున్న పటాన్‌చెరు, సంగారెడ్డి మార్గంలో వాహానాల రద్దీ అంతా ఇంతా కాదన్నది అందరికి తెలిసిందే. ఈ మార్గంలో రోడ్డు వెడల్పు జరిగినా వాహనాల రద్దీకి సరిపడేంతగా లేదు. ఈ మార్గంలో రైల్వే లైన్ వుంటే ప్రజలు సొంత వాహనాలకు బదులు రైలును ఆశ్రయించడం వల్ల రోడ్ ట్రాఫిక్ తగ్గే వీలుండని నిపుణులు ఎప్పటి నుంచో చెబుతున్నా రైల్వే విభాగం పట్టించు కోలేదు. అయితే ఎట్టకేలకు ఈ మార్గంలో రైల్వే లైన్ ఏర్పాటుకు సర్వే చేసేందుకు కేంద్రం నిధులను మంజూరు చేసింది. వాస్తవానికి నాంపల్లి, సికింద్రాబాద్‌ల నుంచి లింగంపల్లి వరకు ఇప్పటికే లైన్ వుంది. ఇదే మార్గంలో పటాన్‌చెరు వరకు కొత్త లైన్ నిరుపయోగంగా వుంది. దీనిని సద్వినియోగం చేసి, సంగారెడ్డి వరకు విస్తరించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. ఇలా జరిగితే హైదరాబాద్ నుంచి సంగారెడ్డి వరకు రాకపోకలు సాగించే లక్షలాది మంది ప్రజలు రైలును ఆశ్రయించే వీలుంది. అయితే ఈ ప్రాజెక్టుకు ఎట్టకేలకు మోక్షం లభించిందని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు ఈ ఏడాది సర్వే కానుందని వచ్చే ఏడాది పనులు కొనసాగే అవకాశం వుందని రైల్వే అధికారులంటున్నారు. వచ్చే రెండు లేదా మూడేళ్లలో సంగారెడ్డి వరకు మొదటి దశలో అక్కడి నుంచి జోగిపేట్ వరకు రెండవ దశలో నూతన రైల్వే లైన్ ఏర్పాటయ్యే వీలుందని వారంటున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ముంబాయి జాతీయ రహదారిపై రోడ్ ట్రాఫిక్ చాలా వరకు తగ్గే వీలుంది. ఒకవేళ భవిష్యత్తులో ఎంఎంటిఎస్ రైలును సంగారెడ్డి వరకు విస్తరిస్తే మరింత ప్రయోజనకారిగా వుంటుందని స్థానికులు అంటున్నారు.

ఒకేదేశం.. ఒకే గుర్తింపునివ్వడంలో తప్పేంటి?



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ఆధార్‌కు విశిష్టగుర్తింపు సంఖ్యగా తీసుకురావడంపై సుప్రీంకోర్టులోనమోదయిన కేసుల విచారణలో రాజ్యాంగ ధర్మాసనం న్యాయమూర్తులు, న్యాయవాది కపిల్ సిబాల్‌లమధ్య ఆసక్తికరమైన వాదన జరిగింది. బుధవారం ఆధార్‌పై జరిగిన విచారణల్లో న్యాయమూర్తి అశోక్‌భూషణ్ ఒకేదేశం, ఒకేగుర్తింపుగా ఆధార్‌ను జారీచేస్తే తప్పేముందని మనమందరం భారతీయులమే కదా అన్న ప్రశ్నపై పీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ తీవ్రంగా స్పందించారు. ఆధార్ వల్ల ప్రభుత్వ పరంగా ఒక వ్యక్తి గుర్తింపునకు ప్రత్యామ్నాయలు లేకుండాపోయాయని వాదించారు. సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ అశోక్‌భూషన్ మాట్లాడుతూ ఒకేదేశం, ఒకే గుర్తింపు నినాదంతో జారీ అయిన ఆధార్‌లో ఎలాంటి తప్పులేదని భావిస్తున్నట్లు వెల్లడించారు. అయితే ఈ ఆధార్‌లేని పౌరులను జాతి వ్యతిరేకులన్న భావనతోముద్రవేసే ప్రమాదం ఉందని, మహిళకానీ, ఎవరైనా పురుషుడుకానీ ఆధార్ గుర్తింపులేకుంటే వారిని చట్టవ్యతిరేకులుగా ముద్రవేసేప్రమాదం ఉందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ చేసిన వ్యాఖ్యలను జడ్జి పరిగణ నలోనికి తీసుకున్నారు. ఒకేదేశం ఒకే గుర్తింపు అన్న సూత్రం వల్ల ప్రత్యామ్నాయ విధానాలు వ్యక్తిగుర్తింపునకు ప్రభుత్వం నుంచి లేవని, ఆధార్ ఒక్కటే వ్యక్తుల గుర్తింపునకు ఏకైక మార్గంగా నిలిచిందని సిబాల్ వాదించారు. జస్టిస్‌భూషణ్ మాట్లాడుతూ ఒకేదేశం, ఒకే గుర్తింపు, ఇవ్వడంలో తప్పేమిటని, మనందరం భారతీయులమే కదా అని ప్రశ్నించారు. మనందరం భారతీయులమేనని ఆధార్‌కంటే విశిష్టవ్యక్తులమేనని అయితే తనను ఆధార్ వంటి ఒకే గుర్తింపునకు తగ్గించవద్దని సిబాల్‌వాదించారు. తానేమి రాజకీయ వాదన చేయడంలేదని, ఒకేదేశం ఒకే గుర్తింపు విధానంపై తాను న్యాయబద్ధమైన వాదన చేస్తున్నట్లు వివరించారు. జస్టిస్ ఎకె సిక్రీ మాట్లాడుతూ ఒక వ్యక్తికి ఆధార్ పొందాడా లేదా అన్నది ముఖ్యం కాదని, ఆయన భారతీయుడేనని చెప్పేందుకు ఆధార్‌ప్రామాణికంకాదదని అన్నారు. ఆధార్‌చట్టంలోని సెక్షన్ 57ను ఉటంకిస్తూ ఆధార్‌ను సబ్సిడీలు, ఇతరప్రయోజనాలు, సంక్షేమసేవలకు ఉపయోగించారని, అలాగే మొబైల్‌ఫోన్లు, బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేయడాన్ని పిటిషనర్లు సవాల్‌చేసారన్నారు. ఆధార్ ఇతరప్రయోజనా లకు సైతం వినియోగించవచ్చన్నారు. ఒకే లబ్ధికోసం ఆధార్‌ను జారీచేయలేదని, ఒక వ్యక్తి గుర్తింపు కోసమే కాదని, జస్టిస్ భూషన్ సెక్షన్‌లోని అంశాలను ప్రస్తావించారు. అయితే సిబాల్ మాట్లాడుతూ సెక్షన్ 57 ప్రకారం ప్రభుత్వానికి ఆధార్ వినియో గంపైవిశేష అధికారాలను సంక్రమింపచేస్తోందన్నారు.

నేడు సంగారెడ్డిలో వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

హాజరు కానున్న మంత్రులు హారీష్, లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నాలుగో వెల్‌నెస్ సెంటర్ గురువారం సంగారెడ్డిలో ప్రారంభం కానుంది. మంత్రులు హారీష్‌రావు, లక్ష్మారెడ్డి ఈ సెంటర్‌ను ప్రారంభించనున్నారు. సంగారెడ్డిలో వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం కావడం ద్వారా అక్కడి దాదాపు 50 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర నుంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు వెల్‌నెస్ సెంటర్లు ప్రారంభం కాగా, మొదటిది 2016లో ఖైరతాబాద్‌లో ప్రారంభమైంది. రెండోది వనస్థలిపురంలో, మూడోది వరంగల్ నగరంలో ప్రారంభమైంది. వీటిలో ఇప్పటి వరకు ఖైరతాబాద్ -2,09,483, వనస్థలిపురం-1,19,950, వరంగల్-17,892 మంది ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు చికిత్సలు కూడా పొందారు. కాగా, నాలుగో కేంద్రంగా ప్రారంభం కానున్న సంగారెడ్డి వెల్‌నెస్ సెంటర్ ద్వారా పూర్వ మెదక్ జిల్లాలోని దాదాపు 50 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య సేవలు అందనున్నాయి. కాగా, ప్రస్తుతం వెల్‌నెస్ కేంద్రాల ద్వారా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అల్ట్రాసౌండ్, థైరాయిడ్, లిపిడ్ ప్రొఫైల్ వంటి పరీక్షలు కూడా జరుగుతున్నాయి. అలాగే, ప్రిస్క్రిప్షన్ ద్వారా అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తున్నారు. బేసిక్ మందులు మొదలుకుని క్యాన్సర్ వంటి వ్యాధుల వరకు మందులు అందుతున్నాయి, అయితే, ఓపీకి మించిన వైద్య అవసరాలు ఉన్న రోగులను వివిధ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలకు రిఫర్ చేస్తున్నారు.

పాతబస్తీలో గుట్కాలు తయారు చేసి సరఫరా చేస్తున్న బిటెక్ విద్యార్థి అరెస్ట్



బుధవారం విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్నడిసిపి వి.సత్యనారాయణ

చార్మినార్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : పాతబస్తీకి చెందిన బిటెక్ విద్యార్థి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గుట్కాలు తయారూ చేసి విక్రయిస్తూ పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను దక్షిణ మండలం డిసిపి వి.సత్యనారాయణ బుధవారం పురానీహవేలీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. పాతబస్తీ సంతోష్‌నగర్‌కు చెందిన మహ్మద్ మునీరుద్దీన్ 23. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని దురుద్దేశ్యంతో గుట్కాలు తయారు చేసి వి క్రయించాలని నిర్ణయించుకున్నాడు. న్యూఢిల్లీకి చెందిన సందీప్ ఆరోరాతో పరిచయం చేసుకుని అతని ద్వారా కాన్పూర్ నుంచి గుట్కా తయారు చేయటానికి కావలసిన ముడి సరుకులను పాతబస్తీకి తీసుకు వచ్చాడు. బాలాపూర్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నాలుగు మిషన్ల ద్వారా గుట్టుచప్పుడు కాకుండ గుట్కాలు తయారు చేసి రెండు నెలలు నుంచి మారె ్కట్‌లో సరఫరా చేస్తున్నాడు. కాగా చాంద్రాయణగుట్ట పోలీసులు బుధవారం కేశవగిరి వద్ద పెట్రోలింగ్ చేస్తున్నారు. అదే సమయంలో మునీరుద్దీన్ సంచులలో గుట్కాలు తీసుకువెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు కొత్తపేట్‌లోని మునీరుద్దీన్ అద్దెకు తీసుకున్న ఇంటిపై దాడి జరిపి దాదాపు 25 లక్షల రూపాయలు విలువ చేసే గుట్కాలు తయారు చేసే నాలుగు మిషన్లు, గుట్కాలు, ముడి సరుకులను పోలీసులు స్వాధనం చేసుకున్నారు. మునీరుద్దీన్‌ను పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న సందీప్ ఆరోరా కోసం పోలీసులు గాలిస్తున్నారు.

మరో గుట్కా కేసులో నలుగురు వ్యక్తులు అరెస్ట్: పాతబస్తీలో నిబంధనలకు విరుద్ధంగా గుట్కాలు సరఫరా చేస్తున్ననలుగురిని రెయిన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. డిసిపి సత్యనారాయణ తెలిపిన వివరాలు కథనం ప్రకారం సంతోష్‌నగర్‌కు చెందిన రోషన్ మహ్మద్ ఖాన్ 38 ఈ నెల 2వ తేదీన మాదన్నపేట్ ప్రాంతంలో గుట్కాలు సరఫరాచేయటానికి వెళుతున్న సమయంలో రెయిన్‌బజార్ పోలీసులు పట్టుకున్నారు. రోషన్ మహ్మద్ ఖాన్ అందించిన సమాచారం మేరకు నెహ్రూనగర్‌కు చెందిన షేక్ మహ్మద్ హమీద్49, నూరినగర్‌కు చెందిన షేక్ అన్వర్ 50, చాంద్రాయణగుట్టకు చెందిన ఉస్మాన్ 21లనుపోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

వ్యవసాయ మార్కెట్లను సందర్శించిన పంజాబ్ రాష్ట్ర బృందం

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్‌లలో అమలవుతున్న ఈ-నామ్ విధానాన్ని పరిశీలించడానికి పంజాబ్ రాష్ట్ర వ్యవసాయ అధికారుల బృందం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీని సందర్శించింది. ఎంట్రీ దగ్గరి నుంచి సరుకు బయటకు వెళ్లే వరకు గల అన్ని విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతుల కోసం గేటు వద్దనే కాకుండా యార్డు మధ్యలో గల షెడ్డులలో కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గేట ఎంట్రీ కౌంటర్‌లను చూసి హర్షం వ్యక్తం చేశారు. లాట్ ఎలాట్‌మెంట్, బిడ్డింగ్, మొబైల్ యాప్ విధానంపై ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మొబైల్ యాప్ విధానంపై మరీమరీ పరిశీలనలు చేసి సందేహాలను తీర్చుకున్నారు. మార్కెట్ యార్డులో వ్యాపారస్తులు బిడ్డింగ్ వేయడం, ఫలితాలు వెల్లడించడానికి దగ్గరుండి చూశారు. మార్కెట్ యార్డులో ఉన్న రైతులు, వ్యాపారస్తులు, కమీషన్ ఏజెంట్లతో మాట్లాడి ఈ నామ్ ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఉన్న విధానం కంటే ప్రస్తుత విధానంలో సమయం ఆదా కావడమే కాకుండా పారదర్శకంగా ఉందని రైతులు వివరించారు. ఆ తరువాత సాయంత్రం ప్రభుత్వ కార్యదర్శి సి.పార్థసారధితో సచివాలయంలో సమావేశమై మార్కెటింగ్ శాఖలో జరుగుతున్న వివిధ సంక్షేమ పథకాల గురించి రైతుల ఉత్పత్తులను నిలువ చేయడం కోసం అధునాతనంగా నిర్మించిన గోదాముల గురించి ఆ శాఖ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. దీనిని బృందం కమిటీ సభ్యులు ఆసక్తితో తిలకించి వారికి ఉన్న సందేహాలను తీర్చుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం తీసుకుంటున్న చర్యలు ఉపయోగకరంగా ఉన్నాయని, ఈ విధానాన్ని పంజాబ్‌లో అమలు చేయడానికి తమ సందర్శన ఎంతో అనుభూతిని, అనుభవాన్ని తెచ్చిపెట్టిందని విశ్వజిత్‌ఖన్నా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పంజాబ్ బృందంలో వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు కార్యదర్శి అమిత్ దాఖా, సంయుక్త సంచాలకుడు దల్వీందర్‌సింగ్, డిప్యూటీ జనరల మేనేజర్ కుల్దీప్‌సింగ్, జిల్లా మండీ అధికారి మంజిత్ సింగ్ సందూ పాల్గొన్నారు.

డయాబెటిస్ హబ్‌గా మారుతున్న మెట్రో నగరాలు!

అతిగా పండ్ల రసాలు తీసుకుంటే 'షుగర్' వచ్చే ప్రమాదం

హైదరాబాద్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త యాంత్రిక జీవన విధానంలో డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల సంఖ్య ఎక్కువగా పెరుగుతోంది. ఈ సమస్య ఎక్కువగా నగర వాసులకు ఎదురౌతుంది. మెట్రో నగరాలు డయాబెటిస్ హబ్‌గా మారుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డయాబెటిస్ అనేది వ్యాధి కాదు హార్మోన్ల లోపం వల్ల కలిగే సమస్య అని చెప్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 199 మిలియన్ల మంది మహిళలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని కొని సర్వేలు పేర్కొంటున్నాయి. ఈ సంఖ్య 2040 నాటికి 313 మిలియన్లకు చేరుకుంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతి ఐదుగురు మహిళల్లో ఇద్దరు డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. డయాబెటిస్ వ్యాధి మహిళల్లో సంభవిస్తున్న మరణాలకు తొమ్మిదవ ప్రధాన కారణంగా చెప్పవచ్చు. దీంతో ప్రతీ ఏడాది సుమారు 2.1 మిలియన్ల మంది మహిళలు మరణిస్తున్నారు. మహిళల్లో రోజు రోజుకు పెరుగుతున్న మధుమేహం బారి నుంచి కాపాడేందుకు తరచూ పరీక్షలు చేసుకోవడంతో పాటు శారీరక శ్రమతో ఆరోగ్య పరిస్థితిని మెరుగుపర్చుకోవాలి. గర్భిణీ స్త్రీలు డయాబెటిస్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ పథకాలు విజయవంతం

ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు కావాలంటే ఉద్యోగులకు చిత్తశుద్ధి అవసరమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. కేవలం రాజకీయవ వ్యవస్థ వల్లనే పూర్తి పని జరగదనీ, ఉద్యోగులు కూడా పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. బుధవారం సచివాలయంలో మంత్రి ట్రెజరీ శాఖ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎలా పనిచేశామో మంత్రులుగా కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నామని చెప్పారు. అదే స్ఫూర్తితో ఉద్యోగులు కూడా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఎక్కువ కష్టపడి పనిచేయడాన్ని అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనలు, ప్రభుత్వ విధానాల వల్ల కొత్తదే అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రం అనేక విషయాలలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. ఇది కొనుక్కుంటే వచ్చేది కాదనీ, పైరవీ చేసేది అంతకన్నా కాదనీ, అనేక అంశాలను పరిశీలించిన తరువాతనే ప్రకటిస్తారని చెప్పారు. ఇంకా కష్టపడి అన్ని రంగాలలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అందరం కలసి సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సహకారం లేనిదే ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ పథకం కూడా విజయవంతం కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.

ప్రశాంతంగా ముగిసిన ఒయు బంద్

ప్రభుత్వం దిగి రాకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం: ఉద్యోగ సంఘాలు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలో వేతనాలు ఇవాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు మూడు యూనియన్ల ఆధ్వర్యంలో బుదవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. 7వరోజు ఉద్యోగులు ఉదయం ఓయూలోన్ని అన్ని కళాశాలలను స్వచ్ఛందంగా బంద్‌చేసి ఓయూ పరిపాలనా భవన్ ముందు నిర్వహిస్తున్న ధర్నాకు చేకురుకున్నారు. దీంతో యూనివర్సిటీలో పరిపాలన పూర్తిగా స్థంభించి పొయింది. ఓయూ, కెయూ యూనివర్సిటీలలో ఉద్యోగులు వెతనాలకోసం రోడ్లపై కూర్చోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. బంగారు తెలంగాణ దిశాగా ముందుకు పొతున్నామని తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరుపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే యూనివర్సిటీలకు రావాల్సిన గ్రాంట్స్‌ను విడుధల చేయాలని డిమాండ్ చేశారు.

లేకపొతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.జ్ఞానేశ్వర్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శంకర్, వినోద్‌కుమార్, వెకంటేశ్వర్లు, ఖదీర్‌ఖాన్, సిద్దిక్ బేగ్, శంకరయ్య, అశోక్ కుమార్, నరేష్, విజయ్ కుమార్, తయ్యార్ షరీఫ్, రామానంద్, నర్సయ్య, రాము, పాటు టైమ్‌స్కేల్ ఉద్యోగులు విటల్, నారాయణ, మూడు ఉద్యోగ సంఘాల నాయకులు పలువురు మహిళా ఉద్యోగులు షర్మిళతో పాటు పలువురు మహిళా ఉద్యోగులు అన్ని కళాశాల ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మెడికల్ హబ్‌గా అమరావతి

ప్రపంచస్థాయి విద్యాకేంద్రంగా ఏర్పాటు

1600 కి.మీ మేర సైకిల్ రహదారి నిర్మాణం

త్వరలో14 వైద్య కళాశాలలు రాక: ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు



బుధవారం కురగల్లువద్ద నిర్మించనున్న అమృత విశ్వవిద్యాపీఠానికి శంకుస్థాపన చేస్తున్న ఎపి సిఎం చంద్రబాబు

గుంటూరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త ప్రతినిధి: నవ్యాంధ్రప్రదేశ్ అమరావతి రానున్న కాలంలో మెడికల్ హబ్‌గా మారడంతో పాటు మెడికల్ టూరిజంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం అమరావతి రాజధాని పరిధిలోని మంగళగిరి మండలం కురగల్లు వద్ద నిర్మించనున్న అమృత విశ్వవిద్యాపీఠానికి ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వలాభోపేక్ష లేకుండా మంచి విలువలతో కూడిన సమాజ నిర్మాణాన్ని తయారు చేయడానికి అమృత విశ్వ విద్యాపీఠాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు.1987 నుండి అమ్మ అమృతానందమయ ట్రస్ట్ దేశ విదేశాల్లో పలు సామాజిక కార్యక్రమాలుచేస్తూ పేదలకు అండగా ఉందన్నారు. అమ్మ అమ్పుతానందమయ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా దృక్ఫథంతో విశ్వవిద్యా లయం ఏర్పాటు చేయటం లన ఈ ప్రాంతలోని పౌరులను మంచి సిటిజన్స్‌గా తయారు చేయ డానికి అవకాశంఉంటుందన్నారు. ఇప్పటికే మాతా అమృతానందమయ వారి ఆధ్వర్యంలో నిర్మమిస్తున్న ఇంజీరింగ్,వైద్య, కళాశాల ద్వారా విలువలతో కూడిన విద్యను అందిస్తున్నా రన్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన వద్యా సంస్థలను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు అమృతానందమయం ప్రతినిధులను కోరారు. రానున్న కాలంలో అమరావతి రాజధాని ప్రాంతంలో సుమారు 35లక్షల మంది జనాభా జీవిస్తారని, దానికిఅనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో రూ.7,500 కోట్లు రహదారుల నిర్మాణానికి,రూ.15900 కోట్లు మౌలిక సదుపాయాలకు, రూ.9600 కోట్లు పరిపాలన భవన నిర్మాణాలకు,రూ.1450కోట్లు వరద నివారణకు ఖర్చుచేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. అమరావతి రాజధాని 9నగరాలు,27టౌన్ షిప్స్‌గా ఏర్పాటు కానున్నదని, వాతావరణ కాలుష్యాన ఇన నివారించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 1600 కిమీ మేర సైకిల్ రహదారులను ఏర్పాటు చేయడంతో పాటు ఎలక్ట్రికల్ సైకిళ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతంలో సుమారు 14వైద్యకళాశాలలు, ఆసుపత్రులు రానున్నాయన్నారు. రాజధాని నిరామ్ణం వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని,రాష్ట్ర విభజనతో వచ్చిన కష్టాన్ని ఒక అవకాశంగా మలుచుకుని,భారతదేశంలోనే మొదటి స్థానంలో ఉండేలా అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు సిఎం తెలిపారు. రాజధాని ఒక బ్లూ అండ్ గ్రీన్ సీటీగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. మాతా అమృతానంద విద్యాపీఠం అధ్యక్షులు మరియు, బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ స్వామి అమృతానందపురి మాట్లాడుతూ అమృత విద్యాపీఠం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి కామినేని శ్రీనివాస్, రాష్ట్ర మానవ వనరులశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర పురపాలకశాఖా మ ంత్రి పి.నారాయణ, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్, సీసిఎల్ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్, జిల్లా కలెక్టర్ కోన శశిధర్, సీఆర్ డిఎ కమిషనర్ చెరుకూరి శ్రీధర్,శాసనమండలి సభ్యులు ఎ.ఎస్.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పొగాకు పంటలో సేద్యం చేస్తున్న దృశ్యం, వ్యయప్రయాసలతో పండిస్తున్న పొగాకు

రైతులను ఆందోళనకు గురిచేస్తున్న పొగాకు సేద్యం

అదునుకు రాని వర్షం, పెరిగిన వ్యయం, గిట్టుబాటు ధరలకోసం నిరీక్షణం

నెల్లూరు (ఆత్మకూరు,) ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: అదునులో వర్షాలు కురవక పోతుండడం, కూలీల, ఎరువుల, సేద్యం వ్యయం ప్రతిఏటా పెరుగుతుండడం, అమ్మకాల వద్ద చూస్తే కనీస గిట్టుబాటు ధరలు లేకపోతుండడంతో వర్జీనియా పొగాకు రైతులు కుంగి పోతున్నారు. మెట్టప్రాంతంలో అనివార్యమై పొగాకు సాగు చేస్తుండగా నష్టపోతున్నామని వారంతా వాపోతున్నారు. ఏటా పరిశీలిస్తుంటే పొగాకు సేద్యం భారంగామారుతోంది. అమ్మకాల వద్ద ధరలు చూస్తే ఘోరంగా ఉంటున్నాయి. అయినా మెట్టప్రాంత రైతులకు వర్జీనియా పొగాకు సాగు అనివార్యమై ఉండగా ఇదే తమ ఉపాధికి అవకాశం అని కూలీజనం అంటున్నారు. రైతన్నలు ఎంతగా ఆవేదనకు గురవుతున్నా వ్యాపారులకు కనికరం కలుగడం లేదు. ఈఏడాది అదునులో కొంతమేరకు వర్షం కురవగా కొందరు పొగాకు నాటారు. మరికొం దరు అదునులో పొగాకు సాగుయలేక అనంతరం దూరప్రాంతాల నుండి నీరు పైపులద్వారా వ్యయప్రయాసలతో పారించుకున్నారు. తొలుత నాటినవారు కూడా మళ్ళీ దూరం నుండి మోటర్ల ద్వారా నీరు పారించుకోవడంతో అదనపు వ్యయం భరించాల్సి వచ్చింది. నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో ఏ పొగాకు రైతుల పరిస్థితి పరిశీలించినా ఆవేదనలు కన్పిస్తుంటాయి. మెట్ట ప్రాంతాల్లో తప్పనిసరి అయినందున ప్రతి ఏటా నష్టాలు చవిచూస్తున్నా రైతులు అనివార్యమై పొగాకు సాగు చేస్తుంటారు. జిల్లాలోని కలిగిరి, డి.సి.పలి పొగాకు వేలం కేంద్రాల పరిధిలో దాదాపు 3400 పొగాకు బ్యారన్లు ఉండగా అధికారికంగా,అనధికారికంగా దాదాపు 35వేల ఎకరాల్లో పొగాకు సాగు చేస్తుంటారు. ఆత్మకూరు,అనుమనముద్రంపేట,మర్రిపాడు, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, వింజమూరు,పొదలకూరు,కలువాయి తదితర మెట్ట ప్రాంత మండలాల్లో వర్జీనియా పొగాకు సాగు చేస్తుంటారు. వర్షాలు అధికమయినా ఇబ్బందే, తక్కువయినా ఇబ్బందే అయిన పొగాకు సీజనులో నార్లు పోసి అత్యంత ప్రయాసతో పెంచి సాహసంతో నాట్లు వేసి రసాయనిక ఎరువులు పెట్టి కలుపులు,పెరుగుల ఏరివేత తదితర పనులన్నీ వ్యయప్రయాసలతో చేయాల్సి ఉంది. పెరిగిన ధరలతో పెట్టుబడులు కూడా దుక్కులు దున్నకం నుండి క్యూరింగ్ వరకు రైతులు నానా విదాల ఇబ్బందిపడుతుంటారు. గుంటూరు,ప్రకాశం జిల్లాల నుండి ముఠాకూలీలను , క్యూరింగ్ చేసే డ్రైవర్లను రప్పించి పనులు చేయించాల్సి ఉంది. అవసరమైన వంట చెరుకు కూడా లభించక అధికధరలతో కొనుగోలు చేయాల్సి వస్తోంది. అనంతరం గ్రేడింగ్ చేయించి బేళ్లు నిర్మించి నాణ్యమైన పొగాకును వేలం కేంద్రాలకు తరలిస్తే విదేశీ గిరాకీ లేదని, ఆర్డర్లు లేవన్న సాకు చూపుతూ వ్యాపారాలు సిండికేట్‌గా మారుతూ గిట్టుబాటు ధరలు ఇవ్వకపోతుండడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనవుతూ పెట్టిన పెట్టుబడులు కూడా రాకుంటే చేసిన అప్పులు తీరేదెలా అన్న దిగాలుతో కుంగిపోతున్నారు. పొగాకు పంట ఉత్పత్తికి పెరిగిన కూలీల, ఎరువుల,కట్టెల,క్యూరింగ్,గ్రేడింగ్ ధరలతో ఒక్కో బ్యారన్‌కు 80నుండి ఒక లక్ష రూపాయల వ్యయం అవుతుంది.కానీ అమ్మబోతే ధరలు నిరాశాజనకంగా ఉంటూ నష్టపోతున్నామని రైతులు చెబుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలం డి.సి.పల్లిలో గత సీజన్‌లో పరిస్థితి పరిశీలిస్తే మొత్తం రైతులు 1566 కాగా పొగాకు కొనుగోలుకు వేలంలో 22కంపెనీలు పాల్గొన్నాయి. రైతులు అమ్మకానికి 38069బేళ్ళు పెట్టగా నోసేల్‌గా 23, నోబిడ్‌గా 5251, ఆర్‌ఆర్‌గా 189, సిఆర్‌గా 1395, బిఆర్‌గా 4 నమోదు కాగా 31207బేళ్ళ (38,61,353కిలోలు)ను 42,57,93,411 రూపాయలకు కొనుగోలు చేశారు. గరిష్ట ధర 1కెజికి 188రూపాయలు, కనిష్ట ధర17రూపాయలు కాగా సగటు ధర 110.27రూపాయలు లభించింది. మొత్తం 1774 బ్యారన్లు కాగా 2291మంది రైతులు 4258 హెక్టార్ల పొలాన్ని రిజిస్ట్రేషన్ చేయించగా 3374 హెక్టార్లలో మాత్రమే పొగాకు సాగు చేశారు. కాగా బోర్డు ఈ వేలం కేంద్రంలో 6.3మెట్రిక్‌టన్నుల పొగాకు కొనుగోళ్ళకు అనమతించింది. ఒక్కో బ్యారన్‌కు 8ఎకరాల్లో సాగుకు, 34క్వింటాళ్ళ అమ్మకానికి అనుమతించారు. కాగా సగటున ఒక్కో రైతు 10ఎకరాల్లో సాగు చేసినట్లుగా తెలుస్తోంది. ఎకరాకు 5నుండి 6క్వింటాళ్ళ పొగాకు దిగుబడి లభిస్తుంది. ఆమేరకు 50క్వింటాళ్ళ వరకు లభిస్తుంది. అయితే అనుమతించిన 34క్వింటాళ్ళ కోటా పోను మిగతా అమ్మకాలకు అదనపు రుసుమును రైతులనుండి వసూలు చేస్తారు. ఇదో అదనపు భారంగా ఉంటుంది. ప్రభుత్వాలు హామీలివ్వడమే తప్ప ఎస్టీసీ లాంటి ప్రభుత్వరంగసంస్థలను కొనుగోలుకు రంగంలో దింపి వ్యాపారులకు పోటీగా నిలిచి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించే పరిస్థితి లేదని వాపోతున్నారు. గత సీజన్‌లో ధరలు మాత్రం గిట్టుబాటు కాలేదని, అధికశాతం రైతులు నష్టపోయారని చెబుతున్నారు.

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఐటి ప్రాజెక్టులపై తమిళనాడు ఆసక్తి

- కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన

- కమిషనర్ సి.వి.ఆనంద్‌తో సమావేశం



బుధవారం హైదరాబాద్‌లో పౌరసరఫరాల కమిషనర్ సి.వి.ఆనంద్‌తో తమిళనాడు పౌరసరఫరాల శాఖాధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రేషన్ బియ్యం అక్రమ రవాణా కట్టడి లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞానంతో పౌర సరఫరా శాఖలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చిన వినూత్న మార్పులపై తమిళనాడు పౌరసరఫరాల శాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారు. అందులో భాగంగానే గత నెలలో తమిళనాడు పౌరసరఫరాల శాఖ ఎండి ఎండి సుధారాణి తెలంగాణ పౌరసరఫరా శాఖ చేపట్టిన ఐటి ప్రాజెక్టుల పనితీరును పరిశీలించారు. రెండు రోజుల పాటు తమిళనాడు పౌరసరఫరా శాఖ సిఐడి, అదనపు డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా.ప్రతీప్ వి ఫిలిప్ పౌరసరఫరా భవన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్, టి-రేషన్ యాప్, హైదరాబాద్‌లోని పౌరసరఫరా సంస్థ గోదాముల్లో సిసి కెమెరాల పనితీరు, చింతల్ బస్తీలోని రేషన్ షాపులో ఈపాస్ మెషిన్ పనితీరును పరిశీలించారు. బుధవారం పౌరసరఫరాల భవన్‌లో పౌరసరఫరా కమిషనర్ సివి ఆనంద్‌తో సమావేశం అయ్యారు. రేషన్‌బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో, ముఖ్యంగా కమాండ్ కంట్రల్‌లో సెంటర్, రేషన్ షాపుల్లో ఈపాస్ మెషిన్ల ఏర్పాటు, గోదాముల్లో సిసి కెమెరాలతో నిఘా, రేషన్ వాహనాలకు జిపిఎస్ యంత్రాలు అమర్చడం వంటి చర్యలు అద్భుతంగా ఉన్నాయని డా.ప్రతీప్ వి.ఫిలిప్ కొనియాడారు. రేషన్ లావాదేవీలను సామాన్య ప్రజలు సైతం ప్రత్యక్షంగా తెలుసుకునేలా టి-రేషన్ మొబైల్ యాప్ రూపొందించిన తీరు బాగుందన్నారు. తమిళనాడు రాష్ట్రంలో సుమారు 40శాతం వరకు రేషన్ బియ్యం పక్కదాని పడుతున్నాయన్నారు. తెలంగాణాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా కట్టడికి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తుండడంతో తమ రాష్ట్రంలోనూ ఇలాంటి విధానాలను అమలు చేయాలన్న ఆలోచనతో తెలంగాణ పౌరసరఫరా శాఖ ఐటి ప్రాజెక్టులపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసి, దీనికి సంబంధించిన చెల్లింపులను ఆన్‌లైన్ ద్వారా నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో జమచేసేలా ఆన్‌లైన్ ప్రొక్యుర్‌మెంట్ మేనేజ్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టామని ఈ సందర్భంగా కమిషనర్ ఆనంద్ వివరించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు, ఈ పాస్ విధానంలో రేషన్ అక్రమాలకు చాలా వరకు అడ్డుకట్ట వేయగలిగామని అన్నారు. త ్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా జాయింట్ కలెక్టర్‌ల కార్యాలయాలలోనూ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ సెంటర్‌లను హైదరాబాద్‌లోని పౌరసరఫరా భవన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయబోతున్నామని తెలిపారు. అదేవిధంగా పౌరసరఫరా సంస్థ 171 గోదాములలో సిసి కెమెరాలను ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించామని, వచ్చే రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

పతకాలు సాధించిన సిబ్బందికి డిజిపి అభినందనలు

విజయవాడ క్రైం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రాష్ట్ర డిజిపి మాలకొండయ్య మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో క్రీడాపోటీల్లో పతకాలను సాధించిన పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి వారికి శాఖాపరంగా సహకారం అందిస్తామని బుధవారం హామీ ఇచ్చారు. ఆల్ ఇండియా 11వ పోలీస్ షూటింగ్ ఛాంపియన్‌షిప్-2017 బిఎస్ఎఫ్ ఆద్వర్యంలో మధ్యప్రదేశ్ ఇండోర్‌లో జనవరి 29 నుండి ఫిబ్రవరి 2వరకు నిర్వహించిన క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు బంగారు, ఒక రజత, మూడు కాంస్య పతకాలని సాధించారు. పతక విజేతలను ఐజిపి బెటాలియన్స్, స్పోర్ట్సు రాజీవ్ కుమార్ మీనా పతక విజేతలను అభినందించి తగిన ప్రోత్సాహకం కోసం డిజిపికి సిఫార్సు చేశారు. ఆక్టోపస్ పిసి ఎం కృష్ణ బిగ్ బోర్ ఫ్రీ రైఫిల్ ప్రోన్ వ్యక్తిగత 300 మీటర్ల విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు. గ్రేహౌండ్స్‌కు చెందిన పివి రవీంద్ర 300 మీటర్ల విభాగంలో కాంస్యం సాధించాడు. ఆక్టోపస్‌కు చెందిన వై భరత్‌కుమార్ ఇదే విభాగంలో కాంస్యం సాధించాడు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు సాధించిన పోలీసు సిబ్బందిని డిజిపి అభినందించారు. ఈ సమావేశంలో ఏడిసి హరీష్ కుమార్ గుప్తా తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఇరిగేషన్, ఎన్‌హెచ్‌లకు ప్రభుత్వం అడిగిన దానికంటే కేంద్రం ఎక్కువే కేటాయించింది!: బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఇరిగేషన్.. జాతీయ రహదారుల శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దానికంటే ఎక్కువ కేటాయించిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు వ్యాఖ్యానించారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తు ందని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకులకు, పార్టీకి ప్రధాని నరేంద్రమోడీపై మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. జీఎస్టీ కౌన్సిల్లో ఎందుకు ఆర్థిక మంత్రి వ్యతిరేకించలేదని నిలదీశారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్‌పై అవగాహన సదస్సులో ఆయన బడ్జెట్‌పై వివరణ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మురళీధర్‌రావు మాట్లాడుతూ... నల్లధనం, అవినీతిని రాజకీయాల్లో అరికట్టకపోతే నీతివంతమైన రాజకీయాలు చేయడం కష్టమని అభిప్రాయపడ్డారు. గత నాలుగేళ్ల పాలనలో అవినీతి ఆరోపణలు లేకుండా బిజెపి ప్రభుత్వం పాలిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రధాని మోదీ ప్రతిష్టపై అనేకసార్లు టెస్టులు జరిగాయని ఆయన వెల్లడించారు.

టిఆర్ఎస్‌లో చేరిన శ్రీరాంభద్రయ్య

కండువా కప్పిన మంత్రులు హరీష్,చందులాల్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఫిబ్రవరి 7: మాజీ టిడిపి మహబూబాబాద్ ఎమ్మెల్యే శ్రీరాంభద్రయ్య టిఆర్ఎస్‌లో చేరారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు, గిరిజనాభివృద్ధి,పర్యాటక మంత్రి ఆజ్మీరా చందులాల్ సమక్షంలో బుధవారం ఆయన చేరారు. పార్టీలో చేరిన సందర్భంగా ఇరువురు మంత్రులు టిఆర్ఎస్ కండువా కప్పి శ్రీరామ్ భద్రయ్యను అభినందిం చారు. పార్టీ శ్రేణులతో కలిసి నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని మంత్రులు సూచించారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యతనిస్తామని, వారి సేవలను బట్టి పదవులుంటాయని మంత్రులు పేర్కొన్నారు.

మహిళా సాధికారత బాట

42 ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు చేర్చే బాధ్యత సాధికారమిత్రలదే: ఎపిమంత్రి సునీత



బుధవారం రాప్తాడులో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎపి మంత్రి సునీత

రాప్తాడు, అనంతపురం జిల్లా ,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: టిడిపి అధినేత చంద్రబాబు పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు చేర్చే బాధ్యత సాధికార మిత్ర "లదేనని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని శ్రీ పండమేరు వెంకటరమణస్వామి దేవాలయం వద్ద బుధవారం సాధికార మిత్ర"లకు డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, అధ్యక్షతన రాప్తాడు నియోజకవర్గంలో 2400మంది సాధికారమిత్ర లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ గ్రామాల్లో 35 కుటుం బాలకు నియమించిన ఒక సాధికార మిత్ర ఉంటుందని, అ కుటుంబాల్లో ఏమైనా సమ స్యలుంటే తెలుసుకొని పరిష్కరించేందుకు వివరాలను పై అధికారులకు పంపుతారన్నారు. గత పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, వాటిపై అధికారులకు తాను విన్నవిస్తే అవి పరిటాల సునీత ఇచ్చిన అర్జీలను వాటిని పక్కన పెట్టిన కాలాలు కూడా ఉన్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు సిఎం చంద్రబాబు ఎంతో కృషిచేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘా లకు అజ్యంపోసిన మహోన్నతమేధావి చంద్రన్న అనికొనియాడారు. మహిళలకుచంద్రన్న పసుపు- కుంకుమ కింద రావాల్సిన మొత్తాన్ని రెండు విడతలు మంజూరు చేశామని, మూడో విడత నిధులు మంజూరు చేసేందుకు జీఓ వచ్చింద న్నారు. డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను త్వరితగతిన పూర్తీస్థాయిలో విడుదల చేస్తామన్నారు. రాయలసీమలో పుట్టిన బిడ్డ చంద్రన్న అని, అయను పుట్టిన బిడ్డ లోకేష్‌లు నిరంతర కరువు ప్రాంతమైన అనంత పురం జిల్లా వాసులకు మేలుచేయాలనే సదుద్దే శ్యంతో ప్రత్యేక దృష్టిసారించారన్నారు. సాధికార మిత్రలు స్వార్థంతో కాకుండా అ 35 కుటుంబా లను మన కుటుంబ సభ్యుల్లా భావించి అభి వృద్ధి చేసేందుకు కృషిచేయాలన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా దెబ్బతిన్న 34తారురోడ్లను త్వర లోనే నిర్మిస్తామన్నారు. దీనిద్వారా అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులు, వ్యాధిగ్రస్తులు అసుపత్రులకు సులువుగా చేరేందుకు అవవకాశముంటుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్న అమృత హస్తం, బాలామృతంవంటి వాటి ద్వారా గర్భిణులు, కిశోర బాలికలు, ఐదేళ్లలోపు చిన్నారు లకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో రూ.వేల ఫీజులు చెల్లించేం దుకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇప్పటికే మునిసిపల్ ఏరియాల్లో అంగన్ వాడీల్లో ప్రీస్కూల్‌ను ప్రారంభించామని త్వరలో గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ప్రారంభిస్తామన్నారు. స్వచ్ఛభారత్ కింద అంగన్‌వాడీల్లో మరుగుదొడ్లు నిర్మించేందుకు రూ.30వేలు మంజూరు చేశామన్నారు. కుటుంబంలో ప్రమాదవశాత్తు మరణించిన యజమాని కుటుంబానికి అసరగ ఉండేందుకు చంద్రన్న బీమాను ప్రవేశపెట్టామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పేద కుటుంబాల్లో 18ఏళ్లు నిండిన యువతీయువకులకు వివాహాలు చేస్తే అ కుటుంబాలకు ప్రభుత్వ నిర్ణీత మొత్తాన్ని బ్యాంకుల్లో జమచేస్తుందన్నారు. మహిళలపై రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా వేధిస్తే 100కు సమాచారం అందిస్తే సమ స్యను త్వరతిగతిన పరిష్కరించేందుకు షీటీమ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పోలీసులు ప్రజల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. 35 కుటుంబాల్లో పంటలు పండించేందుకు డ్రిప్, రుణమాఫీ నిధులు, ఇతర సమస్యలను సాధికార మిత్రలు పరిష్కరించేందుకు వివరాలు సేకరించాలన్నారు. రాష్ట్రంలో 3.5లక్షల మంది సాధికార మిత్రలు స్వచ్ఛందంగా పనిచేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ జి.వీరపాండియన్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి కుటుంబం నెలకు రూ.10వేలు అదాయం సంపాదించేలా ప్రభుత్వం కృషిచేస్తోందని అందుకు సంబంధించిన వ్యాపారం, అవుల పెంపకం వంటి స్వయం ఉపాధిని ఎంచుకోవాలన్నారు. వచ్చే అదాయంతో తమ కుటుంబాన్ని పోషించుకోవాలన్నారు.

రాజకీయాల్లో మాటకు కట్టుబడి ఉంది కాంగ్రెస్సే

తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నేరెళ్ల శారద

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రాజకీయాల్లో మాట మీద కట్టుబడి ఉన్న పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నేరెళ్ల శారద అన్నారు. మహిళలు వంటింటికి మాత్రమే పరిమితం కాకుండా వారికి అన్ని రకాలుగా సాధికారతకు కృషి చేసే పార్టీ కాంగ్రెస్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల ఆర్థిక వృద్ధి క్షీణించిందన్నారు. అందులో భాగంగానే వనపర్తి డిక్లరేషన్ గురించి ఆమె తెలిపారు. ఆసరా పెన్షన్ వచ్చే వారికి కూడా అభయహస్తం వర్తించేలా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని భరోసా ఇస్తున్నామని, వడ్డీ లేని రుణాల కోసం వెంటనే నిధులు విడుదల చేస్తామన్నారు. ఉద్యోగులకు రెగ్యులరైజేషన్‌కి సంబంధించి ఫైల్‌పైనే సంతకం కాంగ్రెస్ అధికారంలోకి రాగనే చేస్తామన్నారు. డ్వాక్రా భవనాలకు నిర్మాణానికి ఫండ్‌ను పెంపుదల చేస్తామన్నారు. పసుపు, మిర్చి, పంటలకు మద్దతు ధర లాంటి విషయాలను, ఇలా అనేక రకాల మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ వనపర్తి డిక్లరేషన్ చేయడం జరిగింది. మహిళలకు క్రైమ్ రేటు పెరిగింది. మహిళలు రాజకీయంగా ఎదిగినప్పుడే మహిళలపై దాడులు తగ్గుతాయన్నారు. 33శాతం మహిళా బిల్లును వెంటనే ఈ పార్లమెంటులో ప్రవేశపెట్టాలి, రాజ్యసభలో కాంగ్రెస్ మద్దతు ఇస్తుందన్నారు. ఈ విషయంలో తమ నేత రాహుల్‌గాంధీ క్లియర్‌గా చెప్తుతున్నారని, మహిళలకు 30శాతం వరకు సీట్లు కేటాయించలని, కానీ 50శాతం మహిళలకు కేటాయించాలన్నారు. ఇంత వరకు పార్టీలో జరిగిందని వేరు, ఇప్పుడువేరు అని చెప్పారన్నారు. పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఇస్తామని రాహుల్ చెప్పారన్నారు. గెలిచే మహిళలను గుర్తించి పార్టీ నిర్ణయం తీసుకుంటుందని ఆమె అన్నారు.

21న మన్యం బంద్

గిరిజన లకు అన్యాయ ంజరిగితే ఊరుకోం

11న గిరిజన రాష్ట్ర ఐక్యవేదిక సమావేశం

15న పవన్ దిష్టి బొమ్మలు దగ్ధం

పవన్‌కు గిరిజన ఐక్య వేదిక అల్టిమేటమ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మత్స్యకారులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన జన సేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఈనెల 10తేదీ లోగా వెనక్కు తీసుకోక పోతే భారీ మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్‌నాయక్ హెచ్చరించారు. ప్రధానంగా గిరిజనులకు ఎటువంటి అన్యాయం జరిగినా సహించబోమని ఆయన స్పష్టం చేశారు. 70 సంవత్సరాల్లో ఎప్పుడూ లేని విధంగా ఆదివాసీల మనుగడ కోసం పోరాడాల్సిన పరిస్థితులను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అలాగని తాము బీసీలకు వ్యతిరేకం కాదని అది గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయలు చేసి బీసీలు గిరిజనుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారని ఐక్యవేదిక చంద్రబాబుకు గుర్తు చేసింది. గిరిజనులకు చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకూ ఒక్కటి కూడా అమలు కాలేదని విమర్శించారు. అగ్ర కులాలను ఎస్టీల్లో చేర్చి ద్రోహం చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇదిలా ఉంటే మరోవైపు పవన్ కళ్యాణ్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉన్నారా లేక ప్రత్యేక పార్టీ నడుపుతున్నారో అర్థం కావడం లేదన్నారు. మత్స్యకారుల కోసం అసలు తెలుగుదేశం పార్టీ మాట్లాడడం లేదని, మధ్యలో పవన్ కళ్యాణ్ కలగజేసుకొని మత్స్యకారుల విషయంలో మేనిఫెస్టోలో పొందుపర్చారని ఊత పదంగా పలుకుతూ రెచ్చగొట్టడం సరికాదన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటను అడ్డుకుంటూనే ఈనెల 21న మన్యం బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. 11 తేదీన రాష్ట్ర గిరిజన ఐక్యవేదిక కార్యవర్గ సమావేశం జరిగిన అనంతరం భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. దీనిలో పోరాడానికి సిద్ధం కావడమనేది స్పష్టం చేయడం కోసమేనన్నారు. 12వ తేదీన సీతంపేట, కొండమీద గిరి దీక్ష పేరుతో నిరసన దీక్ష చేపడుతున్నామని ఈ దీక్షలు అన్ని జిల్లాల్లోనూ 20వ తేదీ వరకూ కొనసాగుతాయన్నారు. 21న మన్యం బంద్‌కు పిలుపు నిచ్చామన్నారు. ఐక్యవేదిక సభ్యులైన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యుడు రామలింగం, ప్రధాన కార్యదర్శి సింహాచలం నాయుడు, గిరిజన ఐక్య వేదిక ప్రతినిధి రామ్మూర్తి, ఆదివాసీ రిజర్వేషన్ సంరక్షణ సమితి ప్రతినిధి ఆర్ ఎస్ దొర, సలహాదారుడు బాకా సత్యారావు, ఐక్యవేదిక సభ్యుడు కె. రామారావు ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.

చరిత్ర సృష్టించిన టీంఇండియా



సఫారీలపై కోహ్లీ భారీ శతకం

వరుసగా మూడు వన్డేలు గెలిచిన భారత్

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: దక్షిణాఫ్రికా గడ్డపై వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లీ పరుగుల వరద కొనసాగుతోంది. కేప్‌టౌన్ వేదికగా బుధవారం జరుగుతున్న మూడో వన్డేలో కెప్టెన్ విరాట్ కోహ్లీ (159బంతుల్లో 12ఫోర్లు, రెండు సిక్సర్లతో 160పరుగులు నాటౌట్) భారీ శతకం బాదడంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 303 పరుగులు చేసింది. ఒక ఎండ్‌లో వరుసగా వికెట్లు తీస్తూ కోహ్లీపై ఒత్తిడి పెంచేందుకు దక్షిణాఫ్రికా బౌలర్లు ప్రయత్నించినా...మరింత దూకుడుగా ఆడుతూ వారికి బౌండరీలతో సమాధానం చెప్పాడు. ఈ క్రమంలోనే 119 బంతుల్లో 34వ శతకాన్ని పూర్తి చేసుకున్న కోహ్లీ...కెరీర్‌లో మూడోసారి 150+పైచిలుకు స్కోరు అందుకున్నాడు. కోహ్లీ బ్యాటింగ్‌ను చూసి వారెవ్వరైనా ఆహా..! ఏమి ఆడాడ్రా బాబూ...!అనకుండా ఉండలేరు. ఈ తరం క్రికెటర్లలో తనకు సాటి లేనే లేరనేంతగా చెలరేగాడు విరాట్. ఈ వన్డే సిరీస్‌కు ముందు దక్షిణాఫ్రికాలో ఒక్క శతకం లేదు. ఇప్పుడు మూడు వన్డేల్లో 2 శతకాలు ఉన్నాయి. అటు సారథిగాను రికార్డులు బద్దలు కొట్టేశాడు ఈ పరుగుల యంత్రం. కపిల్‌దేవ్ (175 నాటౌట్) జింబాబ్వేపై 1983లో తర్వాత అత్యధిక వ్యక్తిగత పరుగులు సాధించిన భారత కెప్టెన్‌గా ఘనతికెక్కాడు. కెరీర్‌లో 34వ శతకం బాది గంగూలీ (11) తర్వాత సారథిగా అతత్యధిక శతకాలు సాధించిన భారత కెప్టెన్ (12)గా చరిత్ర లిఖించాడు. దక్షిణాఫ్రికాలో అత్యధిక స్కోరు సాధించిన భారత ఆటగాడిగా నిలిచాడు.

కోహ్లీ...ఆటంటేనే విన్యాసం...విలా సం...విధ్వం సం...వైవిధ్యం...అన్నిటికీ మించి అందం...!

టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్క్రమ్ భారత్‌ని బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. భారత్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. సఫారీ గడ్డపై పేలవ ఫామ్‌తో నిరాశపరుస్తున్న ఓపెనర్ రోహిత్ శర్మ వైఫల్యాల బాట కొనసాగించారు. అతను ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోని రబాడ బౌలింగ్‌లో హెన్రిచ్‌కు క్యాచ్ ఇచ్చి డకౌటయ్యాడు. ఆతర్వాతే అసలైన ఆట మొదలైంది. అనంతరం వచ్చిన విరాట్ కోహ్లీ మరో ఓపెనర్ శిఖర ధావన్ (63బంతుల్లో 12ఫోర్లతో 76 పరుగులు)తో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇద్దరు పోటీ పడి ఆడారు. ఒకరితో ఒకరు పోటీగా బౌండరీలు బాదేశారు. విరాట్‌తో పోలిస్తే గబ్బర్ ఎక్కువగా బౌండరీలు బాదుతూ. ఈ క్రమంలోనే ఇద్దరు అర్ధశతకాలు సాధించి ఊపు కొనసాగించారు. సఫారీ బౌలర్లని సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ రెండో వికెట్‌కి అభేద్యంగా 140 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత జట్టు 23 ఓవర్లు ముగిసే సమయానికి 140/1తో మెరుగైన స్థితిలో నిలిచింది. ఈ దశలో బౌలింగ్‌కి వచ్చిన స్పిన్నర్ డుమిని భారత్‌ని దెబ్బతీశాడు. డుమిని బౌలింగ్‌లో మిడ్ వికెట్ దిశగా బౌండరీ కోసం ప్రయత్నిస్తూ ధావన్ ఫీల్డర్ మార్క్రమ్ చేతికి చిక్కగా...తర్వాత వచ్చిన అజింక్య రహానె (13బంతుల్లో 11 పరుగులు)పేలవ రీతిలో డుమినీకే వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో పుంజుకున్న దక్షిణాఫ్రికా బౌలర్లు వరుసగా 188 పరుగుల వద్ద హార్థిక్ పాండ్యా (15బంతుల్లో ఒక సిక్సర్‌తో 14 పరుగులు)ను, 228 పరుగుల వద్ద మహేంద్రసింగ్ ధోని (22బంతుల్లో 10 పరుగులు)ను, 236పరుగుల వద్ద కేదార్ జాదవ్ (1)వికెట్లని పడగొట్టి విరాట్‌కోహ్లీపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశారు. కానీ...ఒత్తిడిలో మరింత దూకుడుగా ఆడే నైజమున్న కోహ్లీ...స్లాగ్ ఓవర్లలో టాప్ గేర్ వేసేశాడు. ముఖ్యంగా రబాడ బౌలింగ్‌లో మిడ్ వికెట్ దిశగా కొట్టిన సిక్స్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది. చివర్లో కోహ్లీకి భువనేశ్వర్ కుమార్ (19బంతుల్లో ఒక ఫోర్‌తో 16 నాటౌట్) చక్కటి సహకారం అందించాడు. ఏడో వికెట్‌కు అజేయంగా 67 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. స్పిన్నర్లు, పేసర్లు అనే తేడా లేకుండా ఆడేశాడు. అందమైన హాఫ్ వ్యాలీలు, కవర్ డ్రైవ్‌లు, ఫుల్ షాట్‌లు, కట్ షాట్లు ఆడుతూ పరుగులు రాబట్టాడు. మధ్యమధ్యలో పేసర్ రబాడ కవ్వించినా విరాట్ ఏకాగ్రత కోల్పోలేదు. అతడు విసురుతున్న షార్ట్‌పిచ్ బంతుల్ని చాకచక్యంగా ఆడి సింగిల్స్, డబుల్స్ తీశాడు. అనవసర షాట్లకు ప్రయత్నించలేదు. అతడు సాధించిన పరుగుల్లో 100 సింగిల్స్, డబుల్స్ ద్వారానే వచ్చాయి. భువి సైతం సారథికి చక్కగా స్ట్రైకింగ్ ఇచ్చాడు. స్కోరు 293 ఉన్నప్పుడు చివరి రెండు బంతుల్లో ఒక సిక్సర్, ఒక బౌండరీ బాది స్కోరును 303కు చేర్చాడు.

304 పరుగుల లక్ష్యంతో తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా ఓపెనర్ ఆమ్లా ఒక పరుగుకే తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. 1.1 బంతికి బుమ్రా ఎల్‌బి రూపంలో ఆమ్లాను పెవిలియన్‌కు పంపించాడు. 16.2ఓవర్ వద్ద ఐడెన్ మార్క్రమ్ 79 పరుగుల వద్ద కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో ధోనికి క్యాచ్ ఇచ్చి రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆతర్వాత 19.2ఓవర్ వద్ద క్లాసెన్ జట్టు స్కోరు 88 పరుగుల వద్ద యజువేంద్ర చాహల్ బౌలింగ్‌లో ఎల్‌బిగా ఔటయ్యాడు. మిగిత వారికి భారత బౌలర్లు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా కట్టడి చేయడంతో దక్షిణాఫ్రికాను 179 కి 10 వికెట్లు పడగొట్లారు. చాహల్ నాలుగా వికెటు ఉల పడగోట్టి సాఫారిలను పెవిలియన బాట పట్టించాడు కుల్దిప్ 4 వికెట్లు పడగోట్టి విజయంలో కిలక పాత్ర పోశించాడు. బూమ్రా రెండు వికెట్లు తిసి తన సహాయంను అందించాడు. దక్షిణఫ్రికాలో డుమిని మినహా ఎవ్వరు చెప్పుకోదగ్గచేయ్యలేదు. ఎట్టకేలకు భారత్ వరుసగా మూడువన్డేలు గెలిచి చేసుకోని కోత్త చరిత్రను కోహ్లీ నేతృత్వంలో సృష్టించింది.

కోహ్లీకి శతకం సులువేం కాదు

పాక్ కోచ్ మిక్కీ ఆర్థర్



కరాచీ: భారత పరుగుల యంత్రం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీకి పాకిస్థాన్ క్రికెట్ జట్టు కోచ్ మిక్కీ ఆర్థర్ సవాలు విసిరాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న కోహ్లీ డర్బన్‌లో జరిగిన తొలి వన్డేలో శతకం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు తాను పర్యటించిన అన్ని దేశాల్లో శతకం సాధించిన క్రికెటర్‌గా కోహ్లీ అరుదైన ఘనత అందుకున్నాడు. ఈ నేపథ్యంలో పాక్ కోచ్ మిక్కీ మాట్లాడుతూ...కోహ్లీ గొప్ప ఆటగాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాను ఆడిన అన్ని దేశాల్లో కోహ్లీ శతకం సాధించడం సంతోషకరమైన విషయం. కోహ్లీ బ్యాటింగ్ శైలి నాకెంతో నచ్చుతుంది. అతని బ్యాటింగ్ చూడటం ఇష్టం. ప్రతి చోటా శతకం సాధించే కోహ్లీ పాక్ గడ్డపై శతకం నమోదు చేయలేదు. ఇది అతనికి అంత సులువేం కాదు. మా ఆటగాళ్లు కోహ్లీకి ఎంతో ప్రణాళిక బద్ధంగా బంతులేస్తారని అన్నాడు. భారత్-పాక్ మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరిగి చాలా సంవత్సరాలు అయ్యింది. భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇరు జట్ల మధ్య సిరీస్‌లు నిర్వహించేందుకు భారత ప్రభుత్వం ఒప్పుకోవడం లేదన్న సంగతి తెలిసిందే.

కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా ఊతప్ప?




ఐపిఎల్ 2018 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ పగ్గాలు చేపట్టేందుకు తాను సిద్ధమని ఓపెనర్ రాబిన్ ఊతప్ప వెల్లడించాడు. గత ఆరేళ్లుగా కెప్టెన్‌గా ఉన్న గౌతమ్ గంభీర్‌ను ఇటీవల బెంగుళూరులో జరిగిన ఐపిఎల్ వేలంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్ ఫ్రాంఛైజీ రూ.2.8కోట్లకి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. దీంతో..కోల్‌కతా కొత్త కెప్టెన్ వేటలో పడింది. వేలానికి ముందు అట్టిపెట్టుకునే విధానంలో రూ.12.5కోట్లకి మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్‌ని తమ వద్దే ఉంచుకున్న కోల్‌కతా...వేలంలో క్రిస్‌లిన్ (రూ.9.6కోట్లు), మిచెల్‌స్టార్క్ (రూ.9.4కోట్లు), రసెల్ (రూ.8.5కోట్లు), దినేశ్ కార్తీక్ (రూ.7.4కోట్లు), రాబిన్ ఊతప్ప (రూ.6.4 కోట్లు) తదితర క్రికెటర్లని కొనుగోలు చేసింది. అయితే...వీరిలో ఎవరికి కెప్టెన్సీ అనుభవం లేకపోవడంతో...జట్టులో సుదీర్ఘకాలంగా ఉంటున్న ఊతప్పకే పగ్గాలని అప్పగించే యోచనలో కోల్‌కతా ఉందట. కెప్టెన్సీ రేసులో తనపేరు వినిపిస్తుండటంపై ఊతప్ప బుధవారం స్పందించాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకి కెప్టెన్సీ వహించే అవకాశం వస్తే...అది నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తా. ఫ్రాంఛైజీ ఏ బాధ్యతలు ఇచ్చినా ....110 శాతం అంకితభావంతో పనిచేస్తా. జట్టుకి ఒక క్రికెటర్‌గా నేను అదనపు బలం చేకూర్చగలిగితే....అది నా ఆట మెరుగుకి కూడా ఉపయోగపడుతుంది. ఐపిఎల్ తొలి నాళ్లలో చాలా జట్లకి నేనుమారాను. కోల్‌కతా జట్టులోకి వచ్చిన తర్వాత. నాకంటూ ఓ విలువ నిచ్చిందని వెల్లడించాడు.

ఐసిసి మహిళా చాంపియన్‌షిప్‌లో

భారత్ చేతిలో దక్షిణాఫ్రికా చిత్తు

అరుదైన ఘనత సాధించిన జులన్ గోస్వామి

మంధాన వీరోచిత శతకం



మంధాన

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ఐసిసి మహిళల చాంపిఇయన్‌షిప్‌లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో భారత్ ఘన విజయం సాధించింది. రెండో వన్డేలోనూ భారత మహిళా క్రికెటర్లు సత్తాచాటారు. 188 పరుగుల భారీ స్కోరు తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుచేశారు. మూడు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో నిలిచారు. తొలుత భారత ఓపెనర్ స్మృతి మంధన సెంచరీతో కదం తొక్కారు. తొలి వన్డేలో 88 పరుగులతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన ఈ లేడీ సూపర్ స్టార్ తాజా మ్యాచ్‌లో సైతం చెలరేగారు. మంధన (129బంతుల్లో 14ఫోర్లు, ఒక సిక్స్‌తో 135 పరుగులు)కు తోడు వైస్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ (55), వేద కృష్ణమూర్తి (51) మెరిపించడంతో మిథాలీసేన ఆతిథ్య జట్టుకు 303 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య చేధనలో దక్షిణాఫ్రికా తడబడింది. ఓపెనర్ లూసీ లీ(73) ఒక్కతే చివరి వరకు పోరాడినా ఫలితం లేదు. మిగతా ఎవరూ రాణించకపోవడంతో దీంతో 30.5ఓవర్లలో 124 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయం చవి చూడాల్సి వచ్చింది. ఏడుగురు సింగిల్ డిజిట్ స్కోరుకే అవుటయ్యారు. భారత బౌలర్లలో పూనమ్ యాదవ్ 4 వికెట్లు పడగొట్టింది.

టాస్ గెలిచిన ప్రొటీస్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన మిథాలీ సేనకు ఓపెనర్లు మంచి శుభారంభాన్నే అందించారు. 56 పరుగుల వద్ద భారత్ పూనమ్ రౌత్ (20) క్యాచ్ అవుట్‌గా వెనుదిరిగారు. మరి కొద్ది సేపటికే మిథాలీ (20)రిటర్న్ క్యాచ్‌గా అవుటయ్యారు. తర్వాత క్రీజులోకి వచ్చిన హర్మన్ ప్రీత్ కౌర్, మంధనలు ఆచితూచి ఆడుతూ భారత ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. ఈ తరుణంలో 116బంతులు ఎదుర్కొన్న మంధన 9ఫోర్లతో సెంచరీ పూర్తి చేసింది. అనంతరం బ్యాటింగ్ వేగాన్ని పెంచిన ఈ లేడీ డాషింగ్ ఓపెనర్ జట్టు స్కోరు 241 పరుగుల వద్ద క్యాచ్ అవుట్‌గా వెనుదిరిగింది. దీంతో మూడో వికెట్‌కు నమోదైన 134 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. చివర్లో హర్మన్ (69బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 55పరుగులు), వేద కృష్ణమూర్తి (33 బంతుల్లో 6ఫోర్లు, ఒక సిక్సర్‌తో 51 పరుగులు)మెరుపులు మెరిపించారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లకు భారత మహిళలు మూడు వికెట్లు కోల్పోయి 302 పరుగులు చేశారు. ప్రోటీస్ మహిళా బౌలర్లలో కలాస్, లూస్, రైసిబ్‌లకు తలో ఒ వికెట్ దక్కింది. 304 పరుగుల లక్ష్యంతో తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా మహిళా క్రికెటర్లలో ఓపెనర్ లుసీ లీ (75బంతుల్లో 7ఫోర్లు, మూడు సిక్సర్లతో 73 పరుగులు), మారిజన్ కాప్ (17 నాటౌట్) మినహా మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడంతో ప్రోటీస్ మహిళలు 30.5ఓవర్లలో 124 పరుగులకు ఆలౌటయ్యారు. భారత బౌలర్లలో పూనమ్ యాదవ్ 4 వికెట్లు, గైక్వాడ్, దీప్తి శర్మలు చెరో రెండు వికెట్లు చేయగా...జులన్ గోస్వామి ఒక వికెట్ సాధించారు.

జులన్ గోస్వామి అరుదైన రికార్డు....

భారత మహిళల జట్టు ఫాస్ట్ బౌలర్ జులన్ గోస్వామి వన్డేల్లో 200 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా బుధవారం రికార్డు నెలకొల్పింది. ఐసిసి మహిళల ఛాంపియన్‌షిప్ తొలి రౌండ్ పోరులో భాగంగా దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ని భారత్ ఆడుతోంది. ఇందులో భాగంగా బుధవారం రెండో వన్డేలో దక్షిణాఫ్రికా ఓపెనర్ లూరా (9) వికెట్‌ని పడగొట్టిన జులన్ గోస్వామి కెరీర్‌లో 200వికెట్ల మైలురాయిని అందుకుంది.

బకాయిలు చెల్లించిన బిసిసిఐ

అత్యధికంగా ద్రవిడ్‌కు రూ.2.43కోట్లు

ముంబయి: క్రికెటర్లకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను బిసిసిఐ విడుదల చేసింది. జనవరి వంకు ఆటగాళ్లకు, కోచ్‌లకు ఉన్న బకాయిలను బోర్డు చెల్లించింది. ఈ చెల్లింపుల్లో ఇండియా-ఏ, అండర్ 19 జట్టు కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు గతేడాది జూలై నుంచి డిసెంబర్ వరకు జీతం కింద బోర్డు రూ.2.43కోట్లను చెల్లించింది. ఇక, టీమిండియా ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యాకు మ్యాచ్ ఫీజులు, టూర్ ఫీజులతో పాటు రిటెయిన్ ఫీజులతో కలిపి గత ఏడాది జూలై నుంచి సెప్టెంబర్ వరకు మొత్తం రూ.1.27కోట్లు అందుకున్నాడు. గతేడాది వెస్టిండీస్ పర్యటన నుంచి సఫారీ పర్యటనకు ముందు జరిగిన శ్రీలంక పర్యటన వరకు పాండ్యాకు బిసిసిఐ ఈ చెల్లింపులు చేసింది. అదే విధంగా విదేశీ పర్యటనలకు గాను చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు సుమారు రూ.కోటి దక్కింది. అలాగే రహానె, అభినవ్ ముకుంద్‌లకు రూ.1.47కోట్లు, రూ.33లక్షలు ముట్టాయి. లంక పర్యటనకు సంబంధించి టీమిండియాకు టెస్టు వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహాకు రూ.57లక్షలు చెల్లించారు. టీమిండియా మాజీ ఫేసర్ ఆశిష్ నెహ్రాకు వన్‌టైమ్ బెనిఫిట్ కింద రూ.60లక్షలను బిసిసిఐ అందించింది. మాజీ క్రికెటర్లకు బోర్డు ఎప్పటినుంచో ఈ విధంగా నజరానా ఇస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది చివర్లో నెహ్రా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. శ్రీలంకతో సిరీస్‌కు కామెంటేటర్‌గా వ్యవహరించిన మురళీ కార్తీక్‌కు రూ.30లక్షలు, సంజయ్ మంజ్రేకర్‌కు రూ.36లక్షలు లభించాయి. ప్రొఫెషనల్ ఛార్జీల కింద మాజీ క్రికెటర్ మిథున్ మన్హాస్‌కు బోర్డు రూ.75లక్షలు చెల్లించింది.

పంజాబ్ టీంను లీడ్ చేయనున్న యువరాజ్



సిక్సర్ల వీరుడు యువరాజ్ సింగ్ ఇప్పుడు పంజాబ్ టీంను లీడ్ చేయనున్నాడు. ఇప్పటివరకు పంజాబ్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న వహిస్తున్న హర్భజన్ వ్యక్తిగత కారణాల రీత్యా విజయ్ హజారే ట్రోఫీ 2018కు అందుబాటులో లేకపోవడంతో రెండు మ్యాచ్‌ల వరకు ఆ బాధ్యతలు యువరాజ్ తీసుకోనున్నాడు. 2017, 2018 సంవత్సరాలకు గాను జరగనున్న రంజీ ట్రోఫీలకు టీం లీడ్‌గా హర్భజన్‌ను నియమించారు. ఇటీవలే జరిగిన సయ్యద్ ముస్తఖ్ అలీ టీ20ట్రోఫీలో సైతం పంజాబ్ జట్టు తరుపున కెప్టెన్‌గా హర్భజన్ వ్యవహరించిన జట్టును నడిపించాడు. ఇప్పుడు జరగనున్న విజయ్ హజారే ట్రోఫీ 2018కు అందుబాటులో లేకపోవడంతో యువరాజ్ నాయకత్వం వహిస్తాడు. ఒకవేళ ఇద్దరూ కాకుంటే జివాన్‌జోత్ సింగ్ ఆ జట్టు బాధ్యతలు తీసుకుంటాడు. విజయ్ హజారే ట్రోఫీలో పంజాబ్ జట్టు తలపడబోతున్న రెండు మ్యాచ్‌లకు భజ్జీ అందుబాటులో ఉండటం లేదు. అతను ఫిబ్రవరి 10 తర్వాత జరిగే మ్యాచ్‌లకు హాజరుకానున్నట్లు సమాచారం. జట్టులోకి ఐసిసి అండర్ 19 ప్రపంచ కప్ ఆడిన కుర్రాళ్లు చేరడంతో జట్టుకు మరింత బలం చేకూరింది. సయ్యద్ ముస్తఖ్ అలీ ట్రోఫీకి సెలక్ట్ అవ్వని వాళ్లు సైతం ప్రపంచకప్ ఆడిన తర్వాత విజయ్ హజారే ట్రోఫీకి సునాయాసంగా ప్రవేశం పొందారు. దీంతో రెండు మ్యాచ్‌లకు యువరాజ్ లీడ్‌గా వ్యవహరించడంతో తర్వాత జరిగే మ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చేవరకు సిక్సర్ల వీరుడే సారథిగా కొనసాగుతాడు.

బిసిసిఐకి సచిన్ లేఖ



ముంబయి: భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ బిసిసిఐకి లేఖ రాశాడు. ఈ సందర్భంగా భారత అంధుల క్రికెట్ అసోసియేషన్ (సిఏబిఐ)ను బిసిసిఐ గుర్తించాలని, బోర్డు పెన్షన్ పథకం కిందకు ఆటగాళ్లను తీసుకరావాలని కోరాడు. ఈ ఏడాదిలో జనవరిలో జరిగిన అంధుల ప్రపంచకప్ టోర్నీలో భారత ఆటగాళ్లు సత్తా చాటిన విషయం తెలిసిందే. ఫైనల్లో పాక్‌ను చిత్తు చేసి భారత్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అనంతరం భారత్ చేరుకున్న ఆటగాళ్లను అటు ప్రభుత్వం, ఇటు బిసిసిఐ గుర్తించిందే లేదు. ప్రపంచకప్ గెలిచిన వచ్చిన ఆటగాళ్లకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని, ఉద్యోగాలు ఇప్పించాలని అప్పుడే పలువురు ఆటగాళ్లు కోరారు. అలాగే సిఏబిఐను బిసిసిఐ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా ఇదే విషయంపై సచిన్ బిసిసై పాలకుల కమిటీ ఛైర్మన్ వినోద్ రాయ్‌కి లేఖ రాశాడు. భారత అంధుల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిస్తే సంబరాలు చేసుకున్నాం. ఈ సందర్భంగా మీకు ఒక విన్నపం. సిఏబిఐను బిసిసిఐ పరిధిలోకి తీసుకోండి. ఇలా చేస్తే ఆటగాళ్లు ఎంతో లబ్ధి పొందుతారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశం గర్వించేలా చేస్తారు. వారు సాధించిన విజయాలను మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. అలాగే ట్రోఫీ అందుకున్న ఆటగాళ్లకు బిసిసిఐ పెన్షన్ పథకాన్ని వర్తించాలని కోరుకుంటున్నట్లు సచిన్ లేఖలో పేర్కొన్నాడు.

ఒంటిచేత్తో గెలిపించిన మ్యాక్స్‌వెల్

హోబర్ట్: ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాట్స్‌మెన్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ సెంచరీతో కదంతొక్కారు. ట్రైసిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్-ఆస్ట్రేలియా మధ్య టీ20 మ్యాచ్‌లో అటు బంతితో, ఇటు బ్యాట్‌తో రాణించి తన సత్తా నిరూపించుకున్నాడు. మొదటి ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి పడ్డ ఆసీస్‌ను మ్యాక్స్‌వెల్ (58బంతుల్లో 10ఫోర్లు, 4 సిక్సర్లతో 103 పరుగులు)వేగవంతమైన సెంచరీ సాధించి గట్టెక్కించాడు. దీంతో ఇంగ్లాండ్ నిర్ధేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి చేధించింది. హోబర్ట్‌లో వేదికగా జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెనలలో మాలన్ (36బంతుల్లో 2 సిక్సర్లు, 5ఫోర్లతో 50 పరుగులు)మినహా మిగతావారు చెప్పుకోదగిన పరుగులు చేయలేదు. ఆసీస్ బౌలర్లలో మ్యాక్స్‌వెల్ 3, అగర్‌కు 2 వికెట్లు దక్కాయి. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఆసీస్‌ను ఇంగ్లాండ్ బౌలర్ డేవిడ్ విల్లీ మొదటి ఓవర్‌లోనే దెబ్బతీశాడు. డేవిడ్ వార్నర్ (4) వికెట్ల వెనక దొరికిపోగా, క్రిస్ లిన్ డకౌట్ అయ్యాడు. క్రీజులోకి వచ్చిన మ్యాక్స్‌వెల్ ఏమాత్రం తడబడకుండా ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోరును ముందుకు నడిపించాడు. ఈ క్రమంలోనే తన కెరీర్‌లో రెండో టీ20 సెంచరీని నమోదు చేశాడు. బౌలింగ్‌లో 3వికెట్లు, బ్యాటింగ్ సెంచరీ చేసిన మ్యాక్స్‌వెల్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కాడు.



మాట వినలేదని క్రికెటర్‌కు కత్తిపోట్లు

ప్రైవేట్ క్లబ్‌కు ఆడటంతో విద్యార్థిపై కత్తితో దాడి

చెన్నై: తాను చెప్పినట్లు చేయలేదని ఓ జూనియర్ లెవల్ క్రికెటర్‌పై స్కూల్ టీచరే కత్తితో దాడి చేశాడు. ప్రస్తుతం ఆ బాధిత విద్యార్థి హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన తమిళనాడు దిండిగల్ జిల్లా మనవాడిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే....దిండిగల్ జిల్లా పాయలానికి చెందిన హదికర్ రహ్మాన్ (16)మనవాడిలోని ఆశ్రమ్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. అదే స్కూల్లో పన్నీర్ సెల్వం ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పనిచేస్తున్నాడు. స్కూల్ తరుపున క్రికెట్ ఆడే రహ్మాన్...ప్రైవేట్ క్లబ్ టోర్నీలోనూ పాల్గొనేవాడు. కేవలం మన స్కూలు, మన ప్రాంతం తరుపున మాత్రమే క్రికెట్ ఆడాలని....ప్రైవేటు క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించొద్దని రహ్మాన్‌కు పిఈటి వార్నింగ్ ఇచ్చాడు. కానీ రహ్మాన్ ప్రైవేట టోర్నీల్లోనూ పాల్గొనడంతో తీవ్ర ఆవేశానికి లోనైన పిఈటి పన్నీర్ సెల్వం మాట్లాడాలంటూ పిలిచాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో క్రికెటర్ కత్తితో క్రికెటర్ రహ్మాన్ ఛాతీ, భుజం భాగాల్లో పొడిచాడు.

నేటి నుండి మార్టేరులో జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్

పెనుమంట్ర, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: యూత్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ మార్టేరు వారి ఆధ్వర్యలో పురుషులు, మహిళలు జాతీయస్థాయి బాస్కెట బాల్ టోర్నమెంట్ నేటి నుండి ప్రారంబించినట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు ఎఎంసి ఛైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ యూత్ బాస్కెట్ బాల్ కార్యదర్శి వెలగల నగేష్‌రెడ్డి తెలిపారు. యూత్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు ఇతర పెద్దలు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ నేటి నుండి 4 రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు.

క్రీడాకారులకు ప్రభుత్వం ఉపకార వేతనాలు ఇవ్వాలి:

సామాన్య కుటుంబానికి చెందిన నేను అనేక పోటీల్లో పాలుపంచుకుని గుర్తింపు పొందాను. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నది నా ఆశ. క్రీడాకారులకు ప్రభుత్వం ఉపకార వేతనాలు ఇచ్చి ప్రోత్సహించాలి.

-జి.పావని, క్రీడాకారిణి, మార్టేరు

రైల్వే ఉద్యోగమే నా లక్ష్యం:

13 సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాలుపంచుకున్నాను. వీఆర్వోగా పనిచేస్తున్న నాతల్లి, కుటుంబ సభ్యులు ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. అనేక బహుమతులు సాధించాను. రైల్వేలో ఉద్యోగం సంపాదించాలనేది నా లక్ష్యం.

-ఎస్.కె.హాఫీజున్నీషా, క్రీడాకారిణి, మార్టేరు

మంచి క్రీడాకారులను తయారు చేయాలి:

మంచి క్రీడాకారులను తయారు చేయడమే వైబిఏ లక్ష్యం. ఎక్కువ మంది క్రీడాకారులు పేద, మధ్యతరగతికి చెందినవారు. ప్రభుత్వం సహకారం అందిస్తే మరింత మంది క్రీడాకారులు రాణిస్తారు.

-వెలగల నగేష్ రెడ్డి, వైబిఏ సెక్రటరీ, మార్టేరు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.